23-11Pg1FB.qxd:23-11Pg1FB.qxd 01/01/01 9:27 AM Page 1

మాకులే గత వారంలో... (స్థానిక సమాచారం)

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు

సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు

ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

ఒంగోలు, fb.com/vaartha

Published from Ongole, Guntur, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Nizamabad, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,Srikakulam

23-11-2024 శనివారం సంపుటి: 30 సంచిక: 295 పేజీలు: 12 వెల: 6.50

ట్రంప్ ఎలక్ట్రిక్ గిటార్ల వ్యాపారం!

ఎరువుల ఫ్యాక్టరీలో గ్యాస్ లీక్: ముగ్గురు మృతి


9లో

# వెల్దీ,హెల్దీ,హ్యాపీ ఎపి

## ఇక అదే మన నినాదం

### ప్రధాని వికసిత్ భారత్ తరహాలో మనది '2047-స్వర్ణాంధ్ర'

### వైఎస్సార్సీ హయాంలో రాష్ట్ర ప్రతిష్ట పూర్తిగా దెబ్బతింది: సిఎం చంద్రబాబు



**విజయవాడ నవంబరు 22 ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో సంక్షేమం, అభివృద్ధి, సుపరిపాలనను బ్యాలెన్స్ చేస్తూ కార్యక్రమాలు చేపడుతున్నామని ఏపీ సీఎం చంద్రబాబు అన్నారు. చరిత్రలో ఎన్నడూ లేనివిధంగా ఎన్నికల్లో ప్రజలు తీర్పు ఇచ్చారని రాష్ట్రాన్ని నిలబెట్టే బాధ్యత ప్రజాప్రతినిధులపై ఉందని చెప్పారు. భద్రత లేకుంటే రాష్ట్రంలో పెట్టుబడులకు ఎవరూ ముందుకు రారన్నారు. శాసనసభలో స్వర్ణాంధ్ర-2047 డ్యాక్యుమెంట్‌పై చర్చ సందర్భంగా సీఎం మాట్లాడారు. వెల్దీ, హెల్దీ, హ్యాపీ ఆంధ్రప్రదేశ్ నినాదంతో దీన్ని రూపొందించినట్లు పేర్కొన్నారు. వైకాపా ప్రభుత్వ అక్రమాలపై లోతుల్లోకి వెళ్లే కొద్దీ ఆశ్చర్యకర విషయాలు తెలుస్తున్నాయి. చరిత్రలో ఏ రాజకీయ నాయకుడూ ఇన్ని తప్పులు చేయరు. వ్యవస్థలు విధ్వంసమయ్యాయి. అధికార యంత్రాంగం మొత్తం నిర్వీర్యమైంది. అప్పులు పరాకాష్ఠకు చేరాయి. తప్పుడు ప్రచారాన్నే ఆధారంగా చేసుకుని పనిచేశారు. వాస్తవాలు చెప్పినా వాటిని పక్కన పెట్టి అసత్యాలను పదేపదే చెప్పి ప్రజలను మభ్యపెట్టాలని చూశారు. >>2



శుక్రవారం విజయవాడలో లబ్దిదారుకు గ్యాస్‌సిలెండరు అందిస్తున్న మంత్రి నాదెండ్ల ఎంఎల్‌ఏ గద్దె రామ్మోహనరావు

# 3 వారాల్లో 50 లక్షల సిలిండర్లు పంపిణీ

## మంత్రి నాదెండ్ల మనోహర్

**విజయవాడ, నవంబరు22,ప్రభాతవార్తప్రతినిధి:** దీపం2. పథకంపై లబ్ధిదారుల మనోగతాన్ని తెలుసుకుంటున్నట్లు రాష్ట్ర పౌర సరఫరాలు, ఆహారం, వినియోగదారుల వ్యవహారాల శాఖమంత్రి నాదెండ్లమనోహర్ తెలిపారు. >>2

# బస్తర్‌లో భారీ ఎన్‌కౌంటర్

## ముగ్గురు మహిళలు సహా 10 మంది మావోయిస్టులు హతం

## భారీగా ఆయుధాలు స్వాధీనం

**చర్ల, ప్రభాతవార్త:** గత ఏడాది కాలంగా బస్తర్ దండకారణ్యం రణరంగాన్ని తలపిస్తుంది. నిత్యం అటవి ప్రాంతంలో భద్రాతా బలగాలకు మావోయిస్టులకు తుపాకీ పోరు నడుస్తుంది. నువ్వా నేనా అని ఇరువురి మద్య సాగుతున్న ఆధిపత్య పోరులో పచ్చని చెట్లకు నెత్తుటి దారలు కారుతున్నాయి. పకృతి ఒడిలో కారుతున్న రక్తపు మరకలకు అడవి తల్లి ఘోషిస్తుంది. చత్తీస్‌గఢ్ రాష్ట్రంలోని బస్తర్ దండకారణ్యంలో ఏడాది కాలంగా మావోయిస్టులకు భద్రతా బలగాలకు మద్య సాగుతున్న పోరులో ఎందరో మావోయిస్టులు మృత్యువాత పడ్డారు. చత్తీస్‌గఢ్ దండకారణ్యాన్ని సెఫ్ జోన్ గా చేసుకొని సామాంతర పాలన సాగిస్తున్న మావోయిస్టు ఉద్యమానికి క్రమంగా బీటలు వారుతున్నాయి. కేంద్రంలో రాష్ట్రంలో అధికారం చేపట్టిన బిజేపి ప్రభుత్వం మావోయిస్టు ఉద్యమాన్ని అంతమొందించేందుకు కంకణం కట్టుకుంది. కేంద్ర హోం మంత్రి అమిత్ షా రెండేళ్లలో మావోయిస్టు ఉద్యమాన్ని కూకటివేళ్లతో పెకిలిస్తామన్నారు. ఆపరేషన్ కాగార్ లో భాగంగా మావోయిస్టు ఉద్యమంపై ఉక్కుపాదం మోపుతుంది. వరస ఎన్ కౌంటర్లతో దండకారణ్యంలో దద్దరిల్లుతుంది. తాజా బీజాపూర్ జిల్లా కొంటా బెజ్జి పోలీస్ స్టేషన్ పరిధిలోని బందర్ పధర్ కుర్రాజ్ గూడ అటవి ప్రాంతంలో మావోయిస్టులు అలజడి ఉందని నిఘా వర్గాల సమాచారం మేరకు బస్తర్ ఐజి సుందర్ రాజ్ సుక్మా జిల్లా ఎస్పీ కిరణ్ చవాన్ అదేశాలతో డిఆర్జీ సిఆర్పీఎఫ్ బలగాలు సంయుక్తంగా సెర్చ్ ఆపరేషన్ చేపటాయి. ఈ క్రమంలో మావోయిస్టు తారసపడటంతో ఇరువురి మద్య ఎదురు కాల్పులు జరిగాయి. ఈ ఎదురుకాల్పుల్లో పది మంది మావోయిస్టులు మృతిచెందారు. మృతిచెందిన వారిలో ముగ్గరు మహిళా మావోయిస్టులు ఉన్నారు. వీరందరూ కొంటా కిస్టారం ఏరియా కమిటీ కి చెందిన సభ్యులుగా పోలీసులు గుర్తించారు. మృతుల విరాలు బెజ్జి పోలీస్ స్టేషన్‌లోని బందర్ >>2

## మహారాష్ట్ర, జార్ఖండ్ భవిష్యత్తు తేలేది నేడే

**న్యూఢిల్లీ, నవంబరు 22:** హోరాహోరీ ప్రచారం మధ్యజరిగిన రెండు రాష్ట్రాల ఎన్నికల పోలింగ్‌లో విజేతలెవరన్నది శనివారం తేలిపోనున్నది. మహారాష్ట్రలోని 288 నియోజకవర్గాలు, జార్కండ్‌లోని 81 నియోజకవర్గాలకు జరిగిన పోలింగ్ ప్రక్రియ ముగిసి శనివారం ఓట్లలెక్కింపు జరగనున్నది. ఉదయం ఎనిమిది గంటలనుంచి ప్రారంభం అవుతున్న ఓట్లలెక్కింపుకోసం ఎన్నికల అధికారులు అటు మహారాష్ట్రలోను ఇటు జార్ఖండ్‌లోనూ విస్తృత ఏర్పాట్లుచేసారు. ఎన్డీయే కూటమి, ఇటు ఎంవిఎ కూటమికి ఈ ఎన్నికలు అత్యంత ప్రతిష్టాత్మకంగా నిలిచాయి. జెఎంఎం రాష్ట్రీయ జనతాదళ్ కాంగ్రెస్ పార్టీల కూటమితో పోటీ చేసిన జార్ఖండ్‌లో సోరెన్ >>2

# అసెంబ్లీ నిరవధిక వాయిదా

## సభలో కాగ్ నివేదిక విడుదల



**విజయవాడ,నవంబరు 22,ప్రభాతవార్తప్రతినిధి:** కాగ్ నివేదికలోని కీలకంశాలను ఏపీ ప్రభుత్వం విడుదల చేసింది. ఈ అంశంపై ఏపీ అసెంబ్లీలోను ప్రస్తావనకు వచ్చింది. సభ్యులందరికి ఆర్దిక శాఖ కాగ్ నివేదిక పత్రాలను అందజేసింది. 2022 -2023తో ముగిసిన ఆర్ధిక సంవత్సరానికి ఆర్ధిక అంశాలు, బడ్జెట్ నిర్వహణ, పద్దులపై కాగ్ నివేదిక తెలిపింది. 2022- 23 ఆర్దిక సంవత్సరంలో రెవెన్యూ రాబడులు గణనీయంగా తగ్గాయన్న కాగ్ స్పష్టం చేసింది. ఇదే సంవత్సరానికి రెవెన్యూ వ్యయం 26.45 శాతం మేర పెరిగిందని పేర్కొంది. రెవెన్యూ లోటు 2022తో పోలిస్తే రూ.8611 నుంచి రూ.43,487 కోట్లతో 405.02 శాతం పెరిగిందని కాగ్ వెల్లడించింది. తప్పనిసరి వ్యయం రూ.15,451 కోట్లు, స్థానిక సంస్థలు, ఇతర సంస్థలకు రూ.14,208 కోట్లు, రూ 8315 కోట్ల సబ్సీడీలు పెరగటం రెవెన్యూ లోటు భారీగా పెరగడానికి ప్రధాన కారణం అని కాగ్ తెలిపింది. 2021-22తో పోలిస్తే ద్రవ్య లోటు రూ.25,013 నుంచి 109 శాతం పెరిగి రూ.52,508 కోట్లుకు చేరిందని కాగ్ వెల్లడించింది. రాబడివ్యయాల మధ్య భారీ వ్యత్యాసం ఉన్నట్టు కాగ్ గుర్తించింది. రాబడికి మించి చేసిన ఖర్చుల కారణంగా రెవెన్యూ లోటు బారీగా పెరిగిందని తెలిపింది. 2022 23 ఏడాదికి మూలధన వ్యయం కింద >>2






శుక్రవారం గుజరాత్ అసెంబ్లీలో లెజిస్లేటివ్ డ్రాఫ్టింగ్ కార్యక్రమంలో పాల్గొన్న కేంద్ర హోంమంత్రి అమిత్‌షా

# 3 వారాల్లో 50 లక్షల సిలిండర్లు పంపిణి

>> దీపం2.0పై కావాలనే కొందరు దుష్ప్రచారం చేస్తున్నారని ఆరోపించారు. కుటుంబాల జీవన ప్రమాణాలను మెరుగుపరిచే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన దీపం2 పథకం ద్వారా లబ్ధిపొందిన వారి సంఖ్య మూడు వారాల్లోనే 50 లక్షల మైలురాయిని చేరుకోవడం గర్వకారణమని మంత్రి నాదెండ్ల మనోహర్ అన్నారు. శుక్రవారం విజయవాడ, కృష్ణలంకలోని కొత మిషన్ రోడ్డు ప్రాంతంలో జరిగిన దీపం2 ప్రత్యేక కార్యక్రమంలో మంత్రి నాదెండ్ల మనోహర్, విజయవాడ తూర్పు నియోజకవర్గ శాసనసభ్యులు గద్దె రామ్మోహన్, పౌర సరఫరాల కార్పొరేషన్ వీసీ, ఎండీ జి.వీరపాండ్యన్, జిల్లా ఇన్‌ఛార్జ్ కలెక్టర్ డా. నిధి మీనా, విజయవాడ ఆర్డీవో కె.చైతన్య తదితరులు పాల్గొని లబ్ధిదారు ఎం.కోటేశ్వరమ్మ, కుటుంబ సభ్యులతో ముచ్చటించారు. గ్యాస్ స్టవ్‌పై టీ కాచి, రుచి చూశారు. మాలాంటి కుటుంబాలకు ఏడాదికి మూడు సిలిండర్లు ఉచితంగా అందిస్తే.. ఒక్కో కుటుంబానికి ఏడాదికి రూ.2,476.50 ప్రయోజనం లభిస్తుంది. ఇలాంటి ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి పథకాల వల్ల పిల్లల్ని బాగా చదివించుకోగలుగుతున్నామని చెబుతూ ఆమె ఆనందం వ్యక్తం చేశారు.

ఈ సందర్భంగా మంత్రి నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా కోటీ 55 లక్షల వంట గ్యాస్ కనెక్షన్లు ఉన్నాయని. దీపావళి పండుగ రోజు ప్రతి మహిళ కళ్లల్లో సంతోషం నింపే విధంగా అర్హత ఉన్న ప్రతి కుటుంబానికి ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లను ఉచితంగా అందించే దీపం2 పథకాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీకాకుళం జిల్లా ఇచ్ఛాపురంలో లాంఛనంగా ప్రారంభించారని.. పథకం విజయవంతంగా అమలవుతోందని పేర్కొన్నారు. ఇంత పెద్ద కార్యక్రమానికి సంబంధించి ఇప్పటివరకు కేవలం 521 ఫిర్యాదులు మాత్రమే అందడం కార్యక్రమం అమల్లో పారదర్శకత, నిజాయితీకి నిదర్శనమని పేర్కొన్నారు.

శాసనసభ్యులు గద్దె రామ్మోహన్ మాట్లాడుతూ కట్టెల పొయ్యితో వంట చేస్తూ మహిళలు పడుతున్న ఇబ్బందులను గుర్తించి ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడు ఆనాడు దీపం పథకాన్ని తీసుకురావడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమాన్ని మున్ముందు కూడా విజయవంతంగా అమలుచేసేందుకు కూటమి నేతలు పరస్పర సహకారంతో పనిచేయడం జరుగుతుందన్నారు. ఏదైనా సమస్య వచ్చినా వెంటనే పరిష్కరించేందుకు ప్రత్యేక వ్యవస్థ పనిచేస్తోందని ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ తెలిపారు. కార్యక్రమంలో డీఎస్‌వో ఎ.పాపారావు, తహసీల్దార్ ఎం.వెంకటరామయ్య, రెవెన్యూ, పౌరసరఫరాల శాఖ అధికారులు తదితరులు ఉన్నారు.

# వెల్దీ,హెల్దీ,హ్యాపీ ఎపి

>> ఇది చాలా దురదృష్టకరమైన రాజకీయం, బరితెగించి తప్పులు చేసి వాటిని ఒప్పులుగా చిత్రీకరించారు. ఇలాంటి విచిత్ర పరిస్థితిని నా 40 ఏళ్ల రాజకీయ చరిత్రలో ఎప్పుడూ చూడలేదు. ఎన్నికల్లో ప్రజలు విస్పష్ట తీర్పు ఇచ్చారు. 93 శాతం స్ట్రయిక్ రేటుతో కూటమికి అధికారం కట్టబెట్టారు. 1995లో నేను తొలిసారి సీఎం అయినప్పుడు ఉద్యోగులకు జీతాలు కూడా ఇవ్వలేని పరిస్థితి ఉంది. ప్రజలకు చెప్తే సహకరించారు. అనివార్య పరిస్థితుల్లో అప్పట్లో రూ.2కి అందించే కిలో బియ్యం ధర పెంచాల్సి వచ్చింది.1999లో విజన్ -2020 తీసుకొచ్చాం. నాలెడ్జ్ ఎకానమీకి హైదరాబాద్ చిరునామాగా మారింది. రాష్ట్రానికి పెట్టుబడులు రావాలంటే భద్రత ఉండాలి. ప్రజలు కూడా దీన్ని అర్థం చేస్కుకోవాలని. వారికి చెప్పాల్సిన బాధ్యత ప్రజాప్రతినిధులపై ఉంది. ప్రజలను చైతన్యం చేయాలి. 2047 నాటికి దేశానికి స్వాతంత్ర్య వచ్చి వందేళ్లు అవుతుంది. ప్రధాని మోదీ వికసిత్ భారత్ పిలుపునిచ్చారు. మనం స్వర్ణాంధ్ర -2047నినాదంతో ముందుకెళ్లాలి. ఎమ్మెల్యేలపై గురుతర బాధ్యత ఉంది. నియోజకవర్గ పరిధిలోనూ విజన్ డాక్యుమెంట్ తయారు చేయాలి. 2047నాటికి మీ నియోజకవర్గం ఎలా ఉండాలని కోరుకుంటున్నారో అందులో పొందుపర్చాలి. ప్రజలకు సేవ చేస్తే ఏ నియోజకవర్గమైనా గెలిపిస్తారు అని చంద్రబాబు అన్నారు. అదానీ కుంభకోణంపై ఏపీ శాసనసభలో గరంగరంగా జరిగింది. అసత్యాలను జగన్ పదేపదే చెప్పి ప్రజలను మోసం చేశారని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆరోపించారు. ఏపీ బ్రాండ్‌ను జగన్ దెబ్బ తీశారని ఏకిపారేశారు. చరిత్రలో ఏ రాజకీయ నేత చేయనన్ని తప్పులు జగన్ చేశారని విమర్శలు చేశారు. గతంలో వ్యవస్థలు, అధికార యంత్రాంగం నిర్వీర్యమైందని ఆరోపించారు. షార్ట్, మీడియం, లాంగ్ టర్మ్ లక్ష్యాలతో ముందుకెళ్తున్నామని ఉద్ఘాటించారు. వైసీపీ ప్రభుత్వం అమరావతిని విధ్వంసం చేసిందని ధ్వజమెత్తారు. పోలవరం డయాఫ్రమ్ వాల్‌ను గోదావరిలో కలిపారని చెప్పారు. భద్రత లేక ఏపీకి పెట్టుబడులు రావటం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. వాస్తవాలను పక్కనబెట్టి వాళ్లు నమ్మిన అవాస్తవాలను ప్రచారం చేశారని ఫైర్ అయ్యారు. బరితెగించి తప్పులు చేసి.. ఆ తప్పులను ఒప్పులుగా చిత్రీకరించారని అన్నారు. స్వర్ణాంధ్రప్రదేశ్2047 కోసం పది సూత్రాలతో విజన్ రూపొందించామని సీఎం చంద్రబాబు తెలిపారు. ఈ మేరకు 2047 విజన్ డాక్యుమెంట్‌ను ఆయన సభలో ప్రవేశపెట్టారు. పది సూత్రాలపైనే ఎకానమీ, సర్వీసెస్, భవిష్యత్తు ఆధారపడుతుందన్న సీఎం పేదరిక నిర్మూలన, సమ్మిళిత వృద్ధిరేటు, ఉపాధి కల్పన, నైపుణ్య శిక్షణ, మానవ వనరుల వృద్ధి, నీటి వనరుల వృద్ధితో పాటు అగ్రి టెక్, ఉత్తమ లాజిస్టిక్స్, పునరుత్పాదక ఇంధన వనరుల పెంపు లక్ష్యంగా పెట్టుకున్నట్లు చెప్పారు. డీప్ టెక్, స్వచ్ఛ్ ఆంధ్ర, ఉత్పత్తి పెంపుపై దృష్టి పెట్టామన్న సీఎం నిర్దిష్ట కాలపరిమితిలో పేదరిక నిర్మూలనకు చర్యలు చేపడతామని చెప్పారు.2047 నాటికి దేశానికి స్వాతంత్ర్యం వచ్చి వంద సంవత్సరాలు అవుతుందని సీఎం చంద్రబాబు తెలిపారు. అందుకే ఎన్డీయే కూటమి ప్రజలు గెలవాలనే ఎన్నికలకు వెళ్లిందన్నారు. ఏపీ చరిత్రలో ఎప్పుడూ ఇవ్వని తీర్పును ప్రజలు ఎన్డీయే కూటమికి ఇచ్చారని తెలిపారు. అందుకే సంక్షేమం, అభివృద్ధి, సుపరిపాలనను సమన్వయం చేసుకుంటూ కార్యక్రమాలు చేపట్టామని వెల్లడించారు. గతంలోనే విజన్ 2020 అని తయారు చేసి పాలనలో అమలు చేశామని గుర్తుచేశారు.గడచిన ఐదేళ్లలో వైసీపీ చేసిన విధ్వంసం, అవినీతిని ఇప్పటికే చర్చించామని, ఆంధ్రప్రదేశ్ ప్రతిష్ఠ, బ్రాండ్ను దెబ్బతీసేలా ప్రవర్తించారని సీఎం ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ అంశాన్ని ప్రస్తావించడానికి కూడా ఇబ్బందికరమైన పరిస్థితిని కల్పించారని దుయ్యబట్టారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఈ అంశాన్ని జాగ్రత్తగా గమనిస్తోందని, మరింత సమాచారం తీసుకుని తగిన విధంగా స్పందిస్తామని చెప్పారు. మరొకరు ఇలాంటి తప్పులు చేయకుండా అమెరికా కోర్టులో వేసిన ఛార్జిషీటును అధ్యయనం చేసి ఎలాంటి చర్యలు చేపట్టాలో నిర్ణయం తీసుకుంటామని వెల్లడించారు. తన అవినీతి ఖ్యాతిని జగన్ విశ్వవిఖ్యాతం చేసుకున్నారని తెదేపా ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి విమర్శించారు. శాసనసభ సమావేశాల్లో ఆయన మాట్లాడారు. రూ.60వేల కోట్లు దోచుకొని జగన్ ఈడీ కేసుల్లో ఉన్నారన్నారు. 12 ఏళ్లుగా కేసును నడుపుకొంటూ వెళ్తున్నారని చెప్పారు. వాటిని ఎలా పొడిగించాలో తెలిసిన వ్యక్తి జగన్ అని మండిపడ్డారు. అటువంటి వ్యక్తికి రూ.1750 కోట్లు లంచం తీసుకోవడం ఓ లెక్కా అని ఎద్దేవా చేశారు. ఓ తెలుగు వాడు నిర్వహిస్తున్న గంగవరం పోర్టును అక్రమంగా అదానీకి కట్టబెట్టారు. జగన్ చేసిన నేరాలు, అక్రమాలపై విచారణ చేయాలని కోరుతున్నాం అని బుచ్చయ్య చౌదరి అన్నారు. జగన్ 15 ఏళ్ల క్రితమే రూ.లక్ష కోట్లు సంపాదించారని భాజపా ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డి విమర్శించాఉ. ఇప్పుడు ఆయన సంపాదన ఎంతుందో తెలియదన్నారు. ప్రజాధనం దోపిడీ కోసం అంగళ్లు పెట్టాడని ఎద్దేవా చేశారు. జగన్‌ను సభకు పిలిపించి అక్రమాలపై విచారణ చేయించాలని డిమాండ్ చేశారు.

# 'చేతులు కలిపిన' పవన్, బొత్స!

**విజయవాడ,నవంబరు22,ప్రభాతవార్తప్రతినిధి:** శాసనసభ ప్రాంగణంలో ఆసక్తికర పరిణామం చోటు చేసుకుంది. డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ కారెక్కేందుకు వస్తుండగా అది చూసిన వైఎస్సార్సీపీ ఎమ్మెల్సీ బొత్స సత్యనారాయణ ఎదురుగా వెళ్లి పవన్ని పలకరించేదుకు ప్రయత్నించారు.

ఆ సమయంలో వైఎస్సార్సీపీ నేతలు పెద్దిరెడ్డి, ఇతర ఎమ్మెల్సీలు పక్కకు వెళ్లిపోయారు. పవన్ కల్యాణ్‌కు బొత్స సత్యనారాయణ నమస్కారం పెట్టారు. బొత్స స్పందనను చూసిన పవన్ కల్యాణ్ ఆయనకు ఎదురెళ్లి ఆలింగనం చేసుకున్నారు. బొత్స భుజంపై తట్టి మర్యాదపూర్వకంగా కరచాలనం చేసి నమస్కారం పెట్టారు. జరుగుతున్న పరిణామాల్ని దూరం నుంచి చూస్తూ వైఎస్సార్సీపీ నేతలు అయోమయంలో పడ్డారు. వాళ్లిద్దరినీ చూసిన పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ముఖం తిప్పుకుని వెళ్లిపోయారు. సోషల్ మీడియాలో ప్రస్తుతం ఈ వీడియో ట్రెండ్ అవుతోంది.

ఇది చూసిన నెటిజన్లు బొత్స వైఎస్సార్సీపీని వీడి జనసేనలో చేరుతున్నారని ప్రచారం చేస్తున్నారు.



శుక్రవారం హైదరాబాద్‌లో లోక్‌మంథన్ కార్యక్రమాన్ని జ్యోతివెలిగించి ప్రారంభిస్తున్న ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భగవత్. చిత్రంలో రాష్ట్రపతి ముర్ము, కేంద్రమంత్రి కిషన్ రెడ్డి తదితరులు

# పర్యాటక రంగానికి పరిశ్రమ హోదా: మంత్రి కందుల దుర్గేష్

**విజయవాడ, నవంబరు 22,ప్రభాతవార్తప్రతినిధి:** పర్యాటక రంగానికి పరిశ్రమ హోదాను ప్రభుత్వం కల్పించిందని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్ తెలిపారు.శాసనసభలో రాష్ట్రంలో పర్యాటక విధానం,అభివృద్ధి అంశాలపై మాట్లాడారు. ఆంధ్రప్రదేశ్ లో ఉన్న విస్తారమైన సాంస్కృతిక వారసత్వాన్ని దృష్టిలో పెట్టుకొని, పర్యాటక రంగం ద్వారా ఆర్థిక పురోభివృద్ధిని, ఉపాధి కల్పనను, సాంస్కృతిక మార్పిడిని పెంపొందించే విధంగా 2024-2029 నూతన ఆంధ్రప్రదేశ్ టూరిజం పాలసీ ప్రవేశపెట్టడం జరిగింది.ప్రపంచంలోనే అద్భుతమైన పర్యాటక ప్రదేశంగా ఆంధ్రప్రదేశ్ ను తయారు చేయాలని, ఏ ఒక్క పర్యాటక రంగానికి సంబంధించిన కార్యక్రమాలకు పరిమితం కాకుండా అధ్యాత్మిక, కోస్తాతీర పర్యావరణం, అడ్వెంచర్, వెల్ నెస్ ఎక్స్ పీరియన్సెను దృష్టిలో పెట్టుకొని వాటి ద్వారా ఒక వైపు పర్యాటక రంగాన్ని అభివృద్ధి చేస్తూ మరోవైపు స్థానిక జనసమూహాలను బలోపేతం చేయాలన్న విజన్ తో పర్యాటక పాలసీని రూపొందించాం. విజన్ ఎలిమెంట్స్ పరిశీలిస్తే.. ముఖ్యంగా ఆలోచించేది భారతదేశం, ప్రపంచ పర్యాటకులకు ఆంధ్రప్రదేశ్ ను ప్రత్యేక పర్యాటక గమ్యస్థానంగా తీర్చిదిద్దాలని ఆలోచన చేస్తున్నాం. 20 శాతం పైబడి గ్రాస్ వ్యాల్యూ యాడెడ్ ను కంట్రిబ్యూట్ చేయాలన్నది ఆలోచన. పర్యాటక రంగం ద్వారా 20 శాతం పైబడి ఉపాధి అవకాశాలను ఆంధ్రప్రదేశ్ లో కల్పించాలని ఆలోచన చేస్తున్నాం. దీర్ఘకాలికంగా పర్యాటక రంగం అభివృద్ధి చెందాలి తద్వారా బాధ్యతాయుతమైన పర్యాటకాన్ని తయారు చేయాలి, సుస్థిరమైన



అభివృద్ధిని సాధించాలన్నది ప్రభుత్వ ధ్యేయం. అన్ని రకాలుగా ఇన్ ఫ్రా స్ట్రక్చర్ ను ఏర్పాటు చేసి తద్వారా కనెక్టివిటీ పెంపొందించాలన్నది ఆలోచన చేస్తున్నాం. ఆంధ్రప్రదేశ్ ను ఆర్థిక పురోభివృద్ధి సాధించే విధంగా, ఉపాధి అవకాశాలు కల్పించే విధంగా, సాంస్కృతిక వైభవాన్ని కొనసాగించే విధంగా, సుస్థిరమైన అభివృద్ధి సాధించే విధంగా పర్యాటకాన్ని తయారు చేయాలన్న ఉద్దేశంతో టూరిజం పాలసీని తయారు చేయడం జరిగింది.ప్రస్తుతం 4.6 శాతం ఉన్న జీవీఏను 28 శాతానికి పెంచాలన్నది ఆలోచన. పర్యాటక రంగం ద్వారా కలుగుతున్న12 శాతం ఉపాధిని 15 శాతానికి పెంచాలన్నది లక్ష్యంగా పెట్టుకున్నాం. విదేశాల నుండి భారతదేశానికి విదేశీ పర్యాటకులు అత్యధికంగా వచ్చే టాప్ 10 రాష్ట్రాల్లో ఆంధ్రప్రదేశ్ ను ఒకటిగా తయారుచేయాలన్న ఆలోచన చేస్తున్నాం. పర్యాటక రంగంలో ఒక పర్యాటకుడు పెట్టే ఖర్చును 1,700 నుండి 25,000 ఖర్చు చేసే విధంగా మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయాలని ఆలోచిస్తున్నాం. ఒక పర్యాటక ప్రాంతంలో పర్యాటకుడు ఐదు రోజులు ఉండే విధంగా టూరిజం సర్క్యూట్లను ఏర్పాటు చేయాలని నిర్ణయించాం. మొత్తం హోటళ్లలో ఉన్న రూమ్ ల సంఖ్యను 3500 నుండి 10,000 కు పెంచాలని ఆలోచిస్తున్నాం. పబ్లిక్ ప్రైవేట్ పార్ట్ నర్ షిప్ విధానంలో ముందుకు వెళ్తూ తద్వారా వచ్చే పెట్టుబడులను రూ.25000 కోట్ల వరకు పెంపొందించాలని ఆలోచిస్తున్నాం. ఇందులో వ్యూహాత్మకమైన ఫిల్లర్స్ ఏర్పాటు చేసుకోవడం జరిగింది. అందులో డైవర్సిఫికేషన్ అండ్ డెస్టినేషన్ డెవలప్‌మెంట్ ప్రధానమైనవి. ఏపీలో 90 శాతం టెంపుల్ టూరిజం మీదే ఆధారపడి ఉంది.

## వారం - వర్జ్యం

తేది : 23-11-2024, శనివారం
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
కార్తీకమాసం, దక్షిణాయనం,
శరదృతువు, కృష్ణపక్షం,
అష్టమి రా.7.58
మఖ రా.7.26
వర్జ్యం : తె.4.23-6.10
2) ఉ.6.18-8.03
దు.ఉ.6.25-7.58
రాహుకాలం - ఉ.9.00-10.30

## వార్తాఫలం

**మేషం :** రుణాలు చేస్తారు. అనుకోని ప్రయాణాలలో నూతన మిత్రుల పరిచయాలు. వివాదాలకు దూరంగా ఉండండి.

**వృషభం :** ఆరోగ్య సమస్యలు ఎదురై చికాకులు పెడతాయి. కొత్త వస్తువులు కొనుగోలు చేస్తారు.

**మిథునం:** కుటుంబ సమస్యలు ఎదురై అధిగమిస్తారు. రుణబాధలు తప్పవు. ఆధ్యాత్మిక చింతన.

**కర్కాటకం :** కొత్త మిత్రుల కలయిక. ఆర్థిక లాభాలు పొందుతారు. విలాస వస్తువులు కొనుగోలు చేస్తారు.

**సింహం:** ముఖ్యమైన పనులలో ఆటంకాలు ఎదురైన అధిగమించి ముందుకు సాగుతారు. కుటుంబ సమస్యలు.

**కన్య :** సంఘంలో కీర్తి ప్రతిష్ఠలు పొందుతారు. సోదరుల నుండి శుభవార్తలు అందుకొంటారు.

**తుల :** అనుకోని సంఘటనలు ఎదురవుతాయి. ఆరోగ్య సమస్యలు ఎదురై చికాకులు పెడతాయి.

**వృశ్చికం:** బంధువుల నుండి ఆసక్తికరమైన వార్తలు అందుకొంటారు. విందు, వినోదాలలో పాల్గొంటారు.

**ధనుస్సు:** బంధువులతో ఏర్పడిన వివాదాలు పరిష్కరించుకొంటారు. శుభకార్యాలలో పాల్గొంటారు.

**మకరం:** అనారోగ్య సూచనలు. ప్రముఖులతో పరిచయాలు పెరుగుతాయి. పనులు నిదానంగా పూర్తి చేస్తారు.

**కుంభం:** ప్రయాణాలలో నూతన పరిచయాలు. దైవదర్శనాలు. సాంకేతిక విద్యలపై ఆసక్తి చూపుతారు.

**మీనం :** బంధువుల నుండి శుభవార్తలు అందుకొంటారు. ప్రయాణాలు లాభిస్తాయి. స్వల్ప అనారోగ్యం.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# అసెంబ్లీ నిరవధిక వాయిదా

>> రూ.7244 కోట్లు మాత్రమే వ్యయం చేశారని వివరించింది. ్లని కాగ్ పేర్కొంది. సబ్సిడీల్లో 88 శాతం మేర విద్యుత్ రాయితీలే ఉన్నాయని కాగ్ పేర్కొంది.. 2023 మార్చి 31 నాటికి ప్రభుత్వ రంగ సంస్థల ద్వారా 1.28 లక్షల కోట్ల బడ్జెట్ లో చూపని రుణాలు తీసుకున్నట్టు వెల్లడించింది. కన్సాలిడేటెడ్ ఫండ్ కు ఇది జమ కాకపోయినా బడ్జెట్ ద్వారానే తిరిగి చెల్లించేలా నిర్ణయాలు తీసుకున్నట్టు స్పష్టం చేసింది. వివిధ కార్పోరేషన్ల నుంచి రూ. 20,872 కోట్ల రుణాల కోసం ప్రభుత్వం గ్యారంటీలు ఇచ్చిందని కాగ్ తెలిపింది. హామీలపై ప్రభుత్వానికి కమిషన్ గా రూ.2015 కోట్లు రావాల్సి ఉన్నా అదేమీ వసూలు కాలేదని తెలిపింది. జీఎస్ డీపీలో ప్రభుత్వ రుణం 27.05 శాతానికి పెరిగిందని నివేదికలో కాగ్ పేర్కొంది.. సమీప భవిష్యత్ లో ఇది రుణస్థిరీకరణ సాధ్యం కాదని సూచిస్తున్నట్టు కాగ్ వెల్లడించింది. బడ్జెటేతర రుణాలతో కలిపి ప్రభుత్వం అప్పు జీఎస్డీపీలో 41.89 శాతంగా ఉందని కాగ్ స్పష్టం చేసింది. రాష్ట్ర ఆర్థిక వ్యవస్థపై ఇది తీవ్ర భారాన్నిసూచిస్తోందని వెల్లడించింది. తొలిసారి శాసనసభలో కాంప్రహెన్సివ్ ఫైనాన్షియల్ మేనేజ్మెంట్ సిస్టం (సీఎఫ్ఎంఎస్)పై కాగ్ నివేదికను ఇచ్చింది. 2018 నుంచి సీఎఫ్ఎంఎస్ ద్వారా ఆర్థిక లావాదేవీలు జరుగుతున్నట్టు స్పష్టం చేసింది. 2019 2021 మధ్య కాలానికి గానూ సీఎఫ్ఎంఎస్ నిర్వహణపై కాగ్ నివేదిక రూపొందించింది. సీఎఫ్ఎంఎస్ భద్రతా వ్యవస్థ, సమాచార గోప్యతపై రాష్ట్ర ఆర్థిక శాఖ, సీఎఫ్ఎంఎస్‌ను నిర్వహించే ఏపీ సీఎఫ్ఎస్ఎస్ సంస్థ కాగ్ కు ఎలాంటి పత్రాలు సమర్పించలేదని వెల్లడించింది. సీఎఫ్ఎంఎస్ వ్యవస్థ భద్రతపై ఆడిట్ చేసేందుకు చేసిన ప్రయత్నాలు ఫలించలేదని కాగ్ నివేదికలో వెల్లడించింది. సీఎఫ్ఎంఎస్ ద్వారా చేసే బిల్లుల చెల్లింపుల్లో నకిలీలను పరిశీలించే ఏర్పాటు లేకపోవటం వల్ల అధిక చెల్లింపులు జరిగాయని కాగ్ తెలిపింది. 2018 నుంచి 2021 వరకూ 1,41,917 బిల్లుల కు సంబంధించి 968 కోట్ల రూపాయల అధిక చెల్లింపులు జరిగాయని పేర్కొంది. ఇది బలహీనమైన ప్రాసెసింగ్ నియంత్రణను బయటపెట్టిందని స్పష్టం చేసింది. అధికంగా చేసిన చెల్లింపులను తిరిగి వసూలు చేయాల్సిందిగా సిఫార్సు చేసినట్టు కాగ్ తెలిపింది.

2018 ఏప్రిల్ నుంచి 2021 సెప్టెంబరు మధ్య 193 ఖజానా అధికారుల పరిధిలో 218 కోట్ల రూపాయలు అధికంగా పెన్షన్ సొమ్ము డ్రా చేసినట్టు కాగ్ వెల్లడించింది. దీనికి కారణమైన అధికారులపై చర్యలకు సిఫార్సు చేసింది. ఆర్థిక శాఖలోని రుణ నిర్వహణా విభాగం ప్రమేయం లేకుండానే 1.44 లక్షల పీడీ ఖాతాలను సృష్టించినట్టు వెల్లడించింది. 2019 మార్చి నుంచి 2021 మార్చి వరకూ పీడీ ఖాతాల్లోని 71,568 కోట్లు మురిగిపోయాయని తేల్చింది. బిల్లులు ఆమోదించి, రద్దు చేసే విధానాలు సహేతుకంగా లేవని కాగ్ తెలిపింది. నిధులు ఉన్నా పేమెంట్ గేట్ వే వద్ద బిల్లులు నిలిపి వేయటం పారదర్శకత లోపాన్ని సూచిస్తోందని పేర్కొంది. ఆర్థిక నిబంధనల ఉల్లంఘన కారణంగా సీఎఫ్ఎంఎస్ ప్రధాన లక్ష్యమైన పారదర్శకతను ఇది నీరుగార్చిందని వెల్లడించింది. సీఎఫ్ఎంఎస్ వ్యవస్థలో లోపభూయిష్ట ప్రక్రియల కారణంగా ఇది ప్రభుత్వ ఆర్థిక క్రమశిక్షణలో అనుకున్న ఫలితాలను అందించటంలో విఫలమైందని పేర్కొంది. కాగ్ నివేదికను వెల్లడించిన అనంతరం శాసనసభ సమావేశాలను నిరవధికంగా వాయిదా వేసినట్టు స్పీకర్ అయ్యన్నపాత్రుడు ప్రకటించారు. దీంతో ఈ నెల 11వదీదీ నుంచి జరుగుతున్న 16వ శాసనసభ రెండవ సమావేశాలు ముగిసాయి.

# బస్తర్‌లో భారీ ఎన్‌కౌంటర్

>> పదర్ కుర్రాజ్ గూడ అటవి ప్రాంతంలో జరిగిన ఎన్ కౌంటర్‌లో మృతిచెందిన మావోయిస్టు వివరాలను ఐజి సుందర్ రాజ్ సుక్మా జిల్లా కిరణ్ చవాన్ వెల్లడించారు.

మృతిచెందిన వారిలో దుధి మాసా ( డివిసిఎం ) సభ్యుడు మాద్వి మాసా ( డివిసిఎం ) సభ్యడు డోరో కోసి ( ఏరియా కమిటీ సభ్యుడు ) కుంజమ్ బమన్ కాటం కోస ( పిఎల్ జిఏ 8 వ బెటాలియన్ సభ్యుడు ) దుధి హంగీ ( దూధి మాసా భార్య) గుర్తించారు.మరో నలుగురు మావోయిస్టు మృత దేహాలను గుర్తించాల్సి ఉందన్నారు. ఎన్ కౌంటర్ అనంతరం ఆప్రాంతంలో గాలించిన భద్రతా బలగాలకు ఒక ఏకే 47 ఎస్ ఎల్ ఆర్ ఇన్సాస్ తో పాటు భారీగా ఆయుధాలు మందుగుండి సామాగ్రి లభ్యమైనట్లు తెలిపారు.

# మహారాష్ట్ర,జార్ఖండ్ భవిష్యత్తు తేలేది నేడే

>> మళ్లీ పాలనపగ్గాలు చేపడతారని చెపుతుంటే ఎన్డీయే కూటమిదే ఈసారి జార్ఖండ్ పగ్గాలని బిజెపినేతలు ఢంకా బజాయిస్తున్నారు. అందరి కళ్లు ఇపుడు వాయనాడు లోక్‌సభ స్థానానికి జరిగిన పోలింగ్‌పైనే ఉన్నాయి. ఈస్థానంలో ఎఐసిసి ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీ వాద్రా పోటీచేయడంతో ఇపుడు ఆమె ఫలితాలపైనే ఎంతో ఉత్కంఠగా నియోజకవర్గప్రజల కాదు ఇక దేశం మొత్తం ఆసక్తితోచూస్తోంది. ఇక మహారాష్ట్రలో ఎన్నికలు ఈసారి రాజకీయ పార్టీల్లో చీలిక వర్గాలమధ్య జరుగుతున్న పోటీగానే చెప్పవచ్చు. మహామహులందరూ ఈ పోటీలో ఉన్నారు. సీఎం పీఠంపై ఎవరికి వారు తమకే ఖాయం అని చెప్పుకుంటున్నా ఎన్నికల ఫలితాలు ఎలా ఉంటాయోనన్న గుబులు అందరిలోనూ నెలకొంది. ముఖ్యంగా అటు ఎన్సీపీ చీలిక వర్గాలు, ఇటు శివసేన చీలిక వర్గాల్లోనే ఈ ఆదుర్దా ఎక్కువ కనిపిస్తోంది. అదేవిధంగా హర్యానా ఓటమినుంచి గుణపాఠం నేర్చుకున్న కాంగ్రెస్ పార్టీ ఈసారి మహారాష్ట్రలోను, అటు జార్ఖండ్‌కూటమితోను అధికారంలోకి రావాలని గట్టి పట్టుదలతో ఉంది.



## THE GOVERNMENT OF BODOLAND
Results of 22/11/2024
M.R.P. ₹.2/-

**FUTURE SERIES Dr No:21**
1st Prize Rs.100000/- 179523
2nd Prize Rs.7000/- 29340
3rd Prize Rs.3500/-
04815 07996 10265 10922 31396
41398 42480 60412 61263 90429
4th Prize Rs.200/-
0073 0167 0619 2367 3561
3787 4443 4760 6874 7751
5th Prize Rs.100/-
0520 1559 1744 4197 6922
7121 8127 8690 8746 9405
6th Prize Rs.50/-
0014 1592 3283 5048 6126 8812
0054 1863 3286 5110 6256 8816
0112 1985 3341 5225 6353 9068
0129 2087 3458 5318 6579 9098
0268 2148 3724 5473 6613 9193
0273 2259 3891 5507 6876 9194
0378 2302 3945 5562 7161 9245
0415 2503 3997 5594 7329 9429
0531 2532 4031 5615 7414 9482
0626 2542 4256 5619 7431 9519
0776 2561 4287 5774 7795 9537
0789 2717 4389 5850 8429 9556
0891 2839 4426 5918 8498 9750
0998 2875 4482 5925 8501 9812
1223 2915 4515 5926 8507 9859
1341 2918 4710 6102 8617
1412 3096 4911 6105 8708

**SINGAM SERIES Dr No:21**
1st Prize Rs.100000/- 038524
2nd Prize Rs.7000/- 00471
3rd Prize Rs.3500/-
28032 28754 56435 59468 62234
64956 68398 80887 89736 97384
4th Prize Rs.200/-
0193 0617 0685 3344 4091
6620 7479 7499 7631 9659
5th Prize Rs.100/-
1334 2252 4332 4597 5402
6652 8070 8307 8679 9898
6th Prize Rs.50/-
0026 1937 4397 5193 6826 8494
0056 1967 4454 5213 6851 8563
0204 2140 4524 5341 6883 8793
0215 2198 4553 5388 7074 8809
0526 2413 4556 5583 7093 8984
0699 2472 4559 5670 7176 9014
0789 2585 4688 5851 7207 9037
0880 2914 4721 6015 7212 9187
1101 2934 4723 6036 7214 9191
1221 3034 4729 6194 7576 9381
1276 3338 4865 6206 7630 9496
1318 3468 4873 6247 7662 9685
1367 3496 4958 6259 7718 9784
1619 3559 4985 6358 7767 9922
1660 3617 4996 6482 8150 9979
1783 3620 5069 6529 8245
1926 4040 5076 6778 8391

**KUIL SERIES Dr No:21**
1st Prize Rs.100000/- 749989
2nd Prize Rs.7000/- 45245
3rd Prize Rs.3500/-
08521 08529 10820 24063 30544
38220 47950 61765 85143 98933
4th Prize Rs.200/-
1529 1686 1818 2341 4173
4375 5647 5711 5737 6727
5th Prize Rs.100/-
0014 0699 2625 4027 6373
6851 6916 7242 8241 9432
6th Prize Rs.50/-
0395 2147 3629 5608 7089 8864
0425 2159 3767 5620 7213 9082
0505 2348 3841 5684 7399 9106
0524 2547 3858 5834 7631 9302
0954 2578 4064 5920 7689 9422
1040 2873 4126 5963 7713 9489
1159 2879 4141 6036 7881 9531
1218 2887 4245 6088 7914 9697
1333 2903 4423 6121 7991 9738
1460 2994 4450 6151 8063 9761
1565 3181 4700 6378 8193 9762
1623 3250 5029 6460 8507 9764
1661 3432 5075 6578 8538 9845
1874 3481 5188 6606 8569 9863
1906 3496 5358 6852 8648 9923
2040 3527 5406 6873 8673
2112 3561 5434 7068 8791

**ROSA SERIES Dr No:21**
1st Prize Rs.100000/- 276600
2nd Prize Rs.7000/- 93278
3rd Prize Rs.3500/-
04689 09473 30318 60073 62297
68884 72193 88864 97292 98990
4th Prize Rs.200/-
0460 0920 1502 5805 6906
7626 8144 8388 9420 9641
5th Prize Rs.100/-
1474 1585 1889 2915 3440
5205 5386 5426 5900 6051
6th Prize Rs.50/-
0017 1202 2603 4535 5979 8599
0039 1252 2626 4558 5984 8673
0121 1309 2838 4765 6423 8743
0226 1405 2854 4793 6554 8803
0231 1519 3053 4806 6733 8916
0256 1551 3317 4959 6945 8957
0294 1620 3372 5036 7190 9156
0317 1622 3409 5052 7244 9225
0511 1710 3447 5105 7294 9229
0611 1745 3498 5132 7500 9467
0782 1776 3512 5133 7930 9590
0843 1888 3561 5147 8019 9711
0942 1929 3586 5343 8060 9717
1025 1966 3631 5581 8229 9791
1028 1973 3738 5874 8241 9974
1103 1996 3848 5896 8288
1196 2131 4321 5935 8560

**DEAR SERIES Dr No:21**
1st Prize Rs.100000/- 788866
2nd Prize Rs.7000/- 22961
3rd Prize Rs.3500/-
00387 09889 16661 28267 41964
51657 52321 62149 70260 94338
4th Prize Rs.200/-
0437 3000 3504 4168 4365
4942 5066 5725 8239 9759
5th Prize Rs.100/-
0064 0690 2845 2924 3151
5193 5531 5834 6722 6822
6th Prize Rs.50/-
0022 1462 3247 4965 6033 7778
0032 1547 3303 5054 6068 7977
0161 1792 3362 5093 6092 8175
0465 1839 3404 5124 6409 8373
0626 1851 3471 5161 6419 8425
0737 1937 3571 5164 6478 8628
0758 2104 3653 5184 6520 8662
0792 2138 3780 5198 6589 8871
0808 2268 4096 5236 6766 8977
0834 2334 4281 5284 7006 9040
0844 2372 4309 5360 7025 9105
0879 2389 4467 5450 7090 9211
1103 2545 4553 5745 7198 9398
1158 2802 4568 5906 7271 9719
1201 2898 4772 5981 7291 9790
1355 3134 4836 5984 7458
1451 3146 4964 6001 7751

**THANGAM SERIES Dr No:21**
1st Prize Rs.100000/- 428391
2nd Prize Rs.7000/- 72164
3rd Prize Rs.3500/-
14904 31209 31511 34016 39920
48690 60833 71906 76140 94607
4th Prize Rs.200/-
0716 1349 3479 4059 4610
5461 6709 8046 8398 9669
5th Prize Rs.100/-
1052 2810 3448 4919 5750
6408 6688 8616 8710 9431
6th Prize Rs.50/-
0285 2115 3812 5321 7007 9142
0321 2191 3816 5465 7025 9170
0337 2249 3990 5473 7026 9182
0370 2276 4077 5668 7200 9205
0502 2306 4084 5731 7314 9368
0718 2307 4154 5773 7428 9420
0793 2362 4333 5836 7620 9498
0869 2611 4351 5982 7749 9535
0989 2820 4411 5989 7852 9556
1046 2865 4590 6002 8127 9601
1137 2923 4761 6335 8212 9615
1256 2955 4804 6353 8624 9621
1386 3046 4928 6459 8723 9713
1475 3348 5068 6674 8748 9732
1910 3458 5133 6693 8888 9838
1979 3599 5158 6960 8961
2074 3682 5240 7001 9119

## THE GOVERNMENT OF BODOLAND
Results of 22/11/2024
M.R.P. ₹.2/-

**ABBLE SERIES Dr No:21**
1st Prize Rs.100000/- 899870
2nd Prize Rs.7000/- 28465
3rd Prize Rs.3500/-
05320 05532 21091 28864 29029
55967 63568 71741 75303 97518
4th Prize Rs.200/-
0223 0380 1413 1481 4680
5353 7495 9192 9530 9959
5th Prize Rs.100/-
0481 0713 3532 3606 5181
6594 7219 7978 8511 9821
6th Prize Rs.50/-
0036 1410 2910 4564 6238 8367
0125 1573 2949 4660 6285 8485
0163 1690 3003 4811 6323 8496
0185 1906 3028 4958 6390 8508
0265 1928 3058 5197 6464 8541
0352 2048 3308 5205 6551 8660
0547 2113 3378 5350 6651 9036
0714 2178 3398 5463 7080 9125
0760 2211 3533 5674 7285 9458
0916 2276 3688 5722 7632 9495
0987 2285 3703 5817 7795 9561
1053 2384 3780 5832 7876 9686
1097 2396 3817 6054 7954 9740
1206 2487 4043 6105 8025 9855
1237 2497 4386 6163 8034 9909
1253 2683 4484 6164 8145
1297 2730 4548 6227 8173

**NALLANERAM SERIES Dr No:21**
1st Prize Rs.100000/- 936231
2nd Prize Rs.7000/- 65407
3rd Prize Rs.3500/-
13436 21321 32621 39043 57354
57787 74705 88724 91073 92942
4th Prize Rs.200/-
0162 0472 0912 4132 4408
4613 5173 8483 9372 9984
5th Prize Rs.100/-
1379 1630 1951 2212 2799
6212 6584 6871 7372 9822
6th Prize Rs.50/-
0201 1977 3626 5767 7254 8977
0305 2186 3694 5788 7275 8983
0407 2327 3840 5909 7355 9027
0560 2369 4160 6126 7405 9033
0784 2530 4419 6150 7504 9055
0872 2565 4544 6185 7734 9099
0959 2678 4789 6201 7756 9136
1015 2813 4804 6204 7797 9137
1054 2822 5042 6354 7817 9170
1063 2853 5045 6355 7958 9178
1067 2866 5088 6379 8099 9269
1561 3051 5297 6425 8158 9329
1594 3128 5347 6765 8369 9473
1737 3226 5703 6842 8521 9609
1797 3368 5712 7083 8807 9963
1969 3373 5737 7140 8869
1974 3467 5766 7179 8964

**KUMARAN SERIES Dr No:21**
1st Prize Rs.100000/- 174321
2nd Prize Rs.7000/- 57118
3rd Prize Rs.3500/-
02183 05674 13847 16662 26531
39464 61788 65110 70940 89884
4th Prize Rs.200/-
0120 0548 0665 1088 1476
2658 3523 6201 6980 9456
5th Prize Rs.100/-
0127 1423 1489 2430 2537
3406 4205 6016 8650 9742
6th Prize Rs.50/-
0190 1527 2683 5151 6735 8369
0200 1597 2855 5160 6739 8463
0495 1753 2876 5228 6817 8894
0586 1836 3369 5265 7071 8905
0688 1910 3508 5380 7198 8952
0752 1932 3525 5618 7212 9010
0780 2021 3700 5634 7309 9136
0784 2128 3940 5788 7323 9372
0820 2163 4261 5890 7332 9457
0942 2185 4266 6048 7381 9535
0943 2244 4269 6129 7459 9545
0971 2280 4368 6240 7793 9592
1042 2464 4389 6268 8015 9822
1247 2498 4499 6353 8037 9878
1393 2604 4858 6403 8285 9991
1494 2637 4901 6524 8324
1495 2654 5017 6690 8326

**VISHNU SERIES Dr No:21**
1st Prize Rs.100000/- 746470
2nd Prize Rs.7000/- 35153
3rd Prize Rs.3500/-
13229 16215 29651 33447 41170
45469 49892 64301 64841 85714
4th Prize Rs.200/-
1707 2068 3357 3530 4906
5184 5554 6299 7828 8023
5th Prize Rs.100/-
1606 2352 4506 5441 5660
6875 6888 8154 9456 9737
6th Prize Rs.50/-
0221 2161 3744 6155 7112 8807
0359 2335 3785 6182 7113 8873
0432 2343 4029 6346 7235 8958
0541 2391 4115 6464 7391 9459
1161 2512 4338 6466 7441 9479
1325 2703 4385 6546 7461 9506
1327 2783 4657 6577 8004 9507
1556 2815 4815 6661 8056 9524
1608 2963 4985 6714 8103 9636
1665 2968 5066 6807 8288 9705
1714 3001 5186 6850 8320 9747
1715 3414 5625 6961 8394 9820
1721 3425 5662 6963 8419 9853
1730 3430 5762 6991 8488 9942
2017 3528 5918 6992 8592 9983
2032 3603 5936 7082 8699
2118 3727 5955 7093 8754

**SWARNALAXMI SERIES Dr No:21**
1st Prize Rs.100000/- 241666
2nd Prize Rs.7000/- 63405
3rd Prize Rs.3500/-
17336 17903 28841 39823 41388
52307 52915 74929 85618 96844
4th Prize Rs.200/-
0996 1208 1339 1614 1655
2383 2482 5057 7669 8441
5th Prize Rs.100/-
0078 1466 2824 3391 4819
7151 8143 8248 9073 9360
6th Prize Rs.50/-
0155 1836 3149 5243 6556 8639
0232 1868 3239 5264 6600 8707
0320 1991 3321 5327 6736 8722
0344 1992 3466 5442 6802 8920
0393 1996 3775 5480 6904 9124
0394 2029 4017 5523 7193 9133
0403 2036 4047 5556 7303 9173
0523 2064 4084 5574 7457 9184
0765 2141 4105 5705 7494 9410
0858 2196 4292 5841 7745 9452
0914 2211 4305 5849 7795 9589
1083 2358 4371 5876 8177 9656
1209 2554 4515 5891 8184 9782
1220 2658 4527 6123 8279 9845
1303 2731 4625 6246 8517 9950
1472 2807 4754 6278 8592
1604 2964 4973 6457 8597

**LION SERIES Dr No:21**
1st Prize Rs.100000/- 262318
2nd Prize Rs.7000/- 49801
3rd Prize Rs.3500/-
16772 27611 27959 38538 49395
51514 62659 73784 84806 95442
4th Prize Rs.200/-
0127 2615 2783 3252 3552
5510 7354 8589 8828 8878
5th Prize Rs.100/-
1477 2226 2623 3098 3666
4916 5345 6184 7378 8675
6th Prize Rs.50/-
0076 1975 3100 5288 6977 9124
0214 1992 3176 5294 6981 9233
0225 2276 3311 5407 7052 9314
0294 2384 3461 5646 7260 9320
0476 2389 3470 5973 7328 9337
0495 2395 3476 6091 7357 9420
0540 2398 3647 6098 7561 9463
0781 2474 3821 6107 7677 9640
0867 2589 3975 6198 7738 9708
1033 2773 4376 6474 7985 9759
1050 2781 4432 6568 8078 9760
1263 2803 4542 6625 8122 9790
1377 2843 4857 6784 8140 9897
1380 2847 4912 6819 8375 9924
1520 2922 4999 6832 8588 9986
1661 2988 5197 6833 8669
1826 3095 5239 6878 9102

23-11Pg3exHMNWJQERL.qxd:23-11Pg3exHMNWJQERL.qxd 01/01/01 8:11 AM Page 1





## ఇక ప్రజల ఆస్తులకు పూర్తి రక్షణ..
# కబ్జాదారులకు ఖబడ్దార్
### మంత్రి అనగాని సత్యప్రసాద్
### - భూ దురాక్రమణ చట్టాన్ని ఆమోదించిన అసెంబ్లీ

**విజయవాడ నవంబర్ 22 ప్రభాతవార్త ప్రతినిధి:**భూదురాక్రమణ బిల్లు 2024ను శుక్రవారం నాడు శాసనమండలి ఆమోదించింది. గురువారం నాడే ఈ బిల్లును శాసనసభ కూడా ఆమోదించింది. దీంతో త్వరలోనే రాష్ట్రపతి ఆమోదం పొందిన వెంటనే ఈ బిల్లు చట్టంగా మారనుంది. ఈ బిల్లును శాసనమండలిలో ప్రవేశపెడుతూ ఇక ప్రజల ఆస్తుకు పూర్తి రక్షణ లభిస్తుందని రాష్ట్ర రెవిన్యూ రిజిస్ట్రేషన్స్ అండ్ స్టాంప్స్ శాఖా మంత్రి అనగాని సత్యప్రసాద్ పేర్కొన్నారు. ఏపీలో భూదురాక్రమణ తీవ్రమైన సమస్యగా మారిందని దీంతో భూ యజమానులు చాలా కష్టనష్టాలు పాలవుతున్నారని వారికి రక్షణ కల్పించేందుకే ఈ చట్టాన్ని తీసుకొచ్చినట్లు చెప్పారు. ఇక నుండి భూ కబ్జాలు చేయాలంటే భూదురాక్రమణదారులు భయపడిపోతారని అన్నారు. గత ఐదేళ్లలో వైసీపీ నేతలు, కబ్జా చేయటమే దినచర్యగా మార్చుకునిరాష్ట్రంలో వేలాది ఎకరాలు కబ్జాలు చేశారన్నారు. నకిలీ పత్రాలతో బెదిరింపులు, భూదురాక్రమణలు, వైసీపీ నాయకుల దౌర్జన్యాలు, దాడులు, బలవంతపు రిజిస్ట్రేషన్ వంటి అక్రమాలను ఈ చట్టం అరికట్టనుందన్నారు. ప్రజలు చెమటోడ్చి సంపాదించుకున్న ఆస్తికి ఈ చట్టం రక్షణ కల్పిస్తుందన్నారు. ఈ చట్టం అటు పట్టణ ప్రాంతాలతోపాటు ఇటు గ్రామీణ ప్రాంతాలకు కూడా వర్తిస్తుందని, అంటే రాష్ట్రం మొత్తానికి వర్తిస్తుందని చెప్పారు. ఈ చట్టం కింద నేరం నిరూపించబడితే 10 నుండి 14 ఏళ్ల పాటు జైలు శిక్ష తో పాటు కబ్జా చేసిన భూమి యొక్క మార్కెట్ విలువకు సమానంగా అపరాధ రుసుం విధించడం జరుగుతుందన్నారు. భూమిని దురక్రామణ చేయాలని ప్రయత్నించినా కానీ, భూ దురాక్రామణ చేసే వారికి ఆర్థిక సహాయం చేసినా కానీ నేరంగా పరిగణిస్తారని చెప్పారు. భూదురాక్రమణలపై ఫిర్యాదులు స్వీకరించేందుకు కలెక్టర్ ఆధ్వర్యంలో కమిటీ ఏర్పాటుచేస్తామని చెప్పారు.

భూదురాక్రమణ కేసుల విచారణకు ప్రత్యేక కోర్టులు ఏర్పాటు చేస్తామన్నారు. భూదురాక్రమణ కేసులను విచారణ ప్రారంభమైన ఆరునెలల్లోగా పరిష్కరిస్తామని మంత్రి అనగాని తెలిపారు.

గుజరాత్ చట్టం తరహాలోనే కఠిన శిక్షలను పొందుపరుస్తూ ఈ చట్టాన్ని రూపొందించినట్లు మంత్రి అనగాని సత్యప్రసాద్ తెలిపారు.



## వైఎస్సార్సీ హయాంలో రూ.331 కోట్ల ఉపాధి హామీ నిధుల మళ్లింపు
### డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్

**విజయవాడ నవంబర్ 22 ప్రభాతవార్త ప్రతినిధి:** జాతీయ ఉపాధి హామీ పథకం ద్వారా రూ.4500కోట్లతో 30 వేల పనులు చేపట్టినట్లు డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ తెలిపారు. సంక్రాంతి లోపు వీటిని పూర్తి చేస్తామన్నారు. శాసనసభలో ప్రశ్నోత్తరాల సందర్భంగా సభ్యులుఅడిగిన ప్రశ్నలకు ఆయన సమాధానమిచ్చారు. గతంలో వైకాపా హయాంలో ఉపాధి పథకం నిధుల మళ్లింపు, జాబ్ కార్డుల్లో జరిగిన అవకతవకలపై విచారణ చేస్తున్నట్లు చెప్పారు. సాగు పనులను ఉపాధి హామీకి అనుసంధానపై పరిశీలిస్తామని చెప్పారు. ఉపాధి హామీ కొంద కాలువల్లో పూడిక, గుర్రపుడెక్క తొలగింపు పనులు చేయవచ్చన్నారు. శ్మశానాల ప్రహరీ గోడల నిర్మాణం చేపట్టవచ్చని పేర్కొన్నారు. గతంలో రూ.331 కోట్ల ఉపాధి హామీ నిధుల మళ్లింపుపై విచారణ చేస్తున్నట్లు వివరించారు. గత ప్రభుత్వం అన్ని వ్యవస్థలను నాశనం చేసిందని విమర్శించారు.ఎన్ఆర్ఈజీఎస్ పై సభ్యులు అడిగిన ప్రశ్నకు డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ సమాధానం ఇచ్చారు. ఎన్ఆర్ఈజీఎస్ అనేది డిమాండ్ ఆధారిత పథకమని తెలిపారు.నైపుణ్యం లేని మ్యానువల్ పనిని చేయడానికి వయోజనులకు 100 రోజులు పనిని కల్పిస్తున్నామని తెలిపారు.కేంద్ర ప్రభుత్వం ఆమోదంతో ఈ పనులు చేపడుతున్నామని అన్నారు. ఎన్ఆర్ఈజీఎస్‌లో కొత్తగా పనికోసం నమోదు చేసుకున్న వారికి జాబ్ కార్డులు 15 రోజుల్లోగా ఇవ్వడం జరుగుతుందని వివరించారు. అయిదు కిలోమీటర్లలోపు పనిని కలిపిస్తున్నామని అన్నారు. జగన్ అవినీతి అంతర్జాతీయ స్థాయికి చేరుకుందని ఆరోపించారు.అసెంబ్లీలో సభ్యులు చెప్పిన విషయాలను నోట్ చేసుకున్నామని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ తెలిపారు. రూ. 5400 కోట్ల రూపాయలు వేజ్, మెటీరియల్ కాంపొండ్‌తో నిధులు వచ్చాయన్నారు. జగన్ ప్రభుత్వం రూ.13వేల కోట్లు దారి మళ్లించిందని. ఈ అంశంపై లోతైన విచారణ చేపట్టాలని అధికారులకు ఆదేశించారు.

## ప్రభుత్వం ప్రతిపక్షానికి ఇవ్వాల్సిన పిఏసి చైర్మన్‌ను ఇవ్వడం లేదు
### - ఎమ్మెల్యే పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి

**సచివాలయం,నవంబర్ 22,ప్రభాతవార్త :** ఇప్పటివరకు ప్రతిపక్షానికి పిఏసి చైర్మన్ ఇచ్చారు.ఈ ప్రభుత్వం అందుకు విరుద్ధంగా తీర్మానించింది.ఇది సరికాదని పెద్దిరెడ్డి విమరి ్శంచారు.ప్రతిపక్ష హోదా లేని పార్టీలకు అనేకసార్లు పిఏసి చైర్మన్ ఇచ్చారు.పార్లమెంట్‌లో సైతం ప్రతిపక్ష హోదా లేని పార్టీలకు పిఏసి చైర్మన్ అనేక పర్యాయాలు ఇచ్చారు.పబ్లిక్ అకౌంట్ ్స కమిటి ప్రభుత్వ తప్పులను ఎత్తి చూపుతుంది.అందుకు ఆనవాయితీగా ప్రతిపక్ష ఎమ్మెల్యకు ఇచ్చారు.ప్రపంచంలో ప్రజాస్వామ్య దేశాల్లో అన్నింటా ప్రతిపక్షానికే పిఏసి ఇచ్చారు.తాలిబన్లు పాలిస్తున్న ఆఫ్ఘనిస్తాన్‌లో మాత్రమే ప్రతిపక్షానికి పిఏసి లేదు. పార్లమెంట్‌లో అనేక కుంభకోణాలు పిఏసి నే వెలికి తీసింది.2జి స్పెక్ట్రమ్ కుంభకోణం,కోల్‌గేట్ స్కామ్,కామన్‌వెల్త్ గేమ్ ్స కుంభకోణం పిఏసినే బయటపెటి ్టంది. 1994లో కాంగ్రెస్ పార్టీకి ప్రతిపక్షహోదా లేకపోయినా కాంగ్రెస్‌కి పిఏసి చైర్మన్ ఇచ్చారు.మాకు గతంలో 151 మంది ఎమ్మెల్యేలు బలం ఉన్నా టిడిపి ఎమ్మెలే ్య పయావుల కేశవ్ కి పిఏసి చైర్మన్ ఇచ్చాం, సభలో ప్రతిపక్ష హోదా అడిగినా ఇవ్వలేదు. పిఏసి కి ఎన్నికలు నిర్వహించడం దురదృష్టం, అందుకే ఈ ఎన్నికలను బహిష్కరిస్తున్నాం.

# గౌతమ్ అదానీ దేశం, జగన్ ఆంధ్రప్రదేశ్ పరువు తీశారు
### - పిసిసి అధ్యక్షురాలు వైఎస్ షర్మిల



**విజయవాడ,నవంబరు22,ప్రభాతవార్తప్రతినిధి:** ని ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల అన్నారు. వైఎస్ జగన్‌కు పారిశ్రామికవేత్త గౌతమ్ అదానీ 1,750 కోట్ల రూపాయల లంచం ఇచ్చినట్లు అమెరికా ఏజెన్సీల దర్యాప్తులో స్పష్టంగా వెల్లడైందని షర్మిల తెలిపారు. ఆమె ఈ మేరకు ఏపీ పీసీసీ కార్యాలయం నుంచి ప్రకటన విడుదల చేసారు. అమెరికా ఏజెన్సీలు గౌతమ్ అదానీ, మరికొందరిపై అభియోగాలు చేశాయని అన్నారు. గౌతమ్ అదానీ భారత్‌లో కొన్ని ఒప్పందాలు చేసుకున్నారని, కొన్ని రాష్ట్రాలకు చెందిన సీఎంలకు లంచాలు ఇచ్చినట్లు వెల్లడైందని పేర్కొన్నారు. రూ.2,100 కోట్లు లంచాలు ఇచ్చినట్లు వెల్లడించారని, అందులో ఏపీ ఉన్నతాధికారికి రూ.1,750 కోట్లు లంచం ఇచ్చినట్లు పేర్కొన్నారని షర్మిల తెలిపారు. ఆధారాలు ఉన్నందున కేసులు పెట్టినట్లు అమెరికా ఏజెన్సీలు వెల్లడించాయన్నారు. గౌతమ్ అదానీపై విచారణ చేస్తే ఈ విషయం వెల్లడైందని, రూ.1,750 కోట్లు జగన్‌కు లంచం ఇచ్చినట్లు స్పష్టంగా తెలుస్తోందని అన్నారు. అమెరికా ఏజెన్సీలు బయటపెట్టే వరకు విషయం తెలియలేదన్న షర్మిల, గౌతమ్ అదానీ దేశం పరువు, జగన్ ఆంధ్రప్రదేశ్ పరువు తీశారని మండిపడ్డారు. ఒక్క ఒప్పందంలో జగన్‌కు రూ.1,750 కోట్లు లంచం ముట్టిందని, రాష్ట్ర ప్రజలపై రూ.17,500 కోట్ల భారం పడిందని స్పష్టంచేశారు. ఇది ఆంధ్ర రాష్ట్ర ప్రజలను తాకట్టు పెట్టడం కాదా అని షర్మిల ప్రశ్నించారు. 20 ఏళ్ల ఒప్పందంతో రాష్ట్ర ప్రజలపై రూ.లక్ష కోట్లు భారం పడుతుందని, ఇతర రాష్ట్రాలకు రూ.1.99కే ఇస్తుంటే ఏపీలో ఎక్కువ ధరకు ఒప్పందం చేసుకున్నారని తెలిపారు. ఇదొక్కటే కాదని అదానీతో చాలా ఒప్పందాలు చేసుకున్నారని వెల్ల డించారు. అదా నీతో ఒప్పం దాల్లో ఎంత లంచం వచ్చి ఉం డాలని ప్రశ్నిం చిన షర్మిల, కృష్ణ పట్నం పోర్టు, డేటా సెంటర్‌కు భూములు కట్టబెట్టారని అన్నారు. బీచ్ శాండ్ మైనింగ్, సబ్ మెరైన్‌లో ఎంత లంచం వచ్చి ఉంటుందని నిలదీశారు.

# టిడిపి, వైఎస్సార్సీని ప్రజలు గమనిస్తున్నారు..
## పోలీసులు వేధించినా ధైర్యంతో నిలిచిన టిడిపి కార్యకర్తలు: మంత్రి లోకేష్



**విజయవాడ,నవంబరు 22,ప్రభాతవార్తప్రతినిధి:** తెలుగుదేశం శ్రేణుల ధైర్యాన్నీ వైఎస్సార్సీపీ శ్రేణుల పిరికితనాన్ని ప్రజలు గమనిస్తున్నారని మంత్రి నారా లోకేశ్ అన్నారు. గత ఐదేళ్లు తెలుగుదేశం శ్రేణుల్ని పోలీసులు అక్రమ కేసులతో ఎంత వేధించినా కార్యకర్తలు ధైర్యంగా నిలబడ్డారని తెలిపారు. వైఎస్సార్సీపీ కార్యకర్తలు పెట్టిన అసభ్యకర పోస్టులపై ఇప్పుడు పోలీసులు చిన్న నోటీసు ఇస్తున్నా రాజకీయ సన్యాసం అంటూ వైఎస్సార్సీపీ నేతలు పిరికితనం చాటుతున్నారని ఎద్దేవా చేశారు.అసెంబ్లీలో ఆయన మాట్లాడుతూ నాడు తెలుగుదేశం శ్రేణులు తప్పుచేయలేదు కాబట్టే అక్రమ కేసుల్ని ధైర్యంగా ఎదుర్కొంటూ పోరాటం చేశారని వెల్లడించారు. వైఎస్సార్సీపీ శ్రేణులు తప్పు చేసి అడ్డంగా దొరికారు కాబట్టే సారీలు, రాజకీయ సన్యాసాలు అంటున్నారని మండిపడ్డారు. ప్రభుత్వం తప్పు చేసిన ఏ ఒక్కరినీ వదలదని లోకేశ్ స్పష్టం చేశారు. అసెంబ్లీ లాబీలో మీడియాతో చిట్ చాట్ చేశారు. సామాజిక మాధ్యమాల్లో పోస్టులపై ప్రభుత్వం సీరియస్ గా ఉందని పేర్కొన్నారు. జగన్ తన అభ్యర్థులు కమిటీల ఓటింగ్ కు వస్తున్నారా అని ఎమ్మెల్యేలను ఆరా తీశారు. బలం లేనప్పుడు పోటీ ఎందుకు పెట్టాలని ప్రశ్నించారు. ఓటింగ్ కు రావాలా వద్దా అనే మీమాంసలో ఎందుకు పడాలన్నారు.ఇక ఆయా నియోజకవర్గాల్లో వచ్చిన ఓట్లపై ఎమ్మెల్యేలతో లోకేశ్ చర్చించారు. ప్రజలు ఎక్కువ ఓట్లు వేసి గెలిపించారంటే వారి ఆశలు కూడా ఎక్కువగానే ఉన్నాయనే విషయం మర్చిపోకూడదని స్పష్టం చేశారు. జాగ్రత్తగా పని చేయమని బాధ్యతనిస్తూ ఎక్కువ ఓట్లతో మనల్ని ప్రజలు గెలిపించారన్నారు. ఎమ్మెల్యేల వినతులపై లోకేశ్ స్వయంగా స్టేటస్ రిపోర్ట్ ఇచ్చారు. ఎమ్మెల్యేలు తనకు ఇచ్చిన ప్రతీ వినతిపత్రంలో ఎన్ని పరిష్కారమయ్యాయి, అలాగే కాని వాటికి గల కారణాలు వివరిస్తూ స్టేటస్ రిపోర్ట్ ఇచ్చారు. కేంద్ర మంత్రులకు వినతిపత్రం ఇస్తే వారు సమాధానం ఇస్తున్న విధానాన్ని ఇక్కడా అమలు చేస్తున్నామని వెల్లడించారు. రానున్న రోజుల్లో ఈ విధానాన్ని మరింత పటిష్టం చేస్తామన్నారు. స్కూళ్ల సమయం పెంపు పై భిన్నాభిప్రాయాలు వస్తున్నాయని ఎమ్మెల్యేలు లోకేశ్ దృష్టికి తెచ్చారు. తనకూ ఈ అంశంపై ఫీడ్ బ్యాక్ వచ్చిందన్న మంత్రి పైలట్ ప్రాజెక్టుగా మాత్రమే దీనిని అమలు చేస్తున్నామని, ఫీడ్ బ్యాక్ తగ్గట్లు నిర్ణయాన్ని మార్చుకుంటామని తెలిపారు. విద్యార్థుల్లో శారీరక, మానసిక వికాసం పెంచేలా స్పోర్ట్స్ యాక్టివిటీస్ పెంచుతామని మంత్రి లోకేశ్ స్పష్టం చేశారు.

## రాష్ట్రంలో రైళ్ల నిర్వహణ,వాణిజ్య విభాగం అధికారుల బదలీలు!



గుంతకల్లు రైల్వే డిసిఎంగా నియమితులైన శ్రీకాంత్‌రెడ్డి

**గుంతకల్లు రైల్వే, నవంబరు 22,ప్రభాతవార్త** రాష్ట్రంలోని దక్షిణ మధ్య రైల్వే ఆపరేటింగ్, కమర్షియల్ విభాగాల అధికారులను బదిలీలు చేస్తూ శుక్రవారం సంబంధిత ఉన్నతాధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. గుంతకల్లు కమర్షియల్ విభాగంలో డిసిఎంగా,సీనియర్ స్కేల్ గ్రేడ్‌లో పనిచేస్తున్న ఐఆర్‌టిఎస్ అధికారి జి సోమశేఖర్ నాయుడును విజయవాడ డివిజన్ డిఓఎంగా బదిలీ చేశారు. ఆయన స్థానంలో నైరుతి రైల్వే బెంగళూరు డివిజన్‌లో డిఓఎంగా పనిచేస్తున్న యస్ శ్రీకాంత్‌రెడ్డిని గుంతకల్లు డిసిఎంగా నియమించారు. ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా వనపర్తి నివాసి అయిన శ్రీకాంత్‌రెడ్డి విద్యాభ్యాసం వనపర్తి,నాగర్ కర్నూల్‌లలో జరిగింది.

## రాష్ట్ర సృజనాత్మక, సంస్కృతి సమితి చైర్ పర్సన్ గా పదవీ బాధ్యతలు స్వీకరించిన తేజస్వి పొడపాటి
### -ప్ర త్యేక అభినందనలు తెలియజేసిన సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్..



రైటప్: తేజస్వి చేత ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సృజనాత్మక, సంస్కృతి సమితి చైర్ పర్సన్ గా ప్రమాణ స్వీకారం చేయిస్తున్న మంత్రి కందుల,పక్కన ఉపసభాపతి రఘురామ

**విజయవాడ, నవంబరు22, ప్రభాత వార్త ప్రతినిధి:**ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సృజనాత్మక మరియు సంస్క ృతి సమితి చైర్ పర్సన్ గా పదవీ బాధ్యతలు తేజస్వి పొడపాటికి స్వీకరిం చారు.విజయవాడ పర్యాటక కార్యాలయంలో తేజస్వితో మంత్రి కందుల దుర్గేష్ ప్రమాణ స్వీకారం చేయించారు.ఈ సందరన భంగా ఆయన మాట్లాడుతూ రాష్టాన్ని గాడిన పెట్టేందుకు ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి చేస్తున్న ప్రయత్నంలో భాగస్వామ్యులం అవుదామని మంత్రి దుర్గేష్.పిలుపునిచ్చారు. .కళలకు, సంస్క ృతి, సంప్రదాయాలకు పుట్టినిల్లు అయిన ఆంధ్రప్రదేశ్ లో సాంస్క ృతిక పునరుజ్జీవం ఉద్భవించాలని ఆకాంక్షించారు.. ఐటీ రంగంలో నిష్ణాతురాలైన తేజస్వి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సృజనాత్మక, సంస్క ృతి సమితి చైర్ పర్సన్ గా సృజనాత్మకతను వెలికితీసి తన పదవికి సంపూర్ణ న్యాయం చేస్తుందని ధీమా వ్యక్తం చేసిన మంత్రి దుర్గేష్ జనపద కళలను బ్రతికించేందుకు తేజస్వి, గుమ్మడి గోపాలకృష్ణలు సమ్మిళితంగా కలిసి పని చేసి రాష్టానికి సాంస్క ృతిక పునర్ వైభవం తెచ్చేందుకు కృషి చేయాలని సూచించిన మంత్రి దుర్గేష్..కల్చర్ క్వీన్‌గా తేజస్వి బిరుదు తెచ్చుకోవాలని శాసనసభ ఉప సభాపతి రఘు రామ కృష్ణంరాజు ఆకాక్షించారు.సంస్కృతి, కళలు, సంప్రదా యాలకు ప్రాధాన్యత ఇచ్చే వ్యక్తి మంత్రి దుర్గేష్ అన్నారు.

## ఆర్ఆర్‌బి పరీక్షలకు మరికొన్ని ప్రత్యేక రైళ్లు

**గుంతకల్లు రైల్వే,నవంబరు 22,ప్రభాతవార్త** తెలుగు రాష్ట్రాల నుంచి రైల్వే రిక్రూట్మెంట్ బోర్డు(ఆర్ ఆర్‌బి) నిర్వహించే వ్రాత పరీక్షలకు హాజరు కాబోయే అభ్యర్థుల సౌకర్యార్థం రైల్వే శాఖ ఆర్ఆర్‌బి ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసులను నడుపుతున్నట్లు రైల్వే వర్గాలు తెలిపాయి. తిరుపతి నుంచి నాందేడ్ వెళ్లే నెంబర్ 07106 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ ఈ నెల 24న మధ్యాహ్నం 3.35గంటలకు బయలుదేరి మరుసటిరోజు ఉదయం 7.35గంటలకు నాందేడ్ చేరుకుంటుంది. ఈ రైళ్లు మార్గమద్యలో ముద్ఖేడ్, ధర్మాబాద్, నిజామాబాద్,కామారెడ్డి, కాచిగూడ, మహబూబ్‌నగర్,గద్వాల్,కర్నూలు,డోన్,అనంతపురం,ధర్మవరం,కదిరి,మదనపల్లె,పీలేరు,పాకాల స్టేషన్లలో నిలుస్తాయి. కాకినాడ-తిరుపతి-కాకినాడ కాకినాడ టౌన్ నుంచి తిరుపతి వెళ్లే నెంబర్ 07107ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ ఈ నెల 24,26,28వ తేదీల్లో కాకినాడ టౌన్ నుంచి ఉదయం 6.30గంటలకు బయలుదేరి, సాయంత్రం 6.15గంటలకు తిరుపతి చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో తిరుపతి నుంచి కాకినాడ టౌన్ వెళ్లే నెంబర్ 07108 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ ఈ నెల 24,26,28వ తేదీల్లో తిరుపతి నుంచి సాయంత్రం 7.45 గంటలకు బయలుదేరి మరుసటిరోజు ఉదయం 9.45గంటలకు కాకినాడ టౌన్ చేరుకుంటుంది. ఈ రైళ్లు మార్గమద్యలో సామర్లకోట,రాజమండ్రి, తాడేపల్లిగూడెం,ఏలూరు, విజయవాడ,( కిష్ణ కెనాల్, న్యూ గుంటూరు,తెనాలి, బాపట్ల, చీరాల, ఒంగోలు,బిట్రగుంట,నెల్లూరు, గూడూరు, రేణిగుంట స్టేషన్లలో నిలుస్తాయి. కాచిగూడ- కర్నూలు సిటీ-కాచిగూడ ప్రత్యేక రైళ్లు : కాచిగూడ నుంచి కర్నూలు సిటీ వెళ్లే నెంబర్ 07109ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ 24, 25,26వ తేదీల్లో కాచిగూడ 10.20 గంటలకు బయలు దేరి కర్నూలు సిటీకి మధ్యాహ్నం చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో కర్నూలు సిటీ నుంచి కాచిగూడ వెళ్లే నెంబర్ 07110 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ 24,25,26వ తేదీల్లో కర్నూలు నుంచి మధ్యాహ్నం 3.20గంటలకు బయలు దేరి కాచిగూడకు రాత్రి 08-40 గంటలకు చేరుకుంటుంది.

## రాష్ట్రంలో 29 మంది ఏఆర్ డిఎస్పీల బదలీ

**విజయవాడ నవంబర్ 22 ప్రభాతవార్త ప్రతినిధి:** ఏపీ ప్రభుత్వం కీలక ఉత్తర్వులు తీసుకుంది.పరిపాలన సౌలభ్యం కోసం రాష్ట్ర వ్యాప్తంగా ఏఆర్ డీఎస్పీలను బదిలీ చేశారు. 29 మంది ఏఆర్ డీఎస్పీలను బదిలీ చేశారు. ఈ మేరకు డీజీపీ ద్వారకా తిరుమలరావు ఉత్తర్వులు జారీ చేశారు. ఏఆర్ డీఎస్పీల ఇంత పెద్ద ఎత్తున బదిలీ చేయడం దాదాపు ఈ ప్రభుత్వంలో ఇదే మొదటి సారి.

# తిరుమల సమాచారం

## శుభలేఖ పంపండి.. శ్రీవారి ప్రసాదకానుక అందుకోండి



**ప్రభాతవార్తప్రతినిధి-తిరుమల:** నిత్యకల్యాణంవచ్చతోరణంగా విరాజిల్లుతున్న తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామికి ప్రతిరోజూ కల్యాణోత్సవం వైఖానస ఆగమోక్తంగా జరిపిస్తారు. అలాంటి విశేషమైన కల్యాణ ఘట్టాన్ని జరిపించుకునే యువతీ యువకులు తమ వివాహశుభముహూర్తానికి ముందుగా తమ పెళ్లిశుభలేఖ పంపితే తిరుమల తిరుపతి దేవస్థానం అధికారులు సాక్షాత్తు దేవదేవుడు పాదాలచెంత ఉంచి ఆశీస్సులందించిన ప్రసాదకానుకను పెళ్ళిరోజుకు అందుకునే వీలుకలుగుతుంది. ఇందుకు వివాహనిశ్చయమైన నెలరోజులకు ముందుగా మొదటి శుభలేఖ స్వామివారికి రిజిష్టర్ పోస్టుపంపాలి. టిటిడికి చేరిన వెంటనే కాబోయే వధూవరులకు తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి పాదాల వద్ద ఉంచి ప్రత్యేక పూజలు చేసి ఆశీర్వదించిన విశిష్టమైన కానుక యువతీయువకులకు అందుతుంది.

ఇందులో వధూవరులు చేతికి కట్టుకోవడానికి కంకణాలు, అక్షతలు(ఇవి పెళ్ళిరోజు తలంబ్రాలలో కలిపేందుకు వీలుగా)వివాహ వైశిష్ట్యాన్ని తెలిపే పుస్తకం, కుంకుమ, మహాప్రసాదం ,పద్మావతిశ్రీనివాసుల ఆశీర్వచనాలతో బహుమతి పంపుతారు. పెళ్ళి ఇంట స్వయంగా వేంకటేశ్వరస్వామి వచ్చిన అనుభూతి కలిగే ఆనందం మాటల్లో చెప్పలేనిది.మొదటి వివాహశుభలేఖను యువతీయువకులు "ది లార్డ్ వేంకటేశ్వరస్వామి, ది ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్, టిటిడి అడ్మినిస్ట్రేటివ్ బిల్డింగ్,కెటిరోడ్డు, తిరుపతి 517501 చిరునామాకు కొరియర్,స్పీడ్‌పోస్టు చేయాలి. శుభలేఖమీద ఉన్న చిరునామాకు స్వామివారి కానుక అందుతుంది. ఇది పూర్తిగా ఉచితం.

## అందరికీ మంచి జరగాలని ప్రార్ధించాం
### తెలంగాణ ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి

**తిరుమల,నవంబర్ 22ప్రభాతవార్తప్రతినిధి:** దేశంలోనే తెలంగాణారాష్ట్రం అన్ని విధాలా అభివృద్ధిదిశగా అడుగులు వేస్తోందని, ప్రజలు కూడా సంతోషంగా ఉన్నారని ఎమ్మెల్యే అనిరుద్‌రెడ్డి తెలిపారు. తెలంగాణా ఎంఎల్‌సి రగోతంరెడ్డితో కలసి శుక్రవారం ఉదయం శ్రీవారిని దర్శించుకున్నారు. టిటిడి అధికారులు స్వాగతం పలికి దర్శనంచేయించారు. రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

ఏడుకొండల వేంకటేశ్వర స్వామి ఆశీస్సులు ప్రజలపై మెండుగా ఉండాలని ఆకాంక్షించారు.

## విద్యాదీశతీర్థస్వామి ఆశీస్సులందుకున్న టిటిడి ఇఒ దంపతులు



**తిరుమల,నవంబర్ 22ప్రభాత వార్తప్రతినిధి:** తిరుమల లోని వ్యాసరాజవ ఎంలో వేంచేసిన మఠాధిపతి విద్యాదీశతీర్థస్వామిని శుక్రవారం సాయంత్రం టిటిడి ఇఒ జె.శ్యామలరావు దంపతులు మర్యాదపూర్వకంగా కలిశారు. స్వామివారికి సాంప్రదాయంగా పండ్లు,పూలు అందించి స్వామి వారి ఆశీస్సు లందు కున్నారు. సనాతన హిందూ సాంప్ర దాయాన్ని, ధర్మాన్ని పరిరక్షిం చాలని సూచించారు.

## పేరుకుపోయిన లక్షమెట్రిక్ టన్నుల చెత్త తొలగిస్తాం
### - డంపింగ్‌యార్డు తనిఖీల్లో టిటిడి ఇఒ,అదనపు ఇఒ శ్యామలరావు ,చౌదరి



**తిరుమల,నవంబర్ 22ప్రభాత వార్తప్రతినిధి:** తిరుమలక్షేత్రంలో రోజువారీగా ప్రోగుచేసే చెత్తను తొల గించడంలో జాప్యాన్ని సరిదిద్ది తొలగించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు టిటిడి ఇఒ జె.శ్యామలరావు తెలిపారు. తిరుమలలో ప్రోగయిన చెత్తను గత 30సంవత్సరాలుగా గోగర్భమ్‌డ్యామ్ సమీపంలో నిల్వచేయడం వల్ల పేరుకుపోయిందన్నారు. ఈచెత్తను రానున్న మూడునాలుగు నెలల్లో పూర్తిగా తొలగిస్తామన్నారు. గత 30 సంవత్సరాలుగా గోగర్భమ్‌డ్యామ్ సమీపంలో దంపుచేసి పేరుకుపోయిన లక్షమెట్రిక్ టన్నుల చెత్తను తొలగించాలని గత సోమవారం టిటిడి నూతన ధర్మకర్తలమండలి సమావేశంలో ఛైర్మన్ బిఆర్‌నాయుడు ఆదేశించారు. ఛైర్మన్ ఆదేశాలతో టిటిడి ఇఒ శ్యామలరావు, అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి, సిఇ సత్యనారాయణ, ఇఇ సుధాకర్, రవాణా జిఎం శేషారెడ్డి, డిప్యూటీ సిఎఫ్ శ్రీనివాస్‌తో కలసి శుక్రవారం ఉదయం దంపుయార్డును తనిఖీ చేశారు. ఇక్కడ పూర్తిగా భారీగా పేరుకుపోయిన చెత్తను పరిశీలించారు. చెత్తపేరుకుపోవడంతో దుర్వాసన వస్తున్నా పూర్తిగా రాకుండా చర్యలు తీసుకున్నారు. పేరుకుపోయిన చెత్తను సాలిడ్‌వేస్ట్ మేనేజ్‌మెంట్ నిబంధనల ప్రకారం చర్యలు తీసుకుంటామని, తిరుమల డంపింగ్ యార్డులోని చెత్తను తరలించేందుకు తిరుపతి నగరపాలకసంస్థ అధికారులతో చర్చించినట్లు ఇఒ తెలిపారు. నగరపాలకసంస్థ అధికారులు ఇప్పటికే డంపింగ్‌యార్డును సందర్శించారన్నారు. మూడునాలుగునెలల్లో ఈ చెత్తను పూర్తిగా తొలగిస్తామన్నారు.

భవిష్యత్‌లో ప్రోగయ్యే చెత్తను శాస్త్రీయంగా దంపుచేసే విధానం అమలుచేస్తామని ఇఒ వివరించారు. తడిచెత్త వేలటన్నులు ఉందని, దీన్ని ఐఓసిఎల్ సంస్థ బయోగ్యాస్‌ప్లాంట్ అందుబాటులోకి వస్తే తడిచెత్త తగ్గుతుందన్నారు. ఇప్పటికే తడిచెత్తద్వారా 20వేల టన్నుల కంపోస్టు తయారుచేశామన్నారు. పేరుకుపోయిన చెత్తను తోలగించడమే ముందున్న ప్రాధాన్యతగా చర్యలు వేగవంతం చేశామని చెప్పారు.

## భక్తులకు మరింత సౌకర్యవంతంగా లాకర్లు
### - కేంద్రీయ లాకర్ కేటాయింపు కౌంటర్లు ప్రారంభం

**తిరుమల,నవంబర్ 22ప్రభాతవార్తప్రతినిధి:** ఏడుకొండల వేంకటేశ్వరస్వామి దర్శనార్థం తిరుమలకు వస్తున్న లక్షలాదిమంది భక్తులకు వసతి (గదులు)దొరకని సందర్భంలో యాత్రికుల వసతి సముదాయాల్లో లాకర్లు సదుపాయం అందుకోవచ్చని టిటిడి ఇఒ జె.శ్యామలరావు, అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి తెలిపారు. ఇందుకోసం తిరుమలలో ఐదువేలమంది యాత్రికులకు లాకర్లు అందుబాటులో ఉన్నాయన్నారు. త్వరలోనే యాత్రికుల వసతి సముదాయం-5 నిర్మాణం పూర్తిచేసి భక్తులకు వినియోగంలోకి తీసుకువస్తామన్నారు. తిరుమలలో పిఎసి 3లో నూతనంగా ఏర్పాటుచేసిన కేంద్రీయ లాకర్ కేటాయింపు కౌంటర్లను శుక్రవారం మధ్యాహ్నం టిటిడి సిఇ సత్యనారాయణ, డిప్యూటీ ఇఒ పి.హరీంద్రనాథ్, డిఇ చంద్రశేఖర్‌తో కలసి ఇఒ జె.శ్యామలరావు, అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఇఒ మాట్లాడుతూ తిరుమలకు వచ్చిన సామాన్య భక్తులు గదులు దొరకని సమయంలో, లేకుంటే గదులకోసం నిరీక్షణ అవసరం లేకుండా యాత్రికుల వసతి సముదాయం -3లోస ూతనంగా కేంద్రీయ లాకర్ కేటాయింపు అందుబాటులోకి వచ్చిందన్నారు. ఇక్కడ భక్తులుగందరగోళానికి గురికాకుండా ఒకేచోట లాకర్లు కేటాయిస్తారు. పిఎసి 3లో 1,420 లాకర్లు భక్తులకు సౌకర్యవంతంగా అందుబాటులో ఉంటాయి.

వార్త


ఐకమత్యం ద్వారా చిన్నచిన్న రాజ్యాలు అభివృద్ధి చెందుతాయి. కాని విభేదాలు జనిస్తే పెద్దపెద్ద దేశాలే సర్వనాశనమవుతాయి.

-సాలస్ట్

# అప్పుల సాగులో తిప్పలెన్నో!


ధనార్జనే ఏకైక లక్ష్యంగా జీవనం సాగించేవారి సంఖ్యరోజురోజుకు పెరిగిపోతున్నది. ఈసంపాదన ఆరాటంలో మంచి,చెడులు, నీతి నియమాలు, అన్ని వదిలేస్తున్నారు. మానవతా విలువలు అడుగంటిపోతున్నాయి. అందుకే స్వాతంత్య్రం వచ్చి ఏడున్నర దశాబ్దాలు దాటిపోయినా లక్షలాది కోట్ల రూపాయలు నిరుపేదల అభ్యున్నతికి వెచ్చించినా, వెచ్చిస్తున్నా ఆ ఫలాలుచేరవలసిన వారికి ఇంకా చేరడంలేదనే చెప్పొచ్చు. ప్రభుత్వం వెచ్చిస్తున్న నిధుల్లో నాలుగోవంతు లబ్ధిదారులకు చేరినా దేశం ఎంతో అభివృద్ధి చెంది ఉండేదని స్వయంగా కేంద్ర పెద్దలే గతంలో సెలవిచ్చారు. కోట్లాది ధనం ఏమైపోతున్నదో లోపం ఎక్కడున్నదో ఎవరిలో ఉన్నదో సామాన్యుడికి అర్థంకావడం లేదు. బడ్జెట్‌లో కేటాయిస్తున్న నిధులు అంకెల గారడీగానే సామాన్యులు అర్థం చేసుకుంటున్నారు. అన్నింటికంటే ముఖ్యంగా వ్యవసాయమే ఏకైక జీవనాధారంగా అరకొర వసతులతో గ్రామాల్లోనే ఉంటూ జీవనంసాగిస్తున్న కల్లాకపటం ఎరుగని కోట్లాది రైతులపై ఈభారం పడుతున్నది. భూమిని నమ్ముకున్నవారు ఎన్నటికి చెడిపోరనేది పాతకాలపు నమ్మకంగా మారిపోయింది. గ్రామాల్లో ఉంటూ భూమిపైనే ఆధారపడుతూ వ్యవసాయమే జీవనాధారంగా బతకడం ఒక శాపంగా పరిణమిస్తున్న దురదృష్టపు రోజులు దాపురించాయి. ప్రకృతి సహాయ నిరాకరణ, మరోపక్క తోటి మనిషి చేస్తున్న దోపిడీతో అన్నదాతలు కుదేలైపోతున్నారు. విత్తే దగ్గర నుంచి విక్రయించేవరకు అనేక మోసాలకు గురవుతున్నారు. మరో జీవనోపాధిలేక ఏ అవకాశం లేకనే గ్రామాల్లోనే ఉంటున్నారు. ఏమాత్రం అవకాశం దొరికినా వ్యవసాయాన్ని, పుట్టిన గ్రామాన్ని వదిలిపెట్టి పట్టణాల బాటపట్టేందుకు వెనుకాడడం లేదు. ఇప్పటికే దేశవ్యాప్తంగా కోట్లాదిమంది రైతులు నగరాలబాటపట్టారు. మరోపక్క ప్రకృతి కూడా రైతులపై పగబట్టినట్టు వ్యవహరిస్తున్నది. అతివృష్టి, అనావృష్టి వీటిని మించి అకాల వర్షాలు కూడా రైతులను అతలాకుతలం చేస్తున్నాయి. అలాని పాలకులు వ్యవసాయానికి ఏమీ చేయడం లేదని చెప్పడం లేదు. అటు కేంద్రప్రభుత్వం కానీ ఇటు రాష్ట్ర ప్రభుత్వాలు కానీ రైతు సంక్షేమమే తమ ధ్యేయమని చెప్పుకుంటూ ఎన్నో పథకాలు ప్రవేశపెట్టి లక్షలాది కోట్లు వెచ్చించారు. సబ్సిడీతో వ్యవసాయ పరికరాలు అందించే కార్యక్రమం ఏనాటి నుంచో కొనసాగుతున్నది. గతఒకటి, రెండు దశాబ్దాలుగా రైతులను ఆర్థికంగా ఆదుకునేందుకు రుణమాఫీలు రైతుబంధు, రైతు భరోసా లాంటిపథకాలు కూడా కొన్ని రాష్ట్రాలు చేపట్టాయి. వ్యవసాయానికి కరెంటు దాదాపు ఉచితంగానే ఇస్తున్నారు. ఇన్ని ప్రోత్సాహకాలు రైతుల పరిస్థితి ఏమాత్రం ఆశాజనకంగా లేదు. రోజు రోజుకు అన్నదాత కృంగిపోతున్నాడు. ఆత్మహత్యలు చేసుకోని రోజంటూలేదు. ఎందుకు ఇలా జరుగుతున్నది. మూలాల్లోకి ఎందుకు వెళ్లడం లేదు. అసలు పాలకులు ఇస్తున్న సబ్సిడీలు, ప్రకృతి విపత్తులు సంభవించినప్పుడు ప్రకటిస్తున్న కోట్లాది రూపాయలు ఏమేరకు రైతులకు అందుతున్నాయి. తదితర విషయాల జోలికి వెళ్తున్నట్టు కన్పించడం లేదు. అన్నింటికంటే ముఖ్యంగా సకాలంలో రుణసహాయం అందించడంలోవిఫలమవుతున్నారనే చెప్పొచ్చు. రుణమాఫీ ఒకరాజకీయ నినాదంగా మారింది. రుణమాఫీ ఇచ్చినా సకాలంలో అమలు చేయకపోవడం వల్లనే వడ్డీలకు వడ్డీలుపెరిగి ఆశించిన ప్రయోజనాలు చేకూరడం లేదు. ఇంకొకపక్క ఈ రుణమాఫీ ఆశతో రుణాలు చెల్లించకుండా వేచిచూడడంతో రైతులకు అది గుదిబండగా తయారవుతున్నది. మళ్లీ కొత్తగా అప్పు పుట్టడం లేదు. దీంతో ప్రైవేట్ వ్యాపారుల వద్దకు పోయే పరిస్థితులు ఏర్పడుతున్నాయి. ఇప్పటికే రైతులు చేస్తున్న ప్రతివెయ్యి రూపాయల అప్పులో సగానికిపైగా వడ్డీవ్యాపారులనుంచే తెచ్చుకుంటున్నారు. ఇక వడ్డీల విషయంలో చెప్పాల్సిన పనిలేదు. నలభై శాతం మంది రైతులకు సాధారణ వడ్డీ కింద అప్పు లభిస్తుండగా,పదిహేను శాతంనుంచి ముప్పై శాతంపైగారైతులు చక్రవడ్డీలకు తెచ్చుకుంటున్నారు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం రైతులసంక్షేమం కోసమే అనిచెప్పి ప్రైవేట్ అప్పులపై మారిటోరియం విధించడం కొంత ఊరట కలిగించినా ప్రత్యామ్నాయంఏర్పాటు చేయకపోవడంతో రైతుల పరిస్థితి అగమ్యగోచరంగా మారింది. రైతులకు రుణసహాయం అందించడం కోసమే ఏర్పాటు చేసిన సహకార రంగం రాజకీయ జోక్యంతో కుదేలైపోతున్నది. ఇదంతా ఒక ఎత్తైతే నకిలీనాసిరకం విత్తనాలు సంక్షోభంలోకి నెడుతున్నాయి. నకిలీ నాసిరకం విత్తనాలు, క్రిమిసంహారక మందులు, ఎరువులను అరికట్టడంలో పాలకులు విఫలమవుతున్నారు. వ్యవసాయానికి మూలం విత్తనాలు అనేది అందరికి తెలిసిందే. ఆ విత్తనాల్లో కల్తీజరిగో, నాసిరకం అయితేనో అవి విత్తిన రైతుల పరిస్థితి మాటల్లో వర్ణించలేం. తలతాకట్టుపెట్టి, అప్పోసొప్పోచేసి పెట్టుబడిపెట్టి నెలలతరబడి ఇంటిల్లపాది కాయకష్టం చేసి నోటికందుతుందనుకున్న దశలో తాము మోసపోయామని తెలిస్తే ఆ రైతేకాదు ఆ కుటుంబం మొత్తం కుప్పకూలిపోతుంది. ఏం చేయాలో దిక్కుతోచదు. ఎవరు ఆదుకుంటారో అర్థం కాదు. ఈ ఆటుపోట్లను అన్నింటిని తట్టుకొని పంటలు చేతికివచ్చిన తర్వాత అమ్ముకోవడం కూడా ఇటీవల గగనమైపోతున్నది. ఫలితంగా వ్యవసాయం రోజురోజుకునష్టాల ఊబిలో కూరుకుపోతున్నది. ఖర్చుపెరిగి, రాబడి తగ్గి, అన్నదాతలు అప్పులపాలైపోతున్నారు. ఇప్పటికైనా పాలకులు ఆలోచించాలి. రైతులకు కావాల్సింది వాచాలత్వ్యం కాదు. రైతుల ఆత్మవిశ్వాసం కోల్పోవడం దేశానికి ఏమాత్రం క్షేమంకాదు. వారికి ఉన్న ఒక్క ఉపాధి వారి పాలిట మృత్యువుగా పరిణమించకుండా చూడాల్సిన బాధ్యత పాలకులపై ఉంది.

యేడాదికి ఓ చెడు అలవాటు మానితే, కొంత కాలానికి దుష్టుడు కూడా మంచివాడుగా మారగలడు.



ఫ్రాంక్లిన్

ఇతరులు అనుసరించడానికి, తమనే ఉదాహరణగా తీసుకోవాలని తమకు తామే ఎవరైతే అనుకుంటారో వారు అభివృద్ధి చెందలేరు.



గోల్డ్‌స్మిత్

# ప్రజావాక్కు



### ఆస్పత్రుల్లో కొరవడిన శుచిశుభ్రత

ప్రభుత్వ ఆసుపత్రిలో శుచి శుభ్రతలు కొరవడినప్పుడు ఎన్నిసార్లు వేలెత్తిచూపినా,సంబంధించిన అధికారులను మందలించినాపరిస్థితిలో మార్పుమాత్రం రావడం లేదు. ఉస్మానియా ఆసుపత్రిలో పందికొక్కులుపడకల చుట్టూ వీరవిహారాన్ని చేస్తున్న ఫోటోలు పేపర్లలో వచ్చాయి. ఆరోగ్య పరిరక్షణ కేంద్రాలలో అనారోగ్య వాతావారణం ఇంత దారుణంగా ఉందంటే బీద, బిక్కి రోగులు ఎక్కడికి వెళ్ళాలి?ప్రభుత్వ ఆసుపత్రులలో విపరీతమైన రద్దీ ఉంటుంది. మందులుండవు, బయట కొనక్కోమంటారు. ప్రయివేటు హాస్పిటళ్లలో రాజభోగాలున్నావైద్యం అత్యంత ఖరీదుతో కూడినది. తెల్లకార్డులున్న వారుకూడా ఆపరేషన్లసమయంలో అదనంగా వేలు, లక్షలుఅప్పో సొప్పో చేయాల్సివస్తోంది. ఏదైనావైద్యంఅందనిద్రాక్షే అవుతోంది.

-ఎన్. రామలక్ష్మి, సికింద్రాబాద్

### పాత పద్ధతులే మేలు

ప్రైవేట్, కార్పొరేట్ టీచర్ల కంటే ప్రతిభ ఎక్కువ నైపుణ్యాలున్న ప్రభుత్వ పాఠశాలటీచర్లు తెలుగు మీడియం ప్రోత్సహించడం దురదృష్టకరం. ప్రపంచం ఎలాపరుగులు పెడితే మనం అలా పరుగులు పెట్టాల్సిందే. ఆ రోజుల్లో కూడా స్కూల్ అవర్స్ అయిపోయిన తర్వాత విద్యార్థిని విద్యార్థులు ఉపాధ్యాయుల ఇల్లలోనే ఉండేవారు. ప్రైవేట్ చెప్పడానికి టీచర్లు గ్రామాల్లో ఉండేవారు. విద్యార్థినీ విద్యార్థులు రాత్రి పడుకోవడానికి మాత్రమే గ్రామాల్లో ఇళ్లకు చేరుకునేవారు. ప్రతి సబ్జెక్టు వంద మార్కులకు ఉండాలి. పాస్ మార్క్ కనీసం నలభై శాతం కావాలి. చూసి రాత విధానాలను ప్రోత్సహించకూడదు. లాంగ్వేజ్‌లకు సంబంధించి మూడు లాంగ్వేజ్‌లు కూడా పాత పద్ధతిలో కాంప్రహెన్షన్, కాంపొజిషన్‌తో పాటు బైహార్ట్ చేసేటటువంటివి ఉండాలి.

-వి. భాస్కర్ రావు, నల్గొండ

### యువతలో పెరుగుతున్న మానసిక సమస్యలు

నేటి ఉరుకులపరుగుల జీవితం,ఆధునిక జీవనశైలి, యువత జీవితాల్లో మానసిక ఒత్తిడిని వేగంగా పెంచుతోంది. టీనేజర్లు, యువకులు ఒత్తిడినిఎక్కువగా అనుభవిస్తున్నట్లు వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. ముఖ్యంగా చిన్నారుల్లో మానసిక ఒత్తిడి కనిపించడం ఆందోళనకరంగా మారింది. దీనికి ప్రధాన కారణం ఒత్తిడి. ఈఒత్తిడికి గురవుతున్నారని వైద్యనిపుణులు చెబుతున్నారు.

-పి.రాజు, శ్రీకాకుళం

### ప్రయాణికులకు సౌకర్యాలు కల్పించాలి

దేశంలో ఉన్న అన్ని రవాణా వ్యవస్థల్లో రైల్వే రవాణా సగటు భారతీయునికి తక్కువ ఖర్చుతో అధిక ప్రయోజనం కలిగిన వ్యవస్థగా ఉండేది. ఇటీవల జరుగుతున్న తరచూ ప్రమాదాల వల్ల అమలు చేస్తున్న అసాధారణ నిర్ణయాల వలన రైల్వేల పట్ల నిర్లిప్తత వ్యక్తం అవుతున్నది. గతంలో జరిగిన 200 రైల్వే ప్రమాదాల్లో దాదాపు 350మంది మరణించినట్లు, 970 మంది ప్రమాదాల బారిన పడినట్లు తెలుస్తున్నది. 2020 సంవత్సరంలో కవాచ్ ప్రవేశపెట్టిన తర్వాత కూడా దాదాపు 200ప్రమాదాలు జరిగాయి. రక్షణభద్రత బదులుగా ఆధునికమైన నవీకరణ ఎనలేని ప్రాధాన్యత ఇస్తున్నారు. మౌలిక సదుపాయాల కల్పన సురక్షిత ప్రయాణం బదులుగా కోట్ల ఖర్చుతో సామాన్య ప్రయాణికునికి ఉపయోగపడని వందే భారత్ రైళ్లను ప్రవేశపెడుతూ జబ్బలు చరుచుకుంటున్నారు. ప్రధానమంత్రి కలల స్వప్నమైన బుల్లెట్ రైలు ప్రాజెక్టు కోసం లక్షల కోట్లు వెచ్చిస్తున్నారు. సాధారణ ప్యాసింజర్ రైళ్ల జనరల్ బోగీలను పెంచడం పెంచిన ఛార్జీలను తగ్గించడం ప్రయాణికుల అవసరాలకు తగ్గట్టుగా ఎక్స్‌ప్రెస్ రైళ్లకు స్టాపులను ఏర్పాటు చేయాలి.

-డి. రాంచందర్‌రావు, హైదరాబాద్

### తల్లిదండ్రులు ఆలోచించాలి

యూ ట్యూబ్‌లు ఇన్‌స్టాగ్రామ్‌లు మనుషులనెలా ప్రభావితం చేస్తున్నాయో చెప్పడంలో మంచికన్నా చెడుఎక్కువ అనే మాట వినిపించడం చూస్తున్నాం. కుటుంబాల వీడియోలు కూడా ఎంతో అసభ్య పదజాలాలతో చెత్త డైలాగ్స్‌తో ఇన్‌స్టాగ్రామ్‌లో పెట్టేస్తున్నారు. ఆడపాదడపా ఏవో కొన్ని తప్పా. పెద్దలే ఇటువంటి ఇన్‌స్టాలు పెట్టేసి ఆనందం పొందుతుంటే ఇక యవ్వనంలో అడుగిడిన యువకులు, విద్యార్థుల మానసిక అల్లకల్లోలం ఎంతటి శారీరక మానసిక దౌర్బల్యానికి దారితీస్తుందో సంఘం ఊహిస్తోందా. ఇటువంటి వాటిని మీడియాలో రానివ్వకుండా ఒక స్పెషల్ సెల్ ఏర్పాటు చేసి సెన్సార్ చేసే కట్టుదిట్టాలు రావాలి. తల్లిదండ్రుల్లారా ఆలోచించండి.

-జి. సీతారామయ్య, హైదరాబాద్

### కార్యాచరణ చేపట్టాలి

ప్రపంచంలో అత్యధిక పేదలు ఉన్న అయిదు దేశాలలో భారత్ ఒకటని ఐక్యరాజ్యసమితి నివేదిక వెల్లడించింది. ఇకనైనా నాయకులు గొప్పలు చెప్పుకోవడం మాని వాస్తవాలు గుర్తించి పేదరిక నిర్మూలనకు సత్వర కార్యాచరణ చేపట్టాలి.

-మా.శ్రీ.రాజు, పాల్వంచ

మన వి ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్

(e-mail: editpage@vaartha.com)

# కల్తీ లేని వస్తువు లేదు.. అరికట్టే నాథుడు లేడు

**కల్తీ ఇంత ప్రమాదకరంగా తయారవుతున్నా, పొగమంచులా అంతటా విస్తరిస్తున్నా అడ్డగించేవారు కానీ, అడిగేవారు కానీ కరవైపోయారు. అవినీతికి, కల్తీకి అవినాభావ సంబంధం ఉంది. ఒకటిని విడిచి మరొకటి ఉండదు. పెరుగుతున్న అవినీతికి రెట్టింపుస్థాయిలో కల్తీపెరిగిపోతున్నది. దీన్ని అరికట్టేందుకు చట్టాలుచేశారు. చర్యలు తీసుకునేందుకు కోట్లాదిరూపాయలు ప్రజాధనం వెచ్చించి అధికారులను నియమించారు. ఆ అధికారులుకానీ, ఆ చట్టాలుకానీ ఈ కల్తీని నిలువరించలేకపోతున్నాయి. కల్తీతో కోట్లాది మంది తీవ్రఅనారోగ్యానికి గురై ఆస్పత్రి పాలవుతుండగా అందులో కొందరు శాశ్వత రోగపీడితులు అవుతున్నారు. ఇంకొందరి ప్రాణాలు ఈకల్తీకి బలైపోతున్నాయి. సమస్య ఇంత తీవ్రరూపంలో దేశవ్యాప్తంగా విలయతాండవం చేస్తున్నా పాలకపెద్దలు ఏమాత్రం శ్రద్ధ తీసుకోవడం లేదు.**

దామెర్ల సాయిబాబ

కల్తీ..కల్తీ ఎటు చూసినా కల్తీ. తాగేనీటిలో కల్తీ, తినే పప్పులో కల్తీ, ఉప్పులో కల్తీ, నూనెలో కల్తీ, కారంలో కల్తీ, విత్తనాల్లో కల్తీ, ఎరువుల్లో కల్తీ, చివరకు ప్రాణాపాయ స్థితి నుండి కాపాడే అత్యవసర మందుల్లో కల్తీ, వయసుతో తేడా లేకుండా చిన్నపిల్లల నుంచి వృద్ధుల వరకు తీసుకునే పాలల్లో కల్తీ మొత్తం కల్తీమయం అయిపోతున్నది. రాను రాను కల్తీతో మనిషి మనుగడకే ప్రమాదం వాటిల్లే సూచనలు కన్పిస్తున్నాయి. కల్తీ ఇంత ప్రమాదకరంగా తయారవుతున్నా,పొగమంచులా అంతటా విస్తరిస్తున్నా అడ్డగించేవారు కానీ, అడిగేవారు కానీ కరవైపోయారు. అవినీతికి, కల్తీకి అవినాభావ సంబంధం ఉంది. ఒకటిని విడిచి మరొకటి ఉండదు. పెరుగుతున్న అవినీతికి రెట్టింపుస్థాయిలో కల్తీ పెరిగిపోతున్నది. దీన్ని అరికట్టేందుకు చట్టాలు చేశారు. చర్యలు తీసుకునేందుకు కోట్లాది రూపాయలు ప్రజాధనం వెచ్చించి అధికారులను నియమించారు. ఆ అధికారులు కానీ, ఆ చట్టాలుకానీ ఈ కల్తీని నిలువరించలేకపోతున్నాయి. కల్తీతో కోట్లాదిమంది తీవ్ర అనారోగ్యానికి గురై ఆస్పత్రి పాలవుతుండగా అందులో కొందరు శాశ్వత రోగ పీడితులు అవుతున్నారు. ఇంకొందరి ప్రాణాలు ఈ కల్తీకి బలైపోతున్నాయి. సమస్య ఇంత తీవ్రరూపంలో దేశవ్యాప్తంగా విలయతాండవం చేస్తున్నా పాలకపెద్దలు ఏమాత్రం శ్రద్ధ తీసుకోవడం లేదు. అప్పుడప్పుడు జనం కన్నీరు తుడవడానికి తమ ఉనికిని గుర్తుచేయడానికి మొక్కుబడిదాడులు చేస్తున్నారే తప్ప ఈ కల్తీని నిరోధించడానికి నిర్మాణాత్మక చర్యలు చేపట్టి కల్తీ పునరావృతం కాకుండా చేపట్టలేకపోతున్నారు. ఈ కల్తీ ఎక్కడో మూడోకంటికి తెలియకుండా ప్రజలకు చేరుకుంటున్నదా అంటే అదేమీలేదు. ఇందులో రహస్యమేమీలేదు. పరిశోధించి, శ్రమించి, మాటువేసి పట్టుకోవాల్సిన పని అంతకంటే లేదు. కల్తీ అమ్మకాలు రహస్యంగా కూడా జరగడం లేదు. ఇందులో దొంగచాటు అసలేలేదు. పబ్లిక్‌గా ప్రదర్శించి అమ్ముకుంటున్నారు. పోనీ ఇదెక్కడోమారుమూల గ్రామాల్లోనే జరగడంలేదు. ఇక్కడా అక్కడా అని తేడా లేకుండా దేశవ్యాప్తంగా అన్నిపట్టణాల్లో, నగరాల్లోనూ విస్తరించిపోయింది. అమాయక ప్రజలు నిలువుదోపిడీకి గురవుతున్నారు. ఆర్థికపరంగా నష్టపోతేపోయారు. కానీ ఆరోగ్యాన్ని కోల్పోతున్నారు. క్షయ, కేన్సర్ వంటి రోగాలకు గురై కోలుకోలేక ఏళ్లతరబడి మంచానికే పరిమితమై కృంగికృశించి అసువులు బాస్తున్నారు. దేశవ్యాప్తంగా కిడ్నీవ్యాధులు ప్రబలిపోతున్నాయి. డయాలసిస్ చేయించుకోలేక ఆర్థికంగా కృంగిపోతూ పరలోకానికి పయనం కట్టిన కుటుంబ సభ్యులను చూసి నిస్సహాయంగా మౌనరోదన చేస్తున్నారే తప్ప ఆ జబ్బులకు కారణమైన కల్తీ గురించి నోరెత్తలేకపోతున్నారు. ఏరూపంలో ఎవరిని ఎప్పుడు కాటేస్తుందో తెలియకుండాపోతుంది. ఉదాహరణకు నిరుపేదల నుండి కోటీశ్వరులు నిత్యం వాడేకాఫీ, టీ పొడినే తీసుకుందాం. దేశవ్యాప్తంగా యేటా టీ పొడి దాదాపు నలభైకోట్ల కిలోలకుపైగా వాడుతున్నట్లు అంచనా. ఇందులో భారీఎత్తున కల్తీ జరుగుతున్నది. జీడిమామిడి కాయలపైపొరతోపాటు ఆకులను ఎండబెట్టి పొడిచేసి కలుపుతున్నారు. కొన్ని ప్రాంతాల్లో ఈకల్తీ కార్యక్రమం కుటీర పరిశ్రమగా వర్ధిల్లుతున్నది. మరికొన్ని ప్రాంతాల్లో ఏకంగా ఇనుప రజనును టీ పొడిలో కలుపుతున్నారు. దీనివల్ల తూకంకూడా బాగా పెరిగే అవకాశంఉంది. మరికొన్ని ప్రాంతాల్లో హోటళ్లలో వాడేసిన టీపొడిని సేకరించి అందులో నాలుగోవంతు కొత్తపొడిని కలిపి ఇనుపరజను లాంటివి జోడించి అమ్ముకుంటున్నారు. ఈ విషయాలేమీ కొత్తవికాదు. అప్పుడప్పుడు అధికారులు చేసిన దాడుల్లో బయటపడుతూనే ఉన్నాయి.

ఒక్క మాట

గిరిజన ప్రాంతాల్లో,కుగ్రామాల్లో అమ్ముతున్న టీ, కాఫీ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. ఈ టీ పొడులను వాడితే దానివల్ల తొలిదశలో అజీర్ణ సమస్యతో ప్రారంభమై క్రమంగా అల్సర్‌గా మారి తుదిదశలో కేన్సర్‌కు దారితీసే ప్రమాదం ఉందని డాక్టర్లే చెబుతున్నారు. ఇక ప్రజలు నిత్యం వాడే కారం,పసుపు, నూనెల్లో కల్తీ కన్పించకుండాపోతున్నది. కారంపొడిలో రంపంపొట్టు, కందిపొట్టుపొడి కలుపుతున్నారు. బియ్యంలో ఏకంగా తూకంకోసం తెల్లరాళ్లను కలుపుతున్నారంటే పరిస్థితి అర్థం చేసుకోవచ్చు. ఇక పాలల్లో కల్తీ అప్పుడప్పుడు బయటపడుతూనే ఉన్నది. డి మాండ్‌కు వినియోగానికి తేడా దాదాపు ముప్పైశాతంగా ఉన్నట్లు అధికార అంచనా ఉంది. హైదరాబాద్ నగరంలో తీసుకున్నా ఇంచుమించు అదే వ్యత్యాసం కన్పిస్తున్నది. ఈ వ్యత్యాసాన్ని పూడ్చేందుకు కల్తీపాలు తయారుచేసి అమ్ముకుంటున్నారు. ఇవన్నీ ఒక ఎత్తైతే భారీఎత్తును కల్తీమందులు వినియోగంలోకి వస్తున్నాయి. ఇటీవల కాలంలో ఈ కల్తీ మందుల వ్యాపారం పెరిగిపోయింది. రోగులకు తెలిసే అవకాశం లేదు కనుక ఇష్టానుసారంగా చేస్తున్నారు. ప్రాణభిక్షపెట్టేమందులు అటూ,ఇటూ అయినా ప్రాణాలు కబళిస్తాయి. ఈ విషయం తెలియంది కాదు. అయినా వీటి విషయంలో నిర్దిష్టమైన చర్యలు తీసుకొని కల్తీ మందులను ఏరివేసి,అందుకు బాధ్యులైనవారిని కటకటల్లోకి పంపలేకపోతున్నారు. డాక్టర్లు రాసిచ్చిన మందులు కొనుక్కొని ఆరోగ్యం కాస్త కుదుటపడుతుందని వేసుకునే మందులు నకిలీవైతే పరిస్థితి ఏమిటి? ఉన్న జబ్బులు నయంకాకపోగా లేనిపోని కొత్త వ్యాధులు తగులుకుంటాయి. మొన్న ఆ మధ్య ఉత్తరాఖండ్‌నుంచి హైదరాబాద్‌కు వచ్చిన ఇరవైఆరు లక్షల రూపాయల విలువ చేసే నకిలీ ఔషధాలు అధికారులు పట్టుకున్నారు. కొన్నిప్రముఖకంపెనీల ఉత్పత్తులు, నకిలీ యాంటిబైటిక్స్ రూపంలో మార్కెట్లోకి ప్రవేశించే విషయాన్ని ఔషధ నియంత్రణ విభాగం గుర్తించింది. అలాగే గతయేడాది డిసెంబరులో తెలంగాణ ఖమ్మంజిల్లాలో సుమారు ఐదుకోట్ల రూపాయలకుపైగా విలువైన నకిలీ మందులు దొరికాయి. హైదరాబాద్ యంత్రాంగం నిర్వహించిన సోదాల్లో ఇలాంటి మందులు పట్టుబడుతూనే ఉన్నాయి. తమిళనాడు, కర్ణాటక,పశ్చిమబెంగాల్, హిమాచల్ ప్రదేశ్, గుజరాత్‌లతోపాటు అనేక రాష్ట్రాల్లో ఈ నకిలీ మందుల వ్యాపారం జాడలు కన్పిస్తూనే ఉన్నాయి. అంతెందుకు సాక్ష్యాత్తు దేశరాజధాని ఢిల్లీలోనాణ్యతలేని ఔషధాలను సరఫరా చేసినట్టు పెద్దఎత్తున ఆరోపణలు వచ్చాయి. దానిపై స్పందించిన ఢిల్లీలెఫ్టినెంట్ గవర్నర్ సిబిఐ దర్యాప్తుకు సిఫారసు చేశారు. రక్తపోటు,షుగర్,కొలెస్ట్రాల్ థైరాడ్, నిమోనియా నుంచి కేన్సర్, గుండె జబ్బుల వరకు అసలు మందులకు అచ్చుగుద్దినట్టుగా తయారు చేస్తున్నారు ఈ నకిలీ వ్యాపారులు. ప్రపంచవ్యాప్తంగా చెలామణి అవుతున్న కల్తీ ఔషధాల్లో మూడోవంతు భారత్‌తో సంబంధం ఉన్నట్లు కొన్ని అధ్యయనాలు అభిప్రాయపడుతున్నాయి. ఇక మద్యంవిషయం ప్రస్తావిస్తే అదొక ప్రత్యేక సామ్రాజ్యం. అధికారికంగా సారానిషేధం అమలులో ఉన్న నాటుసారా ఏరులైపారుతున్నది. నిషేధించిన బీహార్ లాంటి రాష్ట్రాల్లో కూడా కల్తీసారా తాగి పదుల సంఖ్యలో పరలోకానికి పయనం కట్టినవారెందరో ఉన్నారు. ఆదాయం కోసం చీప్ లిక్కర్ ప్రవేశపెట్టి ప్రజారోగ్యాన్ని పణంగా పెడుతున్నారు. కల్తీ కల్లుగురించి వేరేచెప్పక్కర్లేదు. మత్తుకోసం కొన్ని ప్రాంతాల్లో ఇందులో కలిపే క్లోరల్ హైడ్రేడ్ బస్తాలను ఇతర రాష్ట్రాలనుంచి రవాణా అవుతున్న విషయం ఎన్నోసార్లు బయటపడింది. ఈకల్తీ కల్లుకు ఎంతో మంది నిరుపేదలు బలవుతున్నారు. ఇవన్నీ ప్రభుత్వానికి అధికారులకు తెలియంది కాదు. కల్తీకల్లు,లిక్కర్ తాగుతున్న పేదవర్గాల ద్వారా కోట్లకు కోట్లు పెరుగుతున్న ఆదాయాన్ని తమ ఖజానాలో నింపుకుంటున్న ప్రభుత్వం దాని వెనుక ఎన్ని కోట్ల కుటుంబాల కన్నీళ్లు ప్రవహిస్తున్నాయో, ఎందరి పేదల రక్త మాంసాలు ద్రవంగా మారి ఏరులైపారుతున్నదో ఆలోచించే పరిస్థితుల్లో లేదు. ఇటీవలకాలంలో అభం,శుభం తెలియని చిన్నారులు ఇష్టపడే చాక్లెట్లు, బిస్కెట్లు లాంటి తినుబండారాల్లో రకరకాల రంగులు, రసాయనిక పదార్థాలు కలిపి వారి అనారోగ్యానికి కారకులవుతున్నారు. ఈకల్తీయో, నాసిరకం సరుకులో ప్రధానంగా ప్రభుత్వహాస్టళ్లలోని విద్యార్థులను అతలాకుతలం చేస్తున్నాయి. ఈకల్తీని నిరోధించడంలో ఈపార్టీ, ఆపార్టీ అనికాదు. రాజకీయ నాయకులు విఫలమవుతున్నారనే ఆరోపణలను కొట్టివేయలేం. ఇందుకు కారణాలు కూడా అందరికి తెలిసినవే. కల్తీని నిరోధించేందుకు కొన్నిసంస్థలు, మరికొందరు వ్యక్తులు కూడా గతంలో ప్రయత్నాలు చేశారు. కానీ అవేమీ నిరోధించలేకపోతున్నాయి. దీనిపై యుద్ధంచేయాలంటే అంతతేలికైన పనికాదు. ఇందుకు ఎంతో ఆత్మవిశ్వాసం,గుండెనిబ్బరం, చిత్తశుద్ధికావాలి. ఒత్తిడులను తట్టుకునే ఓర్పు, బెదిరింపులను లెక్కపెట్టని సాహసం ఉండాలి. వీటన్నింటిని మించి అనుకున్న ధ్యేయంపట్ల అంకితభావం, నిజాయితీ ఉండాలి. అలాంటి వారు కలిసికట్టుగా ముందుకువస్తే తప్ప ఈకల్తీని అరికట్టడం సాధ్యంకాదు. •

# భద్రతా మండలిలో భారత్ ఆశలు చిగురించేనా!

కనుమ ఎల్లారెడ్డి

అందరూ ఊహించినట్లుగానే డోనాల్డ్ ట్రంప్ గెలుపు. ఎవరిని నొప్పించక ఇక సంస్కరణల బాటలోఅమెరికా సాగితే మంచిదే. మొత్తం విశ్వం అంతా అమెరికా నూతన అధ్యక్షుని వైపే దృష్టి మరలింది. ఏ నిర్ణయాలు తీసుకుంటారో ఏ వర్గానికి ఆశించిన ఫలితాలుంటాయోనని ఉత్కంఠ మొదలైంది. ముందు ట్రంప్ చేయవలసినది రష్యా,ఉక్రెయిన్ దేశాలు శాంతిబాట పట్టాలని, పశ్చిమ ఆసియాలో ఘర్షణలు ఆగిపోవాలని నిర్ణయించుకోవడం. శాంతికి ప్రాముఖ్యం ఇచ్చే భారత్‌తో చేతులు కలుపవచ్చు. లేకపోతే ఒంటరిగానే సయోధ్య నేరపవచ్చు. అయితే ఉక్రెయిన్‌కు ఆయుధాలు ఇవ్వకుండా, మైత్రి కోసం చర్చలు ప్రారంభించవచ్చు. తాను అధ్యక్షుని అయితే యుద్ధం ఆపుతాననే మాట నిజం చేసుకోవాలి. ఇది ఇలాఉంటే ఐక్యరాజ్య సమితి, భద్రతా మండలిలో భారత్‌కు స్థానం కల్పించాలి. ట్రంప్ గతంలో అధ్యక్షుడిగా ఉన్నప్పుడు భద్రతా మండలి విస్తరణ చేపట్ట లేదు. ప్రతిపాదనలు కూడా మృగ్యం. ఈసారి ఖచ్చితంగా భద్రతా మండలిలో భారత్‌కు స్థానం ఉంటుందని, భద్రతా మండలి విస్తరణ జరుగుతుందని పలువురి ఊహాగానాలు షికారు చేస్తున్నాయి. ఎందుకంటే విస్తరణ అనేది ఓ ప్రక్రియ. అది అమెరికాకే సాధ్యం. అగ్రరాజ్యం భారత్‌కు మద్దతు పలికితే ఇక ఏ దేశాలు కిమ్మనవు. చైనా ఒకింత అయిష్టత వెలిబుచ్చినా నచ్చజెప్పే శక్తి అమెరికాకు ఉంది. అయితే అది అంత తేలిక కాదు. మొత్తం ఆసియా ఖండంలో మా ప్రాబల్యం ఉండాలి అనే దుగ్ధ చైనాకు ఉంది. అందుకనే నూతన అధ్యక్షుడుగా ట్రంప్ కఠిన నిర్ణయం తీసుకోవాలి. ఒక్క చైనా వ్యతిరేకిస్తే చైనానే ఏకాకి చేసేలా నిర్ణయం ఉండాలి. భారత్ చేరిక దాదాపు శాశ్వత సభ్య దేశాలకు ఇష్టమే. చైనాతోనే భారత్ చేరిక ఆలస్యమవుతోంది. భారత్



చేరకుండా ఏ దేశానికైనా శాశ్వత సభ్యత్వం కల్పిస్తే మాత్రం మొత్తం మండలికే విలువ ఉండదు. మేము వస్తే భారత్‌కు అండగా ఉంటాం అన్నప్పుడే చైనా తత్తరపాటుకు గురైంది. పైకి ఏమి అనకుండా అమెరికాతో మా బంధం ఎప్పుడు దృఢమే అనే తీరులో ఉంది. అమెరికా తలచుకుంటే భారత్ చేరిక సాధ్యమే. ఈ వ్యవహారం రాజకీయాలకు అతీతంగా జరగాలి. భారత్ చేరికను చైనా హుందాగా ఆహ్వానించాలి. ముందుగా శాశ్వత సభ్యదేశాలు సమావేశం కావాలి. మారుతున్న కాలానికి ఆయా దేశాలలో కూడా మార్పులు రావాలి. ఇదంతా ట్రంప్ హయాంలోనే జరగాలి. 2025, జనవరి 20వ తేదీ అధ్యక్షుడిగా పగ్గాలు చేపడుతున్న ట్రంప్‌కు భద్రతా మండలి విస్తరణ ఓ సవాలు వంటిది. భారత్ కూడా చేరాలి అని తొందరపడటం లేదు. ఐదు దేశాలు ఒక అంగీకారంతో ముందుకు రావాలి అనే ఆలోచనతో ఉంది. ఏ దేశం అయిష్టత చూపినా భారత్ ముందుకు రాదు. దేశాలు సమన్వయంతో ఉండాలి కాని, ఇష్టం లేని సంస్థలో మేము చేరం అనే దృఢసంకల్పం భారత్ ది. భారత్ మండలిలో చేరాలి అనే ఆశ ఇప్పటికాదు. ఎప్పటి నుంచో వినిపిస్తోంది. అన్ని హంగులు, ఉండి, ఆర్థిక శక్తిగా బలోపేతం అవుతున్న భారత్‌ను అన్ని దేశాలు గుర్తించాయి. పొరుగున ఉన్నపాక్, భారత్ అంటేనే మండిపడే స్థాయి. రెండు దేశాల మధ్య నేతలు మారినా తగ్గని ఉద్రిక్తత. కేవలం రాజకీయ వైరం, సమస్యలు పరిష్కారం కాకపోవడమే ఇందుకు కారణం. అందుకనే రెండు దేశాల మధ్య క్రికెట్ మ్యాచ్ కూడా అటు భారత్‌లో కాని ఇటు పాక్‌లో కాని జరగటం లేదు. తటస్థ వేదికలో జరుగుతున్నాయి. అదేమోకాని రెండు దేశాలు తలపడితే మాత్రం యుద్ధం జరిగినట్లే ఉంటుంది. మోదీ, ట్రంప్ మంచి మిత్రులు. వీరి బంధం పాక్‌కు గిట్టనట్లుగా ఉంది. అందుకనే భారత్‌ను అడ్డుకునే ప్రయత్నాలు చేస్తుంది. కాని అవి ఏ ఫలితం ఇవ్వవు. ఏదిఏమైనా మండలిలో భారత్ చేరిక ట్రంప్ పైనే ఆధారపడింది. •

# అభివృద్ధిలో ప్రసార వ్యవస్థల కృషి

ఆర్. కిష్టయ్య

ప్రసార భారతి అనేది భారతదేశ అతిపెద్ద ప్రసార సంస్థ. దీని ప్రధాన కార్యాలయం న్యూఢిల్లీలో ఉంది. ఇది పార్లమెంటు ద్వారా ఏర్పాటు చేయబడిన చట్టబద్ధమైన స్వయం ప్రతిపత్తి సంస్థ. దూరదర్శన్, టెలివిజన్ నెట్వర్క్, ఆల్ ఇండియా రేడియోలను కలిగి ఉంటుంది. బ్రిటీష్ రాజ్ సమయంలో జూన్ 1923లో భారత దేశంలో ప్రసారం ప్రారంభమైంది. 1927 జూలై 23న జరిగిన ఒక ఒప్పందం ప్రకారం, ప్రైవేట్ ఇండియన్ బ్రాడ్కాస్టింగ్ కంపెనీ లిమిటెడ్ (ఐబిసి) రెండు రేడియో స్టేషన్లను నిర్వహించడానికి అధికారం ఇచ్చింది. 1927 జూలై 23న బొంబాయి స్టేషన్, కోలకత్తా స్టేషన్ 1927. ఆగస్టు 26న ప్రారంభమైనాయి. 1930 మార్చి 1 న కంపెనీ పరిసమాప్తిలోకి వెళ్లింది. ప్రభుత్వం ప్రసార సదుపాయాలను స్వాధీనం చేసుకుంది, 1930 ఏప్రిల్ 1న రెండు సంవత్సరాల పాటు ప్రయోగాత్మక ప్రాతిపదికన ఇండియన్ స్టేట్ బ్రాడ్కాస్టింగ్ సర్వీస్‌ను ప్రారంభించింది. 1936 జూన్ 8న ఆల్ ఇండియా రేడియోగా మారింది. ఆకాశవాణి ప్రపంచంలోని అతిపెద్ద రేడియో ప్రసార వ్యవస్థలలో ఒకటి. దీని ప్రధాన కార్యాలయం కొత్త ఢిల్లీలోని పార్లమెంటు వీధిలో భారత పార్లమెంటు ప్రక్కనే ఉన్న ఆకాశవాణి భవన్‌లో ఉంది. ఆలిండియా రేడియో ప్రభుత్వ అధికారిక రేడియో ప్రసార సంస్థ. ఇది భారత ప్రభుత్వ సమాచార యంత్రాంగం ఆధ్వర్యములో స్వయం ప్రతిపత్తి కలిగిన ప్రసార భారతి విభాగం. దూరదర్శన్ కూడా ప్రసార భారతిలో భాగమే. ప్రసార భారతి చట్టంను పార్ల మెంటు ఏకగ్రీవంగా ఆమోదించిన తరువాత 1990 సెప్టెంబర్ 12 న భారత రాష్ట్రపతి అంగీకారం పొందింది. ఇది చివరకు నవంబర్ 1997 లో అమలు చేయబడింది. భారత ప్రభుత్వ సమాచార, ప్రసార మంత్రిత్వశాఖ ఆధీనంలో 1997 నవంబరు 23న స్థాపించబడింది. ప్రసార భారతి చట్టం,1990లో పేర్కొన బడిన ప్రసార భారతి కార్పొరేషన్ సంబంధిత ప్రధాన లక్ష్యాలు. దేశ ఐక్యతను, సమగ్రతను, రాజ్యాంగం ప్రసాదించిన విలువలను నిలబెట్టడం. జాతీయ లేదా అంతర్జాతీయ ప్రజాప్రయోజనాలకు సంబంధించిన అన్ని విషయాలపై స్వేచ్ఛగా, నిజాయితీగా నిష్పక్షపాతంగా తెలియ జేయడానికి పౌరుడి హక్కును పరిరక్షించడం, దానిసొంత అభిప్రాయాన్ని లేదా భావజాలాన్ని సమర్థించకుండా విరుద్ధమైన అభిప్రాయాలతో సహా సర





సమైన సమతుల్య సమాచారాన్ని అందించడం. జాతీయ సమైక్యతను ప్రోత్సహించడానికి, అక్షరాస్యత, వ్యవసాయం, గ్రామీణాభివృద్ధి, పర్యావరణం, ఆరోగ్యం, కుటుంబ సంక్షేమం, సైన్స్ అండ్ టెక్నాలజీ రంగాలలో విద్య వ్యాప్తిపై ప్రత్యేక శ్రద్ధ చూపడం. మహిళల సమస్యలపై అవగాహన కల్పించడం, సమాజంలోని పిల్లలు, వృద్ధులు ఇతర బలహీనవర్గాల ప్రయోజనాలను కాపాడేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవడం. విభిన్న సంస్కృతులు,క్రీడలు ఆటలు యువత వ్యవహారాలకు తగిన కవరేజీని అందించడం. సామాజిక న్యాయాన్ని ప్రోత్సహించడం, శ్రామిక వర్గాలు, మైనారిటీలు గిరిజన వర్గాల హక్కులను పరిరక్షించడం. పరిశోధనను ప్రోత్సహించడానికి పసార సాంకేతికతలో బ్రాడ్కాస్టింగ్ ఫ్యాకల్టీలను అభివృద్ధిని విస్తరించడం లక్ష్యాలుగా ప్రసార భారతి స్థాపన జరిగింది. భారత ప్రభుత్వ సమాచార, ప్రసార యంత్రాంగ ఆధ్వర్యములో స్వయం ప్రతిపత్తి కలిగిన ప్రసార భారతి చట్టంద్వారా, అన్నిఆస్తులు,అప్పులు, బాధ్యతలు, చెల్లించాల్సిన డబ్బుచెల్లింపులు, అలాగే ఆకాశవాణి, దూరదర్శన్‌లు అన్ని చట్టపరమైన చర్యలు ప్రసార భారతికి భారత ప్రభుత్వ సమాచార, ప్రసార యంత్రాంగ అనువర్తింప జేసింది. భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చేసరికి 6 ఆకాశవాణి కేంద్రాలు (కలకత్తా,ఢిల్లీ, బొంబాయి, మద్రాసు, లక్నో, తిరుచిరాపల్లి)మాత్రమే ఉన్నాయి. ఇప్పుడు 215 ఆకాశవాణి కేంద్రాలు 337ప్రసార కేంద్రాలతో99.13 శాతం ప్రజలకు ప్రస్తుతం సమాచారాన్ని, విజ్ఞానాన్ని, వినోదాన్ని అందిస్తున్నాయి. దూరదర్శన్ ఇండియా, దూరదర్శన్ అంతర్జాతీయ ఛానెల్ డిడి ఇండియా 37దేశాలలో అందుబాటులో ఉంది. ఇది ఇప్పుడు యునైటెడ్ స్టేట్స్‌లోని హాట్స్టార్, ఐటివి ప్లాట్ఫారమ్లలో కూడా అందుబాటులో ఉంది. న్యూస్ ఆన్ఎయిర్ యాప్, యాప్2 మిలియన్ కంటే ఎక్కువ డౌన్లోడ్లను కలిగి ఉంది. ఇది 270 ఎక్కువ రేడియో,టీవీప్రత్యక్ష ప్రసారాలను అందిస్తుంది. డిడి ఫ్రీ డిష్ దేశంలోనే అతిపెద్ద డిటిహెచ్ ఆపరేటర్ 40 మిలియన్లకు పైగా గృహాలకు చేరువైంది. ప్లాట్ఫారమ్లో 50ప్లస్ అంకితమైన విద్యా ఛానెళ్లతో సహా 116టివి ఛానెళ్లు ఉన్నాయి. 2020 21లో రూ.700 కోట్లకుపైగా ఆదాయాన్ని ఆర్జించింది. ప్రసార భారతి న్యూస్ సర్వీసెస్ టెలిగ్రామ్ ఛానెల్,ట్విట్టర్ హ్యాండిల్ ద్వారాప్రసార భారతి డిజిటల్ న్యూస్ వింగ్గా స్థిరపడింది. దీని ట్విట్టర్ హ్యాండిల్కు వంద కెప్లస్ అనుచరులున్నాయి. టెలిగ్రామ్ ఛానెల్కు 15కె ప్లస్ వినియోగదారులున్నారు. ఆల్ఇండియా రేడియో సేవలు దేశవ్యాప్తంగా 420 స్టేషన్లను కలిగి, దేశ విస్తీర్ణంలో దాదాపు 92శాతం మొత్తం జనాభాలో 99.19 శాతానికి చేరుకుంటున్నది. 23భాషలలో, 179 మాండలికాలలో ప్రసారాలు జరుగుతున్నాయి. •

## కలెక్టరేట్‌లో షీబాక్స్‌ను ప్రారంభించనున్న కలెక్టర్

**ఒంగోలు టౌన్, నవంబర్ 22, ప్రభాతవార్త**




ఒంగోలు కలెక్టరేట్‌లో కలెక్టర్ ఛాంబర్ వద్ద కలెక్టర్ చేతుల మీదుగా షీబాక్స్‌ను ఏర్పాటు చేయనున్నట్లు ఏపి జెఏసి మహిళా విభాగం ఛైర్ పర్సన్ ఎన్ జయలక్ష్మీ తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కార్యవర్గ మహిళా సభ్యులు శుక్రవారం కలెక్టర్ తమీమ్ అన్సారియాను కలిశారు. శనివారం షీబాక్స్‌ను ప్రారంభించాలని కలెక్టర్‌ను కోరగా ఆమె సానుకూలంగా స్పందించి, షీబాక్స్ వివరాలను అడిగి తెలుసుకున్నారు. కలెక్టర్‌ను కలిసిన వారిలో కలెక్టరేట్ ప్రెసిడెంట్ ఊతకోలు శ్రీనివాసులు,మహిళా కార్యవర్గం నాయకులు, సభ్యులు పాల్గొన్నారు.

## క్విస్ ఎన్‌సిసి క్యాడెట్స్ సేవా కార్యక్రమం

**ఒంగోలు టౌన్,నవంబర్ 22,ప్రభాతవార్త**




క్విస్ ఇంజనీరింగ్ కళాశాల ఎన్‌సిసి క్యాడెట్స్ స్థానికంగా వృద్ధాశ్రమాన్ని సందర్శించి వృద్ధుల యోగక్షేమం అడిగి తెలుసుకుని నిత్యావసర వస్తువులతో పాటు పండ్లు, పాలు, బ్రెడ్ అందజేశారు. వృద్ధుల అనుభవ పాఠాలు స్ఫూర్తిని ఇచ్చాయని ఆనందం వ్యక్తం చేశారు.

## చీమకుర్తిలో జాబ్‌మేళా

**ఒంగోలు టౌన్, నవంబర్ 22, ప్రభాతవార్త**

రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ, జిల్లా ఉపాధి కార్యాలయం, సీడాప్ సంయుక్త కార్యాలయంలో ఈ నెల 26న ఉదయం 10.00 గంటలకు చీమకుర్తిలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల నందు జాబ్‌మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి రవితేజ యాదవ్ ఒక ప్రకటనలో తెలిపారు. ఇండస్‌ఇండ్ బ్యాంక్, క్రీమ్‌లైన్ డెయిరీ, బ్రహ్మసాయి ఎడ్యుకేషనల్ సొసైటీ సంస్థలలో వివిధ పోస్టులకు గాను ఇంటర్, ఐటిఐ, డిప్లొమా, డిగ్రీ అభ్యర్థులు అర్హులని, పాన్‌కార్డు, ఆధార్‌కార్డు, సర్టిఫికేట్స్ జిరాక్స్ ప్రతులతో ఇంటర్వ్యూకు హాజరు కావాలన్నారు. మరిన్ని వివరాలకై స్కిల్ హబ్ కోఆర్డినేటర్ బాషా 9963005209 సెల్ నంబర్ సంప్రదించాలన్నారు.

## డిసెంబర్ 1న టి.కృష్ణ వర్ధంతి వేడుకలు

**ఒంగోలు టౌన్, నవంబర్ 22, ప్రభాతవార్త**

సంచలన సినీ దర్శకులు టి.కృష్ణ 38వ వర్ధంతి వేడుకలు డిసెంబర్ 1న మల్లయ్య లింగం భవనంలో నిర్వహిస్తున్నట్లు ఆహ్వాన సంఘం తరపున ఉప్పుటూరి ప్రకాశరావు ఒక ప్రకటనలో తెలిపారు. మధ్యాహ్నం 2.00 గంటల నుండి పాటల పోటీల అనంతరం బహుమతుల ప్రదానం ఉంటుందని, గతంలో పేర్లు తెలిపిన వారు 9490952736 సెల్ నంబర్‌కు సమాచారం ఇచ్చిన చాలని తెలియజేశారు.

## బ్రుసెల్లోసిస్ టీకా కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలి- డాక్టర్ బేబిరాణి

**ఒంగోలు టౌన్, నవంబర్ 22, ప్రభాతవార్త**

బ్రుసెల్లోసిస్ టీకా కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా పశుసంవర్ధక శాఖాధికారి డాక్టర్ బేబిరాణి ఒక ప్రకటనలో తెలిపారు. ఆడ పశువులలో చూడి నిలవకపోవడం, మగ పశువులలో వృషణాల వాపు, కీళ్ల వాపు, వంధ్యత్వం వ్యాధి లక్షణాలకు కారణమయ్యే బ్రుసెల్లోసిస్ నియంత్రణకు రెండవ దశ టీకా కార్యక్రమం డిసెంబర్ 19 వరకు కొనసాగుతుందని తెలిపారు. పశు పెంపకందారులు తప్పనిసరిగా టీకాలు వేయించాలని, సందేహాలు ఉంటే పశువైద్యులను సంప్రదించాలని తెలిపారు.

## గుండ్లపల్లిలో అక్రమ మద్యం పట్టివేత

**మద్దిపాడు, నవంబర్ 22, ప్రభాతవార్త**




మండలంలోని గుండ్లపల్లి గ్రామంలో అక్రమంగా మద్యం అమ్ముతున్న ప్రమోద్ అనే వ్యక్తిని మద్దిపాడు పోలీసులు పట్టుకున్నారు. ఈ క్రమంలో అతని వద్ద నుండి ఏడు క్వార్టర్ బాటిళ్లు స్వాధీనం చేసుకున్నారు. అతనిపై కేసు నమోదు చేసి చీమకుర్తి ఎక్సైజ్ పోలీసు స్టేషన్‌కు పంపనున్నట్లు ఎస్సై తెలిపారు.

## బెల్టు షాపుపై దాడి - 27 మద్యం సీసాలు స్వాధీనం

**మర్రిపూడి, నవంబర్ 22, ప్రభాతవార్త**




బెల్టు షాపుపై దాడి చేసి 27 మద్యం సీసాలను స్వాధీనం చేసుకున్న ఘటన శుక్రవారం చోటు చేసుకుంది. స్థానిక ఎస్సై టి.రమేష్‌బాబు తెలిపిన సమాచారం మేరకు మండలంలోని జువ్విగుంట గ్రామంలో అక్రమంగా నిర్వహిస్తున్న మద్యం బెల్టు షాపుపై దాడి చేసి 27 మద్యం సీసాలను స్వాధీనం చేసుకున్నామన్నారు. బెల్టు షాపు నిర్వహిస్తున్న వారిపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ అక్రమంగా బెల్టు షాపులు నిర్వహించినా, అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడిన అటువంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఎవరైనా చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే మాకు సమాచారం ఇవ్వాలని సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడిన వారిని ఉపేక్షించేది లేదని వివరించారు.

## మాలధారలకు బిక్ష ఏర్పాటు చేసిన చిలంకూరు సర్పంచ్ మలినేని శ్రీనివాసులు దంపతులు

**పామూరు, నవంబర్ 22, ప్రభాతవార్త**



హరిహరసుతుడు అయ్యప్ప స్వామి దేవస్థానంలో శుక్రవారం నాడు చిలంకూరు సర్పంచ్ మలినేని శ్రీనివాసులు ధర్మపత్ని అనంతలక్ష్మీ కుమారులు ప్రవీణ్‌కుమార్, జస్వంత్‌చౌదరి, సోదరుడు మల్లినేని వెంకటనారాయణ తదితరులు 650 మంది వివిధ మాలలు ధరించిన స్వాములకు బిక్ష వితరణ గావించారు. ప్రతి సంవత్సరం నవంబర్ 22వ తేదీన శాశ్విత అన్నవితరణ కార్యక్రమం కింత లక్షా వేయి నూటపదహారులు దేవస్థానానికి విరాళం ఇచ్చిన దంపతులు నిరంతరం ఆ అయ్యప్ప సేవలో తరించడం విశేషం. గతంలో అయ్యప్ప స్వామి దేవస్థాన ఛైర్మన్‌గా మలినేని శ్రీనివాసులు పదవి బాధ్యతలు నిర్వహించి దేవస్థాన అభివృద్ధికి, విరాళాల సేకరణకు ఎంతో కృషి చేసి దేవస్థానాన్ని అభివృద్ధి గావించారు. ప్రాత:కాల సమయం నందు అయ్యప్ప స్వామి దేవస్థానంలో ప్రధాన అర్చకులు చిమట పట్టాభి స్వామి దేవదేవునికి ప్రత్యేక పూజలు నిర్వహించి మలినేని శ్రీనివాసులుదంపతులతో పాటు కుటుంబ సభ్యులకు తీర్ధ ప్రసాదాలను అందజేసి అయ్యప్ప స్వామి చిత్రపటాన్ని బహుకరించారు. కార్యక్రమంలో మిరియం జయరాములు, మిరియం రామారావు, కంభాల రోశయ్య స్వామి తదితరులు పాల్గొన్నారు.

## నిడమానూరు గ్రామ పంచాయతీలో గ్రామ సభ

**టంగుటూరు, నవంబర్ 22, ప్రభాతవార్త**




టంగుటూరు మండలంలోని నిడమానూరు గ్రామ పంచాయతీ నందు జరుగుతున్న గ్రామసభ ప్రాజెక్టు డైరెక్టర్ జిల్లా నీటియాజమాన్య సంస్థ ఒంగోలు వారు జి.జోసఫ్ కుమార్ పాల్గొన్నారు. 2025-26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి పనులను గుర్తించి తీర్మానించడం జరిగింది. గ్రామంలో ఫారం పండ్లు రైతు వారి కుటుంబాలను, పొలాలను చుట్టు కందకాలు, గ్రామ కంఠం లేదా పోరంబోకు లాండ్స్‌లో కొత్తగా చెరువులు తవ్వుటకు పనులను ఐడెంటిఫై చేయాల్సిందిగా గ్రామ పంచాయతీ సెక్రటరీ వీఆర్వోకి ఫీల్డ్ అసిస్టెంట్, సర్వేయర్లకు, టెక్నికల్ అసిస్టెంట్‌కు పీడీ సూచించడం జరిగింది. అదే విధంగా జాబ్ కార్డు కొన పరిశీలన గ్రామ సభ కూడా ఇందులోనే జరిగింది. ఈ సబ్జెక్టు ఉద్దేశించి చనిపోయినటువంటి వారిని జాబు కార్డుల నుంచి తొలగించాలని సూచించారు. అలాగే కొత్త జాబ్ కార్డులు కావాల్సిన వారికి అప్లికేషన్స్ తీసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ ప్రాజెక్టు డైరెక్టర్ ఒంగోలు క్లస్టర్ వారు పి.వెంకటస్వామి, ఏపీవో సుభాషిని, గ్రామ నాయకులు శ్రీకాంత్, సెక్రటరీ సుబ్బాయమ్మ, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రకాశం



తెలుగు జాతీయ దినపత్రిక
వార్త

## ఈవిఎం గోదాములను తనిఖీచేసిన డిఆర్ఓ

**ఒంగోలు, ప్రభాతవార్త**





ఒంగోలు నగరంలోని మామిడిపాలెంలోగల ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్లు గోదాములను జిల్లా రెవెన్యూ అధికారి చిన ఓబులేసు శుక్రవారం ఉదయం తనిఖీ చేశారు. గోదాములకు వేసిన సీళ్ళను పరిశీలించి సంబంధిత రిజిస్టర్‌లో సంతకం చేశారు. అక్కడి భద్రతా ఏర్పాట్లపై సమీక్షించారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ హెచ్‌సెక్షన్ సూపరింటిండెంట్ రాజ్యలక్ష్మీ, ఇతర రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

## పిడిసిసి బ్యాంక్‌లలో డిజిటలైజేషన్ ప్రక్రియ త్వరగా పూర్తిచేయాలి

*- జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా*

**టంగుటూరు, ప్రభాతవార్త**




జిల్లాలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల డిజిటలైజేషన్ ప్రక్రియను ఈ నెలఖారునాటికి పూర్తిచేయాలని జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా పిడిసిసి బ్యాంక్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా, జేసి ఆర్ గోపాల క్రిష్ణతో కలిసి టంగుటూరు మండలం కొణిజేడు ప్రాథమిక వ్యవసాయ సంబంధించిఇన ఎఫ్‌హెచ్‌ఆర్, ఎఫ్‌విఆర్, సైట్‌ప్రిపరేషన్, హార్డ్‌వేర్ పరికరాలు, ఇన్‌స్టాలేషన్, డిసిటి డేటా (సభ్యత్వం డిపాజిట్లు, భూమి, పెట్టుబడులు, రుణాలు), డిసిటి సైన్ ఆఫ్, టి8 సర్టిఫికేట్, ప్రీ మైగ్రేషన్ ప్రాసెస్, సొసైటీ ట్రైల్ బ్యాలెన్స్, టి 12 సర్టిఫికేట్ తదితర అంశాలపై సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పిఏసిఎస్‌ల కంప్యూటరీకరణను ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకుందన్నారు. ఈ నెలాఖరు నాటికి జిల్లాలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల డిజిటలైజేషన్ ప్రక్రియను పూర్తిచేసి డిసెంబరు నుంచి లావాదేవీలన్నీ కంప్యూటర్ ద్వారానే జరిగేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పిడిసిసి బ్యాంక్ ఏజిఎం సుభాని, సిఈఓ భాను ప్రత్యూష, బ్రాంచ్ మేనేజర్ తదితరులు పాల్గొన్నారు.



## రోడ్డు టాక్స్ ఏందీ బాబు...

**ఒంగోలు, ప్రభాతవార్త**

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అంతా హైఫైవ్‌గా ఆలోచిస్తుంటారు. అయితే ఆయన ఆలోచన వినూత్నం అంటూ అనుకూల మీడియా తెగ పొగిడేసింది. ఇదేమి కొత్త ఆలోచన కాదు. జాతీయ రహదారులపై ఉన్న టోల్ ఫీజులను గ్రామీణ ప్రాంతాల్లో తెస్తానని చంద్రబాబు చెప్పడం ఎంత వరకు వినూత్న ఆలోచన అనేది వారే చెప్పాలి. అసలు గ్రామీణ ప్రాంతాల్లో రహదారులు వేయాల్సిన బాధ్యత ఎవరిది..? ప్రభుత్వానిది కాదా..? ప్రజల నుంచి వివిధ రూపాల్లో వసూళ్ల చేసే పన్నులతో రహదారుల నిర్మాణాన్ని ప్రభుత్వాలు చేపట్టాల్సి ఉంది.




**వైసీపీ విఫలమైనా..:**

గత ప్రభుత్వ రహదారులు అభివృద్ధి చేయడంలో నిర్లక్ష్యం వహించింది నిజమో కావచ్చు. అదే సమయంలో కొత్తగా ఏర్పడిన కూటమి ప్రభుత్వం రహదారుల నిర్మాణానికి సుమారు రూ.850 కోట్లను కేటాయించామని చెప్పడం ఒక రకంగా మంచిదే. అయితే చంద్రబాబులో అసెంబ్లీలో చేసిన ప్రతిపాదనలపైనే నేడు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా చర్చ జరుగుతుంది. పబ్లిక్, ప్రైవేటు ట్రాన్స్‌ఫోర్టు పద్ధతిలో గ్రామీణ ప్రాంతంలో రహదారులను నిర్మిస్తామని చెప్పడంపై అనేక విమర్శలు వస్తున్నాయి. ఆటోలు, ద్విచక్ర వాహనాలకు రోడ్డు టాక్స్ నుంచి మినహాయింపు ఇస్తామని చెప్పున్నప్పటికి కార్ల దగ్గర నుండి అనేక భారీ వాహనాలకు రోడ్డు టాక్స్ రూపంలో టోల్ ఫీజు చెల్లించాల్సి వస్తుందని చెప్పారు. అదే జరిగితే ప్రజల నుంచి వ్యతిరేకత రాక మానదు. ఇప్పటికే జాతీయ రహదారులపై ముక్కు పిండి టోల్ ఫీజును వసూళ్ల చేస్తున్నారు. ఫాస్టాక్ పెట్టి మరి మనకు తెలియకుండానే మన అకౌంట్లో నుంచి డబ్బులు వెళ్ళిపోతున్నాయి. జాతీయ రహదారులపై ప్రతి 80 కిలోమీటర్లకు ఒక టోల్‌గేటు పెట్టారు. అయితే ఎప్పుడో ఒక సారి ఏడాదికి ఒకటి రెండు సార్లు ప్రయాణం చేస్తుంటాము కాబట్టి జాతీయరహదారులపై టోల్ ఫీజులను ప్రజలు పెద్దగా పట్టించుకోరూ లైట్‌గా తీసుకుంటున్నారు. కాని అదే గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలు నిత్యం తిరుగుతుంటారు. రాష్ట్రంలో ఒక చోట నుంచి మరొక చోటకు ప్రయాణించేందుకు ఎక్కువగా రాష్ట్ర రహదారులనే వినియోగిస్తుంటారు. తరచు ప్రయానించే రోడ్లపై టోల్‌ఫీజు పెడితే ప్రజలు ఊరుకుంటారా అన్నది ఇక్కడ ప్రశ్న. ముందుగా ప్రయోగాత్మకంగా తూర్పు గోదావరి జిల్లాలో ఈ విధానానికి శ్రీకారం చుడతామని చంద్రబాబు ప్రకటించారు. అందుకు ప్రజలను ఒప్పించాలని ఎమ్మెల్యేలపై భారం మోపారు. కాని ప్రజలు టోల్ ఫీజును చెల్లించేందుకు ఎందుకు అంగీకారిస్తారు... ఇప్పటికే అనేక ధరలు పెరిగి ఇబ్బందులు పడుతున్న నేపధ్యంలో మళ్ళీ టోల్ ఫీజులు ఏమిటని కొందరు సోషల్ మీడియాలో ఇప్పటికే ప్రశ్నిస్తున్నారు. మన రాష్ట్రంలో ఇప్పటికే ఇతర రాష్ట్రాలతో పోలిస్తే పెట్రోల్, డీజిల్ ధరలు ఎక్కువగా ఉన్నాయి. ఇతర రాష్ట్రాల్లో పెట్రోల్ నింపుకుని ఏపీలోకి భారీ వాహనాలు అడుగుపెడుతున్నారు. దీనికి తోడు ఇప్పుడు టోల్ బాదుడు కూడా మొదలైతే ఇక జనం నుంచి ఎందుకు అంగీకారం లభిస్తుందని ఎమ్మెల్యేలు కొందరు గుసగుసలాడుకుంటున్నారు. మొత్తం మీద చంద్రబాబు వినూత్న ఆలోచన ఆచరణలో అమలైతే అది కూటమికే రివర్స్ అయ్యే అవకాశాలు పుష్కలంగా ఉన్నాయి.

## సరస్వతి నిలయాలు.. ఏవి సౌకర్యాలు..?


- పెద్దదోర్నాల ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు సొంత భవనాలే కరువు..!

**పెద్దదోర్నాల, నవంబర్ 22, ప్రభాతవార్త**

నల్లమల అరణ్యం విస్తరించి జిల్లా సరిహద్దుల్లో భాగా వెనుక బడిన ప్రాంతంగా విసిరేసినట్టుగా ఉన్న పెద్దదోర్నాలలో సరస్వతి నిలయాలకు సౌకర్యాలు లేక విలవిలాడుతున్నాయి. రాజకీయ నాయకులు ఇచ్చే వాగ్దానాలు, మాటలు, గొప్పలు చూస్తే కోటలు దాటిపోతాయి. క్షేత్ర స్థాయిలో మాత్రం సమస్యలు రాజ్యమేలుతూ యధారాజా తథా ప్రజా అన్న చందంగా ఉంది. మూడేళ్ల కిందట నుంచి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రభుత్వ డిగ్రీ కళాశాలను నిర్వహిస్తున్నారు. వైకాపా ప్రభుత్వం మాత్రం నాడు - నేడు పథకంతో పాఠశాలలు కళాశాలలను సరస్వతి నిలయాలుగా మారుస్తున్నాం, పాతవి పడేసి కొత్తవి నిర్మిస్తున్నాం అంటూ చెప్పుకొచ్చిన ఆచరణలో మాత్రం గత కాంగ్రెస్ తెలుగుదేశం ప్రభుత్వాలు నిర్మించిన కట్టించిన భవనాలే ఉన్నాయి. అయితే వైకాపా ప్రభుత్వ పాలనలో మాత్రం ప్రభుత్వ డిగ్రీ కళాశాల మంజూరు అయింది. అయితే మూడేళ్లు గడిచిన కూడా ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు బిల్డింగ్‌లు మంజూరు చేయలేపోయారు. దీంతో ప్రభుత్వ జూనియర్ కళాశాల భవనాలే ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు దిక్కయ్యాయి. జూనియర్ కళాశాల, డిగ్రీ కళాశాల ఒకే ప్రాంగణంలో నిర్వహిస్తున్నారు. ఇక సమస్యలు ఎలా ఉంటాయో ఇట్టే అర్థమవుతుంది. అంట్లో అన్ని ఉన్న అల్లుడు నోట్లో శని అన్న చందంగా వసతుల లేమితో ప్రభుత్వ డిగ్రీకళాశాల కునారిల్లుతుంది. పెద్దదోర్నాల ప్రభుత్వ డిగ్రీ కళాశాల రాజకీయ నాయకుల నిరాధరణకు గురైంది. దాతలు ముందుకు రాకపోవడం, ప్రభుత్వ స్థలాలు లేకపోవడం, లేదా ప్రభుత్వమే స్థలాన్ని కొనుగోలు చేసి భవనాలు నిర్మించకపోవడం విద్యార్థుల పాలిట శాపంగా మారింది. ఒక సమాజం ప్రగతి పథంలో పయనించాలంటే విద్య ప్రధాన మైంది. ఆ విద్యా బోధన జరగాలంటే భవనాలు వసతి ఉండా ల్సిందే. భవనాలతో పాటు అన్ని సౌకర్యాలు ఉంటేనే పిల్లల భవిష్య త్తును తీర్చిదిద్దే ఆలయాలుగా ఉంటాయి. అప్పుడు పాఠశాలలను కళాశాలను సరస్వతి ఆలయాలుగా అంటారు. పెద్ద దోర్నాల ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అధ్యాపకులు, అవుట్ సోర్సింగ్ అధ్యాప కులు ఉన్నారు. విద్యాబోధన బాగున్నప్పటికి వసతుల కరువుతో విద్యార్థినీ, విద్యార్థులు విలవిల్లాడుతున్నారు. పిల్లల భవిష్యత్తుపై ఎన్నో ఆశలు పెట్టుకున్న తల్లిదండ్రులకు డిగ్రీ కళాశాలలో సౌకర్యాలు లేమి తీవ్ర నిరాశకు గురి చేస్తుంది. ముందే ముక్కిడి పైన పడిశం అన్న చందంగా జూనియర్ కళాశాల, డిగ్రీ కళాశాల విద్యారుధలు హాస్టల్ సౌకర్యం కావాలని కోరుతున్నారు. గ్రామీణ ప్రాంతం నుండి మండల కంప్రదమైన పెద్దఒదర్నాల ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు వచ్చే విద్యార్థినీ, విద్యార్థులు కొంత ఇబ్బంది పడుతున్నారు. సమయానికి వచ్చి కళాశాల సమయం ముగిశాక తిరుగు ప్రయాణంలో ఇబ్బందులు పడుతున్నారు.




ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సౌకర్యాలు మినహా అధ్యాపకులు సమృద్ధిగా ఉన్నారని, చక్కగా విద్యాబోధన జరుగుతుందని కళాశాల ప్రిన్సిపాల్ ఎస్.సావిత్రి వివరించారు. కళాశాల నిర్మాణానికి స్థలం లేదని, ప్రస్తుతం జూనియర్ కళాశాలలో డిగ్రీ కళాశాలను నిర్వహించేందుకు అనుమతి ఉందని, డిగ్రీ కళాశాల సమస్యల గురించి ఉన్నతాధికారులకు తెలియపరిచామని ఆమె తెలిపారు.



## ఏపీ అసెంబ్లీ అంచనాల కమిటీ సభ్యుడిగా కందుల నియామకం

**మార్కాపురం, నవంబర్ 22, ప్రభాతవార్త**

ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ అంచనాల కమిటీ సభ్యుడిగా మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి నియమితులయ్యారు. సీనియర్ శాసనసభ్యుడిగా నియోజకవర్గ సమస్యలు పూర్తి స్థాయిలో తెలిసిన నాయకుడిగా కందుల నారాయణరెడ్డి ప్రజలలో మంచి పేరును గడించి ఉన్నారు.



వెలుగొండ ప్రాజెక్టు నిర్మాణం విషయంలో, పశ్చిమ ప్రకాశం ప్రాంతమైన మార్కాపురం జిల్లా కేంద్రంగా మార్చాలన్న విషయంలో నారాయణరెడ్డి చేసిన ఉద్యమం ఈ ప్రాంత ప్రజలు మరువలేనివని, ప్రస్తుతం జరుగుతున్న అసెంబ్లీ సమావేశాలలో తన గలాన్ని విప్పి కుదేలైనా మార్కాపురం పలకల పరిశ్రమ తిరిగి పూర్వ వైభవం సంతరించుకోవాలంటే ప్రభుత్వ ప్రోత్సాహం అవసరం అని, 30 వేల నుండి 40 వేల మంది కార్మికులు పలకల పరిశ్రమను ఉపాధిగా ఎంచుకుని జీవనం సాగిస్తున్నారని, పరిశ్రమ కుదేలు కావడంతో ఇప్పుడు రెండు వేల నుండి 3 వేల మంది మాత్రమే పరిశ్రమలలో పనిచేస్తున్నారని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లారు. విద్యార్థులకు అందించే కిట్‌లలో మార్కాపురం పలక ఉండేలా చూడాలని, డిజైన్స్ స్లెట్స్‌పై విధిస్తున్న 18 శాతం జీఎస్టీని 5 శాతానికి తగ్గించి ప్రోత్సాహం అందించాలని కోరారు. అలాగే రైతు పిల్లల చదువులకు ఉపయోగపడే ఈ డబ్ల్యూఎస్ మంజూరు అంశం కూడా అసెంబ్లీలో లేవనెత్తి రైతు పక్షాన ప్రశ్నించి రైతులకు మేలు చేసే విధంగా చూడాలని కందుల అసెంబ్లీ సమావేశాలలో కోరారు. మార్కాపురం ప్రాంత అత్యంత వెనుక బడిన ప్రాంతమని వెనుకబడిన ప్రాంతాలలో రైతు పిల్లలు ప్రోత్సాహం లేక చదువులో వెనుకబడిపోతున్నారని వివరించారు. రెవెన్యూ విభాగం జారీ చేసే ఈ డబ్ల్యూఎస్ సర్టిఫికేట్ ఆంధ్రప్రదేశ్ అంతట ఐదుఎకరాల పరిమితి చేయడం కారణంగా వెనుకబడిన ప్రాంత రైతుల పిల్లలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పరిమితిని 10ఎకరాలకు పెంచాలని అసెంబ్లీ సమావేశాలలో కోరారు. రైతులకు పది వేలు మాత్రమే ఆదాయం వస్తుందని, అదే కృష్ణా డెల్టా గోదావరి జిల్లాలో ప్రతి ఎకరాకు సంవత్సరానికి లక్ష రూపాయలు ఆదాయం వస్తుందని అన్ని ప్రాంతాలతో ఒకే నిబంధనతో వెనుకబడిన ప్రాంతాల విద్యార్థులు తీవ్రంగా నష్టపోతున్నారని, రైతు పిల్లలకు మేలు చేసే ఈ విషయంపై దృష్టి సారించాలని శాసనసభ్యులు కందుల అసెంబ్లీ సమావేశంలో కోరారు. నిత్యం ప్రజలలో ఉండి ప్రజా సమస్యల పరిష్కారం కోసం అహర్నిశలు కృషి చేసే కందుల నారాయణరెడ్డి అసెంబ్లీ అంచనాల కమిటీ సభ్యుడిగా ఎంపిక కావడం పట్ల ప్రజలు, కార్యకర్తలు, అభిమానులు హర్షం వ్యక్తం చేశారు. అసెంబ్లీ అంచనాల కమిటీ సభ్యులుగా కందులను నియమించిన సిఎం చంద్రబాబునాయుడు, డిప్యూటి సిఎం పవన్‌కళ్యాణ్,ఏపీ అసెంబ్లీ స్పీకర్ అయ్యన్న పాత్రుడులకు కార్యకర్తలు, అభిమానులు, నాయకులు కృతజ్ఞతలు తెలిపారు.

## బొమ్మ.. కుదరదమ్మా..!

- సర్వేరాళ్లపై జగన్ చిత్రాల తొలగింపునకు సర్వేశాఖ ఏర్పాట్లు

**ఒంగోలు, ప్రభాతవార్త**




వైకాపా ప్రభుత్వం ప్రచార యావతో సేర్వేరాళ్ళపై వేయించిన బొమ్మలు, పేర్లు తొలగించే పక్రియ మొదలైంది. వీటిపై నాటి ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డి బొమ్మతో పాటు పేర్లు చెక్కించిన విషయం తెలిసిందే. దానికి మా భూముల్లో జగన్ చిత్రలేమిటంటూ చాలా చోట్ల రైతులు తీవ్ర అభ్యంతరం తెలిపారు.అయినా నాటి పాలకులు పట్టించుకోకుండా మొండిగా సాగారు. ప్రస్తుతం కూటమి ప్రభుత్వం ప్రజల అభిప్రాయాన్ని గౌరవిస్తూ ఆ ముద్రను తొలగించేందుకు శ్రీకారం చుట్టింది. ఈ బాధ్యతలను జిల్లా స్థాయిలో సర్వే ల్యాండ్ రికార్డు అధికారులకు అప్పచెప్పింది. అందులో భాగంగా జిల్లాలోని 38 మండలాల పరిధిలో 298 గ్రామాల్లో 26లక్షల రాళ్ళపై జగన్ బొమ్మలు పేర్లను తొలగించడంలో అధికారులు తలమునకలయ్యారు. సర్వే రాళ్ళపై జగన్ బొమ్మలు పేర్లు తొలగింపును డిసెంబర్31 లోపు పూర్తి చేయాలని ప్రభుత్వం నిర్ధేశించడంతో అధికారులు ఉరుకులు పరుగులు తీస్తున్నారు. బొమ్మ పేరు తొలగించడానికి ఒక్కో రాయికి రూ.15లు చెల్లించనున్నారు. అందుకోసం వీరు జిల్లా స్థాయిలో టెండర్లు ఆహ్వానించగా ఒక్కరే ముందుకు వచ్చారు. ఈ ఒక్కరే జిల్లా మొత్తం డిసెంబర్ 31లోపు పూర్తి చేయలేరని భావించిన అధికారులు మండల, సచివాలయ సర్వేయర్ల సాయంతో స్థానిక వర్కర్లను వినియోగించి తొలగింపును పూర్తి చేయాలని భావిస్తున్నారు. రాళ్ళను మైనింగ్ శాఖ ద్వారా గత ప్రభుత్వం సరఫరా చేసింది. ఒక్కో రాయి పాతడానికి రూ.150లు ఖర్చైంది. ఇప్పుడు వాటిపై బొమ్మలు, పేర్లు తొలగించేందుకు ఇటీవల శాండ్ పేపర్ను ఉపయోగించి ప్రయత్నం చేశారు. పెద్దగా ప్రయోజనం కనిపించలేదు. పైగా అలా చేయడంతో ఒక రాయికి రూ.40లు, కూలీకి రూ.20లు చొప్పున మొత్తం రూ.60లు ఖర్చవుతుంది. దీంతో ఆ పద్ధతి వద్దని అధికారులు నిర్ణయం తీసుకున్నారు. యంత్ర సాయంతో అయితే రూ.15లు వ్యయం అవుతుంది కాబట్టియంత్రాల సాయంతో రాళ్ళపై ఉన్న బొమ్మలు, పేర్లను తొలగించనున్నారు.

# బెల్ట్ షాప్‌లపై ప్రత్యేక నిఘా




**సింగరాయకొండ, నవంబర్ 22, ప్రభాతవార్త**

అక్రమంగా బెల్ట్ షాపులు నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు ప్రత్యేక నిఘా ఏర్పాటు చేస్తున్నట్లు ఎస్సై బి.మహేంద్ర తెలిపారు. శుక్రవారం మండలంలోని అన్ని గ్రామాలలో స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. దీనిలో భాగంగా రోడ్డుకి ఇరువైపులా ఏర్పాటు చేసిన దుకాణాలలో పోలీస్ సిబ్బందితో తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ గ్రామాల్లో అక్రమంగా మద్యం విక్రయాలు జరిపితే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకొని జైలుకు పంపించడం జరుగుతుందని ఎస్సై తెలిపారు. ఇక నుండి ప్రతి గ్రామంలో ప్రత్యేకంగా నిఘా ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎస్సై మహబూబ్ బాషా ,కానిస్టేబుళ్లు పాల్గొన్నారు.

## 26 వ తేదీన రైతు,కార్మిక సంఘాల ధర్నాను విజయవంతం చేయాలి



**సింగరాయకొండ, నవంబర్ 22, ప్రభాతవార్త**

సంయుక్త కిసాన్ మోర్చా ,కార్మిక సంఘాల ఆధ్వర్యంలో ఈ నెనెకల 26న ఒంగోలులో జరిగే మహాదర్నాను విజయవంతం చేయాలని రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వీరారెడ్డి పిలుపునిచ్చారు. శు క్రవారం పట్టణంలోని అంబేద్కర్ పీపుల్ జీపీసీ రైతు సంఘం నాయకులతో సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో వీరారెడ్డి మాట్లాడుతూ కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు రైతులు పండించే పంటకు సరైన మద్దతు ధరను ఇవ్వకపోవడం వలన రైతులు తీవ్రస్థాయిలో నష్టపోతున్నారు. వ్యవసాయ రైతు కూలీలకు ప్రభుత్వం నెలకు పదివేల రూపాయలు పెన్షన్ అందించాలన్నారు. రైతులు కూలీల సమస్యలపై నిర్వహించే ఈ మహాధర్నాలో ప్రతి ఒక్కరూ పాల్గొని జయప్రదం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో రైతు కూలి సంఘం జిల్లా అధ్యక్షులు కె.నాంచార్లు,రైతుకూలి సంఘం నాయకులు గద్దల బాలకోటయ్య,అంబేద్కర్ పీపుల్ జీపిసి అధ్యక్షులు అంబటి కొండలరావు ,మైనార్టీ నాయకులు సుల్తాన్ ,ఏఐటియూసీ నాయకులు జాకీర్ తదితరులు పాల్గొన్నారు.

## వెలుగు కార్యాలయంలో లైవ్‌స్టాక్ ఏడవ వార్షికోత్సవం



**దొనకొండ, నవంబర్ 22, ప్రభాతవార్త**

గొర్రెలమేకల ఉత్పత్తిదారుల సంఘం జనరల్‌బాడీ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి స్థానిక ఏపిఎం జి.వెంకటేశ్వర్లు అధ్యక్షత వహించారు. వారు మాట్లాడుతూ ప్రభుత్వం వారు మహిళలకే కాదు మగవాళ్లు కూడా గ్రూపులు ఏర్పాటు చేయుటకు అవకాశం కల్పించిందని తెలియజేశారు. రాబోయే రోజుల్లో మల్టీ క్రాప్ పంటలు పండిచండానికి ,గొర్రెలు ,మేకలు ,కోళ్లు,చేపల పెంపకం ఇవన్నీ కూడా రైతు ఉత్పత్తి సంఘాలు నిర్వహించుకున్నట్లయితే మంచి ఆదాయం అందుకోవచ్చన్నారు. ముఖ్యఅతిధులుగా వెటర్నరీ డాక్టర్ కరిష్మా మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం డ్వాక్రా సంఘాల వలె మగవాళ్లకి గొర్రెలు ,మేకలు ఉన్నటువంటి వాళ్లకు గ్రూపులుగా చేసి బ్యాంకులో అకౌంట్ ఏర్పాటు చేసుకొని నెలనెలా పొదుపు చేసుకుంటూ ప్రభుత్వం నుంచి ,బ్యాంకు నుంచి గానీ తీసుకున్న లోన్లు సరైన పద్ధతిలో ఉపయోగించుకొవచ్చన్నారు. అంతేకాకుండా పశువులకు ,గొర్రెలకు ,మేకలకు వచ్చే రోగాలకు సంబంధించి ఆయా గ్రామాలల్లో క్యాంపెయిన్ నిర్వహించుట జరుగుతుందని తెలిపారు. ఈ సమావేశంలో మండల టీడీపి అధ్యక్షులు ఎక్స్ ఎంపీపీ నాగులపాటి శివకోటేశ్వరరావు మాట్లాడుతూ లోను తీసుకొన్న ప్రతి రూపాయి సక్రమంగా చెల్లించి ప్రభుత్వం ఇచ్చే రాయితీని పొందాలంటే ప్రతి నెల రికవరీ చెల్లించాలని తెలిపారు. రాబోయే రోజుల్లో ఇంకా బ్యాలెన్స్ ఉన్నటువంటి సన్నకారు,చిన్నకారు రైతుల ద్వారా కొత్త సంఘాలు ఏర్పాటు చేయాలని తెలిపారు. అనంతరం నూతన కమిటీ ఎన్నుకోవడం జరిగింది. అధ్యక్షులుగా పల్లెమహేందర్‌దేవ్ ,ఉపాధ్యక్షులుగా నూతనకమిటీ మడమంచు పోల్రాజు, సెక్రటరీగా మడమంచు కొండగురవయ్య,జాయింట్ సెక్రటరీగా మురికిపూడి పోలయ్య, కోశాధికారిగా మురుకిపూడి వినయ్‌కుమార్, నూతనకమిటీ ఈసీ ఎన్నుకోవడం జరిగింది. ఈ సమావేశం లో సిసి ప్రసన్న,మోహన్,కోటేశ్వరరావు,ఎఫ్‌ఎం వెంకట్రావు,ఆనంద అకౌంటెంట్లు ప్రిస్కిల్లా నిర్మలమ్మ,మోడి వెంకటేశ్వర్లు,కొమ్మతోటి సుబ్బయ్య,అశోక్,భూషణం,డేవిడ్సన్,చెంచయ్య మొదలగు వారు పాల్గొన్నారు.

## సైబర్ నేరాలు రోడ్డు ప్రమాదాలపై విద్యార్థులకు అవగాహన

### – గిద్దలూరు రూరల్ సిఐ రామకోటయ్య



**రాచర్ల, నవంబర్ 22 ,ప్రభాతవార్త**

సైబర్ నేరాలు రోడ్డు ప్రమాదాలపై విద్యార్థినీలకు గిద్దలూరు సర్కిల్ ఇన్‌స్పెక్టర్ జె రామకోటయ్య అవగాహన కల్పించారు. శుక్రవారం ఆయన మండల కేంద్రమైన రాచర్లలోని డాక్టర్ బిఆర్ అంబేద్కర్ బాలికల గురుకుల పాఠశాలలో విద్యార్థినీలతో సైబర్ నేరాలపై ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈజీ సంపాదన కొరకు సైబర్ నేరగాళ్లు వివిధ రకాల మార్గాలను ఎంచుకున్నారని ఆ మార్గాల ద్వారా అమాయక ప్రజలను, సామాన్యులను వివిధ రకాలుగా వంచించి మోసాలకు, అక్రమాలకు పాల్పడుతున్నారని అలాంటి వారిపట్ల అప్రమత్తంగా ఉండాలని ఆయన అన్నారు. గుర్తుతెలియని ఫోన్ కాల్స్‌తో వంచించి మాయమాటలు చెప్పి మీ ఆధార్ నంబర్లు అడిగి మీ సమాచారం సేకరించి మీ సొత్తును మాయ చేస్తారని కాబట్టి అపరిచితులు ఎవరైనా మీకు ఫోన్ చేసి వివరాలు అడిగితే చెప్పవద్దని అన్నారు. ఎంత తెలివిగలవారైనా సైబర్ నేరగాళ్ల ఉచ్చులో పడి మోసపోతారని కాబట్టి పోలీసువారు తెలియజేసే సూచనలు, సలహాలు పాటించి తగు జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. అనుకోని విధంగా ఎవరైనా అలాంటి మోసానికి గురైతే వెంటనే పోలీసులకు 100ద్వారా సమాచారాన్ని తెలియజేసిన సమస్య పరిష్కరించుకోవాలని తెలిపారు. విద్యార్థులు చదువుపైనే తమ దృష్టిసారించాలని మంచి భవిష్యత్తుకు పునాదులు వేసుకోవాలని ఆలోచన చేయొద్దని బాల్య వివాహలను వ్యతిరేకించాలని అన్నారు. బాల్య వివాహాలు చేసినా, ప్రోత్సాహించినా చట్టరీత్యా నేరమని అన్నారు. మహిళలపై దాడులు, వేదింపులు, అఘాయిత్యాలు, అత్యాచారాలు, బాలికలతో ఈవ్‌టీజింగ్ ఇలాంటి అసాంఘిక కార్యక్రమాలు ప్రస్తుత సమాజంలో జరుగుతున్నాయని వాటిని అణిచివేసేందుకు పోలీసు శాఖ ఉక్కుపాదం మోపుతుందని ఆయన అన్నారు. కార్యక్రమంలో రాచర్ల ఎస్సై పి కోటేశ్వరరావు, పాఠశాల ప్రిన్సిపల్ టి మేరీకుమారి, పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నాటుసారా బట్టీలను ధ్వంసం చేసిన ఎన్ఫోర్స్‌మెంట్ టీం



**గిద్దలూరు రూరల్, నవంబర్ 22, ప్రభాతవార్త**

అసిస్టెంట్ కమిషనర్, ఎన్ఫోర్స్‌మెంట్ ఒంగోలు వారి ఆదేశాల మేరకు ఎన్ఫోర్స్‌మెంట్ ఇన్‌స్పెక్టర్లు నరహరిరావు, రామారావు, మార్కాపురం ఎస్సై శ్రీకాంత్ రెడ్డి, గిద్దలూరు ఎక్సైజ్ ఎస్సై జయరావులు వారి సిబ్బందితో కలిసి శుక్రవారం ఉదయం మండలంలోని గడికోట పంచాయితీ పరిధిలోగల ఎలివి ప్రాంతంలోని మేదర చెరువు వద్ద అక్రమంగా నిర్వహిస్తున్న నాటుసారా బట్టీపై దాడులు జరిపారు. ఈ సందర్భంగా నాటుసారా తయారు చేస్తున్న ఒక వ్యక్తిని అదుపులోకి తీసుకుని అతని వద్ద నుండి రెండులీటర్ల నాటుసారాను స్వాధీనం చేసుకున్నారు. నాటుసారా తయారీకి ఉన్న 300లీటర్ల బెల్లంఊటను ధ్వంసం చేశారు. ఈ సందర్భంగా ఎక్సైజ్ ఎస్సై జయరావు మాట్లాడుతూ నాటుసారా తయారు చేయడం, అమ్మడం, కలిగి ఉండడం, రవాణా చేయడం నేరమని అన్నారు. ప్రజల ప్రాణాలకు, ఆరోగ్యానికి హాని కలిగించే నాటుసారా అమ్మే వ్యక్తులు మరియు తయారు చేసే వారి సమాచారాన్ని ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ స్టేషన్‌కు అందించాలని ఆయన కోరారు.

## నల్లగుంట్ల డీలర్‌పై 6ఏ కేసు నమోదు



**కొమరోలు, నవంబర్ 22, ప్రభాతవార్త**

నల్లగుంట్ల గ్రామానికి చెందిన డీలర్‌పై 6ఏ కేసు నమోదు చేసినట్లు విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్‌మెంట్ గిద్దలూరు డిటి స్వాతి శుక్రవారం తెలిపారు. ఈ సందర్భంగా డిటి స్వాతి మాట్లాడుతూ స్టోర్‌లో నిల్వ ఉండాల్సిన 1560కేజీలకుగాను కేవలం 610కేజీలు మాత్రమే నిల్వ ఉన్నాయని మిగిలిన 950కేజీల నిల్వలో లేవని గుర్తించినట్లు ఆమె తెలిపారు. ఈ మేరకు నల్లగుంట్ల డీలర్ గుడిపాటి జేమ్స్‌పై 6ఏ కేసు నమోదు చేసినట్లు విజిలెన్స్ డిటి స్వాతి తెలిపారు. ఆమె వెంట వీఆర్వో రంగనాయకులు ఉన్నారు.

# ఓబుల్‌రెడ్డిపల్లిలో డెంగ్యూసోకి వ్యక్తి మృతి



**రాచర్ల, నవంబర్ 22 ప్రభాతవార్త**

మండలంలోని ఓబుల్‌రెడ్డిపల్లి గ్రామంలో మండ్ల కాశినాయుడు (32) అను వ్యక్తి డెంగ్యూ సోకి గురువారం ఉదయం మృతిచెందాడు. గత కొద్దిరోజుల క్రితం కాశినాయుడు అనారోగ్యానికి గురికావడంతో కుటుంబ సభ్యులు గిద్దలూరు ప్రైవేటు వైద్యశాలకు తరలించగా పరీక్షించిన వైద్యులు అతనికి కామెర్లు మరియు డెంగ్యూ సోకినట్లు తెలిపారు. అవసరమైన చికిత్సల అనంతరం పరిస్థితి విషమంగా ఉందని నంద్యాల తీసుకెళ్లాలని సూచిచండంతో వారి ఆదేశాల మేరకు కుటుంబ సభ్యులు అతనిని నంద్యాల కెవిఆర్ వైద్యశాలకు తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ మృతిచెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. మృతునికి భార్య వరలక్ష్మీ నాలుగు నెలల గర్భవతిగా ఉన్నట్లు కాశినాయుడు కుటుంబ సభ్యులు తెలిపారు. మృతుడు కాశినాయుడు ఇండియన్ టొబాకో కంపెనీలో ఫీల్డ్ టెక్నీషియన్‌గా పనిచేస్తున్నట్లు తెలిసింది.

**కాశినాయుడు మృతదేహానికి నివాళులర్పించిన ఎమ్మెల్యే తనయుడు :**

కాశినాయుడు మృతి విషయాన్ని తెలుసుకున్న ముత్తుముల అశోక్ రెడ్డి తనయుడు ముత్తుముల దినేష్‌రెడ్డి శుక్రవారం ఓబుల్ రెడ్డిపల్లె గ్రామానికి వెళ్ళి నివాళులర్పించి కాశినాయుడి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన కుటుంబ సభ్యులతో మాట్లాడుతూ అండగా ఉంటామని అధైర్యపడొద్దని కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకుంటామని భరోసానిచ్చారు. ఆయన వెంట టిడిపి నాయకులు బొర్రారాఘవేంద్ర,ఎస్.రామచంద్రారెడ్డి,ఎస్.మోహన్ రెడ్డి, ఎస్.బాలరంగారెడ్డి,పాలుగుళ్ళ బ్రహ్మానందరెడ్డి, పొన్నగంటి ఆంజనేయులు, పంక నారాయణ, యామా సంజయ్, తలపాటి దివాకర్, కొమ్ముమూరి అనూఫ్, తదితరులు పాల్గొన్నారు.

## ఓటు విలువ తెలుసుకోవాలి – ఓటుహక్కు వినియోగించుకోవాలి



**రాచర్ల, నవంబర్ 22 ప్రభాతవార్త**

ప్రతిఒక్కరు తమఓటు విలువ తెలుసుకొని ఓటు హక్కును తప్పనిసరిగా వినియోగించుకోవాలని మండల విద్యాశాఖాధికారి ఏ శివకోటేశ్వరరావు అన్నారు. భారత ఎన్నికల కమీషన్ ఆదేశాల మేరకు మండల కేంద్రమైన రాచర్ల గురుకుల కస్తూర్బా పాఠశాలల్లో శుక్రవారం క్రమబద్ధమైన ఓటర్ల విద్య మరియు ఎన్నికల భాగస్వామ్యం అనే కార్యక్రమంప అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు అందరూ ఓటుహక్కుపై అవగాహన కలిగి ఉండాలన్నారు. 18 సంవత్సరాలు దాటితే వారు ఓటుకు అర్హులని అన్నారు. ఈనెల 23, 24 తేదీల్లో గ్రామాల్లోని అన్ని పోలింగ్ బూత్‌లలో ఈ కార్యక్రమం ప్రత్యేకంగా జరుగుతుందని ప్రతిఒక్కరు ఆ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. బూత్‌లెవెల్ అధికారులు సూపర్‌వైజర్లు వారివారి పోలింగ్ బూత్‌లలో అందుబాటులో ఉండి ఓటర్ నమోదు పరిశీలన దరఖాస్తుల స్వీకరణ విచారణ అభ్యంతరాలు తదితర కార్యక్రమాలు చేపడతారని ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. బూత్‌లెవెల్ అధికారులు సూపర్‌వైజర్లు ఈ కార్యక్రమాన్ని పూర్తి చేసి 24వ తేదీ సాయంత్రం ఆ నివేదికను రెవెన్యూ కార్యాలయంలో అందజేయాలని ఆయనసిబ్బందిని కోరారు. ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, డి మాలకొండమ్మ, టి మేరీకుమారి, తహశిల్దార్ కార్యాలయ జూనియర్ అసిస్టెంట్ పి ప్రభాకర్ కాల్వపల్లి విఆర్ఓ పి డానియేల్, ఎన్నికల కంప్యూటర్ ఆపరేటర్ నాగార్జున తదితరులు పాల్గొన్నారు.

## పొగాకు బదులుగా ఇతర పంటలను సాగు చేయండి

### – వ్యవసాయ శాఖ ఏఓ అబ్దుల్ రఫిక్



**రాచర్ల, నవంబర్ 22 ,ప్రభాతవార్త**

పొగాకు పంటకు బదులు ఇతర పంటలను సాగుచేయాలని మండల వ్యవసాయశాఖ అధికారి షేక్ అబ్దుల్ రఫిక్ అన్నారు. మండలంలోని అనుములవీడు గ్రామంలో శుక్రవారం ఆయన రైతులతో పొలంపిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తక్కువ పెట్టుబడితో ఎక్కువ లాభాలు రావాలంటే మినుము, పత్తి, కంది, పప్పుశనగ పంటలు పండించాలని అన్నారు. ఈ పంటల వలన తక్కువ పెట్టుబడి ఎక్కువ లాభాలు లభిస్తాయని అన్నారు. పొగాకు పంటపై పూర్తి స్థాయిలో ఆధారపడవద్దని పరిస్థితులు అనుకూలిస్తే మంచి లాభాలు వస్తాయని అనుకూలించకపోతే నష్టాలు కూడా చేకూరుతాయని కాబట్టి రైతులు ఈ విషయాలపై ఆలోచించాలని అన్నారు. వ్యవసాయశాఖ ద్వారా ప్రభుత్వము అందించే పథకాలనురైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. పంటల సాగులో వ్యవసాయ శాఖ అధికారుల సలహాలు తప్పకుండా తీసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయశాఖ సహాయకులు కె నందిని, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ఆకవీడు జెపిచెరువుల్లో గ్రామాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేత



**రాచర్ల, నవంబర్ 22, ప్రభాతవార్త**

మండలంలోని ఆకవీడు, జేపిచెరువు గ్రామాల విద్యుత్ సబ్‌స్టేషన్ల పరిధిలో నేడు ఉదయం 7గంటల నుండి 10గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు విద్యుత్ శాఖ అసిస్టెంట్ ఇంజనీర్ కె బాలగురవయ్య శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. విద్యుత్ సబ్‌స్టేషన్లలో మరమ్మతుల కారణం గా సరఫరా నిలిపివేస్తున్నామని ఈ అంతరాయనికి ప్రజలు సహకరించాలని ఆయన కోరారు.

# రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయునికి సన్మానం



**గిద్దలూరు, నవంబర్ 22 ప్రభాతవార్త**

మండలంలోని పొదలకుంటపల్లి జిల్లాపరిషతన ఉన్నత పాఠశాలలో హిందీ ఉపాధ్యాయులుగా విధులు నిర్వహిస్తున్న డాక్టర్ మొర్రి పిచ్చయ్య ఇటీవల రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డును రాష్ట్ర ముఖ్యమంత్రి మరియు విద్యాశాఖ మంత్రి చేతుల మీదుగా ప్రదానం చేశారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని స్థానిక ఎంఆర్సీ నందు మండల విద్యాశాఖ అధికారి కె వెంకటేశ్వర్లు అధ్యక్షతన శుక్రవారం ఆత్మీయ అభినందన సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఈఓ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ రాష్ట్రఉత్తమ ఉపాధ్యాయ అవార్డు ఈ ప్రాంతవాసికి రావడం ఆనందంగా ఉందని పిచ్చయ్య సేవలు అభినందనీయమని అన్నారు. మండలంలో పనిచేస్తున్న ఉపాధ్యాయ సిబ్బంది అవార్డు గ్రహీత డాక్టర్ మొర్రి పిచ్చయ్య యొక్క సేవలను ప్రశంసించి దుశ్శాలువా, పూలమాలతో ఘనసన్మానం చేశారు. పిచ్చయ్య మాట్లాడుతూ విద్యార్థుల విద్యాభివృద్ధికి హిందీ భాషాభివృద్ధికి కృషిచేస్తానని తెలిపారు.

# పంచాయితీలో తిష్టవేసిన పారిశుద్య సమస్య

### – వీధిలైట్లు, త్రాగునీటి, తదితర సమస్యలతో సతమతమవుతున్న కొమరోలు ప్రజలు



**కొమరోలు, నవంబర్ 22 ప్రభాతవార్త**

కొమరోలు మండల కేంద్రంలోని నాలుగురోడ్ల కూడలివద్ద పారిశుద్య సమస్య గత కొన్ని నెలలుగా తిష్టవేసింది. పంచాయితీ అధికారులుకానీ సిబ్బంది కానీ పట్టించుకోకపోవడంతో నాలుగరోడ్ల కూడలిలో గల డ్రైనేజీ కాల్వల్లో చెత్తాచెదారం విపరీతంగా పేరుకుపోయి దుర్గంధం వెదజల్లుతుండడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. నిత్యం జనసంచారంతో రద్దీగా ఉండే నాలుగరోడ్ల కూడలిలో డ్రైనేజీకాల్వలను పారిశుద్య సిబ్బంది శుభ్రంచేయకపోవడంతో అటుగా సంచరిస్తున్న వాహనదారులు, ప్రయాణీకులు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారు. సమీపంలోనే చేపల దుకాణాలు, మటన్ మార్కెట్ ఒకే చోట ఉండడంతో పారిశుద్య సమస్య మరింత ఎక్కువగా మారింది. ఇటీవల చోటుచేసుకున్న పరిణామాల దృష్ట్యా సర్పంచ్ సైతం అందుబాటులో లేకపోవడం పంచాయితీ కార్యదర్శి సైతం బదిలీపై మారటంవలన దాదాపు రెండు సంవత్సరాల నుంచి డ్రైనేజీ కాల్వల్లో పారిశుద్య సమస్యలపై దృష్టిసారించినవారే లేరు. స్థానిక సర్పంచ్ దండు శశికళ కార్యాలయానికి రాకపోవడంతో కొత్తగా విధుల్లో చేరిన పంచాయితీ కార్యదర్శి పారిశుద్య సమస్య పరిష్కారానికి స్వతహాగా నిర్ణయాలు తీసుకలేకపోవడంతో సమస్య మరింత జఠిలమైంది. పంచాయితీలో పారిశుద్య సమస్య మరియు వీధిలైట్లు సైతం అక్కడక్కడా మరమ్మతులకు గురై ప్రజలు ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. నీటి ట్యాంకులను శుభ్రం చేయించి చాలారోజులైనందువలన ట్యాంకులలో పురుగులచేరి ప్రజలు అనారోగ్యాలబారీన పడే పరిస్థితి నెలకొందని ప్రజలు తెలుపుతున్నారు. ఇప్పటికైనా స్థానిక సర్పంచ్ దండు శశికళ, ఉన్నతాధికారులు, పంచాయితీ అధికారులు స్పందించి పంచాయితీలో నెలకొన్న సమస్యలపై దృష్టిసారించి పారిశద్య సమస్యను పరిష్కరించాలని, వీధిలైట్లకు మరమ్మతులు చేయించాలని, నీటి ట్యాంకులను శుభ్రం చేయించి ప్రజలు అనారోగ్యంబారీన పడకుండా చూడాలని ప్రజలు పంచాయితీ కోరుతున్నారు.

# మద్యాన్ని అక్రమంగా అమ్ముతున్న ఇరువురు అరెస్టు




**తాళ్లూరు, నవంబర్ 22, ప్రభాతవార్త**

మద్యాన్ని అక్రమంగా అమ్ముతున్న ఇరువురిని అరెస్టు చేసినట్లు ఎస్సై ఎస్.మల్లిఖార్జునరావు తెలిపారు. మండలంలోని తురకపాలెం, మన్నేపల్లి గ్రామాలకు చెందిన దేసిరెడ్డి సుబ్బారెడ్డి, ఆవుల యోగేంద్రరెడ్డి ఇరువురు మద్యం అక్రమంగా అమ్ముతున్నట్లు స్థానిక పోలీసులకు శుక్రవారం సమాచారం అందింది. దీంతో ఎస్సై ఎస్.మల్లిఖార్జునరావు తన సిబ్బందితో వెళ్లి తనిఖీ చేశారు. వారి వద్ద ఉన్న 15 క్వార్టర్ సీసాలను స్వాధీనం చేసుకున్నారు. ఎస్సై మాట్లాడుతూ గ్రామాల్లో బెల్టు షాపులు నిర్వహించినా, సహకరించినా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ దాడుల్లో కానిస్టేబుల్ రాములు, మాలకొండయ్య పాల్గొన్నారు.

## బొద్దికూరపాడు చేపల చెరువు వేలం పాట వాయిదా



**తాళ్లూరు, నవంబర్ 22, ప్రభాతవార్త**

మండలంలోని బొద్దికూరపాడు మైనర్ ఇరిగేషన్ చేపల చెరువు వేలం పాట వాయిదా వేశారు. ఆ గ్రామ సచివాలయం వద్ద శుక్రవారం ఎంపీడీఓ కే.సుందర రామయ్య, సర్పంచ్ మందా శ్యాంసన్, ఉప సర్పంచ్ పులి ప్రసాద్‌రెడ్డి అధ్యక్షతన చెరువుకు వేలం పాట నిర్వహించారు. నిబంధన మేరకు తక్కువగా పడటంతో తదుపరి పంచాయతీలో చర్చించుకుని మరో తేదీని నిర్ణయిస్తామని పంచాయతీ కార్యదర్శి అల్లం వెంకటేశ్వర్లు తెలిపారు.

## అసెంబ్లీ అంచనాల కమిటీ మెంబర్‌గా ఎమ్మెల్యే ఏలూరి



**మార్టూరు, నవంబర్ 22, ప్రభాతవార్త**

అసెంబ్లీ అంచనాల ఎస్టిమేట్ కమిటీ సభ్యునిగా పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు ఎన్నికయ్యారు. శుక్రవారం అసెంబ్లీ కమిటీ హాల్‌లో ఎన్నిక జరిగింది. ఎన్నికల్లో అసెంబ్లీ కమిటీలలో కీలక శాఖలలో ఒకటైన అంచనా కమిటీలో ఎమ్మెల్యే ఏలూరికి ప్రాధాన్యత లభించింది. రాష్ట్ర అభివృద్ధికి పనుల అంచనాల కమిటీ కీలకంగా ఉంటుంది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఏలూరి ఆయా కమిటీ ఎన్నికల్లో పాల్గొన్నారు. అంచనాల కమిటీ మెంబర్‌గా ఎన్నికైన ఎమ్మెల్యే ఏలూరికి పలువురు శుభాకాంక్షలు తెలిపారు.

# SHE BOX ప్రారంభం



**ఒంగోలు – ప్రభాతవార్త**

కలెక్టర్ చాంబర్ వద్ద గౌరవ కలెక్టర్ మరియు జిల్లా మేజిస్ట్రేట్ ప్రకాశంజిల్లా వారిచే SHE BOX ను శనివారం ఉదయం 9.30 నిమిషాలకు ప్రారంభించెదరు. ఈ కార్యక్రమంకు జిల్లాలోని అందరూ మహిళా ఉద్యోగస్తులు పాల్గొని విజయవంతం చేయవలసినదిగా ఎన్ జియలక్ష్మి ఛైర్‌పర్సన్ ఎపిజెఎసి అమరావతి మహిళా విభాగం ,ప్రకాశంజిల్లా మరియు కార్యవర్గ సభ్యులు తెలిపారు.

# అంధులు ఎందులో తక్కువ కాదు ...

### – తెలుగు రా ష్ట్రాలలో అంధ విద్యార్థుల కోసం ఎంఎంఆర్ ఫౌండేషన్ వినూత్న సేవా ప్రయత్నం

### – డిఎస్సీ ,టెట్,కాంపిటేటీవ్ పరీక్షల సిలబస్ రికార్డింగ్

### – ఆడియో సిడీని ఆవిష్కరించిన రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ ఛైర్మన్ నూకసాని బాలాజీ



**ఒంగోలు – ప్రభాతవార్త**

ఎంఎంఆర్ పౌండేషన్ సేవలు అభినందనీయమని రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ ఛైర్మన్ డాక్టర్ నూకసాని బాలాజీ అన్నారు. తెలుగు రాష్ట్రాలలో ఉన్న అంధ విద్యార్థుల కోసం ఎంఎంఆర్ పౌండేషన్ ఆధ ్వర్యంలో డిఎస్సీ,టెట్,కాంపిటేటీవ్ పరీక్షలకు సంబంధించిన సిలబస్‌ను రికార్డింగ్ చేయించారు. పౌండేషన్ ఛైర్మన్ మక్కెన థామస్ నేతృత్వంలో జరిగిన ఈ ఆడియో రికార్డింగ్ సీడీని శుక్రవారం భాగ్యనగర్ 3 వ లైన్లో ఉన్న టీడీపి జిల్లా కార్యాలయం ఆవరణలో నూకసాని బాలాజీ చేతుల మీదుగా ఆవిష్కరణ జరిగింది. ల్యాప్‌టాప్ ఆడియో రికార్డింగును ఆన్ చేసి ఆయన విన్నారు. ఏపి,తెలంగాణ రాష్ట్రాల నుండి వచ్చిన విద్యార్థులను పలు విషయాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం నూకసాని మీడియాతో మాట్లాడుతూ అందులో ఎందులోనూ తక్కువ కాదన్నారు. సామాన్య మనిషి కన్నా ఎక్కువ మేధాశక్తి ఉంటుందని కొనియాడారు. అలాంటి వారి భవిష్యత్తుకు సంబంధించిన కాంపిటేటీవ్ పరీక్షల సిలబసను వారికి అనుకూల రీతిలో అందించడాన్ని ఎంఎంఆర్ పౌండేషన్‌ను అభినందించారు. ఈ అవకాశాన్ని అంధ విద్యార్థులు అందిపుచ్చుకొని మంచి ఉద్యోగాలు పొంది భవిష్యత్తులో పై స్థాయికి వెళా ్లలని ఆకాంక్షించారు. భవిష్యత్‌లో కూడా పౌండేషన్ ఛైర ్మన్ మక్కెన థామస్ ఇలాంటి సేవా కార్యక్రమాలు మరెన్నో చేపట్టాలని నూకసాని ఆకాం క్షించారు. ఈ సందర్భంగా మక్కెన థామస్ మాట్లాడుతూ విద్యతోనే ఉన్నత భవిష్యత్ సాధ్యం అలాంటి విద్యను అందరికి సమాన రీతిలో అందాలని ఆకాంక్షతో తెలుగు రాష్ట్రాలలో ఉన్న అంధ విద్యార్థుల కాంపిటేటీవ్ పరీక్షలకు సంబంధించి సిలబస్‌ను ఆడియో రికార్డింగ్ చేయించినట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ ప్రతినిధులు ,పేస్ లెక్చరర్ కె.రాజ్‌కిరణ్,సురేష్,తెలుగు రాష్ట్రాల అంధ విద్యార్థులు ఉనా ్నరు.

# నలుగురిపై బైండోవర్ కేసులు నమోదు



**బేస్తవారిపేట, నవంబర్ 22 ప్రభాతవార్త**

మండలంలోగల గ్రామాలలో అక్రమంగా బెల్ట్‌షాపులు నిర్వహిస్తున్న నలుగురు వ్యక్తులపై బైండోవర్ కేసులు నమోదు చేసినట్లు కంభం ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ శాఖ ఎస్సై కొండారెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఎక్సైజ్ ఎస్సై కొండారెడ్డి మాట్లాడుతూ బెల్ట్‌షాపులు నిర్వహిస్తున్న ఇద్దరు వ్యక్తులు ఇద్దరు మహిళలను బేస్తవారిపేట తహశిల్దార్ వద్ద రెండు సంవత్సరాలకు రూ.2లక్షలకు కేసులు నమోదు చేశామని తెలిపారు. ఎవరైనా బెల్ట్‌షాపులు నిర్వహించినా, అక్రమంగా మద్యం తరలించినా, అక్రమంగా మద్యం కలిగిఉన్నా, అమ్మినా ప్రొహిబిషన్ ఎక్సైజ్ వారికి వెంటనే సమాచారం అందించాలని కోరారు. సమాచారం అందించినవారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని తెలిపారు.



రాష్ట్ర సృజనాత్మక మరియు సంస్కృతి సమితి ఛైర్‌పర్సన్‌గా పొడపాటి తేజస్విని ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమంలో పాల్గొని అభినందిస్తున్న టీడీపి రాష్ట్ర ఉపాధ్యక్షులు మరియు ఒంగోలు శాసన సభ్యులు దామచర్ల జనార్ధన్‌రావు

# అర్హులైన వారిని ఓటర్ల జాబితాలో చేర్చాలి

## – వర్క్‌షాపులో తహశీల్దార్




**కొండపి, నవంబర్ 22 ప్రభాతవార్త**

ఓటరు నమోదుకు 18సంవత్సరాలు నిండిన ప్రతిఒక్కరిని ఓటరు జాబితాలో చేర్చాలని కొండపి తహశిల్దార్ మురళి సూచించారు. శుక్రవారం కొండపిలోని ఎంపిడిఓ కార్యాలయంలో నియోజకవర్గ స్థాయిలో ఓట్ల నమోదు కార్యక్రమంపై ఆరుమండలాలలోని బిఎల్ఓలకు వర్క్‌షాప్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొత్త ఓట్లు చేర్పుల విషయాల్లో బిఎల్ఓలు జాగ్రత్తలు వహించాలని అన్నారు. ఆయా పోలింగ్ బూత్‌ల పరిధిలో పురుషులు, మహిళల శాతాన్నిబట్టి ఓట్ల చేర్పులు ఉండాలని సూచించారు. బిఎల్ఓలు ఓట్ల చేర్పులు, తొలగింపుల విషయంలో ప్రత్యేక శ్రద్ధకనబరచాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలోని ఆరుమండలాల తహశిల్దార్‌లతోపాటు బిఎల్ఓలు, కొండపి ఎన్నికల డిటీ డేవిడ్ రాజు, ఎన్నికల సీనియర్ అసిస్టెంట్ వెంకటేశ్వరరెడ్డి పాల్గొన్నారు. కార్యక్రమానికి ముందుగా ఓట్ల చేర్పుల విషయంపై తహశిల్దార్ కార్యాలయం నుండి కొండపిలోని బస్టాండు సెంటర్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు.

# అనుమతి మేరకే పొగాకు పండించాలి



**కొండపి, నవంబర్ 22 ప్రభాతవార్త**

పొగాకు బోర్డు అనుమతించిన మేరకే పొగాకు రైతులు పొగాకును పండించాలని కొండపి పొగాకు వేలం కేంద్ర నిర్వహణ అధికారి జి సునీల్ కుమార్ రైతులకు సూచించారు. శుక్రవారం మండలంలోని వెన్నూరు గ్రామంలో పొగాకు పంట నియంత్రణ, ప్రత్యామ్నాయ పంటలపై పొగాకు రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో పొగాకు ఉత్పత్తి పెరుగుదల కారణంగా ఈ ఏడాది పండించిన పొగాకుకు గిరాకీ ఉండకపోవచ్చునని ఈ విషయాన్ని రైతులు గుర్తించి పొగాకుకు ప్రత్యామ్నాయ పంటలపై దృష్టిసారించాలని అన్నారు. పొగాకు బోర్డు అనుమతించిన మేరకే రైతులు పొగాకు సాగు చేయాలని అన్నారు. కార్యక్రమానికి ముందుగా గ్రామంలో సాగుచేసిన పొగాకు పంటలను ఆయన పరిశీలించారు. ఈ కార్యక్రమంలో పొగాకు బోర్డు క్షేత్రస్థాయి సిబ్బంది రైతులు పాల్గొన్నారు.

# బెల్టు షాపులు నిర్వహిస్తే కఠిన చర్యలు



**పుల్లలచెరువు, నవంబర్ 22 ప్రభాతవార్త**

మద్యం బెల్టుషాపులు నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని పుల్లలచెరువు ఎస్సై సంపత్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ కొందరు కిరాణా, పాన్‌షాప్, కూల్‌డ్రింక్స్ షాపుల పేరుతో బోర్డులు ఏర్పాటుచేసి అక్రమంగా మద్యం విక్రయిస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందన్నారు. తమ సిబ్బందితో దాడులు నిర్వహించి కఠిన చర్యలు తీసుకుంటామని పుల్లలచెరువు ఎస్సై సంపత్ కుమార్ హెచ్చరించారు. కిరాణా దుకాణాలలో ఎటువంటి ముందస్తు అనుమతులు లేకుండా మద్యం విక్రయిస్తున్నట్లు సమాచారం అందితే వారిని క్షమించేది లేదని ఆయన అన్నారు. అలాగే మండల పరిధిలో, గ్రామాలలో విచ్చలవిడిగా బెల్టుదుకాణాలు నిర్వహించి మద్యం విక్రయించినట్లయితే కఠిన చర్యలు తీసుకుంటామని ప్రజలు మద్యానికి బానిసై కుటుంబ కలహాలకు దారి తీస్తున్నాయని, ఇతర సాంఘీక కార్యకలాపాలకు కూడా మద్యమే కారణమవుతుందని అన్నారు. కాబట్టి బెల్టు షాపులు నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు. పుల్లలచెరువు మండల పరిధిలో మద్యం బెల్టుషాపులు గతములో నిర్వహించిన వ్యక్తులు మరలా నిర్వహిస్తారని అనుమానం ఉన్న 25మందిని గుర్తించి వారిపై బైండోవర్ కేసులు నమోదు చేసి పుల్లలచెరువు తహశిల్దార్ వద్ద హాజరుపరిచినట్లు పుల్లలచెరువు ఎస్సై సంపత్ కుమార్ తెలిపారు.

# ఎన్‌పిసిఐ లింక్ ఖాతా ప్రతి ఒక్కరికి తప్పనిసరి

## – అన్ని సచివాలయాలలో ప్రత్యేక క్యాంపులు

## – పోస్ట్‌మాష్టర్ నారాయణ

**కొమరోలు, నవంబర్ 22 ప్రభాతవార్త**

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాఆలు రూపొందించే ప్రతి పథకం ఎన్‌పిసిఐ లింక్ ఉన్న ఖాతాలో మాత్రమే వేస్తారని కొమరోలు పోస్ట్‌మాష్టర్ జాజం వెంకటరమణ తెలిపారు. కాబట్టి కొమరోలు పోస్టాఫీసులో ఐపిపిబి ఖాతా తెరవాలని ప్రభుత్వం అందించే అన్ని పథకాలు ఇక్కడే పొందవచ్చని అందులో భాగంగా కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాల శాఖలైన పోస్టల్ శాఖ మరియు గ్రామ సచివాలయం కలిసి ఈనెల 23వ తేదీన శనివారం ప్రత్యేక ఎన్‌పిపిఐ అకౌంట్ లింకింగ్ డ్రైవ్ నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. కావునా ఇంకా ఈ ఖాతాలేని ప్రజలు తప్పకుండా ఈ ఖాతా తెరిచి ఇక్కడే మన ప్రభుత్వ పథకాల ద్వారా మంజూరయ్యే నగదు పొందవచ్చని ఆయన తెలిపారు. శనివారం నిర్వహిస్తున్న ఈ స్పెషల్ డ్రైవ్ కొమరోలు మండల పరిధిలోని అన్ని సచివాలయాలలో నిర్వహిస్తారని ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన తెలిపారు.

# వ్యవసాయ సాగులో సాంకేతిక పద్ధతులను అవలంభించాలి

## – జిల్లా వ్యవసాయ సంయుక్త సంచాలకులు శ్రీనివాసరావు



**కొనకనమిట్ల, నవంబర్ 22, ప్రభాతవార్త**

నూతన సాంకేతిక వ్యవసాయ పద్ధతులను అవలంభించి పంటలనుసాగు చేస్తే అధిక దిగుబడులు సాధించవచ్చని జిల్లా వ్యవసాయ సంయుక్త సంచాలకులు శ్రీనివాసరావు అన్నారు. శుక్రవారం మండల కేంద్రం కొనకనమిట్ల మెయిన్ రోడ్డులో కోరమండల్ వారి కోర్ కేర్ పురుగు మందులు, ఎరువుల సెంటర్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిధిగా పాల్గొని ఆయన మాట్లాడుతూ కూలీల కొరత ఏర్పడటం కారణంగా యాంత్రీకరణ ఎంతో అవసరమన్నారు. సాంకేతిక పరిజ్ఞానాన్ని రైతులు ఎప్పటికప్పుడు అందించుకోవాలని అన్నారు. డ్రోన్‌ల ద్వారా రోజుకు 30 ఎకరాల్లో పంట తెలుగు నివారణకు పురుగు మందు పిచికారి చేసే అవకాశం కోర్ కేర్ సెంటర్లో ఉందని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. మండలానికి ఒక డ్రోన్ పైలెట్‌గా ఎంపిక చేసి శిక్షణ ఇవ్వడం కూడా జరిగిందన్నారు. దర్శి ఏడీఏ బాలాజీ నాయక్ మాట్లాడుతూ కోరమండలి వారి సేవలను వినియోగించుకోవాలని, ఇష్టానుసారంగా పురుగు మందులు, రసాయనిక ఎరువులు వాడరాదని, వ్యవసాయ అధికారుల సలహాలు సూచనలు పాటించాలన్నారు. ఈ పంట నమోదు చేసుకుంటేనే పంటల భీమా వర్తిస్తుందన్నారు. కోర్ కేర్ విజయవాడ జోనల్ మేనేజర్ మందడి సురేష్ మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా 1000 కి పైగా కోరమండలి సంబంధించిన మన గ్రోమర్ సెంటర్లు ఉన్నాయన్నారు. ఏపీలో మండల కేంద్రమైన కొనకనమిట్లలో ఏర్పాటు చేసిన కోర్ కేర్ సెంటర్ రెండోదని పేర్కొన్నారు. మండల వ్యవసాయాధికారి కే.ప్రసూన్న రంగ లక్ష్మీ, విజయవాడ జోనల్ మార్కెటింగ్ మేనేజర్ భాను ప్రకాష్, ఏరియా రిటైల్ ఆపరేషన్ మేనేజర్ దుర్గా నరేష్‌లు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎక్కంటి తిరుపతిరెడ్డి, పునుగోటి కొండారెడ్డి, పలువురు రైతులు , కోర్ కేర్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. తొలుత కేర్ కేర్ జోనల్ మేనేజర్లతో కలిసి జేడీ శ్రీనివాసరావు రిబ్బన్ కట్ చేసి సెంటర్‌ను ప్రారంభించారు.


# మైనర్ బాలికను ప్రేమపేరుతో మోసం చేసిన వ్యక్తి అరెస్టు

**జరుగుమల్లి, నవంబర్ 22, ప్రభాతవార్త**

జరుగుమల్లి పోలీసు సిబ్బంది తెలిపిన వివరాల మేరకు జరుగుమల్లి మండలానికి చెందిన మైనర్ బాలికను ప్రేమ పేరుతో మోసం చేసిన వ్యక్తి సుకంర రామస్వామి(22) అతనిని టంగుటూరు డీఎస్పీ సురేష్‌బాబు శుక్రవారం అదుపులోకి తీసుకుని అరెస్టు చేయడం జరిగింది. ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ మండలంలో ఎవరైనా అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే ఎంతటి వారైనా సరే చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో జరుగుమల్లి పోలీసు స్టేషన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఆధార్ ధృవపత్రాలు లేని వాహనాలకు జరిమానా

## – ఎస్సై వి.మహేష్



**పెద్దదోర్నాల, నవంబర్ 22, ప్రభాతవార్త**

పెద్దదోర్నాల ఎస్సై వి.మహేష్ తన సిబ్బందితో కలిసి శుక్రవారం రాత్రి మోటారు సైకిళ్ళు, వాహనాలను తనిఖీ చేశారు. ఈ తనిఖీలలో ఆధార్ దృవపత్రాలు లేని 25 వాహనాలకు జరిమాన విధించారు. ఈ సందర్భంగా ఎస్సై వి.మహేష్ మాట్లాడుతూ ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, రోడ్డు నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని సూచించారు. ఆటోలు కూడా కెపాసిటికి మించి ప్రయాణికులను ఎక్కించుకోరాదని హెచ్చరించారు. అదే క్రమంలో వాహనాలు నడిపేవారు తప్పనిసరిగా లైసెన్సు కలిగి ఉండాలన్నారు. నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు తప్పవని ఎస్సై హెచ్చరించారు.

# మంచిమనిషిపై అభాండాలు వేయడం మంచి పద్ధతి కాదు

## – నాయుడుపాలెం ఎంపిటిసి వెంగయ్య



**పుల్లలచెరువు, నవంబర్ 22, ప్రభాతవార్త**

గత మూడు సంవత్సరాలుగా యర్రగొండపాలెం నియోజకవర్గంలో టిడిపి కార్యకర్తలకు అండగా ఉంటూ పులివెందులగా చెప్పుకునే ఈ నియోజకవర్గంలో 30వేల మెజార్టీని 5వేలకు దించి ప్రజల మనస్సును గెలిచి నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ నిత్యం ప్రజా సేవ చేస్తున్న టిడిపి నియోజకవర్గ ఇంచార్జి గూడూరి ఎరిక్షన్ బాబుపై అభాండాలు వేయడం దుర్మార్గమని నాయుడుపాలెం ఎంపిటిసి వెంగయ్య అన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పార్టీకోసం కష్టపడిన ప్రతిఒక్కరిని ఎరిక్షన్ బాబే దగ్గరకు తీసుకొని న్యాయం చేస్తున్న సంగతి అందరికీ తెలుసని అన్నారు.. పార్టీని అభివృద్ధి పరచడంలో ఎరిక్షన్ బాబు ముందున్నారని అన్నారు.. సభ్యత్వం చేయించడంలో రాష్ట్రస్థాయిలోనే 20వ స్థానానికి ఎదిగారు. కార్యకర్త నుంచి టిడిపినే దైవంగా కార్యకర్తలే ప్రాణంగా పనిచేస్తున్న మంచి మనిషి ఎరిక్షన్ బాబు అన్నారు.. అటువంటి ఎరిక్షన్ బాబును నైతికంగా ఎదుర్కొనలేక కొందరు ముసుగు నాయకులు తెరవెనుక ఉండకొక దళితుడి చేత ఆత్మహత్యా నాటకం ఆడించడం ఎంతవరకు సబబు అని ప్రశ్నించారు. యర్రగొండపాలెం పట్టణంలోని అంబేద్కర్ నగర్ వ్యక్తికి అన్యాయం జరిగిందంటూ కప్పదాటు రాజకీయాలు చేయించడం ఎంతవరకు సబబని అన్నారు. వయస్సును గౌరవిస్తున్నాం మనిషిని గౌరవిస్తున్నాం అని ఎన్ని అడ్డంకులు కల్పించినా గొప్ప మనిషిగా భావిస్తున్నాం కానీ అభం, శుభం తెలియని కార్యకర్తలచేత చిల్లర పనులు చేయించి చివిరి దెబ్బలు తినాలనుకోవడం ఎంతవరకు సబబని అన్నారు. ఇప్పటికైనా వయస్సును, వ్యక్తిత్వాన్ని అదుపులో పెట్టుకుని వ్యవహరిస్తే బాగుంటుందని అన్నారు. లేకపోతే గతంలో టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థులుగా పోటీ చేసిన వారిని మీరు ఏ విధంగా ఇక్కడ నుంచి సాగనంపారో దానికి భిన్నమైన రీతిలో ఈ ప్రాంతం నుంచే మిమ్మల్ని సాగనంపాల్సి వస్తుందని హెచ్చరిస్తున్నామని అన్నారు.

# రోడ్డు పనుల్లో నాణ్యతపై తనిఖీలు చేసిన అధికారులు



**హనుమంతునిపాడు, నవంబర్ 22, ప్రభాతవార్త**

మండలంలోని ఇటీవల జరిగిన పల్లె పండుగలో భాగంగా తిమ్మారెడ్డిపల్లిలోని ఓవీ రోడ్డు నుండి ఎలకవారిపల్లి మీదుగా రెడ్డెంవారిపల్లె వరకు కోటి రూపాయల నిధులతో జరుగుతున్న బీటీ రోడ్డు నిర్మాణ పనులకు శుక్రవారం విజిలెన్స్ క్వాలిటీ డీఈ వేణుగోపాల్‌రెడ్డి, ఏఈ భాష తనిఖీ నిర్వహించారు. రహదారి నిర్మాణ పనుల్లో నాణ్యతను పాటించాలని, క్వాలిటీ మెటీరియల్ వాడాలని, సంబంధిత కాంట్రాక్టర్‌కు అధికారులు సూచించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ రాజ్ డీఈ శ్రీధర్‌రెడ్డి, ఏఈఈ బ్రహ్మయ్య, టీడీపీ మండల అధ్యక్షుడు సానికొమ్ము తిరుపతిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# వధూవరులను ఆశీర్వదించిన అధికారులు, నాయకులు




**కొనకనమిట్ల, నవంబర్ 22, ప్రభాతవార్త**

మండలంలోని కాట్రగుంటలో కొనకనమిట్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి ఎస్పీ బాలయ్య తమ్ముడు దివంగత చిన్న బాలయ్య కుమారుడు శిగినం శివరామకృష్ణ, వధువు అధిరల వివాహ రిసెప్షన్ కార్యక్రమానికి శుక్రవారం పలువురు నాయకులు అధికారులు హాజరై ఆశీర్వదించారు. కేరళ రాష్ట్రానికి చెందిన వధువుతో తిరువనంతపురం జిల్లాలో ఈనెల 17న వివాహం జరిగింది. వరుడు ఇంటి వద్ద జరిగిన రిసెప్షన్ కార్యక్రమంలో పొదిలి మాజీ ఎంపీపీలు కోవెలకుంట నరసింహారావు, వెలిశెట్టి విజయ గౌరీ, కాపు సంఘం నాయకులు శ్రావణి వెంకటేశ్వర్లు, మాజీ ఎంపీటీసీలు కే.నాసరయ్య, ఎం.చిన్న కోటేశ్వరరావు, మాజీ సర్పంచ్ కే.పెద్దన్న, పలువురు నాయకులు దర్శి, నరసరావుపేట వ్యవసాయ సహాయ సంచాలకులు బాలాజీ నాయక్, రవికుమార్, గొట్లగట్టు పీహెచ్‌సీ వైద్య అధికారులు డాక్టర్ పృద్విరాజ్, డాక్టర్ సురేఖ, వైద్య సిబ్బంది, దైవసేవకులు దార ప్రభాకరరావు తదితరులు పాల్గొన్నారు.

# సనాతన ధర్మమా సామాజిక న్యాయమా సదస్సును విజయవంతం చేయండి

**కనిగిరి, నవంబర్ 22, ప్రభాతవార్త**

సనాతన ధర్మమా.. సామాజిక న్యాయమా.. సదస్సు శనివారం ఉదయం 10గంటలకు ఒంగోలులోని మల్లయ్య లింగం భవన్‌లో జరుగుతుందని, సదస్సును విజయవంతం చేయాలని దళిత హక్కుల పోరాట సమితి ప్రకాశం జిల్లా ప్రధాన కార్యదర్శి పందిటి మోహన్ కోరారు. సమాజంలో అనేక అవాంతరాలు ఏర్పడుతున్నాయని ధర్మం పేరుతో ప్రజలను విచ్ఛిన్నం చేస్తున్నారని ప్రజల మధ్య విభేధాలను సృష్టించి రాజకీయ పార్టీలు పబ్బం గడుపుకుంటున్నాయని అన్నారు. శనివారం జరిగే ఈ సదస్సుకు దళిత హక్కుల పోరాట సమితి రాష్ట్ర కార్యదర్శి కరవది సుబ్బారావు, సాహితీ వాది, సాహితి విమర్శకులు ముత్తేవి రవీంద్రనాథ్, సామాజిక హక్కుల వేదిక జిల్లా కార్యదర్శి ఎంఎల్ నారాయణ విచ్చేసి సనాతన పేరుతో జరుగుతున్న ఈ రాజకీయ స్వార్ధపరులకు తెలియచెప్పేందుకు ఈ సదస్సుకు మేధావులు, ఉద్యోగులు, బహుజనులు, ప్రజా సంఘాలు విరివిగా పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

# కనిగిరిలో ఉచితంగా ఏషియన్ వాస్కులర్ హాస్పిటల్ వైద్య సేవలు

**కనిగిరి, నవంబర్ 22, ప్రభాతవార్త**

కనిగిరి ఏషియన్ వాస్కులర్ హాస్పిటల్ వారి ఉచిత రక్త నాళాల వైద్య శిబిరం మానవత సేవా సంస్థ ఆధ్వర్యంలో 24వ తేదీ ఆదివారం ఎమ్మెస్సార్ జూనియర్ కళాశాలలో నిర్వహిస్తున్నారు. ఈ వైద్య శిబిరంలో 5వేలు విలువ కలిగిన రక్త నాళాల సర్జన్ కన్సలేషన్, వైద్య సేవలు ఉచితంగా అందించనున్నారు. ఈ వైద్య శిబిరంలో ఏవీ ఫిస్టులా క్రియేషన్, అనారోగ్య సిరలు, లోతైన సిర రక్తం గడ్డ కట్టడం, ఫెరిఫరల్ అల్జీ వ్యాధి, రక్తనాళాల వైకల్యం, ధమనుల వ్యాధులు, సిరల పండ్లు, డయాబెటిస్ పాదం, స్టెమ్ సెల్ థెరపీ వంటి సేవలు అందించనున్నారు. కావున రక్తనాళాల సమస్య ఉన్న రోగులు ఈ ఉచిత వైద్య శిబిరాన్ని వినియోగించుకోవాలని కోరారు.

# ప్రజల హక్కులపై యువతీ, యువకుల అవగాహన

**చీరాల, నవంబర్ 22, ప్రభాతవార్త**

ఇండియన్ సోషల్ ఇనిస్టిట్యూట్ బెంగుళూరు వారి సహకారంతో సంస్థ కార్డ్స్ ఎన్జీవో, జేఎంజే సోషల్ సర్వీస్ సంస్థ, కామధేను సంస్థ వారి ఆధ్వర్యంలో పచ్చతోరణం హాల్ చీరాలలో మాడ్యూల్-3 ప్రజల హక్కులు, వాటి యొక్కలక్ష్యాలు మీద శిక్షణా కార్యక్రమం రెండో రోజు ముఖ్య అతిధులుగా జజనం శ్రీనివాసరావు, చీరాల మున్సిపాలిటీ చైర్మన్, గుంటూరి ప్రభాకరరావు, చీరాల 26వ వార్డు కౌన్సిలర్, మేద వెంకటరావు, సోషల్‌వాలంటీర్ ఈ శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రస్తుత కాలంలో మారుతున్న కాలంతో పాటు మనం ఏ విధంగా ప్రజల హక్కులను వినియోగించుకోవాలి, సమాజంలో ఒక నాయకుడిగా మనవంతు అవసరం ఉన్న వారికి ప్రభుత్వ పథకాలు గురించి అవగాహన కల్పించే బాధ్యత మన అందరి మీద ఉందని తెలియపరిచారు. వివిధ రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వ పథకాలు, కార్యక్రమాలను తెలుసుకోవడానికి, ఇది స్వియ, సమాజం, వివిధ అవసరమైన ప్రజలకు సహాయపడాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల జాయింట్ కోఆర్డినేటర్ అడ్వకేట్ కరుణరావు, కార్డ్స్ ఎన్జీవో డైరెక్టర్ కోటేశ్వరరావు, జేఎంజే సోషల్ సర్వీస్ సంస్థ డైరెక్టర్ సుజాత, కామధేను సంస్థ డైరెక్టర్ ఉమా పాల్గొని యువతీ, యువకులు ఈ మూడు రోజుల శిక్షణ కార్యక్రమం ద్వారా మంచి నాయకత్వాలు పెంపొందించుకోవాలని సూచించారు.

# పెద్దదోర్నాలలో షాదీఖానా నిర్మించాలని వినతి



**పెద్దదోర్నాల, నవంబర్ 22, ప్రభాతవార్త**

పెద్దదోర్నాల్లో ముస్లింలకు షాదీఖానా నిర్మించాలని మైనార్టీ హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు ఫారక్ షబ్లీ ఆధ్వర్యంలో శుక్రవారం పెద్దదోర్నాల మండల శాఖ అధ్యక్షుడు సయ్యద్ పూలబాబు రాష్ట్ర మైనార్టీ శాఖ మంత్రి ఎన్ఎండీ ఫరూక్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. దోర్నాలలో సొంత ఇల్లు లేని పేద మైనార్టీలకు ఇంటి స్థలాలు మంజూరు చేయించాలని, షాదీఖానా నిర్మించాలని అభ్యర్థించగా మంత్రి సానుకూలంగా స్పందించి త్వరలోనే మంజూరు చేయించుటకు కృషి చేస్తానని హామీ ఇచ్చినట్లు మైనార్టీ హక్కుల పరిరక్షణ సమితి పెద్దదోర్నాల మండల శాఖ అధ్యక్షుడు సయ్యద్ పూల బాబు తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్ర సమితి అధ్యక్షుడు ఫరూక్ షబ్లీని ఘనంగా సన్మానించారు.

# సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

## – కనిగిరి మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్



**కనిగిరి, నవంబర్ 22, ప్రభాతవార్త**

మారుతున్న వాతావరణ పరిస్థితుల నేపథ్యంలో సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కనిగిరి మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్ సూచించారు. పట్టణంలోని ఎన్జీవో కాలనీలో శుక్రవారం నిర్వహించిన డ్రైడే ఫ్రైడే కార్యక్రమంలో వైద్య ఆరోగ్య సిబ్బందితో కలిసి మున్సిపల్ చైర్మన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్థానిక ప్రజలకు సీజనల్ వ్యాధులపై ఆయన అవగాహన కల్పించారు. ఇళ్లలో, పరిసర ప్రాంతాల్లో నీరు ఎక్కువ రోజులు నిల్వ ఉండకుండా చూసుకోవాలని, నీటి నిల్వలు వల్ల దోమలు వృద్ధి చెందుతాయన్నారు. దోమ కాటు వల్ల డెంగ్యూ, మలేరియా వంటి వ్యాధులు సంభవించే అవకాశం ఉందని, ఇళ్లను , పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. అదే విధంగా ప్రస్తుతం జ్వరాలపై జరుగుతున్న సర్వే కార్యక్రమాన్ని వైద్య ఆరోగ్య సిబ్బంది పక్కాగా చేపట్టాలని, జ్వరం వంటి లక్షణాలు ఉంటే అర్బన్ ఫ్యామిలీ హెల్త్ సెంటర్లు లేదా కనిగిరి ప్రభుత్వ ఏరియా వైద్యశాలలో జ్వర పీడితులు చికిత్స పొందే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సచివాలయ శానిటేషన్ సెక్రటరీ షేక్ రహంతుల్లా, ఆశా వర్కర్, షేక్ హర్షియా పాల్గొన్నారు.

# 24న మెగా మోకాళ్ళ కీళ్లు మార్పిడి చికిత్స వైద్య శిబిరం



**కనిగిరి, నవంబర్ 22, ప్రభాతవార్త**

ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ఆధ్వర్యంలో ఈ నెల 24న ఆదివారం అమరావతి మైదానంలో మెగా మోకాళ్ళ, కీళ్లు మార్పిడిచికిత్స వైద్య శిబిరం జరుగుతుందని తెలుగుదేశం పార్టీ కార్యాలయ ప్రతినిధి శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. వైద్యశిబిరంకు వచ్చే వారు ఆధార్ కార్డు జిరాక్స్, రేషన్ కార్డు జిరాక్స్, ఓటర్ కార్డు జిరాక్స్, రెండు పాస్ ఫొటోలు, సెల్ నెంబరు తీసుకుని రావాలని విజ్ఞప్తి చేశారు.

# అంగన్‌వాడీ సూపర్‌వైజర్ల సమావేశం

**కనిగిరి, నవంబర్ 22, ప్రభాతవార్త**

కనిగిరి మండలం టమటంవారిపల్లి అంగన్‌వాడీ కేంద్రం నందు శుక్రవారం గుజవాజీపేట, వగ్గంపల్లి సెక్టార్ల సమావేశం ఐసీడీఎస్ సూపర్‌వైజర్ ఎంవీఎస్ పార్వతి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అంగన్‌వాడీ కార్యకర్తలు సమయపాలన పాటించాలని, గర్భవతులు, బాలింతలకు ఫేస్ యాప్ పడిన వారికి మాత్రమే టేక్ హోమ్ రేషన్ ఇవ్వాలని, ఫ్రీ స్కూల్ పిల్లలకు సిలబస్ ప్రకారం ప్రీ ప్రైమరీ విద్య బోధించాలని, స్టాకు రిజిస్టర్ ను ప్రతి రోజు అప్‌డేట్ చేసుకోవాలని, పోషక పదార్థాలు వచ్చిన వెంటనే యాప్‌లో నమోదు చేయాలని, బాల సంజీవని, పోషణ ట్రాకర్ యాప్‌లో లబ్దిదారులు సమానంగా ఉండాలని అన్నారు. గ్రామ పంచాయతీ స్థాయిలో ఏర్పరిచిన బంగారు బాల్యం టాస్క్ ఫోర్స్ కమిటీలలో మీరు కన్వీనర్‌లుగా ఉన్నారని, బాల్య వివాహాలు పిల్లలపై వేదింపులు లైంగిక దాడులు జరిగిన వెంటనే అధికారులకు తెలియజేయాలని అన్నారు. తదుపరి నెలసరి నివేదికలను పరిశీలించి పూర్తి చేయించి తీసుకోవడమైంది.ఈ కార్యక్రమంలో సెక్టార్ కార్యకర్తలు 46 మంది పాల్గొన్నారు.

# పోలేరమ్మ గుడిని తొలగించవద్దని స్థానికుల ఆందోళన

**కనిగిరి, నవంబర్ 22, ప్రభాతవార్త**

పోలేరమ్మ గుడిని తొలగించవద్దని కనిగిరి మున్సిపల్ పరిదిలోని బోయపాలెం గ్రామం వద్ద శుక్రవారం స్థానికులు ఆందోళన చేసి హైవే నిర్మాణ పనులు నిలుపుదల చేశారు. ఈ నేపథ్యంలో హైవే పనులు జరుగుతున్న దగ్గరలో పోలేరమ్మ గుడి ఉందని, ఆ గుడిని తొలగించవద్దని స్థానికులు శుక్రవారం ఆందోళనకు దిగారు. ఎన్నో సంవత్సరాల నుండి పోలేరమ్మ వారి గుడి వద్ద తాము పూజలు చేస్తున్నామని ఇప్పుడు ఆ గుడి తొలగించవద్దని నిరసన వ్యక్తం చేశారు. దీంతో తాత్కాలికంగా పనులను నిలుపుదల చేశారు. ఈ నేపథ్యంలో హైవే అధికారులు స్థానికులతో మాట్లాడి సమస్యను పరిష్కరించాలని కోరుతున్నారు.

# జాతీయ జీడిపప్పు దినోత్సవ వేడుకలు



**వేటపాలెం, నవంబర్ 22, ప్రభాతవార్త**

జాతీయ జీడిపప్పు దినోత్సవ వేడుకలు సందర్భంగా శుక్రవారం జీడిపప్పు కార్మికులకు వివిద రకాల కార్యక్రమాలు నిర్వహించి, నవంబర్ 23వ జాతీయ జీడిపప్పు దినోత్సవాన్ని పురస్కరించుకుని రావి మస్తాన్‌రెడ్డి, బక్క సీతారావమ్మలను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా జీడిపప్పు ఉత్పత్తిదారుడు పత్తి వెంకట సుబ్బారావు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం నవంబర్ 23 జాతీయ జీడిపప్పు దినోత్సవాన్ని పురస్కరించుకుని వేడుకలు నిర్వహించడం వేటపాలెంలో ఆనవాయితీగా ఉందని, ఈ సందర్భంగా జీడి పప్పు ఎంత కమ్మదనమో, అందులో పని చేయు కార్మికుల నైపుణ్యం అంతే మోతాదులో ఉంటుంది. అలా ఉంటేనే జీడి పప్పు వన్నెగలిగి పప్పు వినియోగదారులకు మనసుకు హత్తుకుంటుంది. జీడి పప్పు ఉత్పత్తిలో సాంకేతిక విధానం అమల్లోకి వచ్చి బాయిలింగ్ సిస్టం, అదే విధంగా ఫీలింగ్ మిషన్స్, స్టార్టింగ్ మిషన్స్ వచ్చిన తర్వాత కార్మికుల యొక్క అవసరం తగ్గుతుందని,, అయితే కార్మికులచే వలచిన జీడిపప్పుకు ఉన్నటువంటి నాణ్యత మిషన్ ద్వారా పొట్టు ఊడదీసినటువంటి పప్పు రుచికి తేడా గలదన్నారు. అదే విధంగా జీడి పప్పుకు డిమాండ్ కూడా పెరిగిందన్నారు. ఈ సందర్భంగా కార్మికులను అభినందిస్తూ మస్తాన్‌రెడ్డిని, సీతారావమ్మలను సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉత్పత్తిదారులు చుండూరి నాగాంజనేయులు, రామకృష్ణ, కరణం మురళీకృష్ణ, హరిప్రసాదరావు, భాస్కర్, రమేష్, అయ్యప్ప, సత్యానందం, రజిని, రోశమ్మ, మున్ని, గుల్జారా, భువనేశ్వరి, సుజాత, సునీత, సుబ్బులు, మాబు, వల్లి, పద్మ తదితర మహిళలు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలి



**మార్కాపురం, నవంబర్ 22, ప్రభాతవార్త**

పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ విధిగా మొక్కలు నాటాలని డాక్టర్ సమ్యేల్ జార్జి ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ రాజబాబు పిలుపునిచ్చారు. శుక్రవారం కళాశాల ఆవరణలోని లేడీస్ హాస్టల్ క్యాంపస్‌లో ఎన్‌సీసీ విభాగం ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 24వ తేదీన ఎన్‌సీసీ దినోత్సవం పురస్కరించుకుని ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టనున్నట్లు తెలిపారు. ప్రస్తుత సీజన్లో మొక్కలు నాటితే అవి జీవం పోసుకుని చెట్లుగా ఎదుగతాయని సూచించారు. ప్రతి ఒక్కరు ఒక్క మొక్క తీసుకుని పెంచి పోషించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్‌సీసీ ఏఎన్ఓ అనిల్, మస్తానయ్య, పాల్గొన్నారు.

# అక్రమ మద్యం వ్యాపారం చేస్తే సహించేది లేదు




**మార్కాపురం, నవంబర్ 22, ప్రభాతవార్త**

అక్రమ మద్యం వ్యాపారం చేస్తే సహించేది లేదని మార్కాపురం సీఐ పి.సుబ్బారావు మద్యం వ్యాపారులకు హెచ్చరించారు. స్థానిక పోలీసు స్టేషన్ ప్రాంగణంలో శుక్రవారం బెల్టు షాపుల వ్యాపారులకు అవగాహన కల్పించారు. మద్యం అమ్మకాలపై ప్రభుత్వం చాలా సీరియస్‌గా ఉందని, చట్టాలు కూడా అందుకు అనుగుణంగా ఉన్నాయని, నిబంధనలకు విరుద్ధంగా చట్ట వ్యతిరేకంగా వ్యాపారాలు కొనసాగిస్తే ఎంతటి వారైనా క్షేమించేది లేదని అన్నారు.

### 30 మద్యం సీసాలు స్వాధీనం :

మండలంలోని బిరుదులనవర గ్రామంలో అక్రమ మద్యం విక్రయిస్తున్న విప్పర్ల రాజశేఖర్ అనే వ్యక్తి నుండి సీసాలు స్వాధీనం చేసుకుని అరెస్టు చేసినట్లు రూరల్ ఎస్సై అంకమరావు తెలిపారు.



## నిర్దిష్ట కాల వ్యవధిలో ముగిస్తారా - పౌర సమాజం సూటిప్రశ్న

**ఒంగోలు టౌన్, నవంబర్ 22, ప్రభాతవార్త**
పోతురాజు కాలువ ఆధునీకరణ పనుల గురించి శాసనసభ్యులు అసెంబ్లీలో ప్రస్తావించిన తీరును పౌరసమాజం కన్వీనర్ జి.నరసింహారావు ఆక్షేపించారు. స్థానిక కలెక్టరేట్ ఎదుట ఆయన మీడియాతో మాట్లాడుతూ ఏళ్ల తరబడి ఆధునీకరణ సాగుతుండటం జనానికి అర్థం కావడం లేదని, నిర్దిష్ట కాలవ్యవధిలో ముగిస్తామని అసెంబ్లీ సాక్షిగా సమాధానం వచ్చి వుంటే బాగుండేదన్నారు. పోతురాజు కాలువ ఆధునీకరణ విషయంలో ఎమ్మెల్యే, మంత్రి పూర్తి బాధ్యత వహించాలని, కార్పొరేషన్ ఎన్నికలకు ఏడాది వ్యవధి ఉన్న రీత్యా యుద్ధప్రాతిపదికన పనులు ముగించాలన్నారు. ప్రజల సహనాన్ని పరీక్షిస్తే మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు.

## మర్యాదపూర్వక సమావేశం



**ఒంగోలు టౌన్, నవంబర్ 22, ప్రభాతవార్త**
రాష్ట్ర యాదవ కార్పొరేషన్ డైరెక్టర్‌గా నియమితులైన జనిగర్ల నాగరాజును యాదవ జెఏసి జిల్లా అధ్యక్షులు చిరుమామిళ్ల గోపికృష్ణ, వ్యవస్థాపక అధ్యక్షులు మిరియం శ్రీనివాసులు మర్యాదపూర్వకంగా కలిశారు. అన్ని జిల్లాలు పర్యటించి యాదవుల సమగ్ర అభివృద్ధికి చర్యలు, పాడిపరిశ్రమ ద్వారా యాదవ యువత ఎదిగేలా చొరవ తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

## కల్కి ఆశ్రమాన్ని కూల్చి వేయాలి - హేతువాద సంఘం డిమాండ్



**ఒంగోలు టౌన్, నవంబర్ 22, ప్రభాతవార్త**
హైకోర్టు వ్యాఖ్యలను పరిగణనలోనికి తీసుకుని కల్కి ఆశ్రమాన్ని కూల్చివేయాలని హేతువాద సంఘం జాతీయ అధ్యక్షులు నార్నె వెంకట సుబ్బయ్య డిమాండ్ చేశారు. స్థానిక మల్లయ్య లింగం భవనంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ తిరుపతి జిల్లా వరదాయపాలెంలో ఎటువంటి అనుమతులు లేకుండా నిబంధనలు ఉల్లంఘించి కల్కి భగవాన్ పటెంపుల్ నిర్మించారని, పేదల భూములు కబ్జా చేశారని హేతువాద సంఘం పక్షాన లోకాయుక్తలో ఫిర్యాదు చేశామన్నారు. భూములు కోల్పోయిన బాధితులు హైకోర్టును ఆశ్రయించగా జిల్లా కలెక్టర్‌కు, కల్కి ఆశ్రమ నిర్వాహకులకు నోటీస్‌లు వెళ్లాయన్నారు. ప్రజల ఆధ్యాత్మిక చింతనను స్వార్థ ప్రయోజనాల కోసం వాడుకుంటున్న దొంగ బాబాలు, దొంగ స్వాములను విడిచిపెట్టేది లేదని, రాజకీయ నాయకులు అత్యుత్సాహం ప్రదర్శిస్తే మూల్యం చెల్లించుకోక తప్పదన్నారు. చాలా కాలంగా కల్కి ఆశ్రమ అక్రమాలు వింటున్నామని, న్యాయ పోరాటంతో కల్కి భాగోతానికి చెక్ పడుతుండటం శుభ పరిణామం అన్నారు. విలేకరుల సమావేశంలో సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎంకె బేగ్, విశ్రాంత న్యాయమూర్తి వి.నాగేశ్వరరావు, గుమ్మళ్ల నరసింహారావు పాల్గొన్నారు.

## ఐటీడీపీ సోషల్ మీడియా వ్యక్తులను అరెస్టు చేయాలి



**మద్దిపాడు, నవంబర్ 22, ప్రభాతవార్త**
వైఎస్సార్‌సీపీ అధినేత జగన్‌మోహన్‌రెడ్డి ఇతర నాయకులపై ఐటీడీపీ సోషల్ మీడియా వ్యక్తులు ట్విట్టర్లు, ఫేస్ బుక్, ఇన్‌స్టాగ్రామ్, యూట్యూబ్‌ల ద్వారా రోల్ చేస్తూ వారి వ్యక్తిత్వాన్ని కించపరిచేలా పోస్టులు పెడుతున్న వారిని అరెస్టు చేయాలని మండల పార్టీ అధ్యక్షుడు మండల అప్పారావు పార్టీ ప్రధాన కార్యదర్శి వాక కోటిరెడ్డి, వైస్ ఎంపీపీ పైడిపాటి వెంకట్రావు, బొమ్మల రామాంజనేయులు, సీనియర్ నాయకులు గుడ్డపాతల రవి, నాదెండ్ల మహేష్, సింగయ్య, పిచ్చిరాజు, దుడ్డు వినోద్, అన్వేష్, అశోక్, కాకర్లపూడి రజని తదితరులు డిమాండ్ చేస్తూ ఫిర్యాదను అందించారు.

## మరణించిన,శాశ్వత వలసలు వెళ్లిన వారి జాబ్‌కార్డులు తొలగింపు




**మద్దిపూడి, నవంబర్ 22, ప్రభాతవార్త**
పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ వారి ఆదేశాల మేరకు ఈనెల 14 నుండి 21వ తేదీ వరకు 21 గ్రామ పంచాయతీలలో ఉపాధి హామీ జాబ్ కార్డులు సర్వే చేసి చనిపోయిన వారి వివరాలను గుర్తించడం జరిగింది. ఈ సర్వేలో మద్రిపూడి మండలంలో 21 గ్రామ పంచాయతీల్లో స్పెషల్ గ్రామ సభలు నిర్వహించడం జరిగింది. ఈ గ్రామ సభలో 2007 నుండి ఇప్పటి వరకు వివిధ అవసరాల కోసం జాబ్ కార్డులు పొంది ఈ మధ్య కాలంలో మరణించిన, శాశ్వత వలసలు వెళ్లిపోయిన వారి పేర్లను వారి జాబ్ కార్డుల నుండి తొలగించడం జరుగుతుందని ఏపీవో గడ్డం రాంబాబు తెలిపారు. అంకేపల్లి, జువ్విగుంట గ్రామాల్లో జరిగిన స్పెషల్ గ్రామ సభలలో ఏపీవో పాల్గొని చనిపోయిన వారి లిస్టును గ్రామస్తులు ముందు చదివి వినిపించడం జరిగింది, అలాగే కొత్తగా జాబ్ కార్డులు కావాల్సిన వారి వివరాలు కూడా చదివి వినిపించడం జరిగింది. మండలంలో కొత్త జాబ్ కార్డుల కోసం అర్హత పొందిన కుటుంబాల వారు దరఖాస్తు చేసుకోవాలని ప్రజలకు తెలిపారు. 18 సంవత్సరాలు నిండిన యువతీ యువకులు వారి తల్లిదండ్రుల జాబ్ కార్డులలో పేర్లు నమోదు చేసుకోవాలని సూచించారు. ఈ గ్రామ సభలలో టెక్నికల్ అసిస్టెంట్లు, ఫీల్డ్ అసిస్టెంట్లు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## 26న ఒంగోలులో జరిగే ర్యాలీ సభను జయప్రదం చేయండి



**వెలిగండ్ల, నవంబర్ 22, ప్రభాతవార్త**
కేంద్ర ప్రభుత్వ విధానాలపై కేంద్రంలో బీజేపీ సంకీర్ణ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఎటువంటి విధానాల్లో మార్పు రాలేదని రాయల మాలకొండయ్య అన్నారు. శుక్రవారం వెలిగండ్ల మండల కేంద్రంలో కరపత్ర పంపిణీలో రైతులు, స్కీమ్ వర్కర్లతో రాయల మాలకొండయ్య వివరించి మాట్లాడుతూ ఎన్డీఏలు భాగస్వామిగా ఉన్న తెలుగుదేశం, జనసేన ప్రభుత్వాలు రాష్ట్రంలో అదే విధానాలను బలపరుస్తున్నారని వారన్నారు. సర్వసంపదలు సృష్టించేది కార్మిక వర్గమని, ప్రజలకు తిండి పెట్టేది రైతాంగమని, కానీ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వీరికి వ్యతిరేకంగా పని చేస్తున్నాయని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్పొరేట్లకు, పెట్టుబడిదారులకు అనుకూలంగా వ్యవహరిస్తున్నారని, గత పది ఏళ్లలో కేంద్ర బీజేపీ కార్పొరేట్లకు 19.28 లక్షల కోట్లు రుణమాఫీ, పన్ను రాయితీ ప్రోత్సాహాల పేరుతో ప్రజా ధనాన్ని దోచిపెట్టిందని వాపోయారు. ప్రభుత్వ రంగ పరిశ్రమలన్నీ ప్రైవేటుకు అమ్ముతాం, లేదా మూసి వేస్తాం అని విధానాన్ని బీజేపీ అమలు చేస్తుందని అన్నారు. ఈనెల 26న మంగళవారం రోజున జరిగే ధర్నాకు రైతులు, కార్మికులు, ఉద్యోగులు పెద్ద ఎత్తున హాజరై ర్యాలీ సభను జయప్రదం చేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రైతులు శివారెడ్డి, పిచ్చిరెడ్డి, రాగిపిండి యోగిరెడ్డి, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## అంగన్‌వాడీ కేంద్రంను తనిఖీ చేసిన సీడీపీఓ సరోజిని



**వెలిగండ్ల, ప్రభాతవార్త**
వెలిగండ్ల మండలం నరసమాంబపురం అంగన్‌వాడీ కేంద్రంను సీడీపీఓ సరోజిని తనిఖీ చేశారు. ప్రజా దర్బార్లో అంగన్‌వాడీ కేంద్రంలో పని చేస్తున్న కార్యకర్తపై స్థానికులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు విచారణ చేపట్టారు. కేంద్రంలోని కార్యకర్త సర్టిఫికేట్‌ను వివిధ అంశాలను పరిశీలించిన తరువాత తదుపరి చర్య నిమిత్తం పై అధికారులకు నివేదకను సమర్పిస్తామని తెలియజేశారు. ఈ తనిఖీల్లో ప్రాజెక్టు కోఆర్డినేటర్ గంధం సామ్యూల్ ఉన్నారు.

## బెల్టు షాపులు నిర్వహిస్తే జైలుకే : ఎస్సై




**టంగుటూరు, నవంబర్ 22, ప్రభాతవార్త**
బెల్టు షాపులు నిర్వహిస్తే చట్టరిత్యా చర్యలు తప్పవని ఎస్సై వి.నాగమల్లేశ్వరరావు అన్నారు. శుక్రవారం మండలంలోని అనంతవరంలో ఎస్సై తన సిబ్బందితో కలిసి బెల్టు షాపులపై దాడులు నిర్వహించారు. కటుకూరి కోటేశ్వరరావు అనే అతని వద్ద 9 మద్యం సీసాలను స్వాధీనం చేసుకున్నారు. అదే విధంగా జయవరం గ్రామంలో అక్రమంగా మద్యం అమ్ముతున్న చుండి జయరావు అనే వ్యక్తి వద్ద ఆరు క్వాటర్ బాటిళ్ళ స్వాధీనం చేసుకున్నారు. టంగుటూరు మండలంలో బెల్టు షాపులలో ఎవరైనా అమ్మితే చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది ఉన్నారు.

## టిడిపి కార్యకర్త కాశినాయుడు మృతి

### - మృతదేహానికి నివాళులర్పించిన ఎమ్మెల్యే తనయుడు దిన్వేష్ రెడ్డి

**రాచర్ల, నవంబర్ 22 ప్రభాతవార్త :**



మండలంలోని ఓబులరెడ్డిపల్లి గ్రామానికి చెందిన తెలుగుదేశంపార్టీ కార్యకర్త మండ్ల కాశినాయుడు గత గురువారం మృతిచెందగా విషయం తెలుసుకున్న గిద్దలూరు శాసన సభ్యులు ముత్తుముల అశోక్‌రెడ్డి తనయుడు ముత్తుముల దిన్వేష్ రెడ్డి ఓబుల్ రెడ్డిపల్లె గ్రామానికి వెళ్లి కాశి నాయుడు మృతదేహాన్ని సందర్శించి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం మృతుని కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. కాశినాయుడు మృతికిగల కారణాలను కుటుంబసభ్యులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ధైర్యంగా ఉండాలని ప్రభుత్వపరంగా అండగా ఉంటామని పార్టీపరంగా అన్నివిధాల కుంటుంబాన్ని ఆదుకుంటామని ఆయన తెలిపారు. ఆయన వెంట స్థానిక తెలుగుదేశంపార్టీ నాయకులు రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు బ్రహ్మానందరెడ్డి, పొన్నగంటి ఆంజనేయులు, పంక నారాయణ, ఎస్సీ సెల్ నాయకులు యామా సంజయ్,తలపాటి దివాకర్,కొమ్మునూరి అనూఫ్, టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## సిద్ద యోగి స్వామికి సున్ని అంజుమన్ కమిటీ సభ్యుల సన్మానం

**గిద్దలూరు, నవంబర్ 22 ప్రభాతవార్త :**



సున్ని అంజుమన్ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో శ్రీశ్రీశ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి ప్రియమైన శిష్యుడు సిద్దయ్య స్వామి 9వతరం మనువడు స్వామి మట్టా పీఠాధిపతి వీర సిద్ద యోగి స్వామి వారిని శుక్రవారం ఘనంగా సన్మానించారు. ఈ సన్మాన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాల్గొన్న ప్రభుత్వ ఖాజి షేక్ నాయబ్ రసూల్ మాట్లాడుతూ సున్ని అంజుమాన్ కమిటీ సభ్యులు చేసే ప్రతి కార్యక్రమం కులానికి, మతానికతీతంగా సోదరభావంతో ముందుకు పోతున్నారని అన్నారు. అన్ని కులాలను గౌరవిస్తూ ఇలాంటి కార్యక్రమాలు మరెన్నో నిర్వహించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సున్ని అంజుమాన్ కమిటీ కార్యదర్శి కావ్లూరు పెద్ద కాశన్న, కమిటీ అధ్యక్షులు ప్రభుత్వ తాలూకా చీఫ్ ఖజీ షేక్ నాయబ్ రసూల్ కమిటీ, గిద్దలూరు పట్టణ అధ్యక్షులు దూదేకుల నాయబ్ ఖాజా, కమిటీ సభ్యులు ఓబులేసు, సిద్దయ్య పాల్గొన్నారు.

## ఏపి పబ్లిక్ అకౌంట్ కమిటీ సభ్యులుగా ఎమ్మెల్యే అశోక్ రెడ్డికి అవకాశం



**గిద్దలూరు, నవంబర్ 22 ప్రభాతవార్త :**
గిద్దలూరు నియోజకవర్గ శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డికి ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ అకౌంట్స్ కమిటీ (పిఏసి) సభ్యులుగా అవకాశం ఇచ్చినందుకు ముత్తుముల అశోక్ రెడ్డి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌కి ఏపి స్పీకర్ అయ్యన్న పాత్రుడికి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా గిద్దలూరు నియోజకవర్గ టిడిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు హర్షం వ్యక్తం చేశారు.

## గిరిజనుల సంక్షేమమే కేంద్ర ప్రభుత్వ ధ్యేయం:ఎంపిడిఓ

**పుల్లలచెరువు, నవంబర్ 22 ప్రభాతవార్త :**



ధర్తీ ఆబ జనజాతీయ గ్రామం ఉత్కర్ష్ అభియాన్ కార్యక్రమం పుల్లల చెరువు మండల గారపెంట మురికి మళ్ళ గూడెంలలో శుక్రవారం ఎంపిడిఓ వసంతరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2024 అక్టోబరు 2న జార్ఖండ్‌లోని హజారీబాగ్‌లో ధర్తీ ఆబ జనజాతీయ గ్రామ ఉత్కర్ష్ అభియాన్ కార్యక్రమాన్ని ప్రధానమంత్రి నరేంద్రమోదీ ప్రారంభించారని తెలిపారు. గిరిజన, చెంచులకు 79,156కోట్లవ్యయంతో దాదాపు 63,843 గిరిజన గ్రామాల్లో సాంఘీక మౌలిక సదుపాయాలు, ఆరోగ్యం విద్య, జీవనోపాధిని అభివృద్ధిచేయడం ఈ ప్రతిష్టాత్మక కార్యక్రమ లక్ష్యమని ఆయన అన్నారు. 30రాష్ట్రాలు 4 కేంద్రపాలిత ప్రాంతాల్లోని 549 జిల్లాల్లోని 2,911 బ్లాకుల్లో ఉన్న 5.38కోట్ల మందికి ఈ కార్యక్రమం ద్వారా లబ్ది చేకూరుతుందని కేంద్ర ప్రభుత్వ 17 మంత్రిత్వ శాఖలు విభాగాల్లో 25 ప్రత్యేక విభాగాలను ఇది ఏకీకృతం చేస్తుంది. ధర్తీ ఆబ కార్యక్రమంతోపాటు ప్రధానమంత్రి జనజాతి ఆదివాసీ న్యాయ మహా అభియాన్ పిఎం –జన్‌మన్ కింద ప్రాజెక్టులను ప్రధానమంత్రి ప్రారంభించారని తెలిపారు. ఇది అత్యంత దుర్బల గిరిజన సమూహాల అభ్యున్నతికోసం ఉద్దేశించిన కార్యక్రమమన్నారు. అనంతరం గారపెంట ఆశ్రమ పాఠశాలను తనిఖీ చేసిన ఎంపిడిఓ వసంతరావు నాయక్ పాఠశాలలో విద్యార్థులకు అందిస్తున్న భోజనాన్ని పరిశీలించారు. ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగౌన మౌలిక వసతులతో కూడిన నాణ్యమైన విద్య అందించేందుకు కృషిచేయాలని ప్రిన్స్‌పాల్‌కు సూచించారు. కార్యక్రమంలో ఈఓఆర్డి శ్రీనివాసులు, మండల రీసోర్స్ కోఆర్డినేటర్ శామ్యూల్, మురికిమళ్ళ విద్యాకమిటీ ఛైర్మన్ బాణావత్ వెంకటేశ్వర్లు నాయక్, పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు వి బయన్నా, ఉప సర్పంచ్ బణావత్ లక్ష్మీనాయక్, సచివాలయ సిబ్బంది, గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## బాధితురాలికి అమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం

**కొమరోలు, నవంబర్ 22 ప్రభాతవార్త :**



బ్రెయిన్ స్రోక్ సమస్యతో చికిత్స పొందుతున్న బాధితురాలికి అమ్మ ఫౌండేషన్ కమిటీ సభ్యుల సహకారంతో వ్యవస్థాపకులు డాక్టర్ బోనేని వెంకటేశ్వర్లు రూ.10వేలు ఆర్థిక సహాయం అందించారు. మండలంలోని తాటి చెర్ల పంచాయితీ ఎస్సీపాలెకు చెందిన పల్లాల రూతమ్మ బ్రెయిన్ స్ట్రోక్ సమస్యతో బాధప డుతూ ప్రస్తుతం ఒంగోలులోని ప్రకాశం సూపర్ స్పెషాల్టీ వైద్యశాలలో చికిత్స పొందుతుండగా సంస్థ వ్యవస్థాపకులు బోనేని వెంకటేశ్వర్లు వైద్యశాలకు వెళ్ళి నగదును బాధితురాలి కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో అమ్మ ఫౌండేషనన స్వచ్ఛంధ సేవాసంస్థ సెక్రటరీ పందనబోయిన భూపాల్, కమిటీ సభ్యులు పల్లా కిరణ్, పల్లాల విక్టర్, బాలకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## భుజంగేశ్వర షాపును దక్కించుకున్న పాలపర్తి వెంకటేశ్వర్లు

**పామూరు, నవంబర్ 22, ప్రభాతవార్త**



పామూరు పట్టణంలోని ప్రధాన సెంటర్ లోగల శ్రీ వల్లి భుజంగేశ్వరస్వామి దేవస్థానానికి చెందిన 11వ షాపుకు శుక్రవారం నాడు నిర్వహించిన వేలంపాటలో నెలకు రూ.30,500ల బాడుగ చెల్లించేందుకు వేలం పాట ద్వారా మండలంలోని టీడీపీ నాయకులు పాలపర్తి వెంకటేశ్వర్లు బహిరంగ వేలం పాట ద్వారా దక్కించుకున్నారు. దేవస్థానం ఈవో గిరిరాజు నరసింహబాబు, ఇన్‌స్పెక్టర్ సత్యనారాయణ సమక్షంలో నిర్వహించిన బహిరంగ వేలం ద్వారా 30 మంది దరావత్తు ఫీజు చెల్లించి వేలం పాటలో పాల్గొన్నారు. కానీ అత్యధికంగా వేలం పాట పాడి మండల టీడీపీ నాయకులు పాలపర్తి వెంకటేశ్వర్లు నెలకు రూ.30,500లు చెల్లించేవిధంగా షరతులతో కూడిన ఒప్పందం ప్రకారం దక్కించుకోవడం పలువురు భక్తులు వెంకటేశ్వర్లును ప్రశంసించారు. గత నెలలో భుజంగేశ్వరస్వామికి సంబంధించి 200/2 లో గల 11 సెంట్ల స్థలంలో అక్రమ కట్టడాలు నిర్మించి దేవస్థానానికి చెల్లించాల్సిన అతి తక్కువ బాడుగను కూడా చెల్లించకుండా ఇష్టారీతిన వ్యవహరించడంతో ఈవో నరసింహబాబు, జిల్లా కార్యనిర్వాహణాధికారి పానకాలరావు, పలువురు దేవస్థాన అధికారులు షాపుల్లోని సామానులను బయట వేసి వాటిని స్వాధీనం చేసుకుని సీల్ వేసిన సంగతి విధితమే. ఈ సందర్భంగా షాపు నెంబరు 11ను, దానిని అనుభవిస్తున్న ఓనర్లు వారం రోజుల క్రితం దేవస్థానం అధికారులు వేసిన సీలు పగలగొట్టి తాళాలు తీయడంతో కేసు నమోదు చేసిన ఆలయ అధికారులు నేడు బహిరంగ వేలం నిర్వహించడంతో నెలకు రూ.10వేలు నామమాత్రం అద్దె కూడా రాదనుకున్న సమయంలో ఒక్కసారిగా రూ.30,500లు రావడంతో దేవస్థాన ఆదాయం గణనీయంగా పెరిగేందుకు కృషి చేసిన ఈవో గిరిరాజు నరసింహబాబును భక్తులు అభినందించారు. అదే విధంగా మిగిలిన 11 షాపులను బహిరంగ వేలం నిర్వహించి ఉంటే నెలకు రూ.3లక్షలు ఆదాయం వచ్చి ఉండేదని ప్రజలు గుసగుసలాడుతున్నారు. ఈ సందర్భంగా ఈవో గిరిరాజు నరసింహబాబు మాట్లాడుతూ 1983లో వల్లిభుజంగేశ్వరస్వామి వేణుగోపాలస్వామి దేవస్థానాల్లో జరిగిన బ్రహ్మోత్సవాలను తిరిగి పునరుద్దరించి వైభవంగా నిర్వహిస్తానని భక్తులు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రముఖుడు అయిన గుత్తి రాజా, పసుపులేటి రఘురాం, బీజేపీ నియోజకవర్గ కన్వీనర్ రమణయ్య, పూజారులు మహంకాళి ప్రసాద్ శర్మ, సత్యం బాబు, మార్కాపురం జిల్లా భజరంగ్‌దళ్ అధ్యక్షులు రమేష్, గనేష్, వల్లంశెట్టి సుధాకర్, వెంకటరెడ్డి, వరికూటి చిరంజీవి, ఉప్పలపాటి హరిబాబు,గాజుపల్లి వెంకటరెడ్డి, ఇమ్మడి శెట్టి కిషోర్, బాబురావు, కన్యకా పరమేశ్వరి దేవస్థానం ఛైర్మన్ ఏల్చూరు బాలకొండలరావు తదితరులు వేలం పాటలో పాల్గొన్నారు.

## పొగాకు సాగు తగ్గించి ప్రత్యామ్నాయ పంటలు వేసుకోవాలి



**అద్దంకి, నవంబరు 22, ప్రభాతవార్త**
పొగాకు సాగు తగ్గించి ప్రత్యామ్నాయ పంటలు వేసుకోవాలని మండల వ్యవసాయాధికారి కాగ్రపాటి వెంకటకృష్ణ సూచించారు. శుక్రవారం కుంకుపాడు, కోటికలపూడి గ్రామాలలో నిర్వహించిన కార్యక్రమంలో వ్యవసాయాధికారి మాట్లాడుతూ పొగాకు సాగు తగించాలని గత సంవత్సరంతో పొలిస్తే ఈ సంవత్సరం పొగాకు సాగు గణనీయంగా పెరుగుతుందని, దీని వలన ధరలు గణనీయంగా తగ్గే అవకాశం వుందని తెలిపారు. పొగాకు పంటకు పంటల భీమా లేదని వరి, మొక్కజొన్న, శనగ, మినుము, పెసర, వేరుశనగ, జొన్న పంటలకు ప్రధానమంత్రి ఫసల్ భీమా చేయించుకోవాలని సూచించారు. డిసెంబర్ నెల 15తో ముగిస్తుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ సహాయకులు లక్ష్మి తులసి, గాలం వెంకటేశ్వర్లు, చంద్ర బ్రహ్మయ్య, తదితరులు పాల్గొన్నారు.

## రోటరీక్లబ్ ఆఫ్ సింగరకొండ ఆధ్వర్యంలో తోపుడు బండి వితరణ



**అద్దంకి, నవంబరు 22, ప్రభాతవార్త**
రోటరీ క్లబ్ ఆఫ్ సింగరకొండ అద్దంకి వారి ఆధ్వర్యంలో శుక్రవారం రోటరీ 3150 డిస్ట్రిక్ గవర్నర్ కాట్రగడ్డ శరత్‌చౌదరి పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చుండూరి రామారావు, వెంకటసుశీల చారిటబుల్ ట్రస్టు, నాగసూరి ఆంజనేయులు (బుజ్జి)జ్ఞాపకార్థం, వారి కుమారుడు సత్యనారాయణ (హర్షవర్ధన్ ఎంటర్‌ప్రైజెస్), మరియు ఆత్తులూరి రమేష్‌బాబు, 12వ వార్డు కౌన్సిలర్ సంయుక్తంగా వారి సౌజన్యంతో రోటరీ ఆఫీసు వద్ద, గరటయ్యకాలనీ నివాసి అయిన పేద మహిళ చేబ్రోలు శేషమ్మకు జీవనాధారానికి తోడ్పాటు అందించే ఉద్దేశంతో తోపుడు బండి రోటరీ వారు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రోటరీ సంస్థ పేదలకు సహాయం చేయటంలో ఎల్లప్పుడు ముందుంటుందని అధ్యక్షులు చప్పిడి వీరయ్య పేర్కొన్నారు. ఈ కార్యమానికి సహకరించిన అత్తులూరి రమేష్‌బాబుని రోటరీ వారు శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో రోటరీ అధ్యక్షులు చప్పిడి వీరయ్య, కార్యదర్శి చుండూరి మురళీ సుధాకరరావు, ట్రెజరర్ మలాది శ్రీనివాసరావు, చిన్ని మురళీ కృష్ణ, డాక్టర్ యు.దేవపాలన, విద్వాన్ జ్యోతి చంద్రమౌళి, అళహరి హరి ప్రసాద్, తాళ్ళూరి బాబురావు, గురుశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

## ఆధార్ కేంద్రాన్ని తనిఖీ చేసిన ఎంపీడీఓ



**బల్లికురవ, నవంబర్ 22, ప్రభాతవార్త**
మండలంలోని కొమ్మినేనివారిపాలెం గ్రామ సచివాలయంలో జరుగుతున్న ఆధార్ క్యాంపును శుక్రవారం ఎంపీడీఓ కుసుమకుమారి తనిఖీ చేశారు. అక్కడ జరుగుతున్న ఆధార్ క్యాంపు వివరాలను అడిగి తెలుసుకున్నారు. సచివాలయ ఉద్యోగులకు బయోమెట్రిక్ అటెండెన్స్, హౌస్ హోల్డ్ సర్వే, ఎన్‌పీసీఐ సర్వేల గురించి పలు ఆదేశాలు జారీ చేశారు.

## నిరూపయోగంగా ఆర్వో ప్లాంట్‌లు

### - ఫ్లోరిన్ నీటిని తాగుతున్న విద్యార్థులు



**కొనకనమిట్ల, నవంబర్ 22, ప్రభాతవార్త**
పాఠశాల విద్యార్థులకు ఫ్లోరైడ్ భారిన పడకుండా సురక్షిత తాగునీటిని అందించాలనే లక్ష్యంతో గత వైఎస్సార్ ప్రభుత్వంలో పలు పాఠశాలల్లో ఆర్వో ప్లాంట్‌లను ఏర్పాటు చేశారు. ఏర్పాటు చేసిన కొన్ని నెలలు మాత్రమే పని చేశాయి. ఆ తరువాత మరమ్మత్తులకు గురైన వాటిని పట్టించుకోకపోవడంతో మూలన పడ్డాయి. కొనకనమిట్ల ఏపి, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోనే కాకుండా మండలంలోని పలు పాఠశాలల్లో ఆర్వో ప్లాంట్‌లు పని చేయక నిరూపయోగంగా మారాయి. దీంతో ఇళ్ల దగ్గర నుంచి తాగేందుకు నీటిని తెచ్చుకోవాల్సిన పరిస్థితి ఎదురవుతుంది. కొనకనమిట్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో కోరమాండల్ ఎరువుల కంపెనీ ఆధ్వర్యంలో గతంలో లక్షలు వెచ్చించి ఉచితంగా ఆర్వోప్లాంట్ ఏర్పాటు చేశారు. ప్లాంట్ మోటారు చెడిపోవడంతో నిరూపయోగంగా మారింది. 250 మందికి పైగా పాఠశాలలో విద్యనభ్యసిస్తున్నారు. బోరునీటినే తాగాల్సిన పరిస్థితి తప్పటం లేదని విద్యార్థులు అంటున్నారు.

## 24న మెగా మోకాళ్ళ కీళ్ల మార్పిడి చికిత్స వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోండి

### - టీడీపీ యువ నాయకులు మోర శశికాంత్‌రెడ్డి



**హనుమంతునిపాడు, నవంబర్ 22, ప్రభాతవార్త**
జననీ చారిటబుల్ ట్రస్టు సహకారంతో కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ఆధ్వర్యంలో ఈనెల 24న కనిగిరి పట్టణంలోని స్థానిక అమరావతి గ్రౌండ్స్ నందు ఉచిత మెగా మోకాళ్ళ కీళ్ళ మార్పిడి చికిత్స వైద్య శిబిరం నిర్వహించడం జరుగుతుంది. కావున ఈ అవకాశాన్ని మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని, మరిన్ని వివరాలకు 08402-272727, 7095601555 నెంబర్లను సంప్రదించాలని ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర నరసింహారెడ్డి ఆదేశాల మేరకు గాయంవారిపల్లి పంచాయతీ టీడీపీ యువ నాయకులు మోర శశికాంత్‌రెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.

## పేకాటరాయుళ్లు అరెస్టు



**పొన్నలూరు, నవంబర్ 22, ప్రభాతవార్త**
మండలంలోని బాలిరెడ్డిపాలెం సమీపంలో పేకాట ఆడుతున్నట్లు వచ్చిన సమాచారంతో పొన్నలూరు ఎస్సై కే.అనుక్ తన సిబ్బందితో కలిసి పేకాట స్థావరంపై దాడి చేసి 9 మందిని అరెస్టు చేసి వారి వద్ద నుండి రూ.5800 నగదు స్వాధీనం చేసుకున్నారు. పేకాట ఆడుతున్న తొమ్మిది మందిపై కేసు నమోదు చేసి కోర్టులో హాజరు పరుస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

## వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలి



**పొన్నలూరు, నవంబర్ 22, ప్రభాతవార్త**
ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించి వాహనం నడపాలని పొన్నలూరు ఎస్సై అనుక్ అన్నారు. మండల కేంద్రమైన పొన్నలూరులో శుక్రవారం వాహనదారులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా హెల్మెట్ ధరించి మోటారు వెహికల్ నియమ నిబంధనలు పాటిస్తూ ప్రమాదాల భారిన పడకుండా ప్రయాణించాలని ఆయన సూచించారు.

## ఆర్మీ మద్యం విక్రయిస్తే కఠిన చర్యలు



**గిద్దలూరు, నవంబర్ 22 ప్రభాతవార్త :**
మిలటరీ క్యాంటీన్ ద్వారా అందించే మద్యంను ఆర్మీసైనికులు ప్రజలకు విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని గిద్దలూరు ఎక్సైజ్ ఎస్సై జయరావు అన్నారు. పట్టణలోని స్థానిక ఎక్సైజ్ కార్యాలయంలో ఆన మాజీ సైనికుల అసోసియేషన్ సభ్యులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎక్సైజ్ ఎస్సై జయరావు మాట్లాడుతూ క్యాంటీన్ ద్వారా నెలనెలా ఇచ్చే డిఫెన్స్ లిక్కర్ మద్యం సీసాలు బహిరంగ మార్కెట్‌లో అమ్మడం చట్టరిత్యా నేరమన్నారు. కావునా ఎవరూ అలాంటి చర్యలకు పాల్పడవద్దని సూచించారు. అలా చేసేవారిపై చట్టప్రకారం చర్యలు తీసుకోబడతాయని హెచ్చరించారు. మాజీ సైనికులు వారి కోటాబాటిల్స్‌కి మించి ఎవరి దగ్గర మద్యం సీసాలు ఉండకూడదని ఎవరికైనా విక్రయించినా వారి దగ్గర కొనుగోలు చేసినా వారితోపాటు కొనుగోలు చేసినవారు కూడా శిక్షార్హులేనని వారికి పలు సూచనలు చేశారు. ఈ సమావేశంలో ఎక్సైజ్ శాఖ సిబ్బంది, మాజీ సైనికుల అసోసియషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

23-11Pg5exN.qxd:23-11Pg5exN.qxd 01/01/01 7:49 AM Page 1



# మహా 'సీఎం' ఎవరు?

## ఎవరికివారే తామే అంటున్న కూటమి నేతలు



**ముంబయి, నవంబరు 22:** ఓట్లలెక్కింపు దగ్గరకు వచ్చిన తరుణంలో ఇపుడు మహారాష్ట్రలో ఎవరు ముఖ్యమంత్రి అవుతారన్నది చర్చనీయాంశంగా మారింది. పార్టీల సమాహారంగా మారిన రెండువైపులా ఎవరికివారే తమకే అవకాశం అని చెప్పేసుకుంటున్నారు. అటు మహాయుతివారంగా చూస్తే ఇద్దరు ముఖ్యమంత్రులు ఇప్పటికే పదవుల్లో కొనసాగారు.మరో డిప్యూటీసిఎం ఈసారి ఎలాగైనా తనకే రావాలన్న లక్ష్యంతోఉన్నారు. ఇక కాంగ్రెస్ ఆధ్వర్యంలోని మహావికాస్ ఆఘాడి పరంగాచూస్తే ఎవరు ముఖ్యమంత్రి అవుతారన్నది అంతుబట్టకుండా ఉంది. గతంలో ఎంవిఎ కూటమికి శివసేన ఠాక్రే తరపున ఉద్ధవ్ ఠాక్రే నేతృత్వం వహించిన సంగతి తెలిసిందే. 288 మంది సభ్యులున్న అసెంబ్లీకి పోలింగ్ ఒకే విడతగా ముగిసిన సంగతి తెలిసిందే. అటు ఎంవిఎ, ఇటు మహాయుతి ఎవరికివారే తమదే గెలుపు అని జోస్యంచెప్పుకుంటున్నారు. పోలింగ్ ముగిసిన వెంటనే కాంగ్రెస్ చీఫ్ నానాపటోల్ మాట్లాడుతూ మహారాష్ట్రలో కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఎంవిఎ ప్రభుత్వం ఏర్పడుతుందని చెప్పారు. పోలింగ్ తీరును చూస్తేనే కాంగ్రెస్ గెలుపు ఖాయం అని స్పష్టం అయిందని చెప్పుకొచ్చారు. అదే మిత్రపక్షం శివసేనలో కీలకనేత సంజయ్‌రౌత్‌మాట్లాడుతూ ముఖ్యమంత్రి అభ్యర్థి ఎవరన్నది మిత్రులందరూ కలిసి ఖాయం చేస్తారని ఎంవిఎ మెజార్టీ సాధించిన తర్వాత జరిగే సమావేశంలో నిర్ణయిస్తామన్నారు. రాజ్యసభ ఎంపి కూడా అయిన సంజయ్‌రౌత్ మాట్లాడుతూ కాంగ్రెస్ హైకమాండ్ ఒకవేళ సిఎం అభ్యర్థిని నానా పాటోల్ అని చెప్పి ఉండవచ్చని అందుకే ఆయన అలా మాట్లాడి ఉండవచ్చన్నారు. మెజార్టీ ఎగ్జిట్‌పోల్స్ మహాయుతి అధికారం చేపడుతుందని చెప్పినా ఇపుడు ఆ కూటమిలో ముఖ్యమంత్రి ఎవరవుతారన్నది సందేహమే. బిజెపి హైకమాండ్ చేతుల్లోనే నిర్ణయం ఉంటుంది. శివసేనను చీల్చి ప్రత్యేక కూటమిగా ఏర్పడి బిజెపికి మద్దతు ఇవ్వడంతో ముఖ్యమంత్రిగా పనిచేసారు. అయినా కూడా ట్రాక్ మారకూడదన్న లక్ష్యంతో బిజెపి అంతకుముందు సీఎంగా పనిచేసిన దేవేంద్ర ఫడ్నవిస్‌నే డిప్యూటీ సిఎంగా ఉండాలని కోరడంతో అనివార్యంగా ఒప్పుకోవాల్సి వచ్చింది. అయితే షిండేసేన ప్రతినిధి సంజయ్ శిర్సత్ మాట్లాడుతూ అసెంబ్లీఎన్నికల్లో ఏక్‌నాథ్‌షిండే ముఖ్యమంత్రి అవుతారన్న లక్ష్యంతోనే ప్రచారంచేసినట్లు చెప్పారు. ఓటర్లు షిండేకే మొగ్గుచూపించారని అందువల్ల మహారాష్ట్ర సీఎంగా షిండే సరైన వ్యక్తి అని ఆయన అన్నారు. ఇక బిజెపినేత ప్రవీన్ దారేకార్ మాట్లాడుతూ డిప్యూటీ సిఎం దేవేంద్ర ఫడ్నవిస్ ఈసారి మహారాష్ట్ర సీఎం కావడం ఖాయం అని అన్నారు. ఎన్సీఈపీ నేత అమోల్ మితకారి మాత్రం తమ పార్టీ అధినేత డిప్యూటి సిఎం అజిత్‌పవార్ సీఎం అయ్యేందుకు అన్ని అర్హతలున్న నాయకుడని అన్నారు. ఎన్నికల ఫలితాలు ఎలా వచ్చినా మా ఎన్సీపీ కింగ్ మేకర్‌గా నిలుస్తుందని మిత్‌కారి అన్నారు. అయితే ఫడ్నవిస్ మాట్లాడుతూ మహాయుతిలోని అన్ని పార్టీలు సమిష్టిగా కూర్చుని సీఎం అభ్యర్థిని నిర్ణయిస్తారన్నారు.ఎంవిఎలో ఉన్న చీలికల దృష్ట్యా దారేకర్ మాట్లాడుతూ కాంగ్రెస్ ఎంపి ప్రణీతి షిండే ఆమె తండ్రి సుశీల్‌కుమార్ షిండే ఉద్ధవ్‌ఠాకరే నామినీకి వ్యతిరేకంగా స్వతంత్ర అభ్యర్థిని బలపరిచిన అంశాన్ని గుర్తుచేసారు. సోలాపూర్ జిల్లాలోనే ఒక అభ్యర్థికి ఈ పరిస్థితి ఎదురయిందన్నారు. ఇలాంటి అంతర్గత వైషమ్యాలు ఎంవిఎను ఇప్పటికీ ఎప్పటికీ వదలవని అందువల్లనే బిజెపికి మరింత సులువవుతుందని అన్నారు.అంతర్గతంగా చర్చలు లేకుండా సీఎం అభ్యర్థిని ఎలానిర్ణయిస్తారన్నారు. నానా పాటోల్‌కు సీఎంకావాలన్న అభిలాష ఎక్కువ ఉండవచ్చని,అయితే ఆయన కలలు ముంగేరీ లాల్‌కే హాసీన్ సప్నే వంటివేనన్నారు. అయితే ఎగ్జిట్ పోల్స్ తుదినిర్ణయంకానేకాదని అత్యధికంగా మహాయుతి విజయం ఖాయమని చెప్పారన్నారు.

## భారత్ వెళ్లే వారికి అదనపు తనిఖీల నిలిపివేత

### కెనడా ప్రభుత్వం వెల్లడి



**ఒట్టావో, నవంబరు 22:** భారత్ వెళ్లే ప్రయాణికులకు విమానాశ్రయాల్లో అదనపు తనిఖీలు చేపట్టడాన్ని విరమించుకుంది. కెనడా నుంచి భారత్ వెళ్లే వారికి అదనపు తనిఖీలు నిర్వహిస్తామని ఇటీవల ఆ దేశ మంత్రి తెలిపిన విషయం తెలిసిందే. అందుకోసం మిగతా ప్రయాణికుల్లా కాకుండా భారత్ వెళ్లే వారంతా కొన్ని గంటలు ముందుగానే విమానాశ్రయానికి చేరుకోవాలని సూచనలు కూడా చేసింది. తాజాగా ఈ నిర్ణయాన్ని విరమించుకుంటున్నట్లు ప్రకటించింది.

నవంబరు 1 నుంచి 19వ తేదీల మధ్య లో ఎయిర్ ఇండియా విమానాల్లో ప్రయాణిం చొద్దని ఖలిస్తానీ వేర్పాటువాది గుర్‌పత్వంత్ సింగ్ పన్నూ వార్నింగ్ ఇచ్చిన సంగతి తెలిసిందే. భారత్‌లో సిక్కు వ్యతిరేక అల్లర్లకు 40 యేళ్లు పూర్తయిన సందర్భంగా ఎయిర్ ఇండియా విమానాలపై దాడి జరిగే అవకాశం ఉందని పన్నూ అన్నాడు. అందుకే ఆయా తేదీల్లో ఆ సంస్థ విమానాల్లో ప్రయాణిం చొద్దంటూ ఓ విడియో సందేశంలో పేర్కొన్నాడు.

ఈ నేపథ్యంలో కెనడా మంత్రి అనితా ఆనంద్ మాట్లాడుతూ 'ముందుజాగ్రత్త చర్యల్లో భాగంగా భారత్‌కు ప్రయాణించే వారికి అదనపు భద్రతా తనిఖీలను పెంచాం. ఈ చర్యలు అమలులో ఉన్నప్పుడు కొన్ని ఆలస్యాలు చోటుచేసుకోవచ్చు' అని మంత్రి వెల్లడించారు. ఇప్పుడు ఆ నిర్ణయాన్ని కెనడా ప్రభుత్వం వెనక్కి తీసుకుంది.

## ఉక్రెయిన్ యుద్ధంలో ఉత్తర కొరియా సైనికులు

### కిమ్‌కు రష్యా రిటర్న్ గిఫ్ట్: యాంటీ ఎయిర్ మిస్సైల్స్ సరఫరా



**మాస్కో, నవంబరు 22:** ఉక్రెయిన్‌తో జరుగుతోన్న యుద్ధంలో తన సైనికులను పంపి ఉత్తరకొరియా నియంత కిమ్ జోంగ్ ఉన్ రష్యాకు సహకరిస్తున్నారు. ఆయనకు రష్యా అధ్యక్షుడు పుతిన్ రిటర్న్ గిఫ్ట్ ఇచ్చారు. ఉత్తర కొరియాకు యాంటీ ఎయిర్ మిస్సైల్స్ సరఫరా చేశారని దక్షిణ కొరియాకు చెందిన ఉన్నతాధికారి ఒకరు వెల్లడించారు. రష్యా-ఉక్రెయిన్ యుద్ధం మొదలై వెయ్యి రోజులు దాటింది. కానీ ఇంతవరకు ముగింపు ఛాయలు కనిపించడం లేదు. ఇంకా చెప్పాలంటే.. ఉద్రిక్తలు ఎక్కువ అవుతున్నాయి. రష్యాకు సహకరించేందుకు ఉత్తర కొరియా 10 వేల మందికిపైగా సైనికులను పంపిందని అమెరికా, దక్షిణకొరియా వెల్లడించాయి. అందుకు ప్రతిగా కిమ్‌కు పుతిన్ ప్రభుత్వం నుంచి ఎలాంటి సహాయం అందుతుందా..? అని అమెరికా దాని మిత్రదేశాలు ఆసక్తిగా గమనిస్తున్నాయి. ఈ తరుణంలో యాంటీ ఎయిర్ మిస్సైల్స్ అందినట్లు దక్షిణ కొరియా నేషనల్ సెక్యూరిటీ డైరెక్టర్ షిన్ వోన్సిక్ మీడియాకు వెల్లడించారు. అలాగే వివిధ రూపాల్లో ఆర్థిక సహాయం అందుతోందని చెప్పారు. అణ్వాయుధాలు, క్షిపణులకు సంబంధించిన అత్యాధునిక సాంకేతికతను కూడా రష్యా.. కొరియాకు బదలీ చేసే అవకాశాలు ఉన్నాయని సియోల్, వాషింగ్టన్ ఆందోళన వ్యక్తం చేశాయి. ఇదిలా ఉంటే.. ఉత్తర కొరియాకు ఇటీవల రష్యా మరి కొన్ని గిఫ్ట్‌లు ఇచ్చిన సంగతి తెలిసిందే. ఎలుగుబంట్లు, ఒక ఆఫ్రికన్ సింహం, బాతులు సహా వివిధ రకాల పక్షులు, జంతువులను అందించింది. కొరియా ప్రజలకు పుతిన్ ఇచ్చిన గిఫ్ట్ అంటూ ఈ చర్యను రష్యా అభివర్ణించింది. దీనికి సంబంధించి చిత్రాలు మీడియాలో చక్కర్లు కొట్టాయి. రష్యా, ఉత్తర కొరియా బంధం రోజురోజుకూ బలోపేతం అవుతోంది. శత్రుదేశం నుంచి దాడి జరిగితే ఈ రెండు దేశాలు ఒక దానికొకటి సహకరించుకునేలా రక్షణ ఒప్పందాన్ని కుదుర్చుకున్నాయి. జూన్‌లోనే దీనిపై సంతకాలు జరిగాయని ఉత్తర కొరియా మీడియా ఇటీవల వెల్లడించింది. ఈ యేడాది రష్యాలో కిమ్.. ఉత్తరకొరియాలో పుతిన్ పర్యటించిన సంగతి తెలిసిందే. 24 యేళ్లలో తొలిసారిగా ఉత్తర కొరియాలో రష్యా అధ్యక్షుడు పర్యటించారు. ఆ సందర్భంగా పుతిన్ మాట్లాడుతూ.. ఉత్తర కొరియాతో సైనిక-సాంకేతిక సహకారాన్ని అభివృద్ధిచేసుకొనే అంశాన్ని తోసిపుచ్చలేమన్నారు.

## ఎంవిఎ నేతలందరూ కలిస్తే ఒక్కరోజులోనే సీఎం అభ్యర్థి నిర్ణయం: పైలట్



**న్యూఢిల్లీ, నవంబరు 22:** ఎంవిఎ కూటమిలో ఉన్న పార్టీల నేతలందరూ సమిష్టి ఆలోచనలతో ఉంటే ఒక్కరోజులోనే తమ కూటమి సిఎం అభ్యర్థి నిర్ణయం అవుతుందని మహారాష్ట్ర కాంగ్రెస్ ఇన్‌ఛార్జి ఎఐసిసి ప్రధాన కార్యదర్శి సచిన్‌పైలట్ అన్నారు. కూటమి భాగస్వామ్య పార్టీలన్నీ కలిసి సమిష్టిగా కూర్చుని సీఎం అభ్యర్థిని నిర్ణయిస్తారని, ఓట్లలెక్కింపుముగిసిన తర్వాత ఫలితాల ఆధారంగానే తమ కూటమి భవిష్యత్తు కార్యాచరణ ఉంటుందన్నారు. మహారాష్ట్ర ఎన్నికల్లో పార్టీ ఆయన్ను మరాఠ్వాడా ప్రాంతానికి ఇన్‌ఛార్జిగా నియమించింది. మహారాష్ట్ర, జార్ఖండ్‌లలో విస్తృతంగా ఆయన ప్రచారం నిర్వహించారు. హర్యానా ఓటమి తర్వాత పార్టీ పాఠాలునేర్చుకుని మరింతగా ప్రజల్లోకి వెళ్లిందని, మహారాష్ట్ర, జార్ఖండ్‌ల పరంగా చూస్తే అక్కడిపరిస్థితి వేరు అని ఆయన చెపు తున్నారు. ఓటర్లలో మహారాష్ట్రలో మార్పు రావాలని కోరుకుంటున్నారని, డబుల్ ఇంజిన్ ప్రభుత్వం వారి ఆకాంక్షలమేరకు నడవడంలేదని తెలుసుకున్నారన్నారు. అందువల్లనే ఎంవిఎకు మొగ్గుచూపించారన్నారు. మహారాష్ట్రలో ప్రభుత్వ మార్పిడి తథ్యమని పైలట్ స్పష్టం చేసారు. 55 బహిరంగసభలు నిర్వహించామని, వాటిలో రెండు డజన్లకుపైగా మహారాష్ట్రలోనే ఉన్నాయన్నారు. జార్ఖండ్‌లో సిట్టింగ్ సీఎంను జైలుకు పంపించాలనినిర్ణయించారని, చివరకు న్యాయం జరిగిందని సుప్రీంకోర్టు ఊరట కల్పించిందన్నారు. బిజెపికి జార్ఖండ్‌లో ఛాన్స్ లేనేలేదన్నారు. రెండురాష్ట్రాల్లో కూడా ఇండియా కూటమినేతలు అధికారంలోకి వస్తారన్నారు. రెండు రాష్ట్రాల్లోను ఇండియా కూటమి గెలిచిన పక్షంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వాన్ని స్థిరంగా ఉంచాలా, అస్థిరపరచాలా అన్నది మాచేతుల్లో లేదని వారి కూటమిలో ఉన్న వివాదాలే అందుకు దారితీసినా ఆశ్చర్యపోనవసరం లేదన్నారు. అనేక అంశాల్లో ఎన్డీయేమిత్రులు ఏకాభిప్రాయంతో లేరని, పార్లమెంటులో ప్రవేశపెట్టిన కొన్ని బిల్లులు అందుకే విత్‌డ్రా అయ్యాయన్నారు. గడచిన పదేళ్లలోకూడా ఇదేపరిస్థితి ఉందని అందువల్లనే ప్రజలు విసుగుచెంది మార్పును కోరుకుంటున్నారన్నారు.



## నాటి కాంగ్రెస్ విధానాలే నేటి అశాంతికి మూలం

### కాంగ్రెస్‌నేతల విమర్శలపై జెపి నడ్డా ధ్వజం

**న్యూఢిల్లీ, నవంబరు 22:** మణిపూర్‌లో నేటి అలర్లకు ప్రధాన కారణం కాంగ్రెస్ ధోరణులేనని, అక్రమ చొరబాటుదారులనుప్రోత్సహించింది కాంగ్రెస్ పార్టీయేనని బిజెపి జాతీయ అధ్యక్షుడు జెపినడ్డా ఆరోపించారు. మణిపూర్ అశాంతిని కాంగ్రెస్ రాజకీయంగా లబ్ది పొందాలనుకుంటున్నదని, మల్లిఖార్జున్ ఖర్గే రాష్ట్రపతి జోక్యం చేసుకోవాలని కోరడం చూస్తుంటే ఆనాడు ప్రోత్సహించిన విధానాలనుమళ్లీ పునరుద్ధరించాలన్నట్లుగా ఉందని అన్నారు. మణిపూర్‌పరంగా కేంద్రం విఫలం అయిందని ఖర్గే చెప్పడం విడ్డూరంగా ఉందని ఆనాడు కాంగ్రెస్ హయాంలోనే స్థానిక సమస్యలను నిర్లక్ష్యంచేయడం వల్లనే ఇపుడు ఈపరిస్థితి వచ్చిందని అన్నారు. మణిపూర్ సమస్యను సంచలనంచేసేందుకు కాంగ్రెస్ పార్టీపదేపదే విఫల యత్నంచేసిందని చెప్పిన నడ్డా ముందుమణిపూర్‌లో శాంతిస్థాపన లక్ష్యంగానే పనిచేస్తున్నట్లు ఆయన చెప్పారు. విదేశీ మిలిటెంట్లకు భారత్‌లో చొరబాట్లు ప్రోత్సహించిన కాంగ్రెస్ ఇపుడు మణిపూర్‌పై మొసలి కన్నీరు కారుస్తోందన్నారు. ఆనాటి హోంమంత్రి పి.చిదంబరం అప్పటి మిలిటెంట్ ఏజెన్సీలతో సంతకాలు చేసిన సంగతిని మరిచిపోవద్దని నడ్డా ధ్వజమెత్తారు. ఆదేశంలో అరెస్టులు తప్పించుకునేందుకు మిలిటెంట్లు అందరూ భారత్‌లో చొరబడుతున్నారని, ఆనాడు కాంగ్రెస్ వారిని ప్రోత్సహించిందని, ఇపుడు తమ ప్రభుత్వం వాటిని కట్టడిచేస్తున్నట్లు వెల్లడిచేసింది. కాంగ్రెస్ చేసిన తప్పిదాలను ఇపుడు తమ ప్రభుత్వం సరిచేస్తోందని, మొత్తం ప్రభుత్వ యంత్రాంగం మణిపూర్‌లో శాంతిని తీసుకువచ్చేందుకు కృషిచేస్తోందని అన్నారు. ఎన్ఐఎ దర్యాప్తు ముమ్మరం అవుతున్నదని దేశంలోనే అత్యంత సమర్థవంతమైన ఏజెన్సీ ఎన్ఐఎ అని ఆయన కితాబునిచ్చారు. ఇలాంటి కల్లబొల్లి కబుర్లతోప్రజల్లోకి వెళ్లడం మానుకోవాలని ఆయన అన్నారు. యుపిఎ హయాంలో అనాలోచిన విధానాలే నేటి అశాంతికి కారణం అయ్యాయన్నారు. ఈశాన్యప్రాంతం గడచిన పదేళ్లలోనే ఆర్థికవ్యవస్థపరంగాను, భద్రత, హెల్త్‌కేర్, విద్య పరంగా ఎంతో వృద్ధిని సాధించిందని మోడీ ప్రభుత్వ హయాంలోనే ఇది సాధ్యం అయిందన్నారు.

## జల్,విద్యుత్,వైద్యం, వయోవృద్ధులకు నెలసరి వెయ్యి..ఆప్ వచ్చే ఎన్నికలకు హామీలు



**న్యూఢిల్లీ, నవంబరు 22:** ఢిల్లీ అసెంబ్లీఎన్నికలు వచ్చే ఏడాది ఫిబ్రవరిలో జరుగనున్న సందర్భంలో ఆప్ పార్టీ ఇప్పటినుంచే కసరత్తులు ప్రారంభించింది. ఉచితాలపై చర్చా ప్రచారాన్ని ప్రారంభించింది. కేజ్రీవాల్ పార్టీలో అంతర్గత కుమ్ములాటలు పెరుగుతున్నప్పటికీ ఎన్నికలకు మాత్రం సమాయత్తం అవుతోంది. బిజెపి పరంగా ఉచితాలపై చర్చకు సవాల్‌చేసింది. బిజెపి పాలిత రాష్ట్రాల్లో ఇచ్చిన ఉచితాలు ఢిల్లీలో ఆప్ ప్రభుత్వం ఇచ్చిన ఉచితాలపై చర్చకు సవాల్‌చేస్తున్నది. కేజ్రీవాల్ మాట్లాడుతూ తమ పార్టీ జిల్లాస్థాయిలోను, బూత్‌స్థాయిలో కార్యకర్తలకు కూడా ఈ ప్రచారంతో ఓటర్లకు చేరువ అవుతుందని 65వేలకుపైగా బూతస్థాయిలో సమావేశాలునిర్వహించాలని నిర్ణయించినట్లు తెలిపారు. ఈసారి ఎన్నికల్లో ప్రజలకు ఉచిత విద్యుత్, మంచినీరు, విద్య, మొహల్లా క్లినిక్‌ల్లో ఉచిత వైద్యం, మహిళలకు బస్సు ప్రయాణం వయోవృద్ధులకు 1000 రూపాయలు ఆర్థికసాయం వంటివి ఉన్నాయి. గడచిన పదేళ్లలో ఢిల్లీ ఓటర్లకు బిజెపి ఏంచేసిందో గుర్తుచేసుకోవాలని ఇంటింటికీ ప్రచారంచేయాలని కేజ్రీవాల్ ప్రణాళిక వేసారు. అలాగే బిజెపి సుమారుగా 20 రాష్ట్రాల్లో అధికారంలో ఉందని మనం అమలుచేసిన ఉచితాలను ఏ ఒక్క రాష్ట్రంలోకూడా అమలుచేయలేదని కేజ్రీవాల్ వివరించారు. ఎందుకంటే బిజెపికి అమలుచేసే ఉద్దేశ్యమే లేదని అందువల్లనే అమలుచేయడం లేదని ఇపుడు మనం ఈ అంశాన్ని ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలని సూచించారు. కేంద్ర మంత్రులు అమిత్‌షా, హర్‌దీప్‌పూరి కల్లబొల్లి హామీలు ఇస్తున్నారని, గడచిన ఎన్నికల్లో పూర్వాంచల్ ప్రజలకు ఇలాంటి హామీలే ఇచ్చారని అన్నారు. అనధికార కాలనీలకు రిజిస్ట్రేషన్లుచేస్తామని ప్రకటించారని, కనీసం ఒక్కటి కూడా ఐదేళ్లలో పూర్తి చేయలేదని అన్నారు. ముందస్తు వ్యూహంతోనే ఎన్నికలకు వెళుతున్నామని 11 మంది అభ్యర్థులను అందుకే ముందుగా ప్రకటించామని కేజ్రీవాల్ గుర్తుచేసారు. ఇప్పటినుంచే ఆప్‌నుంచి బిజెపికి బిజెపి, కాంగ్రెస్‌లనుంచి ఆప్‌లోకి వలసలు ప్రారంభం కావడం ఆప్ ఎన్నికల రాజకీయాలను ప్రారంభించిందని ఈ వలసలు స్పష్టం చేస్తున్నాయి.

## ట్రంప్ ఎలక్ట్రిక్ గిటార్ల వ్యాపారం!

### ఒక్కొక్కటి 1250 నుంచి 1500 డాలర్లు



**వాషింగ్టన్, నవంబరు 22:** అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో రిపబ్లికన్ అభ్యర్థి డొనాల్డ్ ట్రంప్ విజయం సాధించిన విషయం తెలిసిందే. ఈ క్రమంలోనే ఆయన తన వ్యాపార సామ్రాజ్యాన్ని విస్తరిస్తున్నారు. అందులో భాగంగా ఎలక్ట్రిక్ గిటార్‌ల వ్యాపారాన్ని ప్రారంభించారు. అయితే ఆ గిటార్లలో కొన్నింటిపై ట్రంప్ సంతకం చేసినవి ఉన్నాయి. ట్రూత్ సోషల్ మీడియా వేదికగా ఆయన ఈ వ్యాపారాన్ని ప్రకటించారు. ఈ గిటార్‌కు సంబంధించిన పూర్తి వివరాలను ట్రంప్ గిటార్స్ వెబ్‌సైట్ వెల్లడించింది. మొత్తం 1,300 గిటార్లు విక్రయిస్తుండగా అందులో దాదాపు వెయ్యికి పైగా గిటార్లు సాధారణమైనవి. వాటిని 1,250 డాలర్ల నుంచి 1,500 డాలర్లకు విక్రయిస్తుంది. ట్రంప్ సంతకం చేసిన గిటార్లు సొంతం చేసుకోవాలంటే మాత్రం 10వేల డాలర్లు చెల్లించాల్సి ఉంటుంది. అయితే అవి కేవలం 275 మాత్రమే ఉండటం గమనార్హం. ఈ గిటార్‌లను ఎంతో ప్రత్యేకంగా రూపొందించినట్లు తెలుస్తోంది. ముఖ్యంగా గిటార్‌లలో అమెరికా జెండా, ఈగల్ బొమ్మలు ఆకర్షణీయంగా ఉన్నాయి. మేక్ అమెరికా గ్రేట్ ఎగైన్ అనే స్లోగన్‌ను ముత్యాలతో రాసి పొదిగినట్లు వెబ్‌సైట్ పేర్కొంది. గిటార్‌లోని 45 నంబరు నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన ట్రంప్‌ను సూచిస్తున్నది. ఇదిలా ఉండగా ట్రంప్ ఇటీవల తన చిత్రాన్ని ముద్రించిన యుఎస్‌డి 100 వెండి నాణేలను విక్రయించిన విషయం తెలిసిందే. దీంతోపాటు ఎన్నికల ప్రచారర్యాలీ లో భాగంగా ఆయన గాడ్ బ్లెస్ ది యూఎస్ఎ బైబిల్ అనే పుస్తకాలు, స్నీకర్ కాన్ అనే కొత్త ట్రంప్ బ్రాండెడ్ స్నీకర్లు, ట్రంప్ వాచ్ కలెక్షన్ అంటూ వజ్రాలు పొదిగిన గడియారాలను విక్రయించారు. అధ్యక్షుడిగా గెలిచిన అనంతరం మరో వ్యాపారాన్ని ప్రకటించడం గమనార్హం.

## జాతీయ అత్యవసరపరిస్థితి విధించాలి

### ఒకరిపై ఒకరు విమర్శలకు ఇది సమయం కాదు: ఢిల్లీ కాలుష్యంపై రాహుల్‌గాంధీ



**న్యూఢిల్లీ, నవంబరు 22:** దేశ రాజధాని ఢిల్లీ వాయుకాలుష్యం తీవ్రస్థాయికి చేరడంపై కాంగ్రెస్ ఎంపి లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్‌గాంధీ ఆందోళన వ్యక్తంచేసారు. వాయుకాలుష్యం పెరగడంపై అటు బిజెపి నేతృత్వంలోని కేంద్రం, ఢిల్లీలో ఆప్‌ప్రభుత్వం ఒకరిపై ఒకరు విమర్శలు చేసుకుంటున్నవేళ ఈ సంక్షోభం పరిష్కరించేందుకు అందరూ ఐక్యంగా స్పందించాలని రాహుల్‌గాంధీ పిలుపునిచ్చారు. ఢిల్లీలో కాలుష్య పరిస్థితులను జాతీయ అత్యవసరపరిస్థితిగా ఆయన పేర్కొన్నారు. ఇండియాగేట్‌వద్ద పర్యావరణవేత్త ఝూతో కలిసి మాట్లాడారు. ఉత్తర భారతంలో నమోదవుతున్న గాలి కాలుష్యంపై రాజకీయ విమర్శలు నిందలు వేసుకోడానికి ఇది సమయం కాదన్నారు. కాలుష్యనివారణకు తక్షణ సామూహిక చర్యలు అవసరమని పేర్కొన్నారు. కాలుష్యం కారణంగా తన కళ్లుకూడా మండుతున్నాయంటూ వ్యక్తిగత అనుభవం వివరించారు. వాయుకాలుష్యానికి సామాన్య ప్రజలే ఎక్కువ ప్రభావితులవుతున్నారని తెలిపారు. అత్యంత బలహీనవర్గాలు, పేదలపైనే వాయుకాలుష్యం వినా శకరమైన ప్రభావంచూపుతోందని, ఈ విషపూరితమైన గాలిని తప్పించుకోలేక అనేక కుటుంబాలు ఇబ్బందిపడుతున్నాయన్నారు. చిన్నారులు అనారోగ్యం పాలవుతున్నారని, ఉత్తరభారత్‌లో ఉన్నప రిస్థితులతో పర్యాటకం పడిపోయిందని, ప్రపంచంలో భారత్ ఖ్యాతి క్షీణిస్తోందని ఆయన ఆందోళన వ్యక్తంచేసారు. కాలుష్యమేఘాలు వందల కిలోమీటర్లు విస్తరించాయని, యుద్ధప్రాతిపదికన చర్యలు తీసుకోవాలన్నారు. ప్రభుత్వాలు, కంపెనీలు,నిపుణులు, పౌరులనుంచి జాతీయయస్థాయిలో సమిష్టి స్పందన అవసరమని రాజకీయ నిందలు కాదని, విషపూరితంగా మారుతున్న వాతావరణాన్ని పరిశుభ్రంచేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. పార్లమెంటు సమావేశాల్లో కూలంకషంగా చర్చించి పరిష్కార మార్గాలను గుర్తించాలనిసహచర ఎంపిలకుసూచించారు. వాయుకాలుష్యరూపంలోముంచుకొస్తున్న ముప్పును అరికట్టడానికి కలిసి కట్టుగాచర్చించి నిర్ణయాలు తీసుకోవడం మనందరి బాధ్యత అని తెలిపారు.

## ఎరువుల ఫ్యాక్టరీలో గ్యాస్ లీక్

### ఇద్దరు మహిళలు సహా ముగ్గురు మృతి

### తొమ్మిదిమందికి తీవ్ర అస్వస్థత

**సాంగ్లి, (మహారాష్ట్ర), నవంబరు 22:** మహారాష్ట్రలోని సాంగ్లిజిల్లాలో ఉన్న ఒక ఎరువుల కర్మాగారంలో గ్యాస్ లీక్ కావడంవల్ల ముగ్గురుచనిపోగా మరో తొమ్మిది మందికి తీవ్ర అస్వస్థతతో ఆసుపత్రిలోచేరారు. మృతుల్లో ఇద్దరు మహిళలు కూడా ఉన్నారు. గురువారం సాయంత్రం 6.30 గంటలకు ఈప్రమాదం జరిగింది. మైన్మార్ కెమికల్ కంపెనీలో ఉవ్వెత్తున గ్యాస్ లీక్‌కావడంతో ప్రమాదం జరిగిందని పోలీసులు నిర్ధారించారు. గ్యాస్ లీక్ అయిన తర్వాత ప్లాంట్‌లో పెద్ద ఎత్తున మొటలు లేచాయి. రసాయన



వాయువులను కూడా బయటికి పంపించడంతో అందరూ అస్వస్థత లోనయినట్లు తెలింది. 12 మంది వరకూ ఈ యూనిట్‌లోపనిచేస్తున్న ఉద్యోగులపై గ్యాస్ లీక్‌ప్రభావం పడింది. ఇద్దరు మహిళలు, మరో సెక్యూరిటీగార్డు అక్కడే చనిపోయారు. మరో తొమ్మిది మందిని ఆసుపపత్రికి తరలించినట్లు సీనియర్ ఇన్‌స్పెక్టర్ సంగ్రామ్ షేవాలే అన్నారు. లీక్ అయిన గ్యాస్ అమ్మోనియాగా భావిస్తున్నట్లు సంగ్లీ ఎస్ఎస్‌పి సందీప్‌ఘుగే చెప్పారు. ఏడుగురిని సహ్యాద్రి ఆసుపత్రిలో చేర్పించామని వారిలోఐదుగురు ప్రస్తుతం ఐసియులో చికిత్సపొందుతున్నట్లు అధికారులు వెల్లడించారు. మరణించిన ఇద్దరువమిళలు సుచితా ఉథాలే(50)సంగ్లిలోని యేతగాంవ్ ప్రాంతానికిచెందినవారు కాగా 26 ఏళ్ల మసూర్ గ్రామానికి చెందిన నీలమ్ రేత్రేకర్ కూడాచనిపోయిందని అధికారులు గుర్తించారు.



## మణిపూర్‌కు మరో పదివేల కేంద్ర బలగాలు

**ఇంఫాల్, నవంబరు 22:** మణిపూర్‌లో రగులుతున్న జాతుల మధ్యవైరం కట్టడికోసం కేంద్రం మరో పదివేలమంది సైనికులను పంపిస్తున్నట్లు ప్రకటించింది. మొత్తం కేంద్ర దళాలు 288 కంపెనీలవరకూ ఉన్నట్లు తేలింది. ప్రస్తుతం ఉన్న దళాలకు తోడు 90 కంపెనీల సిబ్బందిని పంపించామని, మొత్తం 10,800 మందివరకూ కేంద్ర బలగాలున్నాయని, మణిపూర్‌లో మొత్తం 288 కంపెనీలు మొహరించినట్లు మణిపూర్ భద్రతా సలహాదారు కుల్దీప్ సింగ్ విలేకరులకు తెలిపారు. పౌరుల ఆస్తులు, వారి ప్రాణ రక్షణ కోసమే మేం బలగాలను పంపిస్తున్నట్లు తెలిపారు. వీరందరినీ సమస్య తీవ్రంగా ఉన్న ప్రాంతాలకు తరలిస్తున్నట్లుచెప్పారు. మణిపూర్‌లో జాతులవైరం తీవ్రంగా ఉన్న ప్రాంతాలు మొత్తం కవర్‌చేస్తామని, పరిస్థితిని తక్షణమే అదుపులోకి తీసుకురావాలన్న లక్ష్యంతో ఉన్నట్లు భద్రతా సలహాదారు చెప్పారు.

## ఇండో-అమెరికా సంబంధాలు పటిష్టం

### అదానీ కేసు వల్ల తలెత్తిన సంక్షోభాన్ని అధిగమిస్తాం: వైట్‌హౌస్



**వాషింగ్టన్, నవంబరు 22:** ప్రముఖ పారిశ్రామికవేత్త, బిలియనీర్ గౌతమ్ అదానీపై అమెరికాలో కేసు నమోదవడం సంచలనంగా మారింది. సౌర విద్యుదుత్పత్తి సరఫరా ఒప్పందాలు చేసుకునేందుకు భారత్‌లో రూ. 2,029 కోట్ల లంచాలు ఇచ్చారని, ఆ సొమ్ము కోసం తప్పుడు సమాచారం ఇచ్చి అమెరికాలో నిధులు సేకరించారని అదానీ సహా 8 మందిపై కేసు నమోదైంది. దీనిపై తాజాగా అమెరికా అధ్యక్ష భవనం స్పందించింది. ఈ సంక్షోభాన్ని ఇరు దేశాలు అధిగమించగలవని విశ్వాసం వ్యక్తం చేసింది. శ్వేతసౌధం మీడియా కార్యదర్శి కరీన్ జీన్ పియర్ తన రోజువారీ మీడియా సమావేశంలో అదానీ గ్రూప్ వ్యవహారం గురించి స్పందించారు. 'అదానీపై కేసు నమోదైన విషయం మా దృష్టికి వచ్చింది. ఈ ఆరోపణలపై సెక్యూరిటీస్ అండ్ ఎక్స్ఛేంజ్ కమిషన్, న్యాయ శాఖనే సరైన సమాచారం ఇవ్వగలదు. భారత్-అమెరికా మధ్య సంబంధాలు ఎప్పటిలాగే బలంగా ఉన్నాయి. అనేక అంశాలపై పరస్పర సహకారం అందించుకుంటున్నాం. మిగతా సమస్యల మాదిరిగానే ప్రస్తుత సంక్షోభారాన్ని కూడా ఇరు దేశాలు అధిగమించగలవు. ఇరు దేశాల మధ్య బంధం బలమైన పునాదిపై నిలబడింది' అని కరీన్ విశ్వాసం వ్యక్తం చేశారు. లంచాల సొమ్ము కోసం తప్పుడు సమాచారమిచ్చి అమెరికాలో నిధులు సేకరించారని.. అదానీ గ్రూప్ ఛైర్మన్ అదానీతోపాటు సాగర్ అదానీ, వినీత్ ఎస్.జైన్, అజూర్ పవర్ సిఇఒ రంజిత్ గుప్తా ఈ లంచాల పథకానికి సూత్రధారులని పేర్కొంది. ఫారిన్ కరప్ట్ ప్రాక్టీసెస్ చట్టం (ఎఫ్‌సిపిఎ) కింద వీరికి సహకరించిన మరో ఐదుగురిపైనా కేసులు నమోదు చేసింది. ఈ కేసులో గౌతమ్ అదానీతోపాటు సాగర్ అదానీపైనా బుధవారం అమెరికాలో అరెస్టు వారంట్లు జారీ అయినట్లు కొన్ని వార్తా సంస్థలు వెల్లడించాయి. 20 యేళ్లలో 2 బిలియన్ డాలర్ల పొందేలా అధిక ధరకు సౌర విద్యుత్‌ను కొనుగోలు చేసేలా వీరంతా ఆంధ్రప్రదేశ్, ఒడిశా రాష్ట్ర ప్రభుత్వాలకు చెందిన 'ఉన్నతస్థాయి' వర్గాలకు లంచాలు ఇచ్చినట్లు నివేదికలో ఆరోపణలు ఉన్నాయి.

23-11pg6exHMNWJQEP.qxd:23-11pg6exHMNWJQEP.qxd 01/01/01 9:08 AM Page 1



# 2036 ఇండియాలో ఒలింపిక్ పోటీలు

## కేంద్ర క్రీడల శాఖ సహాయ మంత్రి రక్షా నిఖిల్ ఖడ్సే




శ్రీకాళహస్తీశ్వరాలయంలో మీడియాతో మాట్లాడుతున్న కేంద్ర మంత్రి రక్షా నిఖిల్ ఖడ్సే

**శ్రీకాళహస్తి,నవంబర్ 22 ప్రభాతవార్త** భారత దేశంలో 2036లో ప్రపంచం గర్వించదగేటట్లు ఒలింపిక్ క్రీడలను నిర్వహిస్తామని కేంద్ర క్రీడల సహాయ మంత్రి రక్షా నిఖిల్ ఖడ్సే వివరించారు. మంత్రి శుక్రవారం పంచభూత లింగాల్లో వాయులింగేశ్వరుడు స్వయంభువుగా వెలసిన శ్రీకాళహస్తీశ్వరాలయంలో స్వామి అమ్మవార్లను దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మీడియాతో మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం క్రీడల అభివృద్ధికి అత్యంత ప్రాధాన్యత ఇస్తుందన్నారు. ప్రధాని మంత్రి నరేంద్రమోదీజీ ప్రపంచ దేశాలు క్రీడల అభివృద్ధి పరుగులు తీస్తుందని గుర్తించి భారత దేశంకు గుర్తింపు తీసుకురావటానికి యువ క్రీడాకారులను ప్రోత్సహిస్తుందన్నారు.నేడు ప్రపంచ దేశాల్లో భారత దేశ క్రీడాకారులు రాణిస్తున్నారన్నారు. వారికి అన్ని రకాల ప్రోత్సహాకాలను అందిస్తుందని వివరించారు. రక్షా నిఖిల్ ఖడ్సే రక్షా నిఖిల్ ఖడ్సే

**ప్రతి చోట కేంద్రం నిధులతో క్రీడా మైదాన్‌లు:** భారత దేశంలోని యువ క్రీడాకారులకు వారి వారి అభిరుచి శ్రద్దను బట్టి ప్రోత్సహించుటకు కేంద్ర ప్రభుత్వం నిధులు మంజూరు చేస్తుందన్నారు. ఏ రాష్ట్రం నుంచి అయినా ప్రతిపాదనలు వస్తే నిధులు అందిస్తున్నామని మంత్రి ఓ ప్రశ్నకు సమాధానం చెప్పారు.ఆంధ్ర రాష్ట్రానికి క్రీడలకు సంబంధించి నిధులు మంజూరు చేయటంలో ప్రాధాన్యత కల్పిస్తున్నామని మంత్రి వివరించారు. ప్రతి మండల కేంద్రంలో క్రీడా మైదానం పథకంలో మినీ ఆడిటోరియంలో నిర్మించుకొని యువ క్రీడాకారులకు చేయూత నివ్వవచ్చునని వివరించారు.క్రీడలను, క్రీడాకారులను ప్రోత్సహించటంలో రాష్ట్రం ముందంజలో ఉందన్నారు.అంతేకాక క్రీడాకారులను ప్రోత్సహించటంలో రాష్ట్రం చొరవ అభినందనీయం అన్నారు.మనదేశానికి సంబంధించిన క్రికెట్ టీం భారత దేశ కీర్తి ప్రతిష్టలను ప్రపంచ దేశాల్లో చాటుతుండటం మనకు గర్వకారణం అన్నారు.అలాగే అన్ని క్రీడలను ప్రోత్సహించుటకు కేంద్ర ప్రభుత్వం సిద్దంగా ఉ ందని రాష్ట్రాలు ఉపయోగించుకోవాలని మంత్రి ఖడ్సే పిలుపు నిచ్చారు. క్రీడాకారులను ప్రోత్సహించుటకు వారికి చదువుతో పాటు క్రీడల్లో ఆసక్తి ఉంటే ప్రోత్సహిస్తున్నామని ఉద్యోగవకాశాల్లో ప్రాధాన్యత కల్పిస్తున్నట్లు మంత్రి వివరించారు.

**ఒలింపిక్స్ నిర్వహణ ఓ చరిత్ర:** భారత దేశంలో 2036 ఒలింపిక్ క్రీడలను నిర్వహించటం ఓ చరిత్ర అని మంత్రి అభిప్రాయపడ్డారు. ఇది కేవలం ప్రధాని నరేంద్రమోదీజీ కృషి అన్నారు. అందుకు సంబంధించిన ఏర్పాట్లును ఇప్పటికే చేపట్టామన్నారు. ప్రపంచ దేశాల్లో ఇప్పటి వరకు జరిగిన ఒలింపిక్స్‌కు పోటీగా ప్రపంచ దేశాలు మెచ్చుకునే రీతిలో నిర్వహించుటకు ప్రణాళికలు రూపొందించుకొని అమలు చేస్తున్నామని రక్షా నిఖిల్ ఖడ్సే వివరించారు. ఆమెతో పాటు ఆంధ్ర ప్రదేశ్ శాప్ ఛైర్మెన్ రవి నాయుడు ఉన్నారు.

**మంత్రికి ఘనస్వాగతం:** శ్రీకాళహస్తీశ్వరాలయంలో స్వామి అమ్మవార్ల దర్శనానికి వచ్చిన కేంద్ర మంత్రి రక్షా నిఖిల్ ఖడ్సేకు తెలుగుదేశం నాయకులు,ఇఓ టి.బాపిరెడ్డిల సారథ్యంలో ఘనస్వాగతం పలికారు. దక్షిణ గోపురం వద్ద వేదపండితులతో స్వాగతం పలికారు. స్వామి అమ్మవార్ల దర్శనం అనంతరం ఆమెకు గురుదక్షిణామూర్తి ఆలయం వద్ద వేదపండితులతో ప్రత్యేకాశీర్వచనాలు అందించారు. ఏర్పాట్లును పిఆర్ఓ రవి,ప్రోటోకాల్ ఎఇఓ విద్యాసాగర్‌రెడ్డి, ఎఇఓ లోకేష్‌రెడ్డిలు టెంపుల్ ఇనెస్పెక్టర్ హరియాదవ్ పర్యవేక్షించారు.

# సత్యసాయి విశ్వవిద్యాలయ పరిశోధనలు అమోఘం

## - యూఎస్ నేషనల్ సైన్స్ ఫౌండేషన్ డైరెక్టర్ ప్రొఫెసర్ సేతు రామన్ పంచనాథన్

**పుట్టపర్తి టౌన్ నవంబర్ 22 ప్రభాతవార్త** శ్రీ సత్యసాయి విశ్వవిద్యాలయంలో విద్యార్థులకు పరిశోధనలతో పాటు సేవలు నేర్పించడంలో అధ్యాపకులు ప్రదర్శిస్తున్న తీరు అమోఘమని యూఎస్ నేషనల్ సైన్స్ ఫౌండేషన్ డైరెక్టర్ ప్రొఫెసర్ డాక్టర్ సేతురామన్ పంచనాథన్ పేర్కొన్నారు. శ్రీ సత్యసాయి బాబా 99వ జయంతి వేడుకలలో భాగంగా శుక్రవారం ప్రశాంతి నిలయంలోని పూర్ణచంద్ర ఆడిటోరియంలో శ్రీ సత్యసాయి ఇన్స్టిట్యూట్ ఆఫ్ హైయర్ లర్నింగ్ 43వ స్నాతకోత్సవానికి ముఖ్యఅతిథిగా ఆయన పాల్గొన్నారు. దీనికి మునుపు హైయర్ లర్నింగ్ విద్యార్థులు ట్రస్ట్ సభ్యులను, అధ్యాపక బృందాన్ని ప్రత్యేక కవాతు ద్వారా వేదిక వద్దకు తీసుకొని వచ్చారు. ఈ సందర్భంగా ప్రొఫెసర్ సేతు రామన్ పంచనాథన్ మాట్లాడుతూ సత్యసాయి విశ్వవిద్యాలయంలో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులు చేస్తున్న పరిశోధనలు ప్రపంచస్థాయి గుర్తింపుని తెచ్చిపెడుతున్నాయన్నారు. అదే స్థాయిలో విద్యార్థులు చేస్తున్న సేవలు అమోఘం అన్నారు. సత్య సాయి బాబా మానవతా విలువలతో కూడిన విద్యను విద్యాసంస్థలను స్థాపించి వాటి ద్వారా ఉత్తమ విలువలను కలిగిన విద్యార్థులను ప్రపంచానికి అందజేస్తున్నారన్నారు. సత్య సాయి బాబా ఆశయాలను సేవలను కొనసాగిస్తూ విద్య, వైద్య, ఆధ్యాత్మిక విభాగాల ద్వారా ట్రస్ట్ చేపడుతున్న సేవలు అభినందనీయమన్నారు. సత్యసాయిబాబా ఆశయ సాధన కోసం విద్యార్థులు సైతం చేస్తున్న కృషి తదుపరి తరాలకు ఆదర్శనీయమన్నారు. సత్యసాయి విశ్వవిద్యాలయంలో 463 మంది విద్యార్థులు డిగ్రీలలో ప్రవేశం పొందగా వారిలో 22 మంది బంగారు పతకాలు 14 మంది పిహెచ్‌డిలను శ్రీ సత్య సాయి విశ్వవిద్యాలయ చాన్సులర్ చక్రవర్తి తో పాటు వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ రాఘవేంద్రప్రసాద్ అందజేశారు. అనంతరం గతంలో భగవాన్ సత్యసాయి బాబా విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడిన మాటలను వీక్షణ పరికరాల ద్వారా వినిపించారు. వైస్ ఛాన్సలర్ రాఘవేంద్రప్రసాద్ విశ్వవిద్యాలయం యొక్క పురోగతిని ప్రదర్శిస్తూ వార్షిక నివేదికను సమర్పించారు. ఈ కార్యక్రమంలో శ్రీ సత్య సాయి సెంట్రల్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ ఆర్.జె.రత్నాకర్, ట్రస్ట్ సభ్యులు ఎస్.ఎస్.నాగానంద్, టీ.కే.కే.భగవత్, డాక్టర్ మోహన్, మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి, యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్, రిజిస్టర్, డీన్, అధ్యాపక బృందం, కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.


విద్యార్థినికి పట్టాలను అందజేస్తున్న ఛాన్సలర్ చక్రవర్తి

# సంస్కృత వర్సిటీలో... డ్రగ్స్‌ప్యాకెట్లు లభ్యం!

## - ఒడిశాకు చెందిన విద్యార్థి ప్రధాన సూత్రధారిగా గుర్తింపు

**తిరుపతి విద్య నవంబర్ 22 ప్రభాతవార్త:** తిరుపతి జాతీయ సంస్కృత వర్సిటీలో డ్రగ్స్ కలకలం రేపాయి.వర్సిటీలో యూజీ చదువుతూ హాస్టల్ లో ఉంటున్న ఒడిస్సాకు చెందిన శతపథి అనే విద్యార్థి ప్రధాన సూత్రధారిగా గుర్తించారు. ఇటీవల తన స్వగ్రామం ఒరిస్సా నుంచి గంజాయి ప్యాకెట్లు తీసుకవచ్చి అదే వర్సిటీలో చదువుతున్న విజయవాడకు చెందిన ఆంజనేయులు అనే విద్యార్థి ద్వారా సుమారు 16 ప్యాకెట్ల గంజాయి తోటి విద్యార్థులకు విక్రయించినట్లు సుమాచారం. ఈవిషయంపై వర్సిటీ వీసీ జీఎస్ఆర్ కృష్ణమూర్తి, రిజిస్ట్రార్ రమశ్రీ శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ సంస్కృత వర్సిటీల్లో గతంలో ఎన్నడూ డ్రగ్స్, గంజాయి ప్రస్తావన వినబడిన దాశాలాలు లేవన్నారు. ప్రస్తుతం యూజీ పరీక్షలు జరుగుతన్న నేపథ్యంలో హాస్టల్ విద్యార్థులు కొందరు పరీక్షలకు గైర్హాజరవడం జరిగిందన్నారు. పరీక్షలకు హాజరుకాని విద్యార్థులను గుర్తించే క్రమంలో హిస్టల్స్ లో ఛీఫ్ వార్డన్ తనిఖీ చేపట్టారని చెప్పారు.

# వరుస దొంగతనాల కేసులను ఛేదించిన పోలీసులు

## - 110 గ్రాముల బంగారం, 90 గ్రాముల వెండి, ఒక ద్విచక్ర వాహనం స్వాధీనం - డీఎస్పీ సీహెచ్‌వి సుబ్రహ్మణ్యం

**కందుకూరు (నెల్లూరు), నవంబర్ 22, ప్రభాతవార్త** కందుకూరు నియోజకవర్గ పరిధిలోని వలేటివారిపాలెం మండలంలో ఇటీవల జరిగిన వరుస దొంగతనాల కేసును కందుకూరు పోలీసులు ఛేధించారు. ఈ సందర్భంగా శుక్రవారం స్థానిక డీఎస్పీ కార్యాలయంలో డీఎస్పీ సీహెచ్‌వి సుబ్రహ్మణ్యం విలేకర్ల సమావేశంలో పూర్తి వివరాలు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వలేటివారిపాలెం మండలం అయ్యవారిపల్లి గ్రామంలో ఈనెల 7న మద్దులూరి ప్రభాకర్ ఇంటికి తాళం వేసిన సందర్భంలో తలుపు పగలగొట్టి బీరువాలో ఉన్న సుమారు 83 గ్రాముల బంగారం దొంగతనం చేసి వాహనంపై గుంటూరుకు చెందిన పాత నేరస్తులు చిల్లర సురేష్, కావలి బాలకృష్ణారెడ్డి నగర్‌కు చెందిన సయ్యద్ ఫయాజ్ వెళ్లారని అన్నారు. వీరు పాత నేరస్తులని పేర్కొన్నారు. అదే విధంగా జులై నెలలో వలేటివారిపాలెం మండల పరిధిలోని బడేవారిపాలెం గ్రామంలో పొడపాటి రమణమ్మ ఇంటికి తాళం వేసి ఉండగా తలుపులు పగలగొట్టి దొంగతనానికి పాల్పడినట్లు తెలిపారు. ఈ దొంగతనాలను ఛాలెంజ్‌గా తీసుకున్న జిల్లా ఎస్పీ కృష్ణకాంత్ ఆదేశానుసారం గుడ్లూరు సర్కిల్ ఇన్‌స్పెక్టర్ జి.మంగారావు వేలేటివారిపాలెం మండల ఎస్సై మదిరి నాయుడు ఆధ్వర్యంలో పోలీసు సిబ్బంది శుక్రవారం ఇరువురు నిందితులు పామూరు రోడ్డు కూడలి వద్ద సంచరిస్తూ ఉండగా పోలీసులు అదుపులోకి తీసుకుని విచారణ చేశారని తెలిపారు. భాగంగా దొంగలించబడిన 110 గ్రాముల బంగారు 900 గ్రాముల వెండి, ఒక ద్విచక్ర వాహనం స్వాధీన పరుచుకున్నట్లు న్యాయస్థానం ముందు హాజరు పరిచినట్లు డీఎస్పీ తెలిపారు.

# రాష్ట్ర పబ్లిక్ అకౌంట్స్ కమిటీ(పీఏసీ) కొత్త ఛైర్మన్ గా జనసేన ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు

**విజయవాడ,నవంబరు 22,ప్రభాతవార్తప్రతినిధి:**ఏపీ పబ్లిక్ అకౌంట్స్ కమిటీ(పీఏసీ) కొత్త ఛైర్మన్ గా జనసేన ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు ఎన్నికయ్యారు. పీఏసీ సభ్యులుగా శ్రీరామ్ రాజ్ గోపాల్, బీవీ జయనాగేశ్వరరెడ్డి, ఆరిమిల్లి రాధాకృష్ణ, అశోక్ రెడ్డి, బూర్ల రామాంజనేయులు, నక్కా ఆనంద్ బాబు, కోళ్ల లలితకుమారి, విష్ణుకుమార్ రాజు ఎన్నికయ్యారు. ఏపీ అసెంబ్లీ లాబీలో పీఏసీ సభ్యత్వానికి శుక్రవారం ఓటింగ్ జరగిందిజ బ్యాలెట్ పద్దతిలో సభ జరిగే సమయంలోనే పోలింగ్ ప్రక్రియ జరుగింది. ముఖ్యమంత్రి చంద్రబాబు నారా, ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌తో సహా మంత్రులు,ఎంఎల్ఏలు ఓటు హక్కును వినియోగించుకున్నారు. సాధారణ పద్దుల కమిటీ ఎన్నిక ఏకగ్రీవంగా జరుగుతుంది. అయితే ఈ పర్యాయం తొలిసారిగా పీఏసీ సభ్యులకు ఎన్నిక జరుగుతోంది. మొత్తం 12 మంది సభ్యుల పదవులకు ఎన్నిక జరిగింది.బలం లేకపోయినా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ బరిలోకి దిగింది. ఆ పార్టీ తరఫున పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి నామినేషన్ వేశారు. దీంతో ఎన్నిక అనివార్యంగా మారింది. తెలుగుదేశం తరఫున శ్రీరాం రాజగోపాల్, బీవీ జయ నాగేశ్వరరెడ్డి, అరిమిల్లి రాధా కృష్ణ, అశోక్ రెడ్డి, బూర్ల రామాంజనేయులు, నక్కా ఆనంద్ బాబు, కోళ్ల లలితకుమారి నామినేషన్‌లు వేశారు. అలాగే జనసేన పార్టీ తరఫున పీఏసీ సభ్యత్వానికి పులపర్తి ఆంజనేయులు నామినేషన్ వేశారు. కాగా పీఏసీ ఛైర్మన్ పదవి జనసేన నుంచి భీమవరం ఎమ్మెల్యే పులపర్తి ఆంజనేయులుకు దక్కే అవకాశం ఉంది. ఇప్పటికే కూటమి నేతలు ఆంజనేయులును అంతర్గతంగా ఖరారు చేశారు. ఆయన 3 సార్లు ఎమ్మెల్యేగా గెలిచారు. మరోవైపు బీజేపీ తరఫున పీఏసీ సభ్యత్వానికి విష్ణు కుమార్ రాజు నామినేషన్ వేశారు. అసెంబ్లీ ఆర్థిక కమిటీల్లో (పీఏసీ) సభ్యుల ఎన్నికకు పోలింగ్ ప్రక్రియ ప్రారంభమైంది. ఒక్కొక్కరుగా ఎమ్మెల్యేలు తమ ఓటు హక్కు వినియోగించుకున్నారు. ఏ ఎమ్మెల్యే ఎవరికి ఏ సంఖ్య క్రమంలో ఓటు వేయాలో ఎన్డీఏ కూటమి విప్‌లకు బాధ్యత అప్పగించింది. ప్రజాపద్దులు(పీఏసీ) అంచనాలు(ఎస్టిమేట్స్), ప్రభుత్వ రంగ సంస్థల(పీయూసీ) కమిటీలకు పోలింగ్ జరుగుతోంది. అసెంబ్లీ కమిటీ హాలు లో శుక్రవారం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు పోలింగ్ జరుగింది. ఎమ్మెల్యేలు ప్రాధాన్య ఓట్ల విధానంలో బ్యాలెట్ పత్రాలపై వారి ఓట్లు నమోదు చేయనున్నారు. అసెంబ్లీ ఆర్థిక కమిటీల్లో ఏదైనా పార్టీ నుంచి ఒక సభ్యుడు ఎన్నికవ్వాలంటే ఆ పార్టీకి శాసనసభలో ఉండాల్సిన కనీస సంఖ్యాబలం 18. సంఖ్యాబలంతో మూడు కమిటీలకు వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యేలు నామినేషన్లు దాఖలు చేశారు.


ప్రభుత్వ విప్ కాలువ శ్రీనివాస్ దంపతులకు దుర్గమ్మ జ్ఞాపక అందిస్తున్న దృశ్యం

# దుర్గమ్మ సేవలో ప్రభుత్వ విప్

**ఇంద్రకీలాద్రి, నవంబర్ 22, ప్రభాత'వార్త' :** దుర్గమ్మను శుక్రవారం ప్రభుత్వ విప్ కాలువ శ్రీనివాసులు సతీసమేతంగా దర్శించుకున్నారు. వారికి దుర్గమ్మవారి చిత్రపటం, ప్రసాదం, శేషవస్త్రం అందించారు. వేదపండితులు వేదాశీర్వచనం పలికారు.

**- వేదోక్తంగా కార్తీకమాస పూజలు:** దుర్గమ్మవారి ఆలయంలో వేదోక్తంగా శుక్రవారం కార్తీకమాస పూజలు నిర్వహించారు. ప్రదోషకాలంలో ఆకాశదీపాన్ని వెలిగించారు. మధ్యాహ్నం 3.30గంటల నుండి సాయంత్రం 7 వరకు సహస్ర లింగార్చన, ఉదయం 8 గంటలనుండి 11 వరకు కారక పారాయణ, శివపంచాక్షరి, లక్ష్మిగణపతి జపములు, ప్రదోషకాలంలో మహానివేదనలు నిర్వహించారు. ఉదయం నుండి సాయంత్రం వరకు అభిషేకాది క్రతువులతో పూజాదికాలు అందుకున్న అనంతరం శ్రీస్వామి అమ్మవార్లు సాయం సంధ్యాకాలంలో నిర్వహించిన ఊంజల్‌సేవలో సహస్ర దీపాల శోభతో భక్తులను అనుగ్రహించారు. ఈ సందర్భంగా ఇఓ కెఎస్ రామారావు మాట్లాడుతూ బిల్వార్చన సేవను ఈనెల 25, 26, 29 తేదీల్లో బిల్వార్చన నిర్వహిస్తామన్నారు. సహస్ర లింగార్చన రు.500 టికెట్టు, రుద్రహోమం రు.1వెయ్యి, ఊంజల్‌సేవ రు.500 టికెట్టు ఒకరోజుకు భక్తులు చెల్లించి పాల్గొనవచ్చన్నారు. అలాగే నెలరోజులకు గాను సహస్రలింగార్చనకు రు,5,116లు, ప్రత్యేక బిల్వార్చనకు రు.2వేలు, ఊంజల్‌సేవ దీపారాధనకు రు.50 (ఒక టికెట్టు)కు భక్తులు చెల్లించి పాల్గొనవచ్చు అని ఇఓ కెఎస్ రామారావు ప్రకటించారు.

**- 29న శ్రీ మల్లేశ్వరునికి అన్నాభిషేకం:** దుర్గమ్మ ఆలయంలో వేంచేసియున్న శ్రీ మల్లేశ్వర స్వామివార్లకు ఈనెల 29వ తేదీ మాస శివరాత్రి సందర్భంగా సాయంత్రం 4 గంటలకు 25కెజిల అన్నంతో అన్నాభిషేకం నిర్వహిస్తామని ఇఓ కెఎస్ రామారావు తెలిపారు. అదేరోజు సాయంత్రం ప్రదోష హారతుల అనంతరం భక్తులకు శ్రీ మల్లేశ్వర స్వామివార్ల ప్రాంగణంలో 500 మంది భక్తులకు అన్నదానం నిర్వహిస్తామన్నారు. డిసెంబర్ 1వ తేదీ ఉదయం 10 గంటలకు కార్తీకమాస ఉత్సవాలకు పూర్ణాహుతితో స్వస్తి పలుకుతామన్నారు.

**- దుర్గమ్మవారికి సంగీత నీరాజనం:** దుర్గమ్మ వారికి శుక్రవారం తిరుపతికి శ్రీ మన సంస్కృతి కళాసంస్థ కు ఆచార్యులు కె. రెడ్డప్ప నేతృత్వంలో శిష్యబృందం నాగమణి, రుక్మిణి, రాజశేఖర్, మోగితేశ్వరి, కుష్మిత, గీత, ప్రమీల, ఉమాదేవి, జశ్విన్, ప్రభావతి, లు భజారే భజరే, తెల్లారి నాదే దుర్గమ్మ, అందరికీ అభయమిచ్చు బంగారు మాయమ్మ, చక్కని తల్లికి చాంగుభళా, బ్రహ్మమురారి అర్చిత లింగం, అందాల అమ్మకు, అదిగో అల్లదిగో , పిడికిట తలంబ్రాల పెండ్లికూతురు వంటీ కిర్తనలతో నీరజనమర్పించి భక్తుల మన్ననలందుకున్నారు.

# మళ్లీ మొదటికొచ్చిన రాజీవ్‌నగర్ అక్రమ పట్టాల బాగోతం


## శ్రీకాళహస్తి తహసీల్దార్ లక్ష్మీనారాయణ

**శ్రీకాళహస్తి,నవంబర్ 22 ప్రభాతవార్త** శ్రీకాళహస్తి రాజీవ్‌నగర్ లో అక్రమ ఆక్రమణల విచారణ మళ్ళీ మొదటి కొచ్చింది.శ్రీకాళహస్తి తహశీల్దార్ లక్ష్మీనారాయణ గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. ఇక్కడ బినామి పట్టాలకు సంబంధించి 2009లో బొజ్జల గోపాలకృష్ణారెడ్డి గెలిచిన తరువాత రాజీవ్ నగర్‌లో భారీగా అక్రమాలు జరిగాయని విచారణ కు ఆదేశించారు. అప్పటిలో జిల్లా అధికారుల పర్యవేక్షణలో జరిపిన విచారణలో అనర్హులకు పట్టాలు జారి చేసినట్లు గుర్తించి జిల్లా కలెక్టర్‌కు నివేదికలిచ్చారు. తరువాత అతీగతి లేదు. 2019 తరువాత వైకాపా ప్రభుత్వ హయాంలో ఒక సారి విచారణ జరిపారు.అప్పటిలో మున్సిపాలిటిలో పని చేస్తున్న ఓ చిరుద్యోగి ఇంట్లో వందలాది పట్టాలు బయట పడటం విచారణలు,పోలీసులు కేసులు చేసారు. దాంతో ఆ విచారణ అటకెక్కింది. అక్రమాల దుమ్ముదులుపుతామన్న పోలీసు, రెవెన్యూ అధికారులు బదలి అయ్యారు.

**కొత్త ప్రభుత్వంలో ఎంఎల్ఏ ఆదేశాలతో . . .** ఎన్నికల తరువాత శాసనసభ్యుడుగా బొజ్జల వెంకట సుధీర్‌రెడ్డి బాధ్యతలు చేపట్టిన తరువాత మరో సారి విచారణలు జరిపారు. ఇంటింటికి వెళ్ళి సర్వే జరిపారు. ఎవరు అసలు పట్టాదారులు, ఎవరు లబ్దిదారులు, ఎవరున్నారు అనే అంశాలపై సమగ్ర సర్వే జరిపారు. వేలాది పట్టాలు బోగస్ ఉన్నాయని కొందరు నాయకులు విచ్చల విడిగా విక్రయించారని ఇందులో కొందరు మీడియా పాత్ర కూడా ఉన్నట్లు నిగ్గుతేల్చారు.ఈ విచారణ ఏమైందో ఏమో కాని మళ్ళీ ఇప్పుడు తహశీల్దార్ విచారణ జరుపుతామని ప్రకటించారు.అధికారులు,పాలకుతీరు పాత కాలంలో సామెతలా'రెడ్డొచ్చే మొదలెట్టు అన్నట్లు' మారింది.

**ఎన్ని సార్లు విచారణలు?** శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రంలో రాజీవ్‌నగర్ శాటిలైట్ సిటిని ఏర్పాటు చేసారని ఇక్కడ సుమారు7వేల మంది నిరుపేదలకు 2007లో పట్టాలు ఇస్తే వాటిలో సుమారు 2700 అనర్హులకు ఇచ్చినట్లు 2012లో బయట పడిందన్నారు.వాటి మీద చర్యలు తీసుకోవాలని తన తండ్రి బొజ్జల గోపాలకృష్ణా రెడ్డి పలుమార్లు జిల్లా రెవెన్యూ అధికారులకు సూచించారన్నారు. కానీ అమలు చేయక పోవటంతో 2019 నుంచి 2024 వరకు అధికారి చేపట్టిన పాలకులు,వారి అనుచరులు విచ్చల విడిగా ఇక్కడ వ్యాపారం సాగించారని పేదల పట్టాలను అక్రమించుకొని జేబులు నింపుకున్నారని ఆవేదన వ్యక్తం చేసారు.

అయితే రాజీవ్‌నగర్‌లో అక్రమ ఆక్రమణలు, కట్టడాలను ఈ ఏడాది జూన్ మాసంలో తొలగింపు కార్యక్రమాలు చేపట్టారు. రోడ్డు పక్కన ఉన్న కట్టడాలను తొలగించారు.సెప్టెంబర్‌లో 54 బృందాలు రాజీవ్‌నగర్‌లోని 6300 ఇళ్ల స్థలాలు ఉన్నాయని సుమారు 2వేల మంది పట్టాలు పొంది, పునాదులు వేసిన వారి ఆచూకి తెలియదని నిర్ధారించారు.


రాజీవ్‌నగర్, ఇన్‌సెట్‌లో తహశీల్దార్

**30లోపల అవకాశం:** శ్రీకాళహస్తి రాజీవ్‌నగర్‌లో పట్టాల వివాదానికి సంబంధించి ప్రస్తుత తహశీల్దార్ లక్ష్మీనారాయణ గతంలో ప్రభుత్వం నిబంధనల మేరకు పట్టాలు పొంది కొందరు విక్రయించుకున్నారు. కొన్ని ఆక్రమణలకు గురైంది. ఇక పలు కారణాల చేత ఇళ్ల నిర్మాణాలను చేపట్టలేక పోయారు. అ లాంటి బాధితులు ఈ నెల 30లోపల వివరాలు సమర్పించాలని ఆదేశించారు. లేని పక్షంలో రెవెన్యూ అధికారులు అనర్హతగా భావించి ఆ పట్టాలను రద్దు చేస్తామని ప్రకటించారు. ఈ వివరాలు అందించుటకు శ్రీకాళహస్తి రెవెన్యూ కార్యాలయంలో ప్రత్యేక విభాగాన్ని ఏర్పాటు చేసినట్లు తహశీల్దార్ లక్ష్మీనారాయణ ప్రకటించారు. మరి ఈ విచారణ ఎంత వరకు వస్తుందో వేచి చూడాలి!

# ప్రభాస్ ఎవరో నాకు ఇప్పటికీ తెలియదు

## ఆ ప్రచారంలో ఏ మాత్రం వాస్తవం లేదు: షర్మిల

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,నవంబరు22:** ప్రభాస్ ఎవరో తనకు ఇప్పటికీ తెలియదని ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు షర్మిల స్పష్టం చేశారు. ఏపీ మాజీ సీఎం జగన్‌కు పారిశ్రామిక వేత్త గౌతమ్ అదానీ 1,750 కోట్ల రూపాయల లంచం ఇచ్చినట్లు అమెరికా ఏజెన్సీల దర్యాప్తులో వెల్లడైన నేపథ్యంలో శుక్రవారం ఆమె హైదరాబాద్‌లో మీడియాతో మట్లాడారు. జగన్ తన సొంత ప్రయోజనాల కోసం తల్లి, చెల్లి పేర్లను కూడా వాడుకుంటున్నారని ధ్వజమెత్తారు. తనపై బాలకృష్ణ ఇంటి ఐడి నుంచి దుష్ప్రచారం జరిగినట్లు ఓ వీడియో చూపించిన జగన్‌మోహన్‌రెడ్డి, సిస్టమ్ ఐపీ అడ్రస్ నుంచి తప్పుడు ప్రచారం జరిగిందని నమ్మితే, ఐదేళ్ల సీఎంగా ఉండి ఏమీ చేశారని జగన్ ను ఉద్దేశిస్తూ ప్రశ్నించారు.బాలకృష్ణ మీద ఎందుకు విచారణ చేపట్టలేదని షర్మిల నిలదీశారు. ఇప్పుడు చెల్లెలిపై ప్రేమ ఉన్నట్లు మాట్లాడుతున్నారని విమర్శించారు. సోషల్ మీడియాలో జరుగుతున్న దుష్ప్రచారంపై చర్యలు తీసుకోవాలని హైదరాబాద్ సీపీకి ఫిర్యాదు చేసిన వెంటనే ఎందుకు స్పందించలేదని వ్యాఖ్యానించారు. ఫిర్యాదు చేసినప్పుడు కూడా ప్రభాస్ ఎవరో తెలియదని చెప్పానని గుర్తుచేశారు. ప్రభాస్ కు తనకు సంబంధం ఉందని జరిగిన ప్రచారంలో ఏ మాత్రం వాస్తవం లేదని, పిల్లలపై ఒట్టేసి చెబుతున్నానని పేర్కొన్నారు. ప్రభాస్‌ను తాను నేరుగా ఎప్పుడూ చూడలేదని అన్నారు. నేను ప్రభాస్ అనే వ్యక్తిని ఇప్పటి వరకూ చూడలేదు. నా బిడ్డలపై ప్రమాణం చేసి చెబుతున్నా. ఆయన ఎవరో నాకు ఇప్పటికీ తెలియదు. ఆయనతో నాకు ఎలాంటి సంబంధం లేదు. జగన్‌కు ఇవ్వన్నీ తెలిసి కూడా తనకు వ్యక్తిత్వం లేనట్లు ప్రచారం చేయించారని షర్మిల ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభాస్‌తో సంబంధం ఉన్నట్లు గత ఐదేళ్లుగా జగన్ తన సైతాన్ సైన్యంతో సామాజిక మాధ్యమాల్లో విమర్శలు చేయించింది నిజం కాదా ? అని వ్యాఖ్యానించారు. మీకు చెల్లెలిపై ప్రేమ ఉందా? అసలు మీకు సిగ్గు ఉందా? అంటూ జగన్ ఉద్దేశిస్తూ తీవ్రస్థాయిలో మండిపడ్డారు. మళ్లీ తన వీడియోనే ప్లే చేసి, జగన్‌కు మైలేజీ వచ్చేటట్లు వాడుకుంటున్నారని ధ్వజమెత్తారు. జగన్ తన స్వార్థం కోసం అమ్మపై కేసు పెడతారని, నాన్న పేరు సీబీఐ ఛార్జ్‌షీట్‌లో పెడతారని అన్నారు. జగన్‌మోహన్ రెడ్డి మోదీకి దత్తపుత్రుడని ఆరోపించారు. మీకు మీరే సాటి అంటూ తీవ్ర స్థాయిలో జగన్‌పై ఆగ్రహం వ్యక్తం చేశారు.

# మార్కింగ్ ఇవ్వకుంటే పనులు ఎలా చేసేది

## -మినీ గోకులాల లబ్ధిదారుల గగ్గోలు

**సోమల, నవంబర్ 22 ప్రభాతవార్త :** మినీ గోకులాలు మంజూరు అయ్యి 20 రోజులు గడిస్తున సంబంధిత అధికారులు ఇంతవరకు మార్కింగ్ ఇవ్వకపోవడంపై రైతులు అధికారుల ఎదుట తమ గోడును వెళ్ళబోసుకున్నారు. మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం మధ్యాహ్నం మినీ గోకులాలు మంజూరు అయిన లబ్ధిదారులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పశుసంవర్ధక శాఖ ఏడి శ్రీనివాసరావు మాట్లాడుతూ కలెక్టర్ ఆదేశాల మేరకు గోకులాల్ మంజూరు అయిన ప్రతి ఒక్కరికి మార్కింగ్ ఇచ్చి పనులు త్వరత గతన పూర్తయ్యేలా చూడాలని కోరారు. మండలానికి 50 గోకులాలు మంజూరైన 20 గోకులాలకు ఇంతవరకు మార్కింగ్ ఇవ్వకపోవడంపై రైతులు అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. జిల్లా కలెక్టర్ త్వరితగతన నిర్మాణాలు పూర్తి చేయాలని ఆదేశాలు ఇస్తున్న కిందిస్థాయి సిబ్బంది పట్టించుకోకపోవడంతో వారు కలెక్టర్కు ఫిర్యాదు చేస్తామని తెలిపారు. ఏడి శ్రీనివాసరావు జోక్యం చేసుకొని లబ్ధిదారులందరికీ న్యాయం చేస్తామన్నారు.

# ప్రభుత్వ సిబ్బంది ఆధ్వర్యంలో పార్టీ సభ్యత్వ నమోదు

## పోస్ట్‌ఆఫీసర్, పోస్ట్‌మెన్‌ల ఆధ్వర్యంలో జరుగుతున్న టిడిపి సభ్యత్వ నమోదు

**పాలసముద్రం, నవంబర్ 22 ప్రభాతవార్త:** పాలసముద్రం మండలంలో కొంతమంది ప్రభుత్వ అధికారులు, సిబ్బంది అధికార తెలుగుదేశం పార్టీకి దాసోహం అయ్యారు. అత్యధిక ప్రభుత్వ ఉద్యోగులు ప్రభుత్వంపై అభిమానం వున్నప్పటికీ పార్టీ కార్యకలాపాల్లో వీరు దూరంగా వుంటారు. అయితే కొంతమది ప్రభుత్వ ఉద్యోగులు, సిబ్బంది పార్టీ కార్యక్రమాల్లో విస్తృతంగా పాల్గొని పార్టీకి బహిరంగంగా మద్దతు చెప్పుండటంతో మండల ప్రజల నుండి విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. పాలసముద్రం మండలంలో గత కొన్ని రోజులుగా అధికార తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు జరుగుతుంది. ఈ కార్యక్రమానికి పార్టీ అభిమానులు హాజరై పార్టీ నిర్ణయించిన పార్టీ సభ్యత్వ నమోదు చెల్లించి పార్టీ సభ్యత్వం తీసుకోవాల్సి వుంటుంది. పార్టీ సభ్యత్వం ఇచ్చే వారు కొందరు ఇక్కడ ప్రభుత్వ ఉద్యోగులు, సిబ్బంది వుండటంతో పార్టీ కార్యకర్తలు సైతం ముక్కుపై వేలు వేసుకొంటున్నారు. పాలసముద్రం దళితవాడలో ప్రస్తుతం జరుగుతున్న పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమంకు పాలసముద్రం పోస్టల్‌శాఖ అధికారి, శ్రీకావేరిరాజపురం గ్రామంకు చెందిన పోస్ట్‌మెన్, ఉపాధిహామీ పాలసముద్రం ఫీల్డ్ అసిస్టెంట్, వెలుగులో విధులు నిర్వహిస్తున్న ఇద్దరు సంఘమిత్రలు, తమిళనాడు రాష్ట్రం నొచ్చిలి పంచాయతీ కొత్తూరు పాఠశాలకు చెందిన ఓ ఉపాధ్యాయుడు పార్టీ సభ్య నమోదు కార్యక్రమంకు హాజరై అన్ని తపోస్ట్‌ఆఫీసర్, పోస్ట్‌మెన్‌ల అధ్వర్యంలో జరుగుతున్న తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు:నై చేస్తున్నారు. మండల స్థాయి అధికారులకు ప్రభుత్వ శాఖలకు చెందిన అధికారులు, సిబ్బంది తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో చురుకుగా పాల్గొంటున్నట్లు తెలిసినప్పటికీ చూసి చూడనట్లు వ్యవహస్తున్నారనే ఆరోపణలు వస్తున్నాయి. గతంలో అధి కారులు తమ విధులను సక్రమంగా నిర్వర్తించారని ప్రస్తుతం తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన అనంతరం అధికారులు ప్రజల కోసం పని చేయకుండా పార్టీ చేస్తున్నారన్నారు.


పోస్ట్‌ఆఫీసర్, పోస్ట్‌మెన్‌ల అధ్వర్యంలో జరుగుతున్న తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు.

## రోడ్డు పాలయిన సమగ్ర కుటుంబసర్వే పత్రాలు


తార్నాకలో రోడ్డుపై కనిపిస్తున్న సమగ్ర ఇంటింటి సర్వే పత్రాల్లో ఒకటి

**హైదరాబాద్ (తార్నాక), నవంబరు 22, ప్రభాత వార్త:** ప్రభుత్వం ఎంతో ప్రతిష్ఠాత్మకంగా తీసు కున్న సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే చేసిన దరఖాస్తులు సర్వే ప్రధాన రోడ్లలో కనిపిం చాయి. దీంతో అధికా రుల పనితీరుపై స్థాని కులు విస్మయానికి గురౌ తున్నారు. శుక్రవారం సాయంత్రం తార్నాక ప్రధాన రోడ్లలో సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేచేసిన పలు దరఖాస్తుపాలు రోడ్డుపై పడి ఉండటాన్ని చూసిన స్థానికులు ప్రభుత్వం తీరుపై మండిపడుతున్నారు. ధరఖాస్తు నింపిన ఫాంలను ఇలా రోడ్డుపై పారవేయడమేమిటని ప్రశ్నిస్తున్నారు. వీటిని బద్రపరచాల్సిన అధికారులు ఇలా రోడ్లపై పార వేయడమేమిటని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

# ఆహారకల్తీకి పాల్పడితే కఠినచర్యలు

### నిరంతరం ఫుడ్‌సేఫ్టీపై తనిఖీలు నిర్వహించాలి

### మంత్రి దామోదర రాజనర్సింహ ఆదేశం

**హైదరాబాద్, నవంబరు 22, ప్రభాతవార్త:** ఆహార కల్తీకి పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ్మ ఫుడ్ సేఫ్టీ అధికారులను ఆదేశించారు. నిరంతరం ఫుడ్ సేఫ్టీపై తనిఖీలు నిర్వహించాలని, టాస్క్‌ఫోర్స్‌ను ఆదేశించారు. ఈమేరకు శుక్రవారం తెలంగాణ సచివాలయంలో ఫుడ్ సేఫ్టీపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా ఫుడ్ సేఫ్టీపై తీసుకుంటున్న చర్యలపై పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా కమిషనర్ ఆర్‌వి కర్ణన్ వివరించారు. అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ హాస్టల్స్‌పై నిరంతర పర్యవేక్షణ ఉండేలా చర్యలు చేపట్టాలని స్పష్టం చేశారు. ఫుడ్ సేఫ్టీ ల్యాబ్‌లను బలోపేతం చేయాలనీ, ఈ మేరకు తక్షణమే చర్యలు చేపట్టాలన్నారు. కుక్‌లకు ఫుడ్ సేఫ్టీ అధికారులు అవసరమైన అవగాహన, శిక్షణ తరగతులు నిర్వహించాలన్నారు. రాష్ట్రంలో ఫుడ్ సేఫ్టీపై ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా హైదరాబాద్‌కు ఉన్న ఫుడ్ బ్రాండ్ నిలిచేలా చర్యలు చేపట్టాలని ఈ సందర్భంగా మంత్రి దామోదర అధికారులను ఆదేశించారు.

**సెంట్రల్ మెడికల్ స్టోర్లు, ప్రభుత్వ దవాఖానాల్లో ఫార్మసీలు బలోపేతం**

సెంట్రల్ మెడికల్ స్టోర్లు, ప్రభుత్వ దవాఖానాల్లో ఫార్మసీల బలోపేతం అంశాలపై ఆరోగ్య శాఖ ఉన్నతాధికారులతో మంత్రి దామోదర సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ దవాఖానాల కోసం కొనుగోలు చేసే మెడిసిన్ ఇండెంట్ దగ్గరి నుంచి పేషెంట్‌కు చేరే వరకూ పూర్తి సమాచారం ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని అధికారులకు సూచించారు.

కొత్తగా ఏర్పాటు చేస్తున్న 22 సెంట్రల్ మెడిసిన్ స్టోర్ల పనులను వారం రోజుల్లో పూర్తి చేయాలని సూచించారు. ఈ 22 సెంట్రల్ ఏర్పాటులో ప్రతి జిల్లాకు ఒక సీఎంఎస్ అందుబాటులోకి వస్తున్నదని అధికారులు మంత్రికి వివరించారు. ప్రస్తుతం అందుబాటులో ఉన్న ఈ ఔషధ పోర్టల్ వినియోగంపై ఫార్మసిస్టులకు వర్క్‌షాప్ నిర్వహించాలని సూచించారు. జిల్లాల్లో మెడిసిన్ సప్లై, మేనేజ్‌మెంట్‌కు డిప్యూటీ డిఎంహెచ్‌వోలను ఇన్‌చార్జులుగా నియమించాలని మంత్రి ఆదేశించారు. హాస్పిటల్స్, సీఎంఎస్‌లలో మెడిసిన్ స్టాక్ వివరాలను రెగ్యులర్‌గా చెక్ చేయాలనీ, మెడిసిన్ కొరత లేకుండా చూడాలని సూచించారు.

ఫుడ్ సేఫ్టీ విషయంలో తప్పుడు ప్రచారం చేస్తున్న వారిని కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. జిహెచ్‌ఎంసి, జిల్లాల్లో సదస్సులు నిర్వహించి ఫుడ్ సేఫ్టీపై అవగాహన కలిగిస్తున్నామని వెల్లడించారు.


శుక్రవారం సచివాలయంలో ఫుడ్ సేఫ్టీపై సమీక్షా సమావేశం నిర్వహిస్తున్న మంత్రి దామోదర రాజనర్సింహ

ఈ ఏడాదిలో ఇప్పటి వరకు 4366 హోటళ్లు, హాస్టళ్లు, స్ట్రీట్‌ఫుడ్ స్టాల్స్‌ను అధికారులు తనిఖీ చేశామనీ, నిబంధనలు పాటించని 566 సంస్థలపై కేసులు బుక్ చేయడతో పాటు రూ.66 లక్షల జరిమానా విధించామనీ ఈ సందర్భంగా మంత్రి దామోదరకు అధికారులు వివరించారు.

## ఆరుగురు డిఇఒల బదలీలు

### మధ్యాహ్నభోజనం కలుషితం ఎఫెక్ట్..న

### ప్రొసిడింగ్స్ జారీచేసిన పాఠశాల విద్య డైరెక్టర్

**హైదరాబాద్, నవంబరు 22, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని 6 జిల్లాలకి జిల్లా విద్యాశాఖాధికారుల(డీఈవో)ను మారుస్తూ పాఠశాల విద్య శాఖ నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు ఆరుగురు డీఈవోలను బదలీ చేస్తూ పాఠశాల విద్య డైరెక్టర్ ఈవి నరసింహారెడ్డి శుక్రవారం ప్రొసిడింగ్స్ జారీ చేశారు. జగిత్యాల జిల్లా డీఈవోగా ఎఫ్ఏసీ విధులు నిర్వహిస్తున్న బి జగన్‌మోహన్ రెడ్డిని రాజన్న సిరిసిల్ల డీఈవోగా బదలీ చేశారు. జనగాం జిల్లా డీఈవోగా ఎఫ్ఏసీ విధులు నిర్వహిస్తున్న రామును జగిత్యాల జిల్లా డీఈవోగా .. రాజన్న సిరిసిల్ల జిల్లా డీఈవోగా ఎఫ్ఏసీ విధులు నిర్వహిస్తున్న ఏ రమేష్ కుమార్‌ని నాగర్‌కర్నూల్ జిల్లాకు, జనగాం జిల్లా డీఈవో ఆఫీసులో అసిస్టెంట్ డైరక్టర్‌గా విధులు నిర్వహిస్తున్న ఎం రమేష్‌ను జనగాం జిల్లా డీఈవోగా ఏఎఫ్‌సీ బాధ్యతలు అప్పగించారు. నాగర్‌కర్నూల్ జిల్లా డీఈవోగా ఎఫ్ఏసీ విధులు నిర్వహిస్తున్న గోవిందరాజులును నారాయణపేట్ డీఈవోగా అలాగే గద్వాల జిల్లా డిఇఒగా అదనపు బాధ్యలు అప్పగించారు. వారితోపాటు నారాయణపేట్ జిల్లా డీఈవోగా ఎఫ్ఏసీ విధులు నిర్వహిస్తున్న అబద్దుల్ ఘనీని వనపర్తి జిల్లా డీఈవోగా ఎఫ్ఏసీ విధులు అప్పగిస్తూ పాఠశాల విద్య డైరక్టర్ ఈవి నరసింహారెడ్డి ప్రొసిడింగ్స్ జారీ చేశారు. రాష్ట్రంలో మధ్యాహ్న భోజనం పథకంలో కలుషిత ఆహారం ఉండటంతో విద్యార్థులు అస్వస్థతకి గురవుతున్నారు. కొందరు విద్యార్థులు తీవ్ర అనారోగ్యానికి గురైన ఘటనలు గత రెండు మూడు రోజుల్లో రెండు మూడు ఘటనలు చోటు చేసుకున్న నేపథ్యంలో డీఈవోల ఎఫ్ఏసీ బాధ్యతల్లో మార్పులు చేసినట్టు తెలుస్తోంది. కొందరు డీఈవోలు ఇటువంటి విషయంలో అప్రమత్తంగా ఉండకపోవడంతో ఘటనలు జరుగుతున్నాయనే భావనతో పాఠశాల విద్యా శాఖ ఉన్నతాధికారులు ఈ చర్యలు తీసుకున్నట్టు తెలుస్తోంది.

## విపక్ష ఎమ్మెల్యేలు కేబినెట్‌లోకి.. నైతిక విలువలు కాళేశ్వరంలోకి..

### కెసిఆర్, కెటిఆర్, హరీశ్ ఇక ఇంటికే పరిమితం : ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

**హైదరాబాద్, నవంబరు 22, ప్రభాతవార్త:** బిఆర్ఎస్ పాలకులు పతిపక్ష పార్టీకి చెందిన ఎమ్మెల్యే లను కేబినెట్‌లో చేర్చుకొని నైతిక విలువలను కాళేశ్వరంలో కలిపారని పార్టీలకు పార్టీలను విలీనం చేసుకుని రాజ్యాంగాన్ని ఖూనీ చేశారుని వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ విమర్శించారు. శుక్రవారం అసెంబ్లీలో ఆయన మాట్లా డుతూ ఎమ్మెల్యేల అనర్హత పైన హైకోర్టు ఇచ్చిన తీర్పు బీఆర్ఎస్ పార్టీ నేతలకు చెంప చెళ్లు మనిపించేలా ఉంది అని అన్నారు. హైకోర్టులో బిఆర్ఎస్ భంగపడిందని చెప్పారు. అనర్హతపైన సర్వాధికారులు స్పీకర్‌కు ఉన్నాయని కోర్టు తేల్చింది ఆయన వివరించారు. తగిన సమయంలో స్పీకర్ నిర్ణయం తీసుకోవాలని మాత్రమే న్యాయస్థానం సూచించింది. నిర్ణిత సమయాన్ని కూడా కోర్టు ప్రస్తావించలేదు అని ఆది తెలిపారు. అన్ని విషయాలు తెలిసి కూడా బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కోర్టుకు వెళ్లి దెబ్బతిన్నారు అని ఆయన ఎద్దేవా చేశారు. రాజ్యాంగం ప్రకారం సభాపతి నడుచుకుంటారు, కోర్టు తీర్పు రాకుం డానే గతంలో కేటీఆర్ ఈ విషయంలో ఎగిరెగిరి పడ్డారని అన్నారు. అప్పుడే ఉప ఎన్నికలు వచ్చినట్లుగా హడావిడి చేశారు. చేసిన పాపం గోచిలో పెట్టుకొని కాశీ కి పోయినట్లు కేటీఆర్, బీఆర్ఎస్ నేతల తీరు ఉంది అని ఆయన విమర్శించారు. 10 యేళ్ల పాటు రాజ్యాంగాన్ని అపహాస్యం చేసి ఇప్పుడు సన్నాయి నొక్కులు నొక్కుతున్నారని దుయ్యబట్టారు. భవిష్యత్తులో బిఆర్ఎస్ ఖాళీ కావడం ఖాయం అని ఆయన జోస్యం చెప్పారు. ఐదారుగురు తప్ప మిగిలిన ఎమ్మెల్యేలు ఆ పార్టీలో ఉండరు కేసీఆర్ ఫామ్‌హౌస్‌కు, కేటీఆర్ గెస్ట్‌హౌస్‌కు, హరీశ్‌రావు నార్సింగిహౌస్‌కు పరిమితం కావాల్సిందే అని ఆయన అన్నారు.

## అదానీ అరెస్టయితే మోడీ రాజీనామా చేయక తప్పదు

### స్కిల్ యూనివర్సిటీకి అదానీ విరాళంపై కెటిఆర్ వ్యాఖ్యలు అర్థరహితం: పిసిసి చీఫ్ మహేష్‌కుమార్‌గౌడ్


శుక్రవారం గాంధీభవన్‌లో మీడియాతో మాట్లాడుతున్న పిసిసి చీఫ్‌మహేష్‌కుమార్

**హైదరాబాద్, నవంబరు 22, ప్రభాతవార్త:** అదానీ అరెస్టు అయితే ప్రధాన మంత్రి నరేంద్రమోడీ రాజీనామా చేయకతప్పదని అందుకే మోడీ ఈ అంశంలో నోరు మెదపడంలేదని టిసిసిసి చీఫ్ మహేష్‌కుమార్‌గౌడ్ అన్నారు. శుక్రవారం గాంధీభవన్‌లో పిసిసి చీఫ్ మహేష్‌కుమార్‌గౌడ్ మాట్లాడుతూ మోడీ అధికారంలోకి వచ్చిన తరువాత అదాని, అంబానీ ల ఆస్తులు వందలరెట్లు పెరిగిపోయాయని ఆరోపించారు. మోడీ అదానీ, అంబానీలకు వెసులుబాటు కల్పిస్తున్నారని అన్నారు. అదానీ స్టాక్ మార్కెట్‌ను మ్యాను పులెట్ చేశారని తెలిపారు. అదానీపై ప్రధాని ఎందుకు మాట్లాడడం లేదు. అదానీ అరెస్ట్ అయితే మన ప్రధాన మంత్రి రాజీ నామా చేయాల్సి ఉంటుంది. అదానీ మోసాల్లో ప్రధానికి కూడా ప్రధాన భాగస్వామ్యం ఉంది కాబట్టి మోడీ మాట్లాడడం లేదు ఎద్దేవా చేశారు. అదానీని అరెస్ట్ చేయాలి. అదానీపై జాయింట్ పార్లమెంటరీ కమిటీ వేయాలి. అదానీ స్కిల్ యూనివర్శిటీకి 100 కోట్లు ఇచ్చారు విరాళాలు ఎవరు ఇవ్వనీ తీసుకొంటామని స్కిల్ యూనివర్శిటీకి కేటీఆర్ 50 కోట్లు ఇస్తే తీసుకుంటాము అందులో తప్పేముందని ఆయన సమర్థించారు. డబ్బు వ్యామోహం కన్న రాజకీయం వ్యామోహంతో చేసే పనులు చాలా డేంజర్ ఆయన భాష్యం చెప్పారు. అదానీకి మేము తెలంగాణలో గుంట భూమి కూడా ఇవ్వలేదని గుర్తుచేశారు. అదానీ న్యాయంగా ఒప్పందాలు చేసుకుంటే మాకు అభ్యంతరం లేదు.. మా ప్రభుత్వం అదానీతో చేసుకున్న ఒప్పందాలపై జాయింట్ పార్లమెంటరీ కమిటీ రిపోర్ట్ ప్రకారం ముందుకు వెళతామని చెప్పారు. చట్టరీత్యా ఎవరు వ్యాపారం చేసిన మేము అంగీకరిస్తామని ఆయన అన్నారు. పేదప్రజల అభ్యున్నతి మా వైఖరి అని తెలిపారు. బిజెపి, బిఆర్ఎస్ ఒక్కటే అని ఆరోపించారు. దుబాయ్‌లో నేరం చేస్తే ఇక్కడ నేరం చేసినట్టు అవుతుందా అని ప్రశ్నించారు.

## బాలకార్మిక వ్యవస్థ నిర్మూలనలో డబ్ల్యుఎస్‌డబ్ల్యు మరో ముందడుగు

### సెప్టెంబర్ నెలలో 25 మంది నేరగాళ్లకు అమలైన శిక్షలు

**హైదరాబాద్, నవంబరు 22, ప్రభాతవార్త:** రాష్ట్రంలో బాల కార్మిక వ్యవస్థ ను శాశ్వతంగా నిర్మూలించేందుకు కృషి చేస్తున్న మహిళా భద్రతా విభాగం (డబ్ల్యుఎస్‌డబ్ల్యు) మరో ముందడుగు వేసింది. ఫ్యాక్టరీలు, ఇటుకబట్టీలు, దుకాణాలు, వ్యాపార సముదాయాల్లో బాలలచే పనులు చేయించే సంస్థలు, వ్యక్తులపై డబ్ల్యుఎస్‌డబ్ల్యు అధికా రులు తరచూ దాడులు చేస్తూ కేసులు నమోదు చేయడం, ఈ సందర్భంగా నిర్వాహకులను అరెస్టు చేస్తుండడం తెలిసిందే. ఇదే సమయంలో భారీగా జరిమానాలు కూ డా విధిస్తున్నారు. ఇందులో కొందరు నేరగాళ్లకు శిక్షలు కూడా పడుతున్నాయి. గత సెప్టెంబర్ నెలలో బాలలను కార్మికులుగా చేర్చుకున్నందుకు 25 మందికి శిక్షలు పడ్డాయి. ఈ కేసులన్నీ సైబరాబాద్ పరిధిలోనే నమోదవడం గమనార్హం. ఇందులో నార్సింగి పరిధిలో ఏడు, అత్తాపూర్‌లో ఆరు, బాలానగర్‌లో మూడు, మియాపూర్ లో మూడు, శంషాబాద్ ఆర్‌జిఐఎ, కెపిహెచ్‌బిలో ఒక్కోటి వున్నాయి. ఈ సందర్భంగా కేసులు నమోదైన వారికి లక్షా 64 వేల రూపాయల జరిమానాను విధించారు. కాగా దీనిపై డబ్ల్యుఎస్‌డబ్ల్యు డిజి శిఖా గోయల్ మీడియాకు వివరాలు వెల్లడిస్తూ బాలలను ఎవ రు కార్మికులుగా చేర్చుకున్నా తీవ్రమైన నేరంగా పరిగణిస్తామని హెచ్చ రించారు. ఈ తరహా వ్యక్తులపై కేసులు నమోదు చేయడంతో పాటు కోర్టులో దోషులుగా తేల్చి శిక్షలు పడేలా చేస్తామని హెచ్చరించారు. ఇంతకు ముందు గత మార్చి నెలలో ఆరు కేసులో దోషులకు శిక్షలు పడగా ఇప్పుడు సెప్టెంబర్ నెలలో 25 కేసుల్లో దోషులకు శిక్షలు పడడం వెనుక తమ సిబ్బంది కృషిని శిఖా గోయల్ కొనియాడారు.

## డిసెంబరు 7న రాష్ట్రవ్యాప్తంగా ఆటోల బంద్

### ఆటో కార్మికులకు రూ.15 వేలు ఆర్థిక సాయం అందించాలని డిమాండ్

**హైదరాబాద్, నవంబరు 22, ప్రభాతవార్త :** ఆటో డ్రైవర్లు తమ డిమాండ్ల సాధన కోసం డిసెంబర్ 7న ఆటోల బంద్ చేపట్టాలని జెఎసి నేతలు నిరయించారు. బంద్‌తో పాటు హైదరాబాద్‌లో లక్ష మందితో భారీ ర్యాలీ, బహిరంగ సభ నిర్వహించనున్నారు. గత ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే ఆటో డ్రైవర్లకు ఏడాదికి రూ.12 వేలు చొప్పున ఆర్థిక సాయం అందిస్తామని హామీ ఇచ్చింది. అలాగే, ప్రమాద బీమా కవరేజీని రూ.10 లక్షలకు పెంచనున్నట్లు వెల్లడించింది. కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం మహాలక్ష్మి పథకంతో రాష్ట్రంలోని లక్షలాది ఆటో డ్రైవర్ల కుటుంబాలు ఉపాధి కోల్పోయాయనీ, దీంతో వెంటనే తమను ఆదుకోవాలని డిమాండ్ చేస్తున్నాయి. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం ఆటో డ్రైవర్లు ఎదుర్కొంటున్న సమస్యలను వెంటనే పవిష్కరించాలని లేదా తగినబుద్ధి చెబుతామని వారు స్పష్టం చేశారు.

## డిసెంబరు 2న సిఎంచే డా. కె.ఐ.వరప్రసాద్‌రెడ్డికి తెలుగు విశ్వవిద్యాలయ విశిష్టపురస్కార ప్రదానం


శాంతా బయోటెక్నిక్స్ వ్యవస్థాపకుడు డా. కె.ఐ.వరప్రసాదరెడ్డి

**హైదరాబాద్ (నాంపల్లి), నవంబరు 22, ప్రభాతవార్త :** సురవరం తెలుగు విశ్వవిద్యాలయం వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా ప్రతీయేడాది సాహిత్యం, లలితకళలు, సాంస్కృతిక రంగాలకు విశేష సేవలందించిన ప్రముఖులలో ఒకరికి విశిష్ట పురస్కారాన్ని అందజేసి ఘనంగా సత్కరిస్తున్నామని, ఈ ఏడాదికి గాను తెలుగు సాంస్కృతిక రంగానికి విశేష సేవలందించిన శాంతా బయోటెక్నిక్స్ వ్యవస్థాపకుడు డా. కె.ఐ.వర ప్రసాద్ రెడ్డికి విశ్వవిద్యాలయం ప్రతిష్ఠాత్మక విశిష్ట పురస్కారం అందజేయాలని ఎంపిక సంఘం నిర్ణ యించినట్లు విశ్వవిద్యాలయ ఇన్‌చార్జి రిజిస్ట్రార్ ఆచార్య రెడ్డిశ్యామల తెలి పారు. తెలుగుభాషా సంస్కృతులపై అపారమైన అభిమానం, అలబ్ధం గానున్న 284 అన్నమయ్య కీర్తనలను వెలికితీసి ప్రచు రింపజేసి, తెలుగు సంస్కృతిపై విశేషమైన అవగాహన కలిగి సాంస్కృతిక వైభవ వికాసానికి కృషిచేస్తూ ఔత్సాహిక కళాకారులకు, సంస్థలకు, విద్యార్థులకు తన శాంతా వసంతా ట్రస్ట్ ద్వారా ఆర్థికసహాయం అందిస్తున్న డా. కె.ఐ. వరప్రసాద్ రెడ్డికి ఈ పురస్కారాన్ని అందించడం జరుగుతుందని ఆమె వివరించారు. డిసెంబరు 2 సోమవారం తెలుగు విశ్వవిద్యాలయం వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా బాచుపల్లి ప్రాంగణంలో నిర్వహించే కార్యక్రమంలో సిఎం రేవంత్‌రెడ్డి చేతులమీదుగా ఈ విశిష్ట పురస్కారాన్ని అందజేసి లక్ష రూపాయల నగదు, ప్రత్యేక మెమెంటోను ప్రదానం చేయనున్నట్లు రిజిస్ట్రార్ రెడ్డిశ్యామల పేర్కొన్నారు.

## డిగ్రీ సిలబస్ మార్పుపై ప్రారంభమైన కమిటీ సమావేశాలు

### సోషల్‌సైన్సెస్ సిలబస్ మార్పుపై మొదటి భేటీ

### త్వరలోనే సైన్స్, లా డిపార్ట్‌మెంట్ల కమిటీలు

### జనవరి, ఫిబ్రవరిలోగా ప్రక్రియ పూర్తికి కసరత్తు

### ప్రణాళికను సిద్ధం చేసిన రాష్ట్ర ఉన్నత విద్యామండలి

**హైదరాబాద్, నవంబరు 22, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని డిగ్రీ కాలేజీల్లో సిలబస్ మార్పునకు శ్రీకారం చుట్టిన తెలంగాణ ఉన్నత విద్యా మండలి.. అందుకు సంబంధించిన యాక్షన్‌ను ప్రారంభించింది. సోషల్ సైన్సెస్‌కి సంబంధించి కొత్తగా చేర్చాల్సిన సిలబస్‌పై కమిటీ మొదటి సమావేశాన్ని శుక్రవారం ఉన్నత విద్యా మండలిలో నిర్వహించింది. సిలబస్ మార్పుకి సంబంధించి ఉన్నత విద్యా మండలిలో వైస్‌చైర్మన్-1గా కొనసాగుతున్న ప్రొఫెసర్ అధ్వర్యంలో సోషల్ సైన్సెస్‌కి సంబంధించిన సిలబస్ మార్పును చేపట్టనున్నారు. వైస్ ఛైర్మన్-2గా కొనసాగుతున్న ప్రొఫెసర్ అధ్వర్యంలో సైన్స్ సబ్జెక్టుల సిలబస్, ఛైర్మన్‌గా కొనసాగుతున్న ప్రొఫెసర్ నేతృత్వంలో లా డిపార్ట్‌మెంట్‌కి సంబంధించిన సిలబస్ మార్పును ఫైనల్ చేయనున్నట్టు తెలుస్తోంది.

అందులో భాగంగా సోషల్ సైన్సెస్‌కి సంబంధించిన కమిటీ మొదటి సమావేశం ఉన్నత విద్యా మండలిలో శుక్రవారం జరిగింది. ఉస్మానియా యూనివర్సిటీతోపాటు, ఇతర యూనివర్సిటీలకి చెందిన ప్రొఫెసర్లు సమావేశంలో పాల్గొన్నారు. త్వరలో సైన్స్, లా డిపార్ట్‌మెంట్స్‌కి సంబంధించిన కమిటీల సమావేశాలు కూడా జరగనున్నాయి. 2025 జనవరి, ఫిబ్రవరి నాటికి కొత్తగా ఏర్పాటు చేయనున్న సిలబస్‌ను పూర్తి చేయాలని ఉన్నత విద్యా మండలి భావిస్తున్నట్టు తెలుస్తోంది. ఏప్రిల్, మే నెలల్లో కమిటీలు ఫైనల్ చేసిన సిలబస్‌ను ప్రభుత్వ ఆమోదం తీసుకుని ప్రింటింగ్‌ను సైతం పూర్తిచేసి.. 2025-26 విద్యా సంవత్సరం ప్రారంభం నాటికి పుస్తకాలను సైతం అందు బాటులోకి తీసుకురావాలని ఉన్నత విద్యా మండలి భావిస్తున్నట్టు తెలుస్తోంది. ఈ మేరకు ఉన్నత విద్యా మండలి ప్రణాళికను రూపొందించుకుని ఆ మేరకు ప్రక్రియను పూర్తి చేయాలని భావిస్తున్నట్టు తెలుస్తోంది.

## ఆదిలాబాద్‌లో పట్టుబడిన నాటుతుపాకులపై వీడిన మిస్టరీ.. నలుగురి అరెస్టు

**హైదరాబాద్, నవంబరు 22, ప్రభాతవార్త:** ఆదిలాబాద్ జిల్లాలో సంచలనం రేపిన నాటుతుపాకుల పట్టివేతపై మిస్టరీ వీడింది. నలుగురు నిందితులు అరెస్టు కాగా నాలుగు నాటు తుపాకులు, కొంత మందుగుండు సామాగ్రిని జప్తు చేశామని జిల్లా ఎస్పి గౌస్‌ఆలం శుక్రవారం మీడియాకు తెలిపారు. ఒకరిని హత్యచేసి ప్రతీకారం తీర్చుకునేందుకు నలుగురు వ్యక్తులు కలిసి ఈ నాటు తుపాకులను ఉత్తరప్రదేశ్‌లోని వారణాసినుంచి కొనుగోలుచేసి తెలంగాణకు తీసుకువస్తుండగా మహారాష్ట్ర, ఆదిలాబాద్ జిల్లా సరిహద్దులోని పిప్పర్‌వాడ టోల్‌ప్లాజా వద్ద పోలీసుల తనిఖీలో నాలుగు నాటు తుపాకులతో పాటు ఎనిమిది మ్యాగ్జిన్లు, 18 బుల్లెట్లు పట్టుబడ్డాయని ఆయన తెలిపారు. పట్టుబడ్డ వారిలో సూర్యాపేట్‌కు చెందిన జనశక్తి నక్సల్స్ గ్రూపునకు చెందిన మాజీ దళసభ్యుడు వొట్టి వెంకట్‌రెడ్డి, ఎపిలోని నంద్యాల జిల్లా సున్నిపెంటకు చెందిన అతని స్నేహితులు మైలాదిలీప్, ఆవులపాటి హిమకాంత్‌రెడ్డి, నకిరేకల్‌కు చెందిన నల్లగంటి ప్రసన్న రాజు ఉన్నారు. వీరిని గురువారం రాత్రి అరెస్టు చేసినట్లు ఎస్‌పి తెలిపారు. సూర్యాపేట్‌లో తన స్నేహితుడిని చంపిన వ్యక్తిపై పగ తీర్చుకునేందుకు వెంకట్ రెడ్డి ఈ ఆయుధా లను యుపిలోని వారణాసిలో భైరవ్ అనే వ్యక్తి నుంచి కొన్నాడని ఆయన తెలిపారు.

పట్టుబడిన నలుగురిలో వెంకట్‌రెడ్డిపై ఇంతకు ముందు మూడు హత్యలతో పాటు ఒక హత్యాయత్నం కేసు రెండు టాడా కేసులున్నాయని ఎ స్పి తెలిపారు. ఈ కేసులో మిగతా నిందితుల అరెస్టు కోసం ప్రత్యేక బృందాలను రంగంలో దించామని ఆయన తెలిపారు.

## అంబేద్కర్ ఆలోచన విధానానికి ఎంఐఎం వ్యతిరేకం కాదు : మాజీ ఎంపి విహెచ్

**హైదరాబాద్, నవంబరు 22, ప్రభాతవార్త:** 2019 లో పంజాగుట్ట సర్కిల్ లో జై భీమ్ కార్యకర్తలు పెట్టిన అంబేద్కర్ విగ్రహాన్ని జిహెచ్‌ఎంసి కూల గొట్టిందని మాజీఎంపీ హనుమంత రావు ఆరోపించారు. గాంధీభవన్‌లో శుక్రవారం విహెచ్ మాట్లాడుతూ ఆ విగ్రహాన్ని జవహర్‌నగర్ డంపింగ్ యార్డ్‌లో వేశారని ఆయన చెప్పారు. ఆ విగ్రహాన్ని తాను గుర్తించి పోలీసులకు సమాచారం ఇస్తే ప్రస్తుతం ఆ విగ్రహం గోషామహల్ పోలీస్ స్టేషన్‌లో ఉందని ఆయన గుర్తు చేసుకున్నారు. అప్పటి నుండి న్యాయ పోరాటం చేస్తున్నానన్నారు. గోషామహల్ పోలీస్‌స్టేషన్‌లో ఉన్న అంబేద్కర్ విగ్రహాన్ని హనుమంతరావుకు ఇవ్వాలని జడ్జి చెప్పారు, అయినా ఇవ్వడంలేదు. అంబేద్కర్ ఆలోచనలకు ఎంఐఎం పార్టీ వ్యతిరేకం కాదు అంబేద్కర్ జయంతి వరకు ఆయన విగ్రహాన్ని పాతబస్తీలోని మదీన చౌరస్తాలో పెట్టాలని కోరుతూ విగ్రహం పెట్టడానికి ఎంఐఎం అధినేత అసదుద్దీన్ ఒవైసి ఒప్పుకుంటారని ఆయన తెలిపారు. పాత బస్తీలో అంబేద్కర్ విగ్రహాన్ని పెట్టడానికి సిఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క చొరవ తీసుకోవాలని ఆయన కోరారు. బడుగు, బలహీన వర్గాలకు న్యాయం జరగాలని అంబేద్కర్ రాజ్యాంగం రాసారని, అలాంటి మహనీయుడికి అవమానం జరగడం బాధాకరం అని ఆయన ఆవేదన చెందారు.

## అదానీ కేసులతో బిజెపికి సంబంధం లేదు

### రాహుల్‌గాంధీ మాటలు అవగాహనారాహిత్యం

### మీడియాతో బిజెపి ఎంపి రఘునందన్‌రావు



మీడియాతో మాట్లాడుతున్న మెదక్ బిజెపి ఎంపి రఘునందన్‌రావు

**జహీరాబాద్, నవంబరు 22, ప్రభాతవార్త:** అమెరికాలోని న్యాయస్థానంలో భారతీయ వ్యాపారవేత్త గౌతం అదానీపై కేసులు నమోదైనట్లు వస్తున్న వార్తలపై కాంగ్రెస్ అగ్రనేత, ఎంపి రాహుల్‌గాంధీ భారతీయ జనతా పార్టీపై అవగాహన లేకుండా ఆరోపణలు చేయడం తగదని మెదక్ బిజెపి ఎంపి రఘునందన్‌రావు అన్నారు. శుక్రవారం సంగారెడ్డి జిల్లా జహీరాబాద్‌కు వచ్చిన సందర్భంగా మాజీ ఎంపి బిబిపాటిల్, పార్టీ జిల్లా అధ్యక్షురాలు గోదావరి అంజిరెడ్డి, డిసిసిబి మాజీ చైర్మన్ యం జైపాల్ రెడ్డిలతో కలిసి ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో రఘునందన్‌రావు మాట్లాడుతూ అదానీ కేసులతో బిజెపికి ఏం సంబంధం అని ప్రశ్నించారు.

**వచ్చే పార్లమెంట్ సమావేశాల్లో వక్ఫ్ చట్టం..**

డిసెంబరులో జరిగే పార్లమెంట్ శీతాకాల సమావేశాల్లో వక్ఫ్ చట్టాన్ని తీసుకువచ్చి అమలు చేస్తామని ఎంపి రఘునందన్‌రావు తెలిపారు.

వక్ఫ్ చట్టంపై ఈపాటికే జెపిసి కమిటీ వేసి దేశంలోని ప్రజల నుంచి, వివిధ వర్గాల నుంచి అభిప్రాయాలు సేకరించామన్నారు. దేశంలో అందరికి ఒకే చట్టం ఉండాలన్నదే కేంద్ర ప్రభుత్వ ఉద్దేశమన్నారు.


ప్రజావాణి కార్యక్రమంలో దరఖాస్తులు స్వీకరిస్తున్న రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్‌ఛైర్మన్ డా.జి.చిన్నారెడ్డి తదితరులు

## ప్రజావాణికి అందిన దరఖాస్తులు 422

**హైదరాబాద్ (బేగంపేట) నవంబరు 22, ప్రభాతవార్త:** మహాత్మా జ్యోతిబా పూలే ప్రజాభవన్‌లో శుక్రవారం నిర్వహించిన ప్రజావాణీ కార్యక్రమంలో మొత్తం 422దరఖాస్తులు వచ్చాయి. వీటిలో మైనార్టీ వెల్ఫేర్‌శాఖకు సంబంధించి 145దరఖాస్తులు, పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ కు సంబంధించి 85 దరఖాస్తులు, విద్యుత్‌శాఖకు సంబంధించి 53 దరఖాస్తులు, రెవెన్యూ పరమైన సమస్యలకు సంబంధించి 68దరఖాస్తులు, హోంశాఖకు సంబంధించి 53దరఖాస్తులు, ప్రవాసీ ప్రజావాణికి సంబంధించి 04దరఖాస్తులు, ఇతర శాఖలకు సంబంధించి 52దరఖాస్తులు అందినట్లు అధికారులు తెలిపారు. రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ ఛైర్మన్ డా.జి.చిన్నారెడ్డి , స్టేట్ నోడల్ అధికారి దివ్యదేవరాజన్ ఈ కార్యక్రమంలో పాల్గొని ప్రజల సమస్యలు తెలుసుకుని వారి నుంచి దరఖాస్తులు స్వీకరించారు.

## 25 లేదా, 26 నుంచి ఇంజినీరింగ్, మెడిసిన్‌లో సీట్లు పొందని వారి కోసం నిర్వహణ

## మరోసారి దోస్త్ దరఖాస్తులకు అవకాశం!

**హైదరాబాద్, నవంబరు 22, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రైవేటు డిగ్రీ కాలేజీల్లో డిగ్రీ మొదటి సంవత్సరంలో చేరడం కోసం నిర్వహిస్తున్న డిగ్రీ ఆన్‌లైన్ సర్వీసెస్ తెలంగాణ(దోస్త్)-2024లో దరఖాస్తు చేసుకోవడానికి మరో అవకాశం కల్పించాలని తెలంగాణ ఉన్నత విద్యా మండలి భావిస్తోంది. రాష్ట్రంలో ఇంటర్మీడియట్ ఉత్తీర్ణత సాధించి.. అటు ఇంజనీరింగ్‌తోపాటు ఇటు మెడిసిన్‌లో సీటు పొందలేని విద్యార్థులతోపాటు.. ఇతరత్రా కారణాలతో ఇప్పటి వరకు దోస్త్‌లో దరఖాస్తు చేసుకోని వారి కోసం ఈ చివరి అవకాశం కల్పించనున్నట్టు తెలుస్తోంది. ఎప్‌సెట్‌కి సంబంధించి ఇంజనీరింగ్ అడ్మిషన్లు ఇప్పటికే పూర్తికాగా.. ఎప్‌సెట్ బైపీసీ విద్యార్థులకి సంబంధించిన అడ్మిషన్ల ప్రక్రియ ఈ నెల 21న జరిగిన స్పాట్ అడ్మిషన్స్‌తో పూర్తయింది. దీంతోపాటు ఇప్పటికే రాష్ట్రంలో నీట్ ద్వారా జరిపే ఎంబీబీఎస్, బీడీఎస్ అడ్మిషన్ల ప్రక్రియ కూడా ఈ మధ్యనే ముగిసింది. ఈ నేపథ్యంలో ఇప్పటికే మూడు విడతల్లో దోస్త్‌లో దరఖాస్తులకి అవకాశం కల్పించి మరోసారి స్పెషల్ ఫేజ్ కౌన్సెలింగ్‌ను కూడా నిర్వహించిన నేపథ్యంలో ఇప్పుడు మరోసారి దోస్త్‌లో దరఖాస్తులకి అవకాశం కల్పించాలని ఉన్నత విద్యా మండలి భావిస్తోంది. ప్రత్యేకంగా చేపట్టనున్న కౌన్సెలింగ్‌లో భాగంగా ఎక్కువ మార్కులు వచ్చినప్పటికీ అటు మెడిసిన్‌లో ఇటు ఇంజనీరింగ్‌లోనూ సీటు పొందలేని వారితోపాటు ఇప్పటి వరకు అనేక కారణాలతో దోస్త్‌కి దరఖాస్తు చేసుకోని వారికి కూడా దరఖాస్తులకి అవకాశం కల్పించాలనే యోచనలో ఉన్నట్టు తెలుస్తోంది. అయితే ఇందుకు సంబంధించిన ప్రభుత్వ అనుమతి కూడా అవసరం ఉన్న నేపథ్యంలో.. ఒకటి, రెండు రోజుల్లో ప్రభుత్వ అనుమతి తీసుకొని ఈ నెల 25 నుంచి లేదా 26 నుంచి రెండు, మూడు రోజులపాటు దోస్త్‌లో దరఖాస్తు చేసుకోవడానికి అవకాశం ఇవ్వాలని ఉన్నత విద్యా మండలి భావిస్తున్నట్టు తెలుస్తోంది. రాష్ట్రంలో 130 ప్రభుత్వ డిగ్రీ కాలేజీలతోపాటు.. మరో 1000 వరకు ప్రైవేటు డిగ్రీకాలేజీలు ఉన్నాయి. వాటిలో సుమారు 4.20 లక్షల సీట్లు అందుబాటులో ఉన్నాయి. వాటిలో ప్రతియేటా 2 లక్షల నుంచి 2.20 లక్షల వరకు సీట్లు భర్తీ అవుతున్నాయి.

# గావస్కర్ ట్రోఫీతో.. సీనియర్ల కెరీర్ ఖతం!


రోహిత్ శర్మ


విరాట్ కోహ్లీ


అశ్విన్


జడేజా


గౌతం గంభీర్


## రోహిత్, కోహ్లీ, అశ్విన్, జడేజాకు పరీక్ష

### హెడ్ కోచ్ గంభీర్ పదవికీ ఎసరు

### ప్రమాదంలో టీమిండియా ఫ్యూచర్

**న్యూఢిల్లీ:** బోర్డర్ గావస్కర్ ట్రోఫీ 2024-25, ఐదు టెస్టు మ్యాచ్‌ల సిరీస్ టీమిండియాకు అత్యంత కీలకం అయింది. ఈ టోర్నమెంట్‌లో తమ ఆధిపత్యాన్ని కొనసాగించడం భారత్ ఆటగాళ్ల బాధ్యత. అదే సమయంలో ప్రపంచ టెస్టు ఛాంపియన్‌షిప్‌లో ఫైనల్‌కు కూడా ఈ సిరీస్ ద్వారానే నిర్ణయించబడుతుంది. దీంతో పాటు ఈ సిరీస్‌లో కొంతమంది ఆటగాళ్లు, చివరకు టీమిండియా హెడ్ కోచ్ పదవి కూడా ప్రమాదంలో పడింది. తొలి రోజు శుక్రవారం జరిగిన మొదటి మ్యాచ్‌లో భారత్ జట్టు పేలవ ప్రదర్శన ఆందోళన కలిగిస్తోంది. ప్రపంచ టెస్టు ఛాంపియన్‌షిప్ ఫైనల్‌కు చేరడమే కాకుండా, భారత్ జట్టు పరువు, ప్రధానంగా ఐదురుగురు టీమిండియా సీనియర్ ప్లేయర్ల భవిష్యత్ గవాస్కర్ ట్రోఫీపైనే ఆధారపడి ఉన్నాయి. టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ, రవిచంద్రన్ అశ్విని, రవీంద్ర జడేజాల టెస్టు కెరీర్‌కు బోర్డర్ గావస్కర్ ట్రోఫీ విషమ పరీక్షలాంటిది. ఈ ఆటగాళ్లతో పాటు, హెచ్ కోచ్ గౌతం గంభీర్‌కు కూడా ఇది పెద్ద సిరీస్. అతను ఇప్పటికే చాలా విమర్శలను ఎదుర్కోవాల్సి వస్తోంది. ఈ సిరీస్ తర్వాత గంభీర్ టెస్టు జట్టుకు కోచ్‌గా ఉంటాడా లేదా అనేది కూడా గావాస్కర్ ట్రోఫీ ద్వారా నిర్ణయించబడుతుందనేది ఇప్పటికే స్పష్టమైంది.

బోర్డర్ గావస్కర్‌ట్రోఫీ-2015 నుండి టీమిండియా ఒక్కసారి కూడా ఓడిపోలేదు. గత రెండు ఆస్ట్రేలియా పర్యటనల్లో కంగారూ జట్టును వారి స్వదేశంలో ఓడించడంలో కూడా విజయం సాధించింది. కానీ ఈ సారి పరిస్థితులు భిన్నంగా ఉన్నాయి. యువ ఆటగాళ్లతో అలరించిన టీమిండియా తాజాగా న్యూజిలాండ్‌తో 3-0తో క్లీన్ స్వీప్‌తో టెస్టు సిరీస్‌ను కోల్పోవడం అంత తేలికగా మర్చిపోవడం కష్టమే. ఇటువంటి పరిస్థితుల్లో టీమిండియాతో పాటు, భారత్‌కు ఈ సిరీస్‌లో గెలవడంతోనే పరువు ప్రతిష్టలు ముడిపడి ఉన్నాయి. ఇక ప్రపంచ టెస్టు చాంపియన్‌షిప్‌లో టీమిండియా వరుసగా మూడోసారి ఫైనల్‌కు చేరుకుంటుందా లేదా అనేది కూడా ఈ 5 టెస్టు మ్యాచ్‌ల ఫలితాలే తేల్చనున్నాయి. ఈ సిరీస్‌లో భారత్ 4-0 లేదా 5-0తో విజయం సాధిస్తే ప్రపంచ టెస్టు ఛాంపియన్‌షిప్ ఫైనల్‌లో చోటు దక్కించుకోవడం ఖాయం. అయితే ఒక్క మ్యాచ్‌లోనైనా ఓడిపోతే ఇతర జట్లపై ఆధారపడాల్సి ఉంటుంది. ఒక వేళ భారత్ 4-1తో గెలిస్తే, ఇంగ్లండ్, న్యూజిలాండ్‌తో కనీసం ఒక టెస్టు మ్యాచ్‌ను డ్రా చేసుకోవాల్సి ఉంటుంది. లేదా దక్షిణాఫ్రికాతో జరిగే మ్యాచ్‌లో శ్రీలంక, పాకిస్థాన్‌లు డ్రా చేసుకోవాల్సి ఉంటుంది. గావస్కర్ ట్రోఫీలో భారత్ 3-2 సిరీస్‌తో గెలిస్తే, ఇంగ్లండ్ తప్పనిసరిగా న్యూజిలాండ్‌తో ఒక టెస్టు గెలవాల్సి వస్తుంది. అంతేకాకుండా శ్రీలంక కనీసం ఒక టెస్టు మ్యాచ్‌లో ఆస్ట్రేలియాను ఓడించాలి. దక్షిణాఫ్రికా, పాకిస్థాన్‌తో పాటు, శ్రీలంకతో ఆడిన 4 మ్యాచ్‌లలో రెండు ఓడిపోవాలి. ఇవన్నీ జరిగితేనే టీమిండియా ప్రపంచ టెస్టు ఛాంపియన్‌షిప్ ఫైనల్‌కు చేరుకోగలదు. ఇది కాకుండా 2-2తో సమంచేస్తే ఇంగ్లండ్‌తో న్యూజిలాండ్, దక్షిణాఫ్రికాతో జరిగేటెస్టులో శ్రీలంకఓడిపోవాల్సి ఉంటుంది. అంతేకాకుండా శ్రీలంకతో ఆడిన రెండు మ్యాచ్‌ల్లోనూ ఆస్ట్రేలియా ఓడిపోవాల్సి వస్తుంది. వీటన్నింటినీ ఎదుర్కోవాలంటే గావస్కర్‌ట్రోఫీని సాధించడం ఒక్కటే టీమిండియా భవిష్యత్‌కు మార్గమైంది.





సాత్విక్ సింధు మాళవిక అనుపమ

# చైనా మాస్టర్స్ వరల్డ్ టూర్‌లో.... మిశ్రమ ఫలితాలు

## సింగిల్స్, డబుల్స్‌లో పలువురు నిష్క్రమణ

**న్యూఢిల్లీ:** పారిస్ ఒలింపిక్స్ తర్వాత ఆడుతున్న తొలి టోర్నమెంట్ చైనా మాస్టర్స్ వరల్డ్ టూర్ సూపర్-750 బ్యాడ్మింటన్ టోర్నీలో భారత్ ప్లేయర్లు మిశ్రమ ఫలితాలు వస్తున్నాయి. మహిళ, మిక్స్‌డ్ విభాగంలో పలువురు క్రీడాకారులు ఓటమి పాలవడంతో వారి పోరాటం ముగిసింది. భారత్ స్టార్ పీవీ సింధు, రైజింగ్ స్టార్స్ మాళవిక బన్సోద్, అనుపమ ఉపాధ్యాయ్ ప్రిక్వార్టర్ ఫైనల్లోనే ఓటమిపాలయ్యారు. ప్రపంచ 19వ ర్యాంకర్ సింధు 16-21, 21-17, 21-23తో సింగపూర్‌కు చెందిన యె జియా మిన్ చేతిలో పరాజయం చవిచూసింది. ఇద్దరూ ప్రతీ పాయింట్‌కూ నువ్వానేనా అన్నట్లు పోరాడినా చివరకు జియా మిస్ కొట్టిన బాడీ స్మాష్‌కు సింధు జవాబివ్వలేకపోవడంతో ఆమె ఓటమి ఖరారైంది. ఇక ఇతర ప్రిక్వార్టర్ ఫైనల్లో మాళవిక 9-21, 9-21తో థాయ్‌లాండ్‌కు చెందిన సుపనిద చేతిలోను, అనుపమ 7-21, 14-21తో జపాన్‌కు చెందిన నత్సుకి నిదైరా చేతిలో ఓడిపోయారు. అలాగే మహిళల డబుల్స్ ప్రిక్వార్టర్ ఫైనల్లో పుల్లెల గాయత్రి-ట్రెసా జాలీ ద్వయం 16-21, 11-21తో రెండో సీడ్ చైనాకు చెందిన లియు షెంగ్ షు-టాన్ నింగ్ జోడీ చేతిలో ఓడింది. మిక్స్‌డ్ డబుల్స్ విభాగంలో ప్రిక్వార్టర్ ఫైనల్లో టాప్ సీడ్ చైనాకు చెందిన ఫెంగ్ యాన్ జె-హువాంగ్ డాంగ్ పింగ్ జోడీకి సిక్కిరెడ్డి-సుమిత్‌రెడ్డి జంట వాకోవర్ ఇచ్చింది. కాగా డబుల్స్ విభాగంలో సాత్విక్ సాయిరాజ్-చిరాగ్ శెట్టి జంట డిఫెండింగ్ ఛాంపియన్ జోడీ ముందంజ వేసింది. పురుషుల డబుల్స్ ప్రీక్వార్టర్ ఫైనల్లో ప్రపంచ 9వ ర్యాంక్ జంట సాత్విక్-చిరాగ్ 21-19, 21-15తో ప్రపంచ 15వ ర్యాంక్ ద్వయం డెన్మార్క్‌కు చెందిన రెస్‌మస్ జార్-ఫ్రెడెరిక్ సోగార్డ్‌పై గెలిచింది. తొలి గేమ్ చివర్లో సాత్విక్-చిరాగ్ పై చేయి సాధించారు. రెండో గేమ్‌లో స్కోరు 13-12 వద్ద భారత్ జంట వరుసగా నాలుగు పాయింట్లు నెగ్గి 17-12తో ఆధిక్యంలోకి వెళ్లింది. అదే జోరులో రెండో గేమ్‌నూ సొంతం చేసుకుని విజయాన్ని ఖరారు చేసుకుంది. ఇక పురుషుల సింగిల్స్‌లో భారత్ నంబర్ వన్ లక్ష్య సేన్ క్వార్టర్ ఫైనల్లోకి ప్రవేశించాడు. డెన్మార్క్‌కు చెందిన రస్‌ముస్ గెమ్కేతో జరిగిన ప్రిక్వార్టర్ ఫైనల్లో లక్ష్య సేన్ 21-16, 21-18తో అలవోకగా గెలిచాడు. పలుమార్లు ఇద్దరి స్కోర్లు సమమయ్యాయి. అయితే కీలక దశలో లక్ష్య సేన్ పాయింట్లు గెలిచి విజయాన్ని ఖరారు చేసుకున్నాడు.



# ఒలింపిక్స్ ఆతిథ్య రేసులో ఆగ్రా

**న్యూఢిల్లీ:** ఒలింపిక్స్-2036 ఆతిథ్యానికి ఇప్పటికే ఆసక్తి వ్యక్తీకరణ బిడ్ దాఖలు చేసిన భారత్ అందు కోసం ప్రయత్నాలను ముమ్మరం చేసింది. మరో వైపు ఒలింపిక్స్ ఆతిథ్య నగరంగా ఇప్పటికే అహ్మదాబాద్ రేసులో ముందు నిలిచింది. అలాగే ముంబై పేరు కూడా తెరపైకి వచ్చింది. అయితే తాజాగా ఢిల్లీ జాతీయ రాజధాని ప్రాంతం ఆగ్రా ఆతిథ్య నగరంగా ఉండనుందనే వార్తలు బలంగా వినిపిస్తున్నాయి. ఇందుకు దేశంలోని పలు ప్రధాన పర్యాటక కేంద్రాలకు సమీపంలో ఉండటం, ఢిల్లీ-ఆగ్రాల సమీపంలో విమానాశ్రయాలు ఉండటం, నిర్మాణానికి అవసరమైన భూమి అందుబాటులో ఉండటం, ఆగ్రా నగరం బిడ్డింగ్ రేసుకు మరింత విలువ తెస్తుందని భావించడంతో దీనికి ప్రాధాన్యతన ఏర్పడింది.

# 83 పరుగుల ఆధిక్యంలో భారత్

## గావస్కర్ ట్రోఫీ బ్యాటింగ్‌లో ఫెయిల్యూర్, బౌలింగ్‌లో సెక్సెస్



**న్యూఢిల్లీ:** టీమిండియాకు అత్యంత కీలకమైన బోర్డర్ గావస్కర్ ట్రోఫీ తొలి ఇన్నింగ్స్‌లో బ్యాటింగ్‌లో ఫెల్యూర్ అయినా బౌలింగ్‌లో రాణించడంతో ఆస్ట్రేలియాపై 83 పరుగుల ఆధిక్యంలో నిలిచింది. గావస్కర్ ట్రోఫీలో భాగంగా 5 టెస్టుల్లో బాగంగా పెర్తులో శుక్రవారం తొలి రోజు జరిగిన మొదటి టెస్టులో పేసర్ల విజృంభణ కారణంగా పటిష్ట స్థితిలోనిలిచింది. టాస్‌గెలిచిన టిమిండియా తాత్కాలిక కెప్టెన్, ప్రధాన పేసర్ జస్‌ప్రీత్ బుమ్రా తొలుత బ్యాటింగ్ ఎంచుకున్నాడు. అయితే భారత్ బ్యాటర్లు క్రీజులో నిలదొక్కుకోవడంలో వైఫల్యం చెందారు. ఇదే సమయంలో ఆస్ట్రేలియా పేసర్లు ఆది నుండే చెలరేగారు. మిచెల్ స్టార్క్ టీమిండియా ఓపెనర్ యశస్వి జైస్వాల్‌ను డకౌట్ చేసి ఆసీస్‌కు శుభారంభం అందించాడు. అదే విధంగా క్రీజులో నిలదొక్కుకున్న మరో ఓపెనర్ కేఎల్ రాహుల్ 26 పరుగుల వద్ద స్టార్క్ వెవిలియన్‌కు పంపాడు. అలాగే జోష్ హాజిల్‌వుడ్ వన్‌డౌన్ బ్యాటర్ దేవ్‌దత్ పడిక్కల్‌ను ఒక్క పరుగు చేయకుండా ఔట్ చేసి ఖాతా తెరిచాడు. అంతేకాకుండా విరాట్ కోహ్లీని 5 పరుగుల వద్దే ఔట్ చేసి ఆ వికెట్‌ను కూడా దక్కించుకున్నాడు. అయితే రిషబ్ పంత్ 37 పరుగులు, నితీశ్‌రెడ్డి 41 పరుగులతో ఆస్ట్రేలియా పేసర్లను సమర్థవంతంగా ఎదుర్కొంటూ భారత్ స్కోరును ఒక మోస్తరకు తీసుకెళ్లారు. మిగిలిన వారిలో ధ్రువ్ జురెల్ 11 పరుగులు, వాషింగ్టన్ సుందర్ 4 పరుగులు, హర్షిత్ రాణా 7 పరుగులు, కెప్టెన్ బుమ్రా 8 పరుగులు చేసి పేలవ ప్రదర్శన చేశారు. దీంతో భారత్ తమ తొలి ఇన్నింగ్స్‌లో 150 పరుగలకు ఆలౌట్ అయింది. తదుపరి తొలి ఇన్నింగ్స్ మొదలు పెట్టిన ఆస్ట్రేలియాకు బుమ్రా తొలి నుంచే చుక్కలు చూపించాడు. ఓపెనర్, అరంగేట్ర బ్యాటర్ నాథన్ మెక్స్వీనీ 10 పరుగుల వద్ద ఔట్ చేసి వికెట్ల వేట మొదలు పెట్టాడు. ఆ తర్వాత ఒకే ఓవర్లో ఒకనపరుగు కూడా చేయని స్టీవ్ స్మిత్, 8 పరుగులు చేసిన ఉస్మాన్ ఖవాజాలను ఔట్ చేసి సత్తా చాటాడు. ఈ క్రమంలో 19 పరుగులకే 3 వికెట్లు కోల్పోయి ఆసీస్ కష్టాలో పడిన వేళ వన్ డౌన్ బ్యాటర్ మార్నస్ లబుషేన్ పరుగులు చేయకపోయినా, వికెట్ పడకుండా జాగ్రత్త పడుతూ భారత్ బౌలర్ల సహనాన్ని పరీక్షించాడు. మొత్తంగా 52 బంతులు ఎదుర్కొన కేవలం 2 పరుగులు చేసిన లబుషేన్‌ను సిరాజ్ ఔట్ చేశాడు. అంతకు ముందు మార్ష్ 6 పరుగలకు ఔట్ చేసి తన ఖాతాలో 2 వికెట్లు వేసుకున్నాడు. ఇక ట్రావిస్ హెడ్ 11 పరుగులకు హర్షిత్ రాణా బౌల్డ్ చేయగా, కెప్టెన్ ప్యాట్ కమిన్స్‌ను 3 పరుగుల వద్ద బుమ్రా దక్కించుకున్నాడు.

# ఐపిఎల్-2025 షెడ్యూల్ రిలీజ్

**న్యూఢిల్లీ:** అభిమానులను అలరింప చేసేందుకు ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపిఎల్)-2025 సిద్ధమవుతోంది. ఈ నెల చివరి వారంలో ప్రారంభమయ్యే ఐపిఎల్ వేలానికి ముందే షెడ్యూల్ విడుదల చేయడం విశేషం. ఇదే కాకుండా మరో రెండు సీజన్లకు కూడా తేదీలను ఖరారు చేస్తూ ఇండియన్ ప్రీమియర్ లీగ్ నిర్వహకులు నిర్ణయం తీసుకున్నారు. ఇందులో భాగం ఐపిఎల్-2025 సీజను మార్చి 14న ప్రారంభమై మే 25వ తేదీతో ముగియనుంది. అలాగే ఐపిఎల్-2026 సీజనుకు సంబంధించి అ ఏడాది మార్చి 15 నుండి మొదలై మే 31వ తేదీతో ముగుస్తుంది. ఇక ఐపిఎల్-2027 సీజనులో అ సంవత్సరం మార్చి 14న ప్రారంభమవుతుంది. ఈ సీజన్ మే 30వ తేదీతో ముగుస్తుంది. కాగా గతంలో ఐపిఎల్ షెడ్యూల్‌ను చివరి నిముషంలో విడుదల చేసే వారు. అయితే ఆ ఆనవాయితీకి భారత్ క్రికెట్ కంట్రోల్ బోర్డు స్వస్తి పలికింది. మెగా వేలానికి ముందే ఐపిఎల్ షెడ్యూల్‌ను మాత్రమే కాకుండా తదుపరి రెండు సీజన్ల షెడ్యూల్‌ను కూడా ప్రకటించింది. దీనిపై భారత్ క్రికెట్ కంట్రోల్ బోర్డు వివరణ ఇస్తూ ఇతర అంతర్జాతీయ షెడ్యూల్ టోర్నమెంట్లతో ఐపిఎల్ షెడ్యూల్ క్లాష్ కాకుండా ఇది తోడ్పడుతుందని స్పష్టం చేసింది. ఇక ఈ నెలలో జరగబోయే మెగా వేలానికి ఇంగ్లండ్ స్టార్ పేసర్ జోఫ్రా అర్చర్ అందుబాటులో ఉంటాడని బిసిసిఐ తెలిపింది. అర్చర్ ఐపిఎల్-2025తో పాటు మిగిలిన రెండు సీజన్లకు కూడా అందుబాటులో ఉంటాడని వెల్లడించింది. మెగా వేలంలో అర్చర్ 575వ అటగాడిగా జాయిన్ అవుతాడు. అతనితో పాటు, మెగా వేలంలో అమెరికాకు చెందిన సౌరభ్ నేత్రావల్కర్, భారత్‌కు చెందిన హార్ధిక్ తమోర్ వేలంలో తమ పేర్లను రిజిస్టర్ చేసుకుని, 576, 577 నంబర్ అటగాళ్లుగా బరిలో ఉంటారు.

# ఇన్వెస్టర్లకు రూ.7 లక్షల కోట్ల లాభం

**ముంబై, నవంబరు 22:** దేశీయ స్టాక్ మార్కెట్లు చాలా రోజుల తర్వాత కొనుగోళ్ల ఉత్సాహం కనిపించింది. వరుస నష్టాలతో సూచీలు 5 నెలల కనిష్టానికి చేరిన వేళ, అనూహ్యంగా వచ్చిన కొనుగోళ్ల మద్దతుతో సూచీలు శుక్రవారం కళకళలాడాయి. అంతర్జాతీయ మార్కెట్ల నుంచి సానుకూల సంకేతాలు, బ్యాంకింగ్ స్టాక్స్‌లో కొనుగోళ్ల మద్దతుతో సూచీలు భారీ లాభాల్లో ముగిసాయి. ఓ దశలో సెన్సెక్స్ 2వేల పాయింట్లకుపైగా లాభపడగా, నిఫ్టీ కూడా 550 పాయింట్లకుపైగా లాభపడింది. దాదాపు రూ.7 లక్షల కోట్లకుపైగా పెరిగి రూ.432లక్షల కోట్లకు చేరింది. చివరికి సెన్సెక్స్ 19,61.32 పాయింట్లు లాభపడి 79,117.11 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 557.35 పాయింట్లు పెరిగి 23,907.25 పాయింట్ల వద్ద నిలిచింది. హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు మినహా మిగిలిన అన్ని షేర్లూ లాభపడడం విశేషం. స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా, టిసిఎస్, ఐటిసి, టైటాన్ కంపెనీ, ఇన్ఫోసిస్ వంటి షేర్లు ముఖ్యంగా లాభపడ్డాయి. అంతర్జాతీయ మార్కెట్లో బ్రెంట్ క్రూడాయిల్ బ్యారెల్ ధర 74.39 వద్ద కొనసాగింది. బంగారం మళ్లీ ఔన్సు 2700 డాలర్ల ఎగువన ట్రేడయింది. అమెరికాలో కేసు నమోదు నేపథ్యంలో గురువారం భారీగా పతనమైన అదానీ గ్రూప్ కంపెనీ షేర్లు శుక్రవారం కోలుకున్నాయి. కనిష్టాల వద్ద కొనుగోళ్ల మద్దతు కారణంగా కొన్ని షేర్లు లాభాల్లో ముగిసాయి. అదానీ గ్రీన్, అదానీ పవర్, అదానీ విల్మర్ స్టాక్స్ మాత్రం నష్టాల్లో ముగి సాయి. అమెరికాలో వెలువడిన నిరుద్యోగ డేటా కారణంగా శుక్రవారం ఐటి స్టాక్స్‌లో కొనుగోళ్ల మద్దతు కనిపించింది. నవంబరు నెలలో ఉద్యోగాల్లో వృద్ధి మెరుగ్గా నమోదవడం దేశీయ ఐటి స్టాక్స్‌కు కలిసొచ్చింది. నిఫ్టీ సూచి దాదాపు 3 శాతం మేర లాభపడింది. రియాల్టీ సూచి 3 శాతం మేర పుంజుకుంది. గురువారం అమెరికా మార్కెట్లతో పాటు శుక్రవారం ఆసియా మార్కెట్లు కూడా పాజిటివ్‌గా ట్రేడవ్వడం మన మార్కెట్లు రాణించడానికి మరో ప్రధాన కారణం. ఆసియాలో హాంకాంగ్, షాంఘై మినహా మిగిలిన మార్కెట్లు లాభాల్లో ముగిసాయి. మహారాష్ట్ర, ఝార్ఖండ్ అసెంబ్లీ ఎన్నికల్లో ఎన్డీయే విజయం సాధించొచ్చన్న అంచనాలు కూడా ప్రధాన భూమిక పోషించాయి. మెజారిటీ ఎగ్జిట్ పోల్స్ రెండు రాష్ట్రాల్లోనూ ఎన్డీయే విజయం సాధించొచ్చని పేర్కొన్నాయి.



# తక్కువ ప్రీమియంతో జింకా లాజిస్టిక్స్ లిస్టింగ్


**ముంబై, నవంబరు 22:** జింకా లాజిస్టిక్స్ సొల్యూషన్స్ లిమిటెడ్ కంపెనీ షేర్లు నేడు దేశీయ స్టాక్ మార్కెట్లలో జాబితా అయిన సంగతి తెలిసిందే. అయితే లిస్టింగ్ రోజున పెట్టుబడిదారులు మంచి లిస్టింగ్ గెయిన్స్ పొందుతారని గ్రేమార్కెట్ ప్రీమియం చూసి అందరూ భావించారు. కానీ కథ పూర్తిగా అడ్డం తిరిగింది. కంపెనీ షేర్లు కేవలం 2.89శాతం ప్రీమియం రేటుతో మ్యూటెడ్ లిస్టింగ్ నమోదు చేయటంతో పెట్టుబడిదారులు పూర్తిగా నిరాశకు గురయ్యారు. ఎన్ఎస్ఈలో కంపెనీషేర్లు ఒక్కోటి 2.89శాతం ప్రీమియంరేటురూ.280.90 వద్ద ఉండగా, బీఎస్ఈలో 2.2 శాతం ప్రీమియంధర రూ.279.05 వద్ద జాబితా అయ్యాయి. మెయిన్ కేటగిరీలో వచ్చిన కంపెనీ ఐపీవో దేశీయ స్టాక్ మార్కెట్ల నుంచి రూ.1114.72 కోట్లను సమీకరించింది. ఇందులో రూ.550 కోట్లకు తాజా ఇష్యూ ఉండగా మిగిలిన మెత్తాన్ని కంపెనీ ఆఫర్ ఫర్ సేల్ కింద విక్రయానికి ఉంచింది. అలాగే ఉద్యోగుల కోసం రిజర్వు చేసిన షేర్లను ఒక్కోటి రూ.25 తగ్గింపు ధరకు అందుబాటులో ఉంచింది. కంపెనీ సాధారణ పెట్టుబడిదారుల కోసం ఐపీవోను నవంబర్ 13నుంచి 18వరకు అందుబాటులో ఉంచింది. అలాగే యాంకర్ ఇన్వెస్టర్ల నుంచి కంపెనీ రూ.501 కోట్లను రైస్ జేసింది. అందుబాటులో ఉన్న సమాచారం ప్రకారం షేరును రూ.18.57 చొప్పున కొనుగోలుచేశారు. ప్రస్తుతం ప్రీమియం ధరకు జాబితా కావటంతో 1370 శాతం లాభంగా పొందనున్నారు. అలాగే క్విక్‌రూట్స్ ఇంటర్నేషనల్ ప్రైవేట్ లిమిటెడ్ 2015లో ఒక్కో షేరుకు రూ.52.04 చొప్పున షేర్లను కొనుగోలు చేసింది. లిస్టింగ్ సమయంలో 424 శాతం కంటే ఎక్కువ లాభం పొందినట్లు తేలింది. ఇదే క్రమంలో యాక్సెల్ ఇండియా కంపెనీ షేర్లను ఒక్కో షేరుకు రూ.62.71 చొప్పున కొనుగోలు చేసింది. లిస్టింగ్‌తో 335 శాతానికి పైగా లాభాన్ని అందుకున్నారు. ఐపీవో రిటైల్ కేటగిరీలో 1.70 రెట్లు, అర్హత కలిగిన సంస్థాగత కొనుగోలుదారుల విభాగంలో 2.72రెట్లు, 24 శాతం నాన్‌ఇన్‌స్టిట్యూషనల్ ఇన్వెస్టర్ల కేటగిరీలో సబ్‌స్క్రైబ్ చేయబడింది. ఏప్రిల్ 2015లో స్థాపించబడిన జింకా లాజిస్టిక్స్ సొల్యూషన్ లిమిటెడ్ ట్రక్‌ఆపరేటర్ల కోసం డిజిటల్ ప్లాట్‌ఫారమ్, బ్లాక్‌బక్ యాప్‌ను అందిస్తుంది. 2024 ఆర్థిక సంవత్సరంలోదేశంలోని 963,345 ట్రక్ ఆపరేటర్లు ప్లాట్‌ఫారమ్ ద్వారా తమ వ్యాపారాన్ని నిర్వహించారు.



# ఎన్‌టిపిసి గ్రీన్ ఎనర్జీ ఐపిఒ సబ్‌స్క్రిప్షన్ ఓవర్

**న్యూఢిల్లీ, నవంబరు 22:** ప్రభుత్వ రంగ సంస్థ ఎన్‌టిపిసి అనుబంధ ఎన్‌టిపిసి గ్రీన్ ఎనర్జీ ఐపీఓ పూర్తిగా సబ్‌స్క్రిప్షన్ అయ్యింది. చివరి రోజైన నేటితో సబ్‌స్క్రిప్షన్ గడువు ముగిసినందున మధ్యాహ్నానికే పూర్తి సబ్‌స్క్రిప్షన్ అందుకోవడం, మొత్తం రూ.10వేల కోట్ల ఐపీఓలో మధ్యాహ్నం 12.30 గంటల సమయానికి అందుబాటులో ఉంచిన 56 కోట్ల షేర్లకుగానూ 68కోట్ల షేర్లకు బిడ్లు దాఖలయ్యాయి. మొత్తంగా 1.22రెట్లు సబ్‌స్క్రైబ్ అయ్యింది. 16 లక్షల దరఖాస్తులు వచ్చాయి. క్యూబాబీ కోటా 1.02రెట్లు సబ్‌స్క్రైబ్ అవగా, ఎన్ఐఐ కోటా 48 శాతం మాత్రమే సబ్‌స్క్రిప్షన్ అందుకుంది. ఇక రిటైల్ కేటగిరీలో అత్యధికంగా 2.98 రెట్లు బిడ్లు దాఖలయ్యాయి. ఇప్పటికే యాంకర్ ఇన్వెస్టర్ల నుంచి రూ.3,960 కోట్లను కంపెనీ సమీకరించింది. పూర్తి తాజా షేర్ల జారీ ద్వారా ఈ పబ్లిక్ ఇష్యూలో ధరల శ్రేణిని రూ.102రూ.108గా కంపెనీ నిర్ణయించింది. ఈఐపీఓ ద్వారా సమీకరించిన నిధులను రుణాలు, ముందస్తు చెల్లింపులకు వినియోగించనున్నారు. మరికొంత మొత్తం సాధారణ అవసరాలకు వినియోగించబడిన కంపెనీ ప్రదర్శన.






Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd, at Plot Nos. 56&58, 9th line, Ramnagar, Ongole - 523001, ph: 2312451, Fax: 08592-236879, RNI No, 64847/96, Editor.Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act, Regd. No.H/SD/337/12-14 Air Surcharge:Delhi:40 Ps